
'ప్రజా ప్రతినిధులు చేయాల్సింది రెండే, ప్రజా సేవలో సమర్థతను చాటుకోవడమా! లేక తప్పుకోవడమా!'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 22 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 192

గురువారం 2-10-2025



SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



దేశ నిర్మాణమే సంఘ్ ధ్యేయం

దేశ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అద్వితీయమైన పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు.

- వివరాలు 6లో ▶



డిసెంబర్‌లో భారత్‌కు పుతిన్ రాక

రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబర్‌లో భారత్‌కు రానున్నారు. డిసెంబర్ 5వ తేదీన జరిగే వార్షిక శిఖరాగ్రంలో పాల్గొంటారు.

- వివరాలు 6లో ▶



ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

ఫిలిప్పీన్స్‌లో శక్తివంతమైన భూకంపం సంభవించింది. కనీసం 69 మంది చనిపోయినట్లు అధికారులు చెప్పారు.

- వివరాలు 6లో ▶



గ్రీన్‌కార్డు ఇంటర్వ్యూ కఠినం

గ్రీన్‌కార్డు దరఖాస్తుదారుల ఇంటర్వ్యూ ప్రక్రియలో కఠినతరమైన నిబంధనలను ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చింది.

- వివరాలు 6లో ▶



పాలపిట్టలు ప్రాకృతిక శోభలు

'దసరా అంటే పూల పండుగ. ఈ సమయంలో ఊరిలో, ఇళ్లలో, పొలాల గట్ల మీద బంతి పూలు పూస్తాయి. వాటిని తెచ్చి మామిడాకులు, పోకపూలు అన్నీ కలిపి ప్రతి ఇంటి దర్వాజాలకు, ద్వారబంధాలకు కళాత్మకంగా కట్టి శోభను తెస్తారు. దసరా అంటే బరిలో గెలిచిన ఆయుధ పూజ మాత్రమే కాదు బంతిపూల సింగడి పూజ' అంటూ వాగ్గేయకారుడు గోరటి వెంకన్న చెబుతున్న దసరా విశేషాలు...

16 లో



అమ్మవారిలా.. ఐరన్ నారిలా..

'మహిళలు ఒకరినొకరు సపోర్ట్ చేసుకోవాలి. అయితే కొందరు అమ్మాయిలు వేరే అమ్మాయిలను సపోర్ట్ చేయరు. చాలామంది 'స్త్రీవాదం' అని అమ్మాయిలకు ఏదో న్యాయం చేసేట్లు మాట్లాడతారు. కానీ 'ఫేక్ ఫెమినిజమ్'ని కూడా చూశాను. మహిళలందరం ఒకరినొకరు సపోర్ట్ చేసుకుని ఎదగాలి' అంటూ దసరా సందర్భంగా హీరోయిన్ రాశీఖన్నా చెప్పిన విశేషాలు...

- వివరాలు 16లో

కేంద్ర ఉద్యోగులకు 3% డీఏ పెంపు




- దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాలు... వీటిలో తెలంగాణకు నాలుగు
- రబీ పంటలకు మద్దతు ధర పెంపు
- కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు

6 లో

సెలవు

దసరా పర్వదినం సందర్భంగా నేడు సాక్షి కార్యాలయానికి సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

ఇదండీ సంగతి



మూసీ.. అందాల రాశి!

నది సమగ్రాభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం

తొలి దశలో 20.5 కి.మీ. సుందరీకరణకు రూ.5,641 కోట్ల వ్యయం

- ఫేజ్-1ఏలో హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.5 కి.మీ. అభివృద్ధి
- ఫేజ్-1బీలో ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11 కి.మీ. సుందరీకరణ
- ఘన, జల వ్యర్థాల నుంచి విముక్తి.. 2 మీటర్ల లోతు వరకు పూడికతీత
- 24/7 గోదావరి జలాలు.. గండిపేట నుంచి బాపూఘాట్ వరకు బోటింగ్
- నదికి ఇరువైపులా 50 మీటర్ల మేర బఫర్ జోన్ అభివృద్ధి
- సరిహద్దు వెంబడి 20 మీటర్ల వెడల్పు గ్రీన్ బెల్ట్
- వాక్ వేలు, సైక్లింగ్ ట్రాక్‌లు, యాంఫీ థియేటర్లు, షాపింగ్ మాల్స్
- లైట్ అండ్ సౌండ్ షోలు, వాటర్‌స్పోర్ట్స్, మేళాలు, సాంస్కృతిక వేదికలు
- 300 శాశ్వత పోస్టులు, 3,200 తాత్కాలిక ఉద్యోగాలు
- రూ.4,100 కోట్ల రుణం మంజూరుకు ఏడీబీ సుముఖత


మూసీ సుందరీకరణ నమూనా చిత్రం

సాక్షి, హైదరాబాద్: మూసీ సుందరీకరణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇటీవలే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. త్వరలోనే మూసీ సమగ్రాభివృద్ధి పనులకు సైతం శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకోసం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఆర్‌డీసీఎల్) అధికారులు కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్‌లో మూసీ 55 కి.మీ. మేర ప్రవహిస్తుండగా..తొలి దశలో 20.5 కి.మీ. మేర నదిని పునరుజ్జీవింప చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించిన సంగతి తెలిసిందే. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, గండిపేటల నుంచి బాపూఘాట్ వరకు రూ.5,641 కోట్ల వ్యయంతో మూసీ నది సుందరీకరణ చేపట్టనున్నారు.

మాస్టర్ ప్లాన్ రెడీ!

తొలి దశ మూసీ అభివృద్ధి పనుల కోసం రుణం మంజూరు చేసేందుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) సుముఖత వ్యక్తం చేయడంతో.. రాష్ట్ర ప్రభుత్వం మూసీ నదీతీర అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. ఇందుకోసం ఏర్పాటైన కన్సల్టెన్సీ సంస్థ ఇప్పటికే సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిసింది. తొలి దశలో 20.5 కి.మీ. అభివృద్ధి చేసేందుకు రూ.5,641 కోట్ల వ్యయాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. ఫేజ్-1ను రెండు సబ్ ఫేజ్‌లుగా విభజించిన అధికారులు ఫేజ్-1ఏలో హిమాయత్‌సాగర్ టు బాపూఘాట్ వరకు 9.5 కి.మీ., ఫేజ్-1బీలో ఉస్మాన్‌సాగర్ టు బాపూఘాట్ వరకు 11 కి.మీ. అభివృద్ధి చేయనున్నారు. ఫేజ్-1ఏ కింద రూ.2,500 కోట్లు, ఫేజ్-1బీ కింద రూ.3,141 కోట్లు వ్యయమవుతుందని అధికారులు అంచనా వేశారు. అంచనా

మిగతా 13వ పేజీలో ▶

అమెరికాలో షట్‌డౌన్

స్టాప్‌గ్యాప్ ఫండింగ్ బిల్లును తిరస్కరించిన డెమొక్రాట్లు

- సెనేట్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ లేకపోవడంతో ఆమోదం పొందని బిల్లు
- గత ఏడేళ్లలో ఇది రెండో షట్‌డౌన్
- అత్యవసరం కాని ప్రభుత్వ సేవలు నిలిపివేత

6 లో



స్టాప్‌గ్యాప్ ఫండింగ్ బిల్లు.. దీన్నే షార్ట్-టర్మ్ గవర్నమెంట్ స్పెండింగ్ బిల్లు అని కూడా అంటారు. ప్రభుత్వ పరిపాలనకు గాను స్వల్పకాలానికి నిధులు విడుదల చేసేందుకు ఉద్దేశించిన బిల్లు ఇది. దీనికి సెనేట్‌లో ఆమోదం లభించలేదు. అమెరికా కాంగ్రెస్ ఉభయసభల్లో ట్రంప్ పార్టీకి మెజార్టీ ఉన్నప్పటికీ.. సెనేట్‌లో మెజార్టీ లేకపోవడంతో స్టాప్‌గ్యాప్ ఫండింగ్ బిల్లు నెగ్గలేదు.

ఇక్కడ ఓన్లీ ఖాకీ బుక్



అందులో అన్ని చట్టాలు ఉంటాయి

- వాటి ప్రకారమే పోలీసులు పనిచేస్తారు
- కొత్త డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి వెల్లడి
- గవర్నర్, సీఎంతో మర్యాదపూర్వక భేటీ

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీ శివధర్‌రెడ్డి

13 లో

12లోగా 'రీయింబర్స్‌మెంట్' ఇవ్వాలి

లేకుంటే 13 నుంచి ఆందోళన • సర్కారుకు ప్రైవేటు కాలేజీల అల్టిమేటం

ప్రభుత్వంపై తమకు విశ్వాసం పోయిందన్న యాజమాన్యాలు

సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం ఈ నెల 12లోగా చెల్లించకపోతే ఆందోళన చేస్తామని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతి) ప్రకటించింది. బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం మాట తప్పిందని, ఇచ్చిన హామీ మేరకు దీపావళిలోపు బకాయిలు చెల్లిస్తారన్న నమ్మకం లేదని వెల్లడించింది. రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, పారామెడికల్, డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు బుధవారం హైదరాబాద్‌లో సమావేశమయ్యాయి. అనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను 'ఫతి' చైర్మన్ డాక్టర్ ఎన్.రమేష్‌బాబు మీడియాకు వెల్లడించారు. బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో ఆందోళనకు సిద్ధమైన నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు తమతో చర్చలు జరిపారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10 వేల కోట్లు పెండింగ్‌లో

మిగతా 13వ పేజీలో ▶



రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూత

కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న మాజీ మంత్రి

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి
- ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన దామోదర్‌రెడ్డి
- వైఎస్సార్ హయాంలో ఐటీ శాఖ మంత్రిగా సేవలు
- సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

15 లో



బాబు బ్యాచ్‌ది దుష్ప్రచారమే.. జగన్ పాలనలో సురక్షితం



- అప్పట్లో కల్తీ మద్యం జాడే లేదు
- అక్రమ, కల్తీ మద్యం సేవించిన కేసు ఒక్కటీ నమోదు కాలేదు
- ఏ ఒక్కరూ అస్వస్థతకు గురికాలేదు, ఎవరూ మరణించలేదు..
- కల్తీ మద్యం తాగి వేల మంది మృతి చెందారని చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలే
- తేల్చిచెప్పిన కేంద్ర హోంశాఖ ఎన్‌సీఆర్‌బీ నివేదిక

- వివరాలు 15లో

జైలులో నన్ను తీవ్రవాదిలా చూశారు

వైఎస్సార్‌సీపీ లోక్‌సభాపక్ష నేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి




- సాధారణ ఖైదీలకు ఇచ్చే వసతులు కూడా నిరాకరించారు
- కోర్టు తీర్పు తర్వాతే నాకు సౌకర్యాలు కల్పించారు
- టీడీపీ కక్ష సాధింపులకు బెదిరే ప్రసక్తేలేదు.. తప్పుడు కేసులతో భయపెట్టాలనుకోవడం అవివేకం
- కష్ట కాలంలో అండగా నిలిచిన మాజీ సీఎం వైఎస్ జగన్‌కు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

- వివరాలు 14లో

ఇచ్ఛంపల్లికి షరతులతో ఓకే

ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశంలో తెలంగాణ స్పష్టీకరణ

- రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టులకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలి
- 152.17 టీఎంసీల మేర రాష్ట్ర అవసరాలకు రక్షణ కల్పించాలి



సాక్షి, హైదరాబాద్: గోదావరి-కావేరి అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా గోదావరిపై ఇచ్ఛంపల్లి వద్ద బరాజ్ నిర్మించి నీళ్లను తరలించేందుకు పలు షరతులతో రాష్ట్రం సమ్మతి తెలియజేసింది. గోదావరి జలాల్లో రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల వాటా నీళ్లను వినియోగించుకునేందుకు వీలుగా పెండింగ్ ప్రాజెక్టులకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది. ఛత్తీస్‌గఢ్‌కి కేటాయించిన నికర జలాల వాటాలో ఆ రాష్ట్రం వాడుకోకపోవడంతో మిగిలి ఉన్న 148 టీఎంసీల గోదావరి జలాలను ఈ ప్రాజెక్టులో భాగంగా తరలించేందుకు ఆ రాష్ట్ర అంగీకారం తీసుకోవాలని తెలిపింది. ఇచ్ఛంపల్లికి దిగువన తెలంగాణకు ఉన్న 152.17 టీఎంసీల అవసరాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ రక్షణ కల్పించాలని కోరింది. ఇచ్ఛంపల్లి బరాజ్‌తో సమ్మక్క సాగర్ బరాజ్ దిగువ భాగంలో ఎలాంటి వరద ముప్పు ఏర్పడకుండా భరోసా కల్పించాలని షరతు విధించింది. ఇచ్ఛంపల్లి బరాజ్‌ను నిర్మిస్తే కలిగే ప్రభావాలను విశ్లేషించడానికి సిమ్యులేషన్ అధ్యయనాలను జరపాలని

మిగతా 14వ పేజీలో ▶

కాళేశ్వరం పునరుద్ధరణకు డిజైన్లు ఇవ్వండి

- ఆసక్తి వ్యక్తీకరణ కోరిన నీటిపారుదల శాఖ
- డిజైన్లు సీడబ్ల్యూసీ ఆమోదించాల్సి ఉంటుందని వెల్లడి

14 లో




A quality product from
PAN BAHAR
చెడుపై ఎప్పటికీ
మంచిదే విజయం
మనసులో
बहार ఉంది
₹ 20 XL PACK
NEW PACK
ASHOK & CO.- PAN BAHAR LTD.
BAHAR
THE HERITAGE
PAN MASALA
దసరా పర్వదిన
శుభాకాంక్షలు
NO TOBACCO NICOTINE
CHEWING OF PAN MASALA IS INJURIOUS TO HEALTH. NOT FOR MINORS







వేములవాడలో కనుల పండువగా తెప్పోత్సవం

వేములవాడ: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేములవాడ రాజన్న ఆలయంలో బుధవారం రాత్రి అమ్మవారి తెప్పోత్సవం కనుల పండువగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అమ్మవారికి పూజలు చేసిన అనంతరం ధర్మగుండంలో మూడు ప్రదక్షిణలు చేశారు. స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఉత్సవాన్ని తిలకించారు.









“ఈ ప్రపంచంలో మనం నిజమైన శాంతిని నెలకొల్పాలంటే, మనం ఆ పనిని పిల్లలతో ప్రారంభించాలి.
– మహాత్మా గాంధీ

సాక్షి
గురువారం, 2 అక్టోబర్ 2025

ఇప్పటికీ వీడని సందేహాలు

బిహార్‌లో వివాదరహితంగా, పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలన్న సదుద్దేశం ఎన్నికల సంఘానికి(ఈసీ)కి ఉందా? మంగళవారం విడుదల చేసిన బిహార్ ఓటర్ల తుది జాబితా గమనిస్తే ఈ విషయంలో ఎవరికైనా సంశయం కలుగుతుంది. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లని ఆ జాబితా ప్రకటిస్తోంది. వివాదాస్పదమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట జూన్ 24న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభించే నాటికి బిహార్ ఓటర్ల సంఖ్య 7.89 కోట్లు. అంతకు ఆర్నెల్ల ముందు ప్రకటించిన ఆ జాబితాను కాదని మళ్లీ ఆదరా బాదరాగా ఈ సవరణ దేనికని విపక్షాలు ప్రశ్నించాయి. 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, అటుపై జాబితాలోకి ఎక్కిన వారిని సంశయ ఓటర్లుగా పరిగణించి వారి నుంచి వివిధ రకాల పత్రాలు కోరటం కొత్తగా అమల్లోకి తెచ్చిన ప్రక్రియ సారాంశం. దాని ప్రకారం 1987 జూలై 1 లేదా అంతకు ముందు జన్మించినవారు జనన ధ్రువీకరణ పత్రం లేదా పుట్టిన ఊరు ధ్రువీకరణ పత్రం ... లేదా రెండూ సమర్పించాలి. జూలై 1, 1987– డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు ఈ పత్రాలతో పాటు తల్లితండ్రుల్లో ఎవరో ఒకరి జనన లేదా ప్రాంత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ఆ తర్వాత జన్మించిన వారు తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు తల్లితండ్రులిద్దరివీ కూడా సమర్పించాలి. లేనట్టయితే జాబితాలో చోటుండబోదని ఈసీ ప్రకటించింది. సుప్రీంకోర్టు జోక్యంతో చివరకు ఆధార్‌ను చేర్చారు.

ఆగస్టు 1న ప్రకటించిన తొలి ముసాయిదా జాబితా ఓటర్ల సంఖ్యను 7.24 కోట్లుగా ప్రకటించినప్పుడు విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఆధార్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్న ధర్మాసనం సూచన అమలు చేసి తాజాగా ప్రకటించిన ముసాయిదాలో కూడా సంశయాలు తప్పలేదు. 2020 జూలైలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ – జనాభా జాతీయ కమిషన్ సంయుక్తంగా విడుదల చేసిన జనాభా అంచనా నివేదిక ప్రకారం బిహార్‌లో 18 ఏళ్లు, అంతకుపైబడి వయసున్న జనాభా 8.18 కోట్లు. తాజా ఓటర్ల జాబితా గమనిస్తే ఇందులో 76 లక్షలమంది ఓటర్లుగా నమోదు చేసుకోలేదనుకోవాలి. అయిదేళ్లనాటి కేంద్ర నివేదిక కేవలం అంచనాయే అనుకున్నా తాజాగా ప్రకటించిన ఓటర్ల జాబితాలోని సంఖ్య దానికి దరిదాపుల్లోనైనా ఉండొద్దా?

ఈసీ తీరుపై సంశయాలు వ్యక్తం కావటానికి మరో కారణముంది. సెప్టెంబర్ 1న గడువు ముగిసే సమయానికి ఓటర్ల జాబితాలో చేర్చమంటూ తమకు 16.93 లక్షల దరఖాస్తులు అందాయని సంస్థ స్వయంగా ప్రకటించింది. ఇకపై దరఖాస్తులు స్వీకరించేది లేదని కూడా చెప్పింది. మరి 21.53 లక్షలమంది కొత్త ఓటర్లు చేరారని ఇప్పుడెలా ప్రకటించారు? సెప్టెంబర్ 1 తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారనుకోవాలా? రెండింటి మధ్యా వ్యత్యాసం ఏకంగా 4.60 లక్షలుంది. మరి సంశయాలు రావా? దీనిపై వివరణనివ్వొద్దా? ఆ సంగతలా ఉంచి తొలగించిన 47 లక్షలమందిలో ఏయే కారణాలతో ఎంతమందిని తొలగించారన్న డేటా లేదు. ఈసీ అనుమానించినట్టు వాస్తవంగా ‘విదేశీయులు’గా ముద్రపడిన వారెందరు? ‘అనర్హులైన ఓటర్లు’గా పరిగణించి 3.66 లక్షలమందిని తొలగించామన్నారు. వీరంతా ‘విదేశీయులు’ అనుకోవాలా? ఏ పత్రమూ దాఖలు చేయలేని వారి మాటేమిటి? ఇక మృతులు, శాశ్వతంగా వలసపోయినవారు, రెండుచోట్ల నమోదైనవారు ఎందరన్న వర్గీకరణ కూడా లేదు. జిల్లాలవారీ డేటా సైతం ఇవ్వలేదు. పట్నా జిల్లాలో ఓటర్ల సంఖ్య 1.63 లక్షలు పెరిగిందని అక్కడి జిల్లా పాలనాయంత్రాంగం చెప్పింది. ఇతర జిల్లాల్లో తగ్గిందని చెప్పటం తప్ప వాటి వివరాలు లేవు.

ఇది ఇక్కడితో ఆగిపోదు. తొలగించిన పేర్లు, కొత్తగా చేర్చిన పేర్లు విపక్షాలు జల్లెడపట్టి ఈసీ ప్రకటించిన తుది జాబితా దుమ్ము దులుపుతాయి. దేశమంతటా ‘సర్’ అమలు చేస్తామని సంబరంగా ప్రకటించటం కాదు... బిహార్‌లో తలెత్తుతున్న సందేహాలకు ఈసీ సమాధానం చెప్పాలి. పారదర్శకంగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఈవీఎంలపై వచ్చిన సంశయాలను ఇంతవరకూ ఈసీ నివృత్తి చేయలేదు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను పెంచడానికి ఏం చేయబోతున్నారో చెప్పిందీ లేదు. ఈ దశలో ఈసీ చిత్తశుద్ధిని పార్టీలైనా, ప్రజానీకమైనా నమ్మగలరా?

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు
ఆశ్వయుజ మాసం, తిథి: శు.దశమి ప.2.43 వరకు, తదుపరి ఏకాదశి,
నక్షత్రం: ఉత్తరాషాఢ ఉ.6.08 వరకు, తదుపరి శ్రవణం,
వర్జ్యం: ప.10.15 నుండి 11.54 వరకు, దుర్ముహూర్తం: ఉ.9.10 నుండి 9.57 వరకు, తదుపరి ప.2.30 నుండి 3.17 వరకు,
అమృత ఘడియలు: రా.8.10 నుండి 9.43 వరకు, విజయదశమి.

సూర్యోదయం : 5.49
సూర్యాస్తమయం : 6.10
రాహుకాలం : ప.1.30 నుండి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుండి 7.30 వరకు

వంద సంవత్సరాల దేశసేవ

సందర్భం



నరేంద్ర మోదీ
భారత ప్రధాని

ఓ శతాబ్దం కిందట విజయదశమి పర్వదినాన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించింది. అయితే, ఇది కొత్తగా సృష్టించినదేమీ కాదు... ప్రాచీన సంప్రదాయానికి నవ్య వ్యక్తీకరణ మాత్రమే. భారత నిరంతర జాతీయ చైతన్యం కాలానుగుణంగా భిన్న రూపాల్లో, విభిన్న సవాళ్లను ఎదుర్కొంటూ ఇలా అవతరించింది. ఆ కాలాతీత జాతీయ చైతన్యానికి మన కాలపు ప్రతిరూపమే ఈ సంఘ్. ఇటువంటి సంఘ్ శతాబ్ది వేడుకలలో భాగస్వాములం కావడం మన తరం స్వయంసేవకుల అదృష్టం. దేశానికి, ప్రజలకు సేవ దిశగా ప్రతినబూని, అంకిత భావంతో ముందుకు సాగుతున్న అసంఖ్యాక స్వయం సేవకులకు ఈ చారిత్రక సందర్భంలో నా శుభాకాంక్షలు. సంఘ్ స్థాపకుడు, మనందరి మార్గదర్శకుడు అయిన డాక్టర్ హెడ్గేవార్‌జీకి నా సగౌరవ ప్రణామాలు అర్పిస్తున్నాను. వందేళ్ల ఈ అద్భుత పురోగమనాన్ని స్మరించుకోవడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తపాలా బిళ్లతో పాటు స్మారక నాణాన్ని కూడా ఆవిష్కరించింది.

వ్యక్తి వికాసం.. దేశ పురోగమనం

మానవ నాగరికతలన్నీ గొప్ప నదీ తీరాల్లోనే పరిఢవిల్లాయి. అదే తరహాలో సంఘ్ ప్రభావంతో లెక్కలేనన్ని జీవితాలు చరితార్థమయ్యాయి. ఒక నది తాను తడిపిన ప్రతి అంగుళం నేలనూ సుసంపన్నం చేస్తుంది. అదే విధంగా సంఘ్ కూడా దేశంలోని ప్రతి మూలనూ, సమాజంలో ప్రతి రంగాన్నీ పెంచి పోషించింది. ఒక నదీ ప్రవాహం పలు విధాలుగా చీలి తన ప్రభావాన్ని మరింతగా విస్తరింపజేస్తుంది. సంఘ్ ప్రయాణం కూడా ఇలాంటిదే. వివిధ అనుబంధ సంస్థల ద్వారా విద్య, వ్యవసాయం, సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మహిళా సాధికారత సహా జీవితంలోని అనేక రంగాల్లో సంఘ్ తన సేవానిరతిని రుజువు చేసుకుంది. ‘‘వ్యక్తి వికాసం నుంచి దేశ వికాసం, వ్యక్తిత్వ నిర్మాణంతో దేశ పురోగమనం’’... ఇదీ సంఘ్ అనుసరించిన పంథా!

> డాక్టర్ హెడ్గేవార్‌జీ సహా అనేకమంది స్వయంసేవకులు స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. పలువురు స్వాతంత్ర్య యోధులకు సంఘ్ మద్దతునిస్తూ రక్షణగానూ నిలిచింది. స్వాతంత్ర్యం తర్వాత కూడా దేశం కోసం తన వంతు కృషిని కొనసాగించింది.

దేశభక్తికి మారుపేరు

ఆవిర్భవించిన మరుక్షణం నుంచే దేశ ప్రాధాన్యాన్నే తన ప్రాథమ్యంగా సంఘ్ పరిగణించింది. డాక్టర్ హెడ్గేవార్ సహా అనేకమంది స్వయంసేవకులు స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. డాక్టర్ హెడ్గేవార్ స్వయంగా అనేకసార్లు జైలుకు వెళ్లారు. పలువురు స్వాతంత్ర్య సమరయోధులకు సంఘ్ మద్దతునిస్తూ రక్షణగానూ నిలిచింది. స్వాతంత్ర్యం తర్వాత కూడా దేశం కోసం తన వంతు కృషిని కొనసాగించింది. దేశభక్తికి, సేవకు మారుపేరుగా ‘సంఘ్’ నిలిచింది. దేశ విభజన సమయంలో లక్షలాది కుటుంబాలు ఆశ్రయం కోల్పోయిన వేళ... స్వయంసేవకులు ముందుకొచ్చి శరణార్థులకు సేవలందించారు. పరిమిత వనరులే ఉన్నప్పటికీ... ప్రతి విపత్తు సమయంలోనూ ఆపన్న హస్తం అందించే వారిలో స్వయంసేవకులు ముందుంటారు. వారి దృష్టిలో ఇవి ఉపశమన చర్యలు మాత్రమే కాదు... దేశ చేతనను బలోపేతం చేయడం కూడా!

ఆర్ఎస్ఎస్ @ 100



1939లో జరిగిన ఆరెస్సెస్ మీటింగులో తొలినాళ్ల తన అనుచరులతో హెడ్గేవార్ (కూర్చున్నవారిలో ఎడమ నుంచి రెండో వ్యక్తి)

వివక్షకు వ్యతిరేకంగా పోరాటం

శతాబ్ద కాలపు ప్రయాణంలో సమాజంలోని వివిధ వర్గాల్లో స్వచేతననూ, ఆత్మవిశ్వాసాన్నీ సంఘ్ జాగృతం చేసింది. దశాబ్దాలుగా గిరిజన వర్గాల సంప్రదాయాలు, ఆచారాలు, విలువలను పరిరక్షించి, పెంపొందించడానికి అంకితమైంది. నేడు సేవా భారతి, విద్యా భారతి, ఏకల్ విద్యాలయాలు, వనవాసీ కల్యాణ్ ఆశ్రమ్ వంటి సంస్థలు గిరిజన వర్గాల సాధికారతకు మూలస్తంభాలుగా నిలిచాయి. కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలు శతాబ్దాలుగా హిందూ సమాజానికి సవాళ్లుగా ఉన్నాయి. డాక్టర్ హెడ్గేవార్‌జీ కాలం నుంచి నేటి వరకు.. ప్రతీ స్వయం సేవక్, ప్రతీ సర్ సంఘ్ చాలక్ ఈ వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. ‘‘అంటరానితనం తప్పు కాకపోతే, ప్రపంచంలో మరేదీ తప్పు కాదు’’ అని పూజ్య బాలసాహెబ్ దేవరస్‌జీ ప్రకటించారు. అనంతరం పూజ్య రజ్జు భయ్యాజీ, పూజ్య సుదర్శన్‌జీ కూడా ఈ సందేశాన్ని ముందుకు తీసుకెళ్లారు. ‘అందరికీ ఒకే బావి, ఒకే గుడి, ఒకే శ్మశానవాటిక’ ఉండాలంటూ ప్రస్తుత సర్ సంఘ్‌చాలక్ గౌరవ మోహన్ భాగవత్‌జీ ఐక్యత దిశగా స్పష్టంగా పిలుపునిచ్చారు. శతాబ్దం కిందట సంఘ్ ఏర్పడిన వేళ నాటి అవసరాలు, సవాళ్లు నేటి కాలానికి భిన్నంగా ఉన్నాయి. నేడు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తున్న కొద్దీ కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. మన ఐక్యతను భగ్నం చేసే కుట్రలు, చొరబాట్లు, ఇంకా ఎన్నింటినో ప్రభుత్వం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. వీటిని సమర్థంగా ఎదుర్కోవడం కోసం ఆర్ఎస్ఎస్ కూడా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయడం సంతోషదాయకం.

తదుపరి శతాబ్దికి సమాయత్తం

సంఘ్ ప్రవచిస్తున్న ‘పంచ పరివర్తన్’... నేటి సవాళ్లను అధిగమించే మార్గాన్ని ప్రతి స్వయం సేవకుడికీ నిర్దేశిస్తుంది. అవి: 1. స్వబోధ: వలసవాద మనస్తత్వం నుంచి విముక్తులమయ్యేలా, మన వారసత్వ ఘనతను గర్వంగా ప్రకటించుకునేలా, స్వదేశీ సూత్రాన్ని పురోగమింపజేసేలా ఈ ‘స్వీయ అవగాహన’ దోహదపడుతుంది. 2. సామాజిక సామరస్యం: అణగారిన వర్గాలకు ప్రాధాన్యమిచ్చి సామాజిక న్యాయంపై భరోసా కల్పించడం ద్వారా సామాజిక సామరస్యం సాకారమవుతుంది. మన సామాజిక సామరస్యానికి పెనుసవాలుగా పరిణమించిన చొరబాట్ల సమస్యను పరిష్కరించడం కోసం ఉన్నత స్థాయి జనాభా మిషన్ (హై పవర్డ్ డెమోగ్రఫీ మిషన్)ను ప్రభుత్వం ప్రకటించింది. 3. కుటుంబ ప్రబోధన్: మన సంస్కృతికి పునాది అయిన కుటుంబ వ్యవస్థను కుటుంబ విలువలు బలోపేతం చేస్తాయి. 4. నాగరిక్ శిష్టాచార్: సామాజిక స్పృహ, బాధ్యతా భావం ప్రతి పౌరుడి లోనూ జాగృతం కావాలి. 5. పర్యావరణ్: రాబోయే తరాల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడం కోసం పర్యావరణ సంరక్షణ అత్యంత ముఖ్యమైనది. ఈ ఐదు సంకల్పాల నిర్దేశంలో... తదుపరి శతాబ్దిలోకి ప్రయాణాన్ని ‘సంఘ్’ నేడు ప్రారంభించింది. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడంలో సంఘ్ కృషి కీలకం. మరోసారి ప్రతి స్వయం సేవకుడికీ నా శుభాకాంక్షలు. ◆

> భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తున్న కొద్దీ కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. ఐక్యతను భగ్నం చేసే కుట్రలు, చొరబాట్లు ఎన్నింటినో ప్రభుత్వం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. వీటిని సమర్థంగా ఎదుర్కోవడం కోసం ఆర్ఎస్ఎస్ కూడా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది.

ఉద్యమంలో సాంస్కృతిక ఆయుధం

దసరా (విజయ దశమి) పండుగ భారత స్వాతంత్ర్యోద్యమంలో ముఖ్యమైన సాంస్కృతిక, రాజకీయ సాధనంగా ఉపయోగించబడింది. ఈ పండుగ ‘మంచి చెడు మీద విజయా’న్ని సూచించడం వల్ల, బ్రిటిష్ వలస పాలనను ‘చెడు’గా చిత్రీకరించి, జాతీయవాద భావాలను రేకెత్తించడానికి సహాయపడింది. ఇది ప్రజలను ఐక్యం చేసే బలమైన వేదికగా మారింది. ముఖ్యంగా బాల గంగాధర్ తిలక్ (1893–1905) దసరా, గణేష్ చతుర్థి ఉత్సవాలను బ్రిటిష్ పాలనకు వ్యతిరేక ప్రచార వేదికలుగా ఉపయోగించారు. బ్రిటిష్‌వారు పెద్ద సమావేశాలను నిషేధించడంతో తిలక్ ఈ పండుగలను ‘సాంస్కృతిక ఉత్సవాలు’గా మార్చి, ప్రజల మధ్య ఐక్యత, దేశభక్తి ప్రోత్సహించారు. రామ్ లీలా నాటకాల ద్వారా స్వరాజ్ (స్వయం పాలన) భావాన్ని వ్యాప్తి చేశారు. ముంబైలో 1890లలో ఈ ఉత్సవాలు జాతీయవాద కార్యక్రమాలుగా మారాయి, ఇది బ్రిటిష్ అధికారులకు ఆందోళన కలిగించింది. ఇది స్వదేశీ ఉద్యమానికి (1905) మార్గదర్శకంగా మారింది. ఇక్కడ దసరా ఊరేగింపులు బ్రిటిష్ వస్తువుల బహిష్కారానికి ప్రేరణగా మారాయి. తిలక్ ఈ పండుగలను ‘ప్రజల సమావేశాలు’గా మార్చి, జాతీయవాదాన్ని ప్రజలలో రేకెత్తించారు.

గాంధీజీ దసరా ‘విజయ’ సందేశాన్ని బ్రిటిష్ పాలనపై పోరాటంగా ప్రతీకాత్మకంగా ఉపయోగించారు. స్వదేశీ ఉద్యమం (1905–1911)లో దసరా సమయాన్ని బ్రిటిష్ వస్తువుల బహిష్కారానికి వాడుకున్నారు. రావణ దహనాన్ని ‘బ్రిటిష్ వలస వ్యవస్థను తగులబెట్టడం’గా చిత్రీకరించారు, ఇది ప్రజలలో బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి పట్టుదలను పెంచింది. దసరా ‘మంచి... చెడు మీద విజయా’న్ని స్వరాజ్‌తో పోల్చారు.

19వ శతాబ్దంలో మైసూర్ మహారాజులు దసరాను రాజకీయంగా ఉపయోగించారు, ఇది బ్రిటిష్‌కు వ్యతిరేకంగా ఐక్యతను పెంచింది. 1857 సిపాయిల తిరుగుబాటు తర్వాత, బ్రిటిష్ వారు దసరాను ‘సాంస్కృతిక ఉత్సవం’గా గుర్తించారు, కానీ జాతీయవాదులు దాన్ని ‘ప్రతిఘటన’కు ప్రతీకగా మార్చారు.

ఆనాటి స్వాతంత్ర్యోద్యమంలో దసరా పండుగను వాడుకున్న తీరుకూ నేడు రాజకీయ వాదులు మతపరమైన పండుగలను వాడుకుంటున్న తీరుకూ మధ్య స్పష్టమైన వ్యత్యాసాలు ఉన్నాయి. సమాజంలో విభజన, రాజకీయ లబ్ధి వంటి వాటి కోసం రాజకీయ పార్టీలు, కొన్ని సంస్థలు, పండుగల సందర్భాలను మైనారిటీల (ముఖ్యంగా ముస్లింలు, క్రైస్తవులు)పై విద్వేషాన్ని రెచ్చగొట్టడానికి ఉపయోగిస్తున్నాయి. ఇది ఎన్నికలలో లబ్ధి పొందడానికి, హిందుత్వ ఐడియాలజీని వ్యాప్తి చేయడం కోసం జరుగుతున్న తంతు.

పండుగలు సమాజ ఐక్యత, శాంతి, సామాజిక సంస్కరణలను ప్రోత్సహించే అవకాశాలుగా మారాలి. ప్రజాతంత్ర వాదులు, లౌకిక శక్తులు పండుగలలో జోక్యం చేసుకోవాలి. విద్వేషాన్ని నిలువరించాలి. పండుగల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, సోషల్ మీడియా ద్వారా తమ శ్రేణులకు శాంతి సందేశాలు వ్యాప్తి చేయమని చెప్పడం వంటి కార్యకలాపాల ద్వారా పండుగల నిజమైన స్ఫూర్తిని జనంలోనింపి, విద్వేషాలను అడ్డుకోవచ్చు.

– డా॥ కె. రమాప్రభ | సామాజిక కార్యకర్త

తమిళ రాజకీయాల తొక్కిసలాట

తమిళనాట కరూర్‌లోని వేలుసామిపురంలో హీరో విజయ్ రాజకీయ ర్యాలీలో విషాద ఘటన జరిగి నాలుగు రోజులు గడిచాయి కానీ, దానిపై ఆరోపణలు, ప్రత్యారోపణలు మాత్రం సమీప భవిష్యత్తులో సమసిపోయేలా లేవు. విజయ్ కొత్త రాజకీయ పార్టీ ‘తమిళగ వెట్రి కళగం’ (టీవీకే) నేతలపై వరుస ఎఫ్.ఐ.ఆర్.లు, రకరకాల కోర్టు కేసులు, రాష్ట్ర ప్రభుత్వ పక్షాన జ్యుడిషియల్ కమిషన్, బాధితులకు అండ పేరిట వివిధ రాజకీయ పార్టీల సందర్శనలు, కేంద్రంలోని పాలక ఎన్డీఏ కూటమి పక్షాన నటి హేమమాలిని సారథ్యంలో 8 మంది ఎంపీల బృందం క్షేత్రస్థాయి పర్యటన... ఇలా ఆగకుండా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. విజయ్‌పై చెప్పులు విసరడం దగ్గర నుంచి ర్యాలీ వేళ విద్యుత్ సరఫరాకు అంతరాయం దాకా అనేక అంశాలు, కుట్ర ఉందనే అభియోగాలు ఒక్కొక్కటిగా వస్తున్నాయి. దుర్ఘటనపై సీబీఐ విచారణ జరపాలని విజయ్ కోరుతుంటే, సుప్రీంకోర్ట్ సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాత విచారణ కావాలని ఎన్డీఏ డిమాండ్ చేస్తోంది.

మామూలుగా సినీ స్టార్ వస్తున్నారంటేనే భారీ జన సందోహం ఉంటుంది. ఇప్పుడు విజయ్ ఓ రాజకీయ నేత కూడా! త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా రాజకీయపార్టీ, దాని అధినేత సభలు పెట్టడం సహజం. దానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, దాని చెప్పుచేతల్లోని పోలీసు యంత్రాంగానిది. అందులోనూ వారాంతంలో రోడ్ షో అంటే, అభిమాన నాయకుణ్ణి చూసేందుకు పిల్లాపాపలతో సహా జనం మరింతగా తరలి వస్తారు. అంత పెద్దయెత్తున జనం వస్తుంటే, కచ్చితంగా మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు అవసరం. క్రేజున్న విజయ్ సభలకు మద్రాసు హైకోర్ట్ అందుకు కొన్ని నిబంధనలు పెట్టింది. అవన్నీ తు.చ. తప్పక పాటించాల్సిందే! అదే సమయంలో కరూర్ ఘటనలో ప్రభుత్వ, పాలనా యంత్రాంగాల ఘోర వైఫల్యాలను విస్మరించలేం. అనుమతులు ఇవ్వడం దగ్గర నుంచి అత్యవసర రక్షణ వరకు అన్నీ చూసుకోవాల్సిన పోలీసు, ప్రభుత్వ యంత్రాంగాలు ఆ బాధ్యతల నుంచి తప్పించుకొని, సభ పెట్టిన వారిదే తప్పంటూ నెపం నెట్టివేయాలని చూస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. కుట్ర ఉందనే వాదనకు బలం చేకూరుస్తున్నాయి. అదే నిజమైతే, అంతకన్నా దుర్మార్గం మరొకటి ఉండదు.



◆ కరూర్ ఘటనలో ప్రభుత్వ, పాలనా యంత్రాంగాల ఘోర వైఫల్యాలను విస్మరించలేం. అనుమతుల దగ్గర నుంచి అత్యవసర రక్షణ వరకు అన్నీ చూసుకోవాల్సింది పోలీసు, ప్రభుత్వ యంత్రాంగాలే. ఆ బాధ్యతల నుంచి తప్పించుకొని, నెపం నెట్టివేయాలని చూస్తే కుదరదు.

నిజానికి, మరో సినీ హీరో స్వర్గీయ విజయ్‌కాంత్ ఆ మధ్య కొన్నేళ్ళ క్రితం తన డీఎండీకె పార్టీతో మెరుపులు మెరిపించినప్పటికీ, తమిళనాట రాజకీయాలంటే ప్రధానంగా రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు డీఎంకె, అన్నా డీఎంకెల మధ్యనే నడుస్తుంటాయి. కాంగ్రెస్, బీజేపీ లాంటి జాతీయ పార్టీలది సహాయ పాత్రే. సీమాన్ నేతృత్వంలోని ఎన్టీకే, అలాగే పీఎంకే లాంటి ఇతర పార్టీలది మరీ చిన్న పాత్ర. అలాంటి ద్రవిడ రాజకీయాల తమిళనాట ‘ఇళయ దళపతి’ (యువ దళపతి) విజయ్ పార్టీ పెట్టడం కుదుపు తెచ్చింది. రాజకీయ రంగప్రవేశంపై సుదీర్ఘ కాలం దోబూచులాడిన సూపర్‌స్టార్ రజనీకాంత్ మిడిల్‌డ్రాప్‌తో ఖాళీగా ఉన్న స్థానంలోకి దూసుకువచ్చారీ ఇళయ దళపతి.

విజయ్ ఇప్పటికే తమిళనాట రెండు రాష్ట్ర స్థాయి మహాసభలు పెట్టారు. రెండు వీకెండ్ రోడ్ షోలూ చేశారు. ఎక్కడకు వెళ్ళినా జనసందోహమే! గతంలో అన్నా డీఎంకె సంస్థాపకుడైన సినీ హీరో ఎమ్జీఆర్ కాలంలో లాగా ఇప్పుడు విజయ్ సభలకు అభిమాన గణం వెల్లువెత్తుతున్నారు. ప్రధానంగా పాతికేళ్ళ లోపు యువతీ యువకులు తమ అభిమాన హీరోను దగ్గర నుంచి చూడాలని ఉరకలెత్తుతున్నారు. ఫలితంగా, విజయ్ ఇటు పాలక డీఎంకెను కలవరపరచడమే కాక, అటు 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో పొత్తుతో గద్దెనెక్కాలని ఆశలు పెట్టుకున్న ప్రతిపక్షం అన్నాడీఎంకె వ్యూహానికీ పెను సవాలయ్యారు. అలాంటి వేళ సెప్టెంబర్ 27న కరూర్‌లో వీకెండ్ రోడ్ షోలో జరిగిన తొక్కిసలాట అనూహ్యంగా బ్రేకులు వేసింది.

కుంభమేళా తొక్కిసలాట ఘటన లాంటివన్నీ ఇటీవలి చేదు జ్ఞాపకాలే. అయితే, 41 మంది దుర్మరణానికీ, పదులసంఖ్యలో క్షతగాత్రులకూ కారణమైన కరూర్ ఘటన తమిళ రాజకీయ సభలలో కనీవినీ ఎరుగనిది. ఆ దుర్ఘటనతో ప్రాన్పడిపోయిన విజయ్ తక్షణమే 2 ఎయిర్‌పోర్టుల వద్దా మీడియాతో మాట్లాడకున్నా, తర్వాత సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబాలకు రూ. 20 లక్షలు, గాయపడ్డ వారికి రూ. 2 లక్షల వంతున నష్టపరిహారం చెల్లించారు. పరామర్శకు ఆయన వెళ్ళాలనుకున్నా, పరిస్థితి సద్దుమణగకుండా రావద్దన్న ప్రభుత్వసూచనను మన్నించక తప్పలేదు. రెండు వారాల పాటు రోడ్ షోలనూ వాయిదా వేసుకున్నారు. ర్యాలీ నిర్వహించిన రాజకీయ పార్టీ నైతిక బాధ్యతను ఎవరూ కాదనలేరు. కానీ, కరూర్ ఘటన మొత్తానికీ విజయ్‌నే దోషిని చేస్తూ, కొందరు ప్రత్యక్షంగానూ, మరికొందరు పరోక్షంగానూ వ్యాఖ్యలు చేయడమే విడ్డూరం.

ఒకవేళ సభా నిర్వాహకులు నియమాలను పాటించడం లేదనుకుంటే, స్పష్టమైన రుజువులు చూపి, వారిని వారించాలి. అంతే కానీ, జరగకూడనిది జరిగాక తప్పంతా వాళ్ళదే అంటే ఒప్పదు. ‘‘పోలీసులు పూర్తిస్థాయిలో భద్రత కల్పించి ఉంటే ఇంత పెద్ద సంఖ్యలో మరణాలు చోటు చేసుకుని ఉండేవి కావు. ఇకనైనా పోలీసులు అధికార పక్షానికి ఓ న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం అన్నట్టు వ్యవహరించకుండా ఉంటే మంచిది’’ అని ప్రధాన ప్రతిపక్షమే వ్యాఖ్యానించడం గమనార్హం. రాజకీయ ఆరోపణలు చేయాలే తప్ప తమిళ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే క్రేజున్న విజయ్‌ను ప్రత్యక్షంగా బాధ్యుణ్ణి చేస్తే, ఆయనను వేధిస్తున్నారన్న భావన జనంలో కలిగి అది తమకే ఎదురు కొడుతుందన్న ఎరుక పాలక పక్షానికీ లేకపోలేదు. అందుకే, పార్టీలన్నీ తమ స్వార్థప్రయోజనాలకు తగ్గ ప్రకటనలిస్తూ, ప్రజల్లో మార్కులు కొట్టేసే పనిలో తలమునకలయ్యాయి. ఏమైనా, రాజకీయ ర్యాలీలలో భద్రతా ప్రమాణాలు కీలకమనీ, జవాబుదారీతనం అత్యవసరమనీ కరూర్ దుర్ఘటన మరోసారి గుర్తు చేసింది. అందుకు, పాలకులే ప్రధాన బాధ్యత తీసుకోక తప్పదు.

– ఆర్. పర్వతవర్ధని | కోయంబత్తూరు

డేటా పాయింట్

మన స్టోరేజీ 3 శాతమే!

ప్రపంచ డేటా డిమాండ్‌లో 20 శాతం మనదేశం నుంచే ఉన్నప్పటికీ... మనదేశ డేటా సెంటర్లలో స్టోర్ అవుతున్నది 3 శాతమే. ఈ విషయంలో అత్యధిక స్థాపిత సామర్థ్యంతో అమెరికా మొదటి స్థానంలో ఉంది.




దేశం / ప్రాంతాల వారీగా సామర్థ్యం (మెగావాట్లలో)

దేశం / ప్రాంతం	సామర్థ్యం (మెగావాట్లలో)
అమెరికా	16,363
చైనా	4,500
యూరప్	4,231
ఆసియా పసిఫిక్	1,561
ఆస్ట్రేలియా	1,300
యూకే	1,228
భారత్	1,030

ఆధారం: కోటక్ మ్యూచువల్ ఫండ్ నివేదిక

అమ్మ అనుగ్రహం




ఇల్లు కదలనివ్వని ఎండల తాపం కొన్నాళ్ళు వేధించి, అది వెనకపట్టు పట్టగానే కార్యారంభాలను ‘నీరు’గార్చే వర్షరుతువు కొన్నాళ్ళు బాధించింది. ఇప్పుడు అదీ గడిచిపోయింది. అన్నివిధాలా ఆహ్లాదకరమైన ఆశ్వయుజ మాసం అరుదెంచింది. కనుక, ఇంక కార్యసాధనకు కాలం ప్రాతికూల్యత లేదు. ప్రయత్నం కొద్దీ ఫలం! ఇక, విఘ్నాల గురించి శంకా, వైఫల్యాల గురించి జంకూ లేకుండా సంకల్పాలు సిద్ధింపజేసుకొనేందుకు వడివడిగా అడుగులు వేయవచ్చు. అయితే మొదట వేయవలసిన అడుగు అమ్మలగన్న అమ్మ అయిన అమ్మవారి మందిరం వైపు! అమ్మ అనుగ్రహం ఉంటే – ఉంటేనే! – అన్నీ ఉన్నట్టు అని ఆస్తికుల నమ్మకం. లోకమంతా **‘యతో కృష్ణః తతోజయః’** అంటుంటే, ఆ శ్రీకృష్ణుడు మహాభారత యుద్ధారంభంలో అర్జునుడికి చెప్పిన రహస్యం, ‘యుద్ధంలో గెలవాలంటే, ముందు దుర్గాదేవిని ప్రార్థించి, ఆపైన రథం ఎక్కి విల్లు పట్టు’ అని! అర్జునుడిని విజయుడినిగా మార్చిన శ్రీకృష్ణుడి అనేక ఉపదేశాలలో అతి ముఖ్యమైనది ఇది.

కార్యసాధనకు కావలసిన శక్తియుక్తులనూ, శారీరక మానసిక సంసిద్ధతనూ ప్రసాదించిన సకల శక్తి ప్రదాత్రి అయిన జగన్మాతకు కృతజ్ఞతా పూర్వకంగా ముందు నమస్కరించి, కార్యారంభం చేయటం సంస్కారవంతమైన పద్ధతి. కార్యసిద్ధికి సామర్థ్యం సగం బలమైతే, సగం బలం ఉత్సాహ శక్తి! సమర్థత ఉన్నపట్టాన మారదు. ఉత్సాహమా? అనుకూలమైన దేశకాలాలు ఎంచుకొని, అమ్మవారిని అర్చించి, ఆశీర్వాదం పొందిన వారికి ఉత్సాహ శక్తి అప్పటికప్పుడు ఇనుమడిస్తుంది. ‘దేవి నా పట్ల ప్రసన్నురాలై, నాకు తోడుగా నా పక్షాన ఉంది’ అన్న గట్టి నమ్మకం ఆత్మవిశ్వాసాన్ని అపారంగా పెంపుజేస్తుంది. సత్సంకల్పమూ, శక్తివంచన లేని సన్నద్ధతా, ఆత్మవిశ్వాసమూ, ఆపైన దైవబలమూ సమకూడిన చోట పరాజయానికి తావుండదు. అమ్మవారు అపరాజితా దేవిగా విజయోత్సాహంతో ఆబాలగోపాలాన్నీ అనుగ్రహించే విజయదశమి శుభదినాన, ఆమెను పూజించి, ఏ సత్కార్యం ఆరంభించినా అఖండ విజయమే! విజయీ భవ! దిగ్విజయీ భవ!!

– ఎం. మారుతి శాస్త్రి

లోకల్ బ్రాండ్స్‌కు సై!



స్థానిక బ్రాండ్స్ నుంచే నిజాయితీగా సమాచారం

మహిళలు నడిపే వ్యాపారాలకు యూత్ మద్దతు

సహజ పదార్థాలతో తయారైన వాటివైపే మొగ్గు

ఆఫ్‌లైన్ షాపింగ్‌కు దక్షిణ భారత కస్టమర్ల ఆసక్తి

ఒక్కో ప్రాంతం, తరం, స్త్రీ, పురుషులను బట్టి కొనుగోలు తీరుతెన్నులు మారుతున్నాయి. మహిళల నేతృత్వంలోని బ్రాండ్స్‌కు ఉత్తర భారతంలో ఆదరణ ఎక్కువ. దక్షిణాది కస్టమర్లు సంప్రదాయానికి పెద్దపీట వేస్తున్నారు. అంతేకాదు ఆఫ్‌లైన్ షాపింగ్‌కు మొగ్గుచూపుతున్నారు. భారతీయ వినియోగదారుల కొనుగోలు తీరును, ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి.. అంతర్జాతీయ మార్కెట్ పరిశోధన సంస్థ 'యూగోవ్' సహకారంతో 18 రాష్ట్రాల్లోని 5,000 మంది వినియోగదారులతో వెంచర్ క్యాపిటల్ సంస్థ 'రుకమ్ క్యాపిటల్' నిర్వహించిన ఆన్‌లైన్ సర్వేలో అనేక ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి.

- సాక్షి, స్పెషల్ డెస్క్

ప్రాంతం బట్టి ప్రాధాన్యతలు

పశ్చిమ భారతం: స్వదేశీ బ్రాండ్స్ అంటే మక్కువ. పండుగ సమయంలో కార్డ్ ఆధారిత చెల్లింపులు అధికం. ఏఐ/వర్చువల్ ట్రై-ఆన్స్ ప్రయత్నించడం అంటే విపరీతమైన ఆసక్తి. సంస్కృతి, స్థానిక ఉత్పత్తులు, పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ఇష్టపడుతున్నారు.

తూర్పు భారతం: పర్యావరణ అనుకూల, మన్నికగల ఉత్పత్తులకు మొగ్గు చూపుతారు. కూపన్స్, సేల్ డేస్, బహుమతులను కోరుకునే కస్టమర్లు. సాంస్కృతిక విలువలు, ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులను ఇష్టపడతారు.

ఉత్తర భారతం: మహిళల నేతృత్వంలోని బ్రాండ్స్‌కు ఆదరణ ఎక్కువ. కంపెనీలతో భావోద్వేగ బంధం ఉంది.. ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం అధికం. ప్రకటనలను ఇట్టే గ్రహిస్తారు.

దక్షిణ భారతం: సంప్రదాయానికి పెద్దపీట వేస్తారు. దుకాణాలకు వెళ్లి షాపింగ్ చేయడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఉత్పత్తులపట్ల వ్యామోహంతోనే కొనుగోళ్లు అధికం. సెలబ్రిటీలు చేశారు కదా అని ఆ ప్రకటనల ఆధారంగా కొనుగోళ్లు చేయడం తక్కువ. అత్యధిక శాతం మంది పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- ఆరోగ్యం, సంరక్షణ విభాగంలో పూర్తిగా సహజ పదార్థాలతో తయారు చేసిన ఉత్పత్తులను అందించే బ్రాండ్స్‌నే ఇష్టపడతామని 100% మంది చెప్పడం విశేషం. పర్యావరణ అనుకూల ఉత్పత్తులకే ప్రాధాన్యత అని 76% మంది స్పష్టం చేశారు.
- 50% కంటే ఎక్కువ మంది.. పండుగల సమయంలో ఆరోగ్యకరమైన స్నాక్స్ కొనాలని భావిస్తున్నారు. 40% మంది చక్కెర రహిత ప్రత్యామ్నాయాలను ఎంచుకున్నారు.
- ప్రథమ శ్రేణి నగరాల్లోని వినియోగదారుల్లో 57% మంది ఆరోగ్యకరమైన స్నాక్స్, 41% మంది చక్కెర రహిత స్వీట్లను ఎంచుకున్నారు. తృతీయ శ్రేణి నగరవాసుల్లో 65% మంది సంప్రదాయ స్వీట్లను తింటామని తెలిపారు.

మహిళలను ప్రోత్సహించేలా..

- 58% మంది స్థానిక/స్వదేశీ బ్రాండ్స్‌ను ఇష్టపడుతున్నారు.
- కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల నిబద్ధత ఉండే, అధిక వ్యయం చేసే కంపెనీల ఉత్పత్తులు కొనేందుకు 56% మంది ఆసక్తి చూపారు.
- కొత్త స్టార్టప్స్‌ను ప్రోత్సహించేందుకు చాలామంది ముందుకు వచ్చారు. వారి నుంచి ఉత్పత్తులు కొనేందుకు తాము సిద్ధమని 43% మంది వెల్లడించారు.
- మహిళలు నడిపే వ్యాపారాల నుంచి మాత్రమే షాపింగ్ చేస్తామని 68% మంది మిలీనియల్స్, జెన్-జీ తరం వాళ్లు చెప్పడం విశేషం.
- 14% మంది 20–30% అధిక ధర చెల్లించడానికి సిద్ధం.
- పండుగ షాపింగ్ విషయానికి వస్తే ప్రథమ శ్రేణి నగరాల్లో స్వదేశీ బ్రాండ్స్ వైపు 61% మొగ్గు చూపుతున్నారు.
- స్థానిక బ్రాండ్లు రోజువారీ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందిస్తున్నాయి. నిజాయితీగా ఈ కంపెనీలిచ్చే ప్రామాణిక సమాచారాన్ని అభినందిస్తున్నట్లు 76% మంది తెలిపారు.
- ఇతర దేశాల్లో లేదా సంస్కృతిలో ప్రసిద్ధి చెందిన ఉత్పత్తులను విక్రయించే బ్రాండ్స్ నుంచి కొనుగోలు చేసినట్టు 59% మంది చెప్పారు.

వీటి ఆధారంగా..

బ్రాండ్ ఎంపిక, కొనుగోలును ఏయే అంశాలు ప్రభావితం చేస్తున్నాయంటే..

- 48% ఈ-కామర్స్ పోర్టల్స్‌లో సేల్ డేస్
- 47% ఫెస్టివ్ సేల్ / ఎండ్ ఆఫ్ సీజన్ సేల్
- 47% ఆఫర్లు, డిస్కౌంట్లకు గూగుల్/ఆన్‌లైన్‌లో సెర్చ్
- 42% బ్రాండ్ వెబ్‌సైట్లలో ఆఫర్లు

అందుకే కొనడంలేదు

బ్రాండ్ ఉత్పాదన కొనుగోలుకు నిరోధకాలు

కాలక్రమేణా ఉత్పత్తి నాణ్యత మారుతోంది	29%	ఈ బ్రాండ్ ఉత్పత్తులు ఆరోగ్యానికి మంచివి కావు 25%
తక్కువ ధరకు ఇలాంటి ఉత్పత్తి దొరికింది	28%	
కస్టమర్ కేర్ నుంచి కరువైన ప్రతిస్పందన	26%	
షిప్పింగ్ ఆలస్యం / అధిక చార్జీలు	25%	

జెన్-జీ కొనుగోళ్ల తీరు (శాతాల్లో)

విభాగం	ఆన్‌లైన్	ఆఫ్‌లైన్
హెల్త్, వెల్‌నెస్	53	47
వంటింటికి సంబంధించినవి	58	42
ఆహారం, పానీయాలు	32	68
ఫ్యాషన్ యాక్సెసరీస్	41	59
పెంపుడు జంతువులు	63	37



యాదగిరీశుడి సన్నిధిలో హైకోర్టు జడ్జి

యాదగిరిగుట్ట: తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ ఎన్.నర్సింగ్‌రావు బుధవారం రాత్రి యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్ఠ అలంకారమూర్తులను దర్శించుకొని పూజలు చేశారు. జస్టిస్ ఎన్.నర్సింగ్‌రావుకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.

మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బుధవారం భద్రతా బలగాలు మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను గుర్తించాయి. బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొరగట్ట అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టిన 208 బెటాలియన్ కోబ్రా బలగాలు డంప్‌ను గుర్తించాయని ఎస్పీ జితేంద్ర కుమార్ వెల్లడించారు. వాటిని బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించామని తెలిపారు.

540 ఎకరాల రక్షణ చర్యలు సబబే

- ఈవో నియామకం సమర్థనీయమే: హైకోర్టు
- శ్రీఉదాసీన్ మఠం పిటిషన్ కొట్టివేత

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా మఠాల అధీనంలోని భూముల రక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టడాన్ని వ్యతిరేకించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. శ్రీఉదాసీన్ మఠానికి ఉన్న 540 ఎకరాల భూమి రక్షణకు ఎగ్జిక్యూటివ్ అఫీసర్ (ఈవో)ను నియమించడం సబబేనని తేల్చిచెప్పింది. భూముల రక్షణ కోసం 2009లో ఈవోను ప్రభుత్వం నియమించగా, దీన్ని సవాల్ చేస్తూ శ్రీఉదాసీన్ మఠం మహంత్ అరుణ్‌దాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టారు. ఈవో నియామకం చట్టవిరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. దేవాదాయశాఖ తరఫు న్యాయవాది భూక్యా మంగీలాల్ వాదనలు వినిపించారు. మఠానికి కూకట్‌పల్లిలో 540 ఎకరాల భూములున్నాయని.. వీటి విలువ ప్రస్తుతం రూ.వేల కోట్లు ఉంటుందని తెలిపారు. భూములను నిషేధిత జాబితాలో చేర్చేనాటికే పలు ఒప్పందాలు జరిగాయని చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ధార్మిక కార్యక్రమాలు నిర్వహించే మఠాధిపతులు దారితప్పినప్పుడు జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని తేల్చిచెప్పారు. అవకతవకలకు ప్రాథమిక ఆధారాలున్నప్పుడు ఈవోను నియమించడం సబబేనన్నారు. మఠాధిపతి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేశారు.

ప్రాణం తీసిన వేగం

రెండు బైకులు ఢీ
- ముగ్గురు యువకుల మృత్యువాత
- తుక్కుగూడ వద్ద ఔటర్ సర్వీస్ రోడ్డులో ప్రమాదం
- పండుగ షాపింగ్ చేసుకుని వెళ్తుండగా ఘటన



ఘటనాస్థలం వద్ద రోదిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

పహాడీషరీఫ్: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు గాయాలపాలయ్యాడు. రంగారెడ్డి జిల్లా పహాడీషరీఫ్ పీఎస్ పరిధిలో బుధవారం రాత్రి జరిగిన ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాలివి. రాజేంద్రనగర్‌లోని హనుమాన్ నగర్‌కు చెందిన కొండ రామకృష్ణ కుమారుడు అరుణ్ (24) సాయంత్రం 6.30 గంటలకు తన పల్సర్ బైక్ (టీజీ 08సి 4722)పై పెద్ద గోల్కొండలోని బంధువుల ఇంటికి వెళ్తున్నాడు. ఇదే సమయంలో హర్షగూడకు చెందిన ఇస్లావత్ నరేష్ కుమారుడు, స్కూల్ బస్సు క్లీనర్‌గా పనిచేసే మోహన్ (18), రమావత్‌నర్స్ కుమారుడు ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిద్ధూ(17), ఇస్లావత్ సేవ్య కుమారుడు సింహాద్రి (17) యూనికార్న్ బైక్ (టీఎస్07జేఏ 9052)పై పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు హర్షగూడ నుంచి తుక్కుగూడకు వస్తున్నారు. అతివేగం, నిర్లక్ష్యంగా వెళ్తున్న వీరి బైక్‌లు.. అవుటర్ సర్వీస్ రోడ్డులోని పీవీఆర్ క్రికెట్ గ్రౌండ్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో అరుణ్‌తో పాటు యూనికార్న్ నడిపిన సిద్ధూ, వెనుక కూర్చున్న మోహన్‌లు దూరంగా ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు. సింహాద్రికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ దయాకర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయాలపాలైన సింహాద్రిని వెంటనే ఆస్పత్రికి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మోహన్, సిద్ధూ వరుసకు బావ బావమరుదులు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోనస్ అందని రైతన్నల పోరుబాట

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా పోటీకి సన్నద్ధం
- నేటికీ సన్నరకం ధాన్యం బోనస్ అందలేదని కృష్ణా మండల రైతుల ఆగ్రహం



సమావేశమైన బోనస్ అందని రైతులు

కృష్ణా: నారాయణపేట జిల్లాలోని కృష్ణా మండల రైతులు అత్యధికంగా వరి పండిస్తారు. గత యాసంగిలో పండించిన సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించగా.. నేటికీ రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులను ప్రభుత్వం జమ చేయలేదు. దీంతో బాధిత రైతులందరూ పార్టీలకు అతీతంగా ఉద్యమించేందుకు సన్నద్ధమవుతున్నారు. కృష్ణా మండల రైతులతో పాటు మాగనూర్ మండల రైతులు సైతం ఉద్యమబాట పడుతున్నారు. బుధవారం బాధిత రైతులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఒకట్రెండు రోజుల్లో మళ్లీ సమావేశమై తమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడికక్కడ, బోనస్ అందని రైతులు మూకుమ్మడిగా పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. అన్ని గ్రామాల్లో బోనస్ అందని రైతులను చైతన్యపరిచి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేస్తామన్నారు. రాష్ట్ర సరిహద్దులో మొదలైన ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తం చేస్తామన్నారు.

2,730 మంది నుంచి ధాన్యం సేకరణ..

కృష్ణా మండలంలో ప్రభుత్వం గత యాసంగిలో 1,020 మంది రైతుల నుంచి 24,200 మెట్రిక్ టన్నులు, మాగనూర్ మండలంలో 1,710 మంది నుంచి 23,995 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసింది. వీరికి ఒక్కో క్వింటాల్‌కు ప్రభుత్వం రూ.500 చొప్పున బోనస్ అందించాల్సి ఉండగా.. నేటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. వానాకాలం పంట కోతలకు సిద్ధమవుతున్న సమయానికి కూడా బోనస్ అందడం లేదని రైతుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉండటం వల్ల బోనస్ డబ్బులు జమ చేయలేమని.. ఎన్నికల తర్వాతే చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి

ఏరియా జీఎంలకు సీఎండీ బలరామ్ ఆదేశం



కొత్తగూడెం అర్బన్: ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలంటే రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. అలాగే రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ (ఓబీ)ను వెలికితీయాలని చెప్పారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి బుధవారం ఆయన అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూడు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల లక్ష్యంలో 91 శాతం బొగ్గు మాత్రమే ఉత్పత్తి అయిందని, 93 శాతం బొగ్గు రవాణా చేశామని తెలిపారు. మిగిలిన ఆరు నెలల్లో అయినా లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సూచించారు. వర్షాలతో కలిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. కాగా, బొగ్గు బ్లాక్‌లు, ఇతర ఖనిజాల వేలంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని ఆయన తెలిపారు. సింగరేణి అంతర్జాతీయ కార్యాలయ నిర్మాణానికి ఫ్యూచర్ సిటీలో పదెకరాల స్థలాన్ని కేటాయించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, హైదరాబాద్ నుంచి కోల్ మూమెంట్ ఈడీ బి.వెంకన్న, కో ఆర్డినేషన్, మార్కెటింగ్ జీఎం టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపా యాక్ట్ కింద విచారణ సబబే

హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న నిందితులను ఉపా చట్టం కింద విచారణ చేయవచ్చని హైకోర్టు పేర్కొంది. నిజామాబాద్ పోలీసులు దాడులు చేసి పలువురు నిందితులను అరెస్టు చేశాక ఈ కేసును ఎన్ఐఏకి అప్పగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దర్యాప్తు తర్వాత ఎన్ఐఏ 36 మందిపై చార్జిషీట్లు వేసింది. కాగా, కేంద్రం నిర్ణయాన్ని ఎ–1 అబ్దుల్ ఖాదర్, ఎ5–షేక్ షాదుల్లా, ఎ24–మహమ్మద్ ఇమ్రాన్ సవాల్ చేయగా, వారి పిటిషన్‌ను ఎన్ఐఏ కోర్టు కొట్టివేసింది. దీంతో నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే నిందితుల అప్పీల్‌ను కొట్టేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది.

జయసుధతో రాంచందర్‌రావు భేటీ

సాక్షి, హైదరాబాద్: సినీనటి, బీజేపీ నాయకురాలు జయసుధను బుధవారం బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజాసేవ దిశలో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించినట్టు రామచందర్‌రావు తెలిపారు.

దేశ నిర్మాణమే సంఘ్ ధ్యేయం

ఎన్ని దాడులు జరిగినా విద్వేషం ప్రదర్శించలేదు

- సవాళ్లను తట్టుకొని స్థిరంగా నిలిచింది
- భిన్నత్వంలో ఏకత్వమే మనదేశ ఆత్మ
- ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- సంఘ్ స్మారక నాణెంపై భరతమాత, స్వయం సేవకులు
- స్వతంత్ర భారతదేశంలో కరెన్సీపై తొలిసారిగా భరతమాత చిత్రం

న్యూఢిల్లీ: దేశ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) అద్వితీయమైన పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. 'దేశమే ప్రథమం' అనే స్ఫూర్తితో కార్యాచరణ కొనసాగిస్తోందని అన్నారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన సంఘ్‌పై ఇప్పటి దాకా ఎన్నో దాడులు జరిగాయని గుర్తుచేశారు. అయినప్పటికీ ఏనాడూ ఎవరిపైనా విద్వేషం ప్రదర్శించలేదని, అందరినీ అక్కున చేర్చుకుందని కొనియాడారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సంఘ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ్ సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కులం, జాతి అనే అడ్డుగోడలను తొలగించి, సమాజంలో ప్రజల మధ్య సామరస్యం, సోదరభావం పెంపొందించడమే లక్ష్యంగా దేశంలో నలుమూలలకూ సంఘ్ విస్తరించిందని చెప్పారు. సమీకృత సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తోందని ఉద్ఘాటించారు. బ్రిటిషర్ల పాలనలో జరిగిన అకృత్యాలపై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధులకు స్వయంసేవకులు ఆశ్రయం ఇచ్చారని, స్వాతంత్య్ర సమరంలో ఎంతోమంది సంఘ్ నాయకులు అరెస్టయ్యి జైలుశిక్ష అనుభవించారని చెప్పారు. దేశాన్ని ప్రేమించడమే ఆర్‌ఎస్‌ఎస్ విధానమని స్పష్టంచేశారు. ప్రధానమంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే...

విశ్వాసం, గౌరవమే సంఘ్ బలం

"ఆర్‌ఎస్‌ఎస్ ఆశయాలను అణచివేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. ఇష్టానుసారంగా ఆరోపణలు చేశారు. తప్పుడు కేసులు పెట్టారు. సంఘ్‌ను శాశ్వతంగా నిషేధించే ప్రయత్నాలు కూడా చేశారు. లెక్కలేనన్ని సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ సంఘ్ ఏనాడూ వెనక్కి తగ్గలేదు. మహా మర్రివృక్షంగా స్థిరంగా నిలిచింది. ఎవరినీ ద్వేషించలేదు. ఎందుకంటే మనమంతా ఈ సమాజంలో భాగమే. ఇక్కడ మంచితోపాటు చెడును కూడా స్వీకరించాల్సిందే. సంఘ్ అధినేత గురూజీ గోల్వాల్కర్‌పై తప్పుడు కేసు నమోదు చేసి, జైలుకు పంపించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన విజ్ఞత ప్రదర్శించారు.

జనాభా స్థితిగతుల్లో మార్పులు ఆందోళనకరం

ఆర్‌ఎస్‌ఎస్‌కు వందేళ్లు పూర్తవుతున్నాయి. మన సంస్కృతి సంప్రదాయాలను బతికించుకోవాలన్న ఉద్దేశంతో సరిగ్గా వందేళ్ల క్రితం విజయదశమి రోజున సంఘ్ స్థాపన జరిగింది. అప్పటి నుంచి దేశ ప్రగతికి కృషి చేస్తూనే ఉంది. దేశ భక్తి, ప్రజాసేవకు పర్యాయపదం ఆర్‌ఎస్‌ఎస్. 'ఒకే భారత్, మహోన్నత భారత్' అనే సిద్ధాంతాన్ని సంఘ్ విశ్వసిస్తోంది. భిన్నత్వంలో ఏకత్వమే మనదేశ ఆత్మ. అది విచ్ఛిన్నమైతే దేశం బలహీనపడుతుంది. దేశంలో జనాభా స్థితిగతుల్లో మార్పులు వస్తుండడం ఆందోళనకరం. ఈ



ప్రత్యేక నాణేన్ని విడుదల చేస్తున్న ప్రధాని మోదీ, దత్తాత్రేయ హొసబలె

పరిణామం దేశ భద్రతకు, సామాజిక సామరస్యానికి ప్రమాదకరం. బాహ్య శక్తులు మన దేశంలోకి చొరబడి వేర్పాటువాద సిద్ధాంతాలను నూరిపోస్తున్నాయి. చొరబాటుదారుల నుంచి మన పౌరులను కాపాడేందుకు 'డెమొగ్రఫిక్ మిషన్'ను ప్రకటించాం.

వాటి నుంచి సమాజానికి విముక్తి కల్పించాలి

1962లో యుద్ధం సమయంలో, 1971 నాటి సంక్షోభంలో, 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్లలో వారు విశేషమైన సేవలందించారు. బాధితులను ఆదుకున్నారు. సంఘ్ సేవలను మాజీ రాష్ట్రపతులు అబ్దుల్ కలాం, ప్రణబ్ ముఖర్జీ కూడా ప్రశంసించారు. వార్ధాలోని సంఘ్ క్యాంప్‌ను మహాత్మాగాంధీ సందర్శించారు. సంఘ్ సిద్ధాంతాలను కొనియాడారు. ప్రస్తుత సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ సమాజం ముందు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రజలందరికీ 'ఒకే బావి, ఒకే గుడి, ఒకే శ్మశాన వాటిక' అని చెబుతున్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి ఉండాలని బోధిస్తున్నారు. ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వివక్ష, విభజన, అసమ్మతి నుంచి సమాజానికి విముక్తి కల్పించాలి'' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

'పంచ పరివర్తన్' ఎజెండా

ప్రజల మద్దతుతోనే సంఘ్ వందేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకుందని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే చెప్పారు. శతాబ్ది వేడుకల్లో ఆయన మాట్లాడారు. దేశంలో నేడు అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా మారిందని, దీని వెనుక ఎన్నో సవాళ్లు, కష్టాలు ఉన్నాయని తెలిపారు. సంఘ్‌పై ప్రత్యేక పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ్ నిస్వార్థ సేవలకు ఇది చక్కటి గుర్తింపు అని పేర్కొన్నారు. మన దేశ ప్రగతి కోసం స్వదేశీ ఉత్పత్తులకు పెద్దపీట వేయాలని ప్రజలను కోరారు. దేశం స్వయం సమృద్ధి సాధించడానికి అందరూ కృషి చేయాలన్నారు. శతాబ్ది వేడుకలను పురస్కరించుకొని సంఘ్ నాయకత్వం 'పంచ పరివర్తన్' ఎజెండాను రూపొందించింది. భారతీయ విలువలు, సరైన కుటుంబ విలువలు, సామాజిక సామరస్యం, పర్యావరణహిత జీవనశైలితో పాటు పౌర విధులు సక్రమంగా నిర్వర్తించేలా ప్రజలను ప్రోత్సహించాలన్నదే ఈ ఎజెండా లక్ష్యం.



పోస్టల్ స్టాంప్, నాణెం ఆవిష్కరణ

సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పోస్టల్ స్టాంప్, స్మారక నాణేన్ని ప్రధాని మోదీ విడుదల చేశారు. రూ.100 విలువ కలిగిన ఈ నాణెంపై ఒక వైపు భరతమాత చిత్రం, మరోవైపు జాతీయ చిహ్నం ఉంది. సింహంతోపాటు వరద ముద్రతో భరతమాత చిత్రం ఆకట్టుకుంటోంది. స్వయం సేవకులు ఆమెకు వందనం సమర్పిస్తున్నట్లుగా ఈ నాణెం ముద్రించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత చిత్రాన్ని ముద్రించడం ఇదే మొట్టమొదటిసారి అని ప్రధాని మోదీ చెప్పారు. ఇది చరిత్రాత్మకమని, మనకు గర్వకారణమని అన్నారు. నాణెంపై ఆర్‌ఎస్‌ఎస్ మోటో 'రాష్ట్రాయ స్వాహా, ఇదం రాష్ట్రాయ, ఇదం న మమ' కూడా ముద్రించారు. 'ఏదీ నాది కాదు.. అంతా దేశానికే అంకితం' అని దీని అర్థం. ఇక పోస్టల్ స్టాంప్‌పై 1963 రిపబ్లిక్ డే పరేడ్‌లో స్వయంసేవకులు పాల్గొన్న చిత్రం ముద్రించారు.

గ్రీన్ కార్డు ఇంటర్వ్యూ మరింత కఠినం

ట్రంప్ యంత్రాంగం సమూల మార్పులు

నూతన విధానం ఈ నెల 20 నుంచే అమల్లోకి

వాషింగ్టన్: అమెరికాలో ఉంటున్న వేలాదిమంది భారతీయులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రీన్ కార్డ్ పైనా ట్రంప్ ప్రభుత్వం దృష్టిపడింది. ఇటీవలే భారతీయులు ఎక్కువగా ఉపయోగించుకునే హెచ్1బీ వీసాపై కఠిన చర్యలను ప్రకటించడం తెల్సిందే. ఇప్పుడిక గ్రీన్‌కార్డు దరఖాస్తుదారుల ఇంటర్వ్యూ ప్రక్రియలో కఠినతరమైన నిబంధనలను ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇందులో భాగంగా ఇంటర్వ్యూల పరిధి మరింత విస్తృతం కానుంది. పరీక్ష కూడా కఠినంగా మారనుంది. దరఖాస్తుదారుల సత్ప్రవర్తనపై ఇమిగ్రేషన్ అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేపడతారు. కొత్త విధానం ఈ నెల 20వ తేదీ నుంచే అమల్లోకి రానుండటం గమనార్హం. అమెరికా విలువలను పూర్తిగా స్వీకరించే వారు మాత్రమే పౌరులయ్యేలా చూడటమే ఈ మార్పుల లక్ష్యమని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) చెబుతోంది. ఇమిగ్రేషన్ ఇంటర్వ్యూలు నిర్వహించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా హోమ్‌ల్యాండ్ డిఫెండర్స్ పేరుతో అధికారులను కూడా నియమిస్తోంది. అయితే, దరఖాస్తు దారులకు పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి రెండంటే రెండు అవకాశాలు మాత్రమే ఉంటాయి. రెండో ప్రయత్నంలో విఫలమైతే వారికి పౌరసత్వాన్ని తిరస్కరిస్తారని తెలిపింది. అమెరికాలో ఒక వ్యక్తిని శాశ్వత నివాసి అని చూపే అధికారిక గుర్తింపు పత్రమే గ్రీన్ కార్డ్. హోల్డర్లను అధికారికంగా చట్టబద్ధమైన శాశ్వత నివాసులుగా పిలుస్తారు. ఈ విధానం సమగ్రతను స్థాపించడమే తాజా మార్పుల లక్ష్యమని యూఎస్‌సీఐఎస్ అంటున్నప్పటికీ, వలసదారుల ఉద్దేశాలను సందేహించే అవకాశం ఉందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పౌరశాస్త్ర పరీక్ష. కొత్తగా ప్రవేశపెట్టే ఈ పరీక్షలో దరఖాస్తుదారులకు అమెరికా చరిత్ర, ప్రభుత్వంపై ఉన్న అవగాహనను అంచనా వేస్తారు. మొత్తం 128 ప్రశ్నల నుంచి దరఖాస్తుదారులు 20 ప్రశ్నలను ఎన్నుకుని 12 ప్రశ్నలకు సమాధానం సరిగ్గా ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో 10 ప్రశ్నల్లో ఆరింటికి సరైన సమాధానం ఇవ్వాల్సి ఉండేది. ఈ పరీక్షతోపాటు అభ్యర్థుల సత్ప్రవర్తనను ఇమిగ్రేషన్ అధికారులు అంచనా వేయడం కూడా కఠినతరమైందే. కేవలం నేర రహిత ప్రవర్తన ఉంటే చాలదు. అమెరికా సమాజానికి సానుకూలంగా చేసిన మేలును కూడా చూస్తారు. ఇందులో, 1991 నుంచి వారి చుట్టుపక్కల వారిని సైతం విచారిస్తారు. దరఖాస్తుదారులు తెలిసిన సహ ఉద్యోగులు, సంబంధిత సంస్థల యజమానులు, ఇతరులను కూడా ఇమిగ్రేషన్ ఇంటర్వ్యూలు చేసి, ప్రవర్తనను బేరీజు వేస్తారు. ఇందులోనూ ఒక్కొక్కరికి ఒక్కోలా ఉండొచ్చు. దీని వల్ల భారతీయులపై ప్రత్యేకంగా వివక్ష చూపే అవకాశముందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలోని వలసదారుల్లో భారతీయులు రెండో స్థానంలో ఉన్నారు. వేలాది మంది భారతీయులకు గ్రీన్‌కార్డు ఉంది. పెద్ద సంఖ్యలో భారతీయులు ఎన్నో ఏళ్లుగా ఈ 'పచ్చకార్డు'కోసం ఎదురు చూస్తున్నారు. 2024 గణాంకాల ప్రకారం అమెరికా పౌరుల్లో 6.1 శాతం, అంటే 49,700 మంది భారతీయులున్నారు. ఈ విషయంలో అమెరికాకు పొరుగునున్న మెక్సికో మొదటిస్థానంలో నిలిచింది.



డిసెంబర్‌లో భారత్‌కు పుతిన్ రాక

న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్‌లో భారత్‌కు రానున్నారు. డిసెంబర్ 5వ తేదీన జరిగే వార్షిక శిఖరాగ్రంలో పాల్గొంటారు. ప్రధాని మోదీతో విస్తృత చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక వ్యూహాత్మక సంబంధాలను మరింత దృఢతరం చేసుకునే చర్యలను ఇరువురు నేతలు ప్రకటించే అవకాశముందని విశ్వసనీయ వర్గాలు బుధవారం తెలిపాయి. రష్యా అధ్యక్షుడు భారత్‌లో ఒక్క రోజే ఉంటారా లేక రెండు రోజులు గడుపుతారా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. వచ్చే నెలలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ భారత్‌కు రానున్నారు. ఆ తర్వాతే పుతిన్ పర్యటనపై స్పష్టత రానుంది.

త్వరలో ట్రంప్, మోదీ భేటీ

- 26, 27వ తేదీల్లో మలేసియాలో ఆసియాన్ శిఖరాగ్రం
- కౌలాలంపూర్‌లో నేతల భేటీకి అవకాశం

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నెలాఖరులో మలేసియాలో భేటీ అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కౌలాలంపూర్‌లో ఈ నెల 26, 27వ తేదీల్లో జరిగే 47వ ఆగ్నేయ ఆసియా దేశాల సమాఖ్య (ఆసియాన్) శిఖరాగ్రానికి ఇద్దరు నేతలు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వీరు సమావేశమవుతారని విశ్వసనీయవర్గాల సమాచారం. సమావేశానికి రావాలంటూ మలేసియా ఇప్పటికే ఇద్దరు నేతలకు ఆహ్వానం పంపించింది. ట్రంప్ పర్యటన ఖరారైన పక్షంలో, అమెరికా భారత్‌పై 50 శాతం టారిఫ్‌లను విధించిన తర్వాత ఇద్దరు నేతలు కలుసుకునే మొట్టమొదటి అంతర్జాతీయ సమావేశం అవుతుంది.

ఆస్పత్రిలో చేరిన మల్లికార్జున ఖర్గే

పేస్‌మేకర్‌ను అమర్చిన వైద్యులు



శివాజీనగర: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే (83)కు బుధవారం రాత్రి బెంగళూరు ఆస్పత్రి వైద్యులు పేస్‌మేకర్‌ను అమర్చారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బెంగళూరు వచ్చిన ఆయన శ్వాసలో ఇబ్బంది, జ్వరం రావడంతో మంగళవారం సాయంత్రం ఎంఎస్ రామయ్య ఆసుపత్రిలో చేర్పించారు. తనయుడు, రాష్ట్ర ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే సోషల్ మీడియాలో..'వయో సంబంధ సమస్యలు, శ్వాస సంబంధ సమస్యలతో ఖర్గే ఇబ్బంది పడుతున్నారు. వీటిని సరిచేసేందుకు పేస్‌మేకర్ అమర్చాలని వైద్యులు సలహా ఇచ్చారు'అని తెలిపారు. ఖర్గేకు బుధవారం రాత్రి వైద్యులు స్వల్ప శస్త్రచికిత్స జరిపి పేస్‌మేకర్‌ను విజయవంతంగా అమర్చారు. ఆయన ఆరోగ్యం బాగుందని, గురువారం డిశ్చార్జి అవుతారని సీఎం సిద్ధరామయ్య తెలిపారు.



అమెరికాలో షట్‌డౌన్



స్టాప్‌గ్యాప్ ఫండింగ్ బిల్లును తిరస్కరించిన డెమొక్రాట్లు

- సెనేట్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ లేకపోవడంతో ఆమోదం పొందని బిల్లు
- గత ఏడేళ్లలో ఇది రెండో షట్‌డౌన్
- అత్యవసరం కాని ప్రభుత్వ సేవలు నిలిపివేత
- షట్‌డౌన్‌కు తెరదించడానికి సెనేట్‌లో ఓటింగ్
- విపక్ష సభ్యులు ఒప్పుకోకపోవడంతో మళ్లీ విఫలం

వాషింగ్టన్: అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో మరో అలజడి మొదలైంది. కీలకమైన స్టాప్‌గ్యాప్ ఫండింగ్ బిల్లుకు సెనేట్‌లో ఆమోదం లభించలేదు. విపక్ష డెమొక్రటిక్ పార్టీ సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. గడువు ముగిసినా బిల్లు నెగ్గకపోవడంతో ట్రంప్ ప్రభుత్వం దేశంలో షట్‌డౌన్ ప్రకటించింది. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి తర్వాత ఇది అమల్లోకి వచ్చింది. దీంతో అత్యవసరం కాని ప్రభుత్వ సేవలు, కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెద్ద సంఖ్యలో ఫెడరల్ ఉద్యోగులను తాత్కాలికంగా విధుల నుంచి తొలగించే అవకాశం ఉన్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. 'బుధవారం తెల్లవారుజాము 00:01 గంటల'ను సూచించే టైమర్ చిత్రాన్ని 'డెమొక్రటిక్ షట్‌డౌన్' పేరిట వైట్‌హౌస్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అమెరికాలో 1981 తర్వాత ఇది 15వ షట్‌డౌన్ కాగా, గత ఏడేళ్లలో ఇది రెండోసారి. చాలావరకు ఈ షట్‌డౌన్లు కేవలం కొన్ని రోజులపాటే కొనసాగాయి. ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడైనప్పుడు 2018 డిసెంబర్‌లో షట్‌డౌన్ ప్రకటించారు. దేశ సరిహద్దుల్లో గోడ నిర్మాణం కోసం భారీగా నిధులు ఖర్చు చేయడానికి సెనేట్ అంగీకరించలేదు. ఫలితంగా షట్‌డౌన్ అమల్లోకి వచ్చింది. 35 రోజులపాటు కొనసాగింది. ఆధునిక అమెరికా చరిత్రలో ఇదే అత్యధిక కాలం కొనసాగిన షట్‌డౌన్ కావడం గమనార్హం. 2013లో బరాక్ ఒబామా ప్రభుత్వ హయాంలో 16 రోజులపాటు షట్‌డౌన్ కొనసాగింది.

ఆరోగ్య ప్రయోజనాలపైనే ప్రతిష్టంభన

ప్రభుత్వ పరిపాలనకుగాను స్వల్పకాలానికి (ఈ ఏడాది నవంబర్ 21వ తేదీ దాకా) నిధులు విడుదల చేసేందుకు ఉద్దేశించినదే స్టాప్‌గ్యాప్ ఫండింగ్ బిల్లు. దీన్ని షార్ట్–టర్మ్ గవర్నమెంట్ స్పెండింగ్ బిల్లు అని కూడా అంటారు. త్వరలో గడువు తీరిపోనున్న ఆరోగ్య ప్రయోజనాలను పొడిగించాలని డెమొక్రాట్లు పట్టుబట్టగా, అధికార రిపబ్లికన్లు తిరస్కరించారు. ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిగణించాలని, బిల్లులో చేర్చడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. ఆరోగ్య ప్రయోజనాలను పొడిగిస్తే ప్రభుత్వ ఖజానాపై పెనుభారం పడుతుందని స్పష్టంచేశారు. ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని సూచించారు. దాంతో సెనేట్‌లో బిల్లుకు విపక్ష డెమొక్రాట్లు సుముఖత వ్యక్తంచేయలేదు. అమెరికా కాంగ్రెస్ ఉభయసభల్లో ట్రంప్ పార్టీకి మెజార్టీ ఉన్నప్పటికీ.. సెనేట్‌లో మెజార్టీ లేకపోవడంతో స్టాప్‌గ్యాప్ ఫండింగ్ బిల్లు నెగ్గలేదు.

షట్‌డౌన్ ముగించడంపై ఓటింగ్ విఫలం

షట్‌డౌన్‌ను తక్షణమే ముగించడానికి బుధవారం సెనేట్‌లో ఓటింగ్ నిర్వహించారు. డెమొక్రాట్లు అంగీకరించకపోవడంతో ఓటింగ్ విఫలమైంది. ఆరోగ్య రంగానికి సబ్సిడీలు ఇవ్వాలని, అందుకు నిధులు కేటాయించాలన్న తమ డిమాండ్ పట్ల వారు వెనక్కి తగ్గలేదు. ఇదిలా ఉండగా, తాజా షట్‌డౌన్ ఎన్నిరోజులు కొనసాగుతుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు.

ఇప్పడేం జరగొచ్చు?

- షట్‌డౌన్ విధించిన నేపథ్యంలో అత్యవసర సేవల్లో ఉన్న ఉద్యోగులు మాత్రమే విధుల్లో కొనసాగుతారు. అయితే, షట్‌డౌన్ ముగిసేదాకా వారికి వేతనాలు చెల్లించరు.
- అత్యవసర సేవల్లో లేని సిబ్బందిని విధుల నుంచి తాత్కాలికంగా తొలగిస్తారు. 7.50 లక్షల మందిని తొలగించే అవకాశం ఉంది. వారికి పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఈ పరిహారం రోజుకు 400 మిలియన్ డాలర్ల దాకా ఉండొచ్చని అంచనా.
- ఎఫ్‌బీఐ, సీఐఏ అధికారులు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, ఎయిర్‌పోర్టు సిబ్బంది, హోంల్యాండ్‌సెక్యూరిటీ అధికారులు యథావిధిగా విధుల్లో కొనసాగుతారు. సైనిక దళాలు ఎప్పటిలాగే పనిచేస్తాయి.
- సోషల్ సెక్యూరిటీ చెల్లింపులకు ఆటంకాలు ఉండవు. ఆరోగ్య బీమాపై వైద్య సేవలు పొందవచ్చు. ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తాయి.
- పోస్టల్ సర్వీసులు కొనసాగుతాయి.
- తమ సిబ్బందిలో 90 శాతం మందిని తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు అమెరికా విద్యాశాఖ ప్రకటించింది.
- మ్యూజియంలు, జంతు ప్రదర్శనశాలలు, జాతీయ ఉద్యానవనాలు మూతపడుతున్నాయి.

పీవోకేలో నిరసనలు తీవ్రరూపం

రేంజర్ల కాల్పుల్లో 8 మంది పౌరులు మృతి

ధిర్‌కోట్(పీవోకే): పాకిస్తాన్ ప్రభుత్వం తమ కనీస ప్రాథమిక హక్కుల్ని సైతం కాలరాస్తోందంటూ అవామీ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో నిరసనలు మూడో రోజుకు చేరుకున్నాయి. నిరసనకారులను అదుపు చేసేందుకు పాక్ రేంజర్లు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. బాఘ్ జిల్లా ధిర్‌కోట్‌లో నలుగురు, ముజఫరాబాద్, మిర్‌పూర్‌లలో ఇద్దరు చొప్పున చనిపోయారు. ముజఫరాబాద్‌లో మంగళవారం జరిగిన నిరసనల్లో ఇద్దరు చనిపోవడం తెల్సిందే. దీంతో, బలగాల కాల్పుల్లో ఇప్పటి వరకు ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 10కి చేరుకుంది.

ఇంకా జాడ తెలియని 91 మంది విద్యార్థులు

సిడోఅర్జో: ఇండోనేసియాలోని తూర్పు జావాలో సోమవారం కుప్పకూలిన స్కూలు భవనం శిథిలాల్లో చిక్కుకుపోయిన 91 మంది విద్యార్థుల కోసం అన్వేషణ తీవ్రంగా కొనసాగుతోంది. కాలం గడిచేకొద్దీ ప్రాణాలకు ముప్పు పెరిగే అవకాశాలు ఉండటంతో 300 మందికి పైగా సహాయక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సిడోఅర్జోలోని ఖోజిని ఇస్లామిక్ బోర్డింగ్ స్కూలు భవనం సోమవారం మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో కుప్పకూలడంతో ముగ్గురు చనిపోగా వంద మంది వరకు విద్యార్థులు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 26 మంది తలలకు తీవ్రంగా గాయాలయ్యాయి. భవనం పైఅంతస్తుల్లో జరుగుతున్న నిర్మాణ పనులే ప్రమాదానికి కారణమని అధికారులు అంటున్నారు.

కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

- దేశ వ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాలు
- రబీ సీజన్‌లో పలు పంటలకు మద్దతు ధర పెంపు
- కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రంలోని మోదీ సర్కారు విజయదశమిని పురస్కరించుకుని కీలక ప్రకటనలు చేసింది. వారికి ప్రతినెలా చెల్లించే కరువు భత్యాన్ని (డీఏ) 3 శాతం పెంచే ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. నేషనల్ మీడియా సెంటర్‌లో కేంద్ర కేబినెట్ నిర్ణయాలను సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 'కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ పే, పింఛన్లపై చెల్లిస్తున్న డీఏ 55 శాతం నుంచి 58 శాతానికి పెరగనుంది. ఈ ఏడాది జూలై 1 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుంది. జూలై, ఆగస్ట్, సెప్టెంబర్ నెలల డీఏ బకాయిలను అక్టోబర్ వేతనాలతో దీపావళి కంటే ముందే అందిస్తాం. ఈ నిర్ణయంతో దేశంలోని 49.2 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68.7 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరుతుంది. డీఏ పెంపు వల్ల కేంద్రంపై ఏటా అదనంగా రూ.10,083 కోట్ల భారం పడుతుంది. 8వ వేతన సంఘం సిఫారసులు 2026 జనవరి నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది'అని వెల్లడించారు.

తెలుగు రాష్ట్రాలకు చెరో నాలుగు

దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయా(కేవీ)లను స్థాపించేందుకు కేంద్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేవీల నిర్మాణానికి రూ.5,863 కోట్లు కేటాయించింది. ఇప్పటి వరకు కేంద్రీయ విద్యాలయాలు లేని జిల్లాలు, అభివృద్ధి చెందాల్సిన జిల్లాలు, మావోయిస్టు ప్రభావిత జిల్లాలు, కొండ పాలిత రాష్ట్రాల్లో ఏర్పాటవుతాయన్నారు. కేంద్రం కేటాయించిన కేవీల్లో తెలంగాణ రాష్ట్రానికి నాలుగు, ఏపీకి నాలుగు ఉన్నాయని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్ నాయుడు చెప్పారు.

పంటలకు మద్దతు ధర పెంపు

పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్రం రైతులకు ఊరట కల్పించింది. రబీ పంటల ఉత్పత్తి అంచనా 297 లక్షల టన్నులు కాగా, వీటికి మద్దతు ధర కోసం రూ.84,263 కోట్లు కేటాయించింది. గోధుమ పంట కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)ని రూ.160 పెంచాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీంతో, 2026-27లో గోధుమల ఎంఎస్‌పీ క్వింటాలుకు రూ.2,585కు చేరుకోనుంది. దేశీయ ఉత్పత్తి పెంపు, రైతుల ఆదాయం పెంపునకు ఇది ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. బార్లీ ఎంఎస్‌పీ రూ.170 పెంపుతో క్వింటాలు రూ.2,150, అదేవిధంగా, శనగపప్పు రూ.5,875, ఎర్ర పప్పు(మసూరి) రూ.7,000, ఆవాలు రూ.6,200, కుసుమపువ్వు రూ. 6,540 చొప్పున కొనుగోళ్లు జరపాల్సి ఉంటుంది. ఎంఎస్‌పీ అత్యధికంగా కుసుమలకు క్వింటాలుకు రూ.600 మేర పెంచింది.

వందేమాతరం 150 ఏళ్ల వేడుక

జాతీయ గీతం వందేమాతరంనకు 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలను నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతాన్ని జాతీయ గీతంగా రాజ్యాంగ సభ గుర్తించింది. భారత స్వాతంత్య్ర ఉద్యమంలో ఈ గీతం ప్రముఖ పాత్ర పోషించిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. దేశ స్వాతంత్య్ర పోరాటం గురించి యువతకు ఆసక్తి కలిగించేలా కార్యక్రమాలుంటాయన్నారు. వీటితోపాటు బయో మెడికల్ రీసెర్చ్ కెరీర్ ప్రోగ్రాం ఫేజ్-3కి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో రూ.1,500 కోట్లు పెట్టుబడి పెట్టనుంది.

ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం

కనీసం 69 మంది మృతి

సెబు: ఫిలిప్పీన్స్‌లో మంగళవారం రాత్రి శక్తివంతమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.9గా నమోదైన ఈ భూకంపం ప్రభావంతో సెబూ ప్రావిన్స్‌లో తీవ్ర నష్టం వాటిల్లింది. వందలాదిగా ఇళ్లు, భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వివిధ ఘటనల్లో కనీసం 69 మంది చనిపోయినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని చెప్పారు. సెబు ప్రావిన్స్‌లోని తీర ప్రాంత బొగో నగరం, చుట్టుపక్కల ప్రాంతాలు నష్టం తీవ్రత ఎక్కువగా ఉంది. భూకంపం తీవ్రతకు వంతెనలు దెబ్బతినడంతోపాటు ఆగకుండా కురుస్తున్న వానలు సహాయక చర్యలకు అడ్డంకిగా మారాయని అధికారులు పేర్కొన్నారు. అయినప్పటికీ భవనాల శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నామన్నారు. బొగో నగరానికి 19 కిలోమీటర్ల దూరంలో సముద్రం అడుగున 5 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో సగానికి పైగా బొగో నగరంలోని వారేనని చెప్పారు.


విజయ్ సేల్స్
నమ్మకం ముఖ్యం
www.vijaysales.com
విజయ్ సేల్స్ దసరా శుభాకాంక్షలు
సంతోషం కలిగిస్తాయి
నేడే గొప్ప ప్రారంభం మధ్యాహ్నం 12 గంటలకి
కొత్త స్టార్ ఇప్పుడు కూకట్‌పల్లిలో
మెట్రో పిల్లర్ 823 ఎదురుగా
కొనండి మరియు ప్రయాణించండి ₹3,000* వరకు ఫ్లైట్/సినిమా వోచర్‌తో
Paytm Flight Tickets
షోరూమ్‌లు ఉదయం 10.00 గంటలకు తెరవబడతాయి
vijay sales
Festive Celebration
LLOYD 43 4K UHD webOS Hub
OFFER PRICE ₹19,990 CASHBACK UPTO ₹1,000*
EFFECTIVE PRICE (AFTER ABOVE CASHBACK) ₹18,990
ZERO DOWN PAYMENT | EMI ₹2,499 x 8 Months
SANSUI 55 4K QLED Google TV
OFFER PRICE ₹33,990 CASHBACK UPTO ₹3100*
EFFECTIVE PRICE (AFTER ABOVE CASHBACK) ₹30,890
DOWN PAYMENT ₹6,798 | EMI ₹3,399 x 8 Months
LG 55 4K OLED webOS
CASHBACK UPTO ₹7,500
FIXED EMI ₹2,999
SONY 75 4K UHD Google TV
CASHBACK UPTO ₹7,500
FIXED EMI ₹2,995
DAIKIN 3/5 STAR INVERTER AC CAPACITY 1T/1.5 T/2 T
SAMSUNG 3/5 STAR INVERTER AC CAPACITY 1T/1.5 T/2 T
BLUE STAR 3/5 STAR INVERTER AC CAPACITY 1T/1.5 T/2 T
VOLTAS 3/5 STAR INVERTER AC CAPACITY 1T/1.5 T/2 T
GST ON ACs REDUCED FROM 28% TO 18%
SAVE UPTO ₹5,000
FREE 1+4 YEAR ADDITIONAL WARRANTY*
AIR CONDITIONERS START FROM ₹22,990
10 YEAR COMPRESSOR WARRANTY*
FREE STANDARD INSTALLATION*
LLOYD TOP LOAD WASHING MACHINE (7 KG)
PRICE ₹25,990 OFFER PRICE ₹13,499* 5% OFF
UPTO ₹2,000 CASHBACK*
Panasonic FRONT LOAD WASHING MACHINE (8 KG)
PRICE ₹51,500 OFFER PRICE ₹24,990 12.5% OFF
UPTO ₹6,000 CASHBACK*
LG FROST FREE REFRIGERATOR (380 LITRES)
PRICE ₹63,999 OFFER PRICE ₹43,490* 29% OFF
Exclusive at Vijay Sales
UPTO ₹8,000 CASHBACK*
Midea SIDE BY SIDE REFRIGERATOR (563 LITRES)
PRICE ₹99,990 OFFER PRICE ₹43,990* 56% OFF
UPTO ₹3,500 CASHBACK*
vivo
Y31 5G 6 GB | 128 GB EFFECTIVE PRICE ₹14,999*
Y31 PRO 5G 8 GB | 128 GB EFFECTIVE PRICE ₹17,499*
oppo
F31 5G 8 GB | 128 GB EFFECTIVE PRICE ₹20,999*
F31 PRO 5G 8 GB | 128 GB EFFECTIVE PRICE ₹24,499*
realme
15X 5G 6 GB | 128 GB EFFECTIVE PRICE ₹15,999*
15T 5G 8 GB | 128 GB EFFECTIVE PRICE ₹18,999*
ABOVE PRICES AFTER BRAND CASHBACK*
DELL Technologies
INSPIRON, INSPIRON GAMING, XPS, ALIENWARE
• Cashback Upto ₹10,000/-*
• 1 Year Extended Warranty + 2 Year ADP @ ₹1,299/-*
• Canon Printer @ ₹1,499/-*
hp
OMNIBOOK, VICTUS, SPECTRE, OMEN, ENVY
• Cashback upto ₹15,000/-*
• 1st Year ADP Starting @ ₹999/-*
• Fossil Watch @ ₹999/-*
ASUS
ROG, STRIX, ZENBOOK, TUF GAMING, ZEPHYRUS DUO
• Cashback Upto ₹3,000/-*
• Gaming Warranty Starts @ ₹699/-*
• Asus Silent Mouse @ ₹99/-*
MacBook Air
Sky high performance with M4
Starting from ₹79,900*
ICICI Bank INSTANT DISCOUNT UP TO ₹12,500* ON CREDIT CARDS NON EMI, CREDIT & DEBIT CARDS EMI TRANSACTIONS
HDFC BANK FESTIVE TREATS INSTANT DISCOUNT UPTO ₹7,500* WITH EASYEMI ON HDFC BANK DEBIT / CREDIT CARDS
HSBC INSTANT DISCOUNT UPTO ₹7,500* ON CREDIT CARDS EMI & NON EMI TRANSACTIONS
UP TO ₹30,000/- INSTANT DISCOUNT & CASHBACK ON CREDIT CARD / DEBIT CARD & PAPER FINANCE
AMERICAN EXPRESS RBL BANK IndusInd Bank onecard IDFC FIRST Bank SBI card YES BANK BOBCARD DBS HDB FINANCIAL SERVICES kotak
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ | వరంగల్ | విజయవాడ | విశాఖపట్నం | రాజమండ్రి | తిరుపతి | కాకినాడ | ముంబై | ఢిల్లీ | థానే | నవీ ముంబై | పూనే | సూరత్ | వడోదర | అహ్మదాబాద్ | గురుగ్రామ్ | ఫరీదాబాద్ | నోయిడా | ఇందిరాపురం
ఎస్ రావు నగర్ | అత్తాపూర్ | ఐహెచ్ఇఎల్ | చాంద్రాయణ్‌గుట్ట (హఫీజ్ బాబా నగర్ మెయిన్ రోడ్డు) | హస్తినాపురం | హయత్‌నగర్ | జూబ్లీ హిల్స్ | కర్మన్‌ఘాట్ | కొంపల్లి | కొత్తపేట | కొండాపూర్ | కుకట్‌పల్లి (మెట్రో పిల్లర్ 771 & 823 ఎదురుగా) | మలక్‌పేట్ |
మదీనాగూడ | మెహదీపట్నం | మైలార్‌దేవ్‌పల్లి | నాగారం | నాగోల్ | నల్లకుంట | నాచారం | ప్యారడైజ్ | పంజాగుట్ట | పీర్జాదిగూడ (బోడుప్పల్) | ఆర్ సి పురం | షా అలి బండ | సుచిత్ర క్రాస్ రోడ్ | సన్‌సిటీ | టోలిచౌకి | వనస్థలిపురం | వరంగల్ | హనమకొండ
జూబ్లీ హిల్స్: మెట్రో పిల్లర్ 1684 ఎదురుగా, రోడ్ నం. 36 | పారడైజ్: అల్సానీ హోటల్ పక్కన | పంజాగుట్ట: దిగువ గ్రౌండ్ ఫ్లోర్, జీఎస్ సెంటర్ పాయింట్ (హైదరాబాద్ సెంట్రల్) | కొంపల్లి: రాయల్ ఓక్ ఎదురుగా
SCAN FOR STORES
Scan to Shop Online www.vijaysales.com
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier Bank. For Paper Finance: Please bring Aadhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance company. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. *Cashback Applicable Select Banks & Cards

మురిపించిన 'నైరుతి'

- రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలు
- సీజన్ సగటు వర్షపాతం 74.06 సెంటీమీటర్లు
- నమోదైన సగటు 98.83 సెంటీమీటర్లు
- 33 శాతం అధికంగా కురిసిన వర్షాలు
- ఏడు జిల్లాల్లో అత్యధికం, 16 జిల్లాల్లో అధికం, 8 జిల్లాల్లో సాధారణం
- ప్రస్తుతం వేగంగా నైరుతి ఉపసంహరణ ప్రక్రియ
- ఈ నెల రెండోవారంకల్లా రాష్ట్రం నుంచి నిష్క్రమణ



సాక్షి, హైదరాబాద్: తెలంగాణకు ఈసారి నైరుతి రుతుపవనాలు సమృద్ధిగా వర్షాలనిచ్చాయి. జోరు వానలతో సీజన్ ప్రారంభమైనప్పటికీ ఆ తర్వాత వారానికి రుతుపవనాలు ముఖం చాటేయడంతో జూన్ నెలంతా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. జూలై మూడోవారం వరకు అదే పరిస్థితి కొనసాగింది. తర్వాత రుతుపవనాలు రాష్ట్రంపై అత్యంత చురుకుగా కదలటంతో మోస్తరు నుంచి భారీ, అతిభారీ, అత్యంత భారీ వర్షాలు కురిశాయి. దీంతో వర్షపాతం గణాంకాలు అమాంతం పైకి ఎగబాకాయి. సీజన్ ముగిసేనాటికి సాధారణాన్ని దాటి అధిక వర్షపాతానికి చేరింది.

33 శాతం అధిక వర్షపాతం

జూన్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30 వరకు కాలాన్ని నైరుతి సీజన్‌గా పరిగణిస్తారు. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో నాలుగు నెలల్లో 74.06 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాలి. సీజన్ ముగిసే నాటికి ఈసారి 98.83 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ సగటు కంటే 33 శాతం అధికంగా నమోదైంది. గతేడాది నైరుతి సీజన్‌లో 96.26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా... ఈ సీజన్‌లో 3 శాతం అధికంగా నమోదైంది. నైరుతి సీజన్ తొలి రెండు నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలే కురిశాయి. ఆ తర్వాత కురిసిన భారీ వర్షాలతో గణాంకాలు భారీగా పెరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. 84 శాతం నీటి వనరులతో పూర్తిగా నిండినట్లు నీటిపారుదల శాఖ గణాంకాలు చెబుతున్నాయి.

రెండోవారంలోగా ఉపసంహరణ

ప్రస్తుతం దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల నుంచి ఉపసంహరణ పూర్తయింది. ఈ నెల రెండోవారం నాటికి రాష్ట్రం నుంచి నైరుతి విరమణ పూర్తవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. విరమణ సమయంలోనూ వర్షాలు ఆశాజనకంగా ఉండనున్నాయి. సాధారణం కంటే అధికంగా నమోదు కావొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ వరకు సాధారణం కంటే కాస్త ఎక్కువగానే వర్షాలు కురుస్తాయని చెబుతోంది.

నైరుతి సీజన్‌లో నెలవారీగా నమోదైన వర్షపాతం వివరాలు..

నెల	సాధారణ	నమోదు	శాతం
జూన్	13.03	10.42	-20
జూలై	22.47	23.79	5
ఆగస్టు	21.58	37.85	75
సెప్టెంబర్	16.71	26.77	60

33 జిల్లాల్లో వానలు సంతృప్తికరంగా కురిశాయి. 7 జిల్లాల్లో అత్యధికం, 16 జిల్లాల్లో అధికం, మరో 8 జిల్లాల్లో సాధారణ వర్షాలు నమోదయ్యాయి. 128 మండలాల్లో అత్యధిక వర్షాలు, 299 మండలాల్లో అధికం, 191 మండలాల్లో సాధారణ వర్షాలు కురిశాయి. 3 మండలాల్లో మాత్రం సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షాలు నమోదయ్యాయి.

అత్యధిక వర్షాలు: మెదక్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, వనపర్తి

అధిక వర్షాలు: నారాయణపేట, రంగారెడ్డి, హైదరాబాద్, జోగుళాంబ గద్వాల, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, నిర్మల్, ములుగు, కుమురం భీం ఆసిఫాబాద్, సూర్యాపేట, నల్లగొండ, ఖమ్మం.

సాధారణ వర్షాలు: నిజామాబాద్, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, హనుమకొండ, జగిత్యాల, పెద్దపల్లి

అంచనాలకు మించి సాగు

- ఈ ఏడాది ముగిసిన ఖరీఫ్ సీజన్
- 32 జిల్లాల్లో 134.60లక్షల ఎకరాల్లో పంటలు
- ఉద్యాన పంటలు కలిపితే 147 లక్షల ఎకరాలు
- అత్యధికంగా వరి విస్తీర్ణం 67.33 లక్షల ఎకరాలు
- ఈ నెల నుంచి వరి కోతలు ప్రారంభం
- రబీ సాగు అంచనాల రూపకల్పనలో వ్యవసాయ శాఖ



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ (వానాకాలం) సీజన్ పంటల సాగు దాదాపుగా ముగిసింది. ఈ నెల నుంచి పంటల దిగుబడి ప్రక్రియ ప్రారంభం కాబోతుంది. రాష్ట్రంలో సెప్టెంబర్ నెలాఖరు నాటికి రికార్డు స్థాయిలో 134.60 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇవి కాకుండా మరో 13 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు ఉన్నాయి. అంటే రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 147 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. ఈ నెల నుంచి పంటల దిగుబడి ప్రారంభమై డిసెంబర్ దాకా కొనసాగనుంది.

నల్లగొండలో అత్యధికం.. మేడ్చల్‌లో అత్యల్పం

రాష్ట్రంలో ప్రస్తుత సీజన్‌లో 132 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఆ అంచనాలను మించి 134.60 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. వీటిలో 67.33 లక్షల ఎకరాల్లో అత్యధికంగా వరి సాగు చేయగా, తరువాత స్థానంలో పత్తి 46 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈ రెండు పంటల విస్తీర్ణమే ఏకంగా 113 లక్షల ఎకరాలు. మిగతా పంటల్లో మొక్కజొన్నను 6.46 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. కందులు 4.92 లక్షల ఎకరాల్లో, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇతర వ్యవసాయ పంటలు మరో 3.94 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. పంటల సాగులో నల్లగొండ జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఈ జిల్లాలో అత్యధికంగా 11 లక్షల మంది రైతులు 11.13 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేశారు. ఇందులో వరి, పత్తి 11 లక్షల ఎకరాల వరకు ఉండడం గమనార్హం. సంగారెడ్డి జిల్లాలో 7.33 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, వికారాబాద్, సూర్యాపేట జిల్లాల్లో సగటున ఐదున్నర లక్షల ఎకరాల వరకు పంటలు సాగు చేశారు. పట్టణీకరణ వేగంగా జరిగిన మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాలో అత్యల్పంగా 20,860 ఎకరాల్లోనే పంటలు వేశారు.

పెరుగుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణం

రాష్ట్రంలో వానాకాలం సీజన్‌లో రైతులు అత్యధికంగా వరి, పత్తికి ప్రాధాన్యత ఇవ్వడంతో ఉద్యాన పంటల విస్తీర్ణం గత కొంతకాలంగా తగ్గుతూ వచ్చింది. అయితే, ఇటీవలి కాలంలో ఉద్యాన పంటల సాగుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడంతో వీటి సాగు మళ్లీ పెరుగుతోంది. సాధారణ ఉద్యాన పంటల విస్తీర్ణం 12.90 లక్షల ఎకరాలు కాగా, ఉద్యానవన శాఖ రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్న ప్రోత్సాహంతో ఈ ఏడాది 15 లక్షల ఎకరాలకు మించే అవకాశం ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. మామిడి, నిమ్మ, దానిమ్మ, ఆయిల్‌పామ్ వంటి దీర్ఘకాలిక పంటలు పోగా ఎండు మిర్చి 99 వేల ఎకరాల్లో సాగవుతోంది. పసుపు 42 వేల ఎకరాల్లో సాగైంది. ఈసారి లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. అల్లం, వాము, కొత్తిమీర తదితర పంటలు కూడా 1,700 ఎకరాల్లో సాగవుతున్నాయి. ఇవి కాకుండా ఇతర పంటలు 49 వేల ఎకరాల్లో సాగు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

ఈ నెల నుంచే దిగుబడులు

ఈ నెల 10 వరకు ఆలస్యపు ఖరీఫ్ సాగు ఉంటుందని అధికారులు చెపుతున్నారు. వరి, పత్తి పంట కోతలు కూడా ఈ నెల నుంచే ప్రారంభం కానున్నాయి. నిజామాబాద్ జిల్లాలో వరి కోతలు మొదటి వారంలోనే ప్రారంభమవుతాయి. తరువాత నల్లగొండ, కామారెడ్డి, మెదక్ మొదలైన జిల్లాల్లో కోతల ప్రక్రియ మొదలవుతుంది. అక్టోబర్ నెలాఖరు నుంచి నవంబర్ రెండో వారం నాటికి కోతలు ఊపందుకుంటాయి. అలాగే పత్తి మొదటి దశ కోతలు ప్రారంభం కానున్నాయి. అయితే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొత్త నిబంధనల నేపథ్యంలో ఇప్పటివరకు జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు పత్తి కొనుగోళ్లకు టెండర్లను దాఖలు చేయలేదు. దీంతో ఈసారి మద్దతు ధరకు రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసే విషయంలో ప్రతిష్టంభన ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరోవైపు సమయంలో వ్యవసాయ శాఖ వచ్చే రబీ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో 'నోటా'!

- బ్యాలెట్ పత్రాల్లో పొందుపరచనున్న అధికారులు
- ఎవరికీ ఓటేయొద్దనుకుంటే వినియోగించుకునే చాన్స్
- 9న మొదటి దశ ఎన్నికల ప్రక్రియ షురూ

సాక్షి, హైదరాబాద్: మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ 'నన్ ఆఫ్ ద ఎబవ్' (నోటా) ను అమలు చేయనున్నారు. బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పత్రాల ద్వారా నిర్వహిస్తున్న ఈ ఎన్నికల్లో 'నోటా' గుర్తును కూడా ప్రత్యేకంగా పొందుపరుస్తున్నారు. పోటీలో ఉన్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థుల్లో ఎవరికీ ఓటు వేసేందుకు ఓటరు సంసిద్ధంగా లేనిపక్షంలో నోటాను ఎంచుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 9న ఎక్కడికక్కడ నోటిఫికేషన్ల జారీతో ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి దశ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. వివిధ స్థానాలకు పోటీ చేయనున్న అభ్యర్థులు తమ నామినేషన్ పత్రంతో పాటు కొంత మొత్తం డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.

అభ్యర్థి, ప్రతిపాదించే వ్యక్తి ఓటర్ అయ్యుండాలి

ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఆ మండలంలోని ఏదో ఒక గ్రామపంచాయతీలో ఓటరుగా నమోదై ఉండాలి. అదే విధంగా జెడ్పీటీసీ స్థానానికి పోటీచేసే వారు ఆ జిల్లాలోని ఏదో ఒక గ్రామపంచాయతీలో ఓటరుగా పేరు నమోదు చేసుకుని ఉండాలి. ఇక వీరి అభ్యర్థిత్వాన్ని బలపరిచే వ్యక్తులు కూడా మండల, జిల్లా పరిధిలో స్థానిక ఓటరుగా నమోదై ఉండాలి.

రిజర్వ్‌డ్..వ్యక్తిగత వివరాల డిక్లరేషన్ తప్పనిసరి

ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేసే వారు అందుకు అనుగుణంగా ధ్రువీకరణ డిక్లరేషన్‌ను సమర్పించాల్సి ఉంటుంది. మండల, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులంతా నేరపూరిత చరిత్ర, ఆస్తులు, అప్పులు, విద్యార్హతలకు సంబంధించి స్వీయ డిక్లరేషన్ తప్పనిసరిగా ఇవ్వాలి.

అభ్యర్థుల డిపాజిట్ మొత్తం (రూపాయలలో)

స్థానం	ఎస్టీ, ఎస్సీ ,బీసీ అభ్యర్థులు	జనరల్
జెడ్పీటీసీ	2,500	5,000
ఎంపీటీసీ	1,250	2,500
సర్పంచ్	1,000	2,000
వార్డు సభ్యులు	250	500

మెజారిటీ సీట్లు గెలుపొందాలి..


- వ్యూహాలకు పదును పెడుతున్న బీజేపీ..
- వార్డు మెంబర్ నుంచి జెడ్పీటీసీ దాకా అన్ని స్థానాల్లో పోటీ
- బీసీలకు 50 శాతం దాకా రిజర్వేషన్లు!

సాక్షి, హైదరాబాద్: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లలో గెలుపొంది సత్తా చాటాలని బీజేపీ భావిస్తోంది. వార్డు మెంబర్ నుంచి జెడ్పీటీసీ దాకా అన్ని స్థానాల్లో అభ్యర్థులను పోటీకి నిలపడంతోపాటు అత్యధిక స్థానాల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. పార్టీకి పట్టున్న ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోనూ గణనీయమైన సంఖ్యలో స్థానాలు గెలుపొందేందుకు అనుసరించాల్సిన వ్యూహాలకు పదును పెడుతోంది. కనీసం పది దాకా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవులు గెలుచుకుని, అధికార కాంగ్రెస్ పార్టీకి బీజేపీనే ప్రత్యామ్నాయం అని ప్రజలు భావించేలా చేయాలని యోచిస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికల నాటికి రాజకీయంగా పూర్తిస్థాయిలో పుంజుకునేందుకు మండల, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికలను ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏ జిల్లాకు ఆ జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలకు సమన్వయ బాధ్యతలను అప్పగించింది. అన్నిట్లోనూ పార్టీ పరంగా బీసీలకు 42 శాతానికి మించి రిజర్వేషన్లు కేటాయించేందుకు సిద్ధమైంది. అవసరాన్ని బట్టి 50 శాతం దాకా రిజర్వేషన్లు కల్పించాలని కూడా భావిస్తున్నట్టు పార్టీవర్గాల సమాచారం.

ముందు జెడ్పీటీసీ అభ్యర్థుల ప్రకటన: మొదట జెడ్పీటీసీ అభ్యర్థులను ప్రకటించేందుకు బీజేపీ సిద్ధమౌతోంది. జిల్లాల వారీగా ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయాలని భావిస్తోంది. మొదట రెండుదశల్లో జరగనున్న మండల, జిల్లా పరిషత్ ఎన్నికలపై, ఆ తర్వాత మూడు దశల్లో జరగనున్న గ్రామపంచాయతీల ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయనుంది.

ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గర్హణీయం

- సీపీఐ నారాయణ



సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కళాశాలలను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం గర్హణీయమని సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ అన్నారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్లో బుధవారం ఆ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటీ నరసింహులుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను చంద్రబాబు నాయుడు ప్రైవేటుపరం చేయడం సరైనది కాదన్నారు. ట్రాన్స్‌జెండర్లకు సైతం సీపీఐలో సభ్యత్వం ఇవ్వడం ద్వారా కమ్యూనిస్టు ఉద్యమంలో వారిని భాగస్వామ్యం చేయాలని సీపీఐ జాతీయ మహాసభలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. బిగ్‌బాస్ షోను నిషేధించేంత వరకు విశ్రమించబోమని నారాయణ స్పష్టం చేశారు.

డిసెంబర్ 26న వందేళ్ల ఉత్సవాలు: పల్లా

ఖమ్మంలో డిసెంబర్ 26న సీపీఐ వందేళ్ల జాతీయ స్థాయి ముగింపు ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో సీపీఐ జాతీయ నాయకులతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి నాయకులు పాల్గొంటారని వెల్లడించారు.



మార్కెట్‌లో గుమ్మడి కాయలు



కొత్తపేట్‌లో బంతిపూల విక్రయాలు

దసరా సందడి

దసరా వేడుకలకు నగరం సిద్ధమైంది. గురువారం విజయదశమిని పురస్కరించుకుని పూజా సామగ్రి కొనుగోళ్లతో బుధవారం మార్కెట్లు కిటకిటలాడాయి. గుమ్మడి కాయలు, బంతి, గులాబీ ఇతర పూల ధరలకు రెక్కలొచ్చాయి. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర బస్టాండ్లు సందడిగా కనిపించాయి.



ఎంజీబీఎస్‌లో ప్రయాణికుల రద్దీ

మన్నించు మహాత్మా!



చెత్తతో బాపూ ఘాట్

- మిగతా రోజుల్లో పట్టించుకునే వారే కరువు
- బాపూ ఘాట్ వద్ద రాజ్యమేలుతున్న అపరిశుభ్రత
- నగరంలోని త్రివేణి సంగం ఒడ్డున అస్థికల నిమజ్జనం
- దక్షిణ భారతంలోనే లంగర్‌హౌస్‌లో గాంధీ సమాధి
- భారీ విగ్రహం పెడతామంటూ సీఎం ప్రకటనలు
- ప్రభుత్వం ఇప్పటికైనా పట్టించుకోవాలని వినతులు
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని స్థానికుల డిమాండ్

నేడు గాంధీ జయంతి

జయంతి, వర్ధంతి సందర్భాల్లోనే హడావుడి

లంగర్‌హౌస్

జాతిపిత మహాత్మా గాంధీ.. ఆయన జయంతి రోజు అక్టోబర్ 2న ప్రపంచంలోని పలు దేశాలు సైతం సెలవు ప్రకటించాయి. దేశానికి స్వాతంత్ర్యం, ప్రపంచానికి శాంతి ఆయుధాన్ని అందించిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీకి దక్షిణ భారతదేశంలోనే.. అది మన నగరంలోని లంగర్‌హౌస్ త్రివేణి సంగం ఒడ్డున ఒకే ఒక సమాధి ఉంది. ఈ సమాధి కేవలం బాపూ జయంతి, వర్ధంతికి మాత్రమే అధికారులకు గుర్తుకు వస్తుంది. ఈ రెండు రోజులు కాకుండా బాపూ స్మృతి సభ్యులు గాంధీ అస్థికలు ఇక్కడ నిమజ్జనం చేసిన ఫిబ్రవరి 12న ఇక్కడ ఆయనను స్మరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అధికారులు వారం రోజుల ముందు నుంచే పర్యటించి పైపై మెరుగులతో బాపూ సమాధిని తీర్చిదిద్ది చేతులు దులిపేసుకుంటున్నారు. మిగిలిన రోజుల్లో ఈ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి అధికారులు ప్రయత్నం చేయకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాపూ ఘాట్ వద్ద భారీ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటనలు చేసిన.. ఇలాంటి తరుణంలోనైనా అధికారులు ఇటువైపు చూడకపోవడం బాధాకరం. అధికారులు స్పందించి ఇకనైనా బాపూ ఘాట్‌లో సమస్యలను పరిష్కరించి పర్యాటక కేంద్రగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బాపు జ్ఞాపికలు ఎక్కడ..?

గాంధీజీ మరణం అనంతరం దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన అస్థికలు నిమజ్జనం చేశారు. గాంధీ స్మృతి అధ్యక్షురాలు జ్ఞానకుమారి హెడా ఏరికోరి దక్షిణ భారతంలోని లంగర్‌హౌస్ త్రివేణి సంగం వద్ద ఆయన అస్థికలు నిమజ్జనం చేయాలని కోరారు. అప్పటి హైదరాబాద్ రాష్ట్రం నిజాం నవాబుల చేతిలో ఉండగా సర్దార్ వల్లభాయ్ పటేల్



బాపూ ఘాట్ సమీపంలో మద్యం సీసాలు (ఫైల్)

వారిని ఒప్పించి 1948 ఫిబ్రవరి 12 న గాంధీ అస్థికలను ఇక్కడ నిమజ్జనం చేశారు. ఆ తర్వాత బోయినపల్లి వెంకటరమణ, అప్పటి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వి.హనుమంతరావు, నిరంజన్ రావులు ప్రభుత్వంతో మాట్లాడి గాంధీ సమాధిని నిర్మించారు. నిర్మాణ సమయంలో గాంధీ సమాధి కింద చుట్టుపక్కల ఓ ప్రత్యేక నిర్మాణాన్ని డిజైన్ చేశారు. ఇందులో బాపుజీ జీవిత చరిత్రను తెలియజేసే పుస్తకాలు, ఆయనకు సంబంధించిన లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు నిర్మాణం జరిగింది.

బాపుజీకి ఇచ్చే గౌరవం ఇదేనా..?

బాపూ సమాధిని నిర్మాణం పూర్తయ్యాక అక్కడ చెట్లు ఏపుగా పెరుగుతుండటంతో సంవత్సరంలో రెండు రోజులు మాత్రమే వచ్చి నివాళి అర్పించేవారు. అనంతరం దగ్గరలో ఉన్న మూడంతస్తుల ప్రాచీన బావి, లంగర్‌హౌస్ చౌరస్తా వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ప్రస్తుతం లైబ్రరీ కోసం చేసిన నిర్మాణంలో చెత్త, మురుగు, విషసర్పాలు తిరుగుతున్నాయి. ఈ దృశ్యాలు బాపూ జయంతి, వర్ధంతి సందర్భంగా విచ్చేసిన ప్రముఖులకు కనిపించకుండా తెల్లటి పరదాలను అడ్డుగా కట్టి కప్పిపుచ్చుతున్నారు. ఇవే కాదు ఏకంగా బాపూ ఘాట్‌లో సమీపంలో నిత్యం అసాంఘిక కార్యకలాపాలు కూడా కొనసాగడం గమనార్హం.


మిగతా రోజుల్లో పట్టించుకోరేం..

బాపూ ధ్యాన మందిరం పలు ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరింది. అధికారులు వాటికి కనీస మరమ్మతులు కూడా చేయట్లేదు. ఇదే విషయమై కలెక్టర్ హరిచందన మంగళవారం ఇక్కడ పర్యటించిన సమయంలో అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. పర్యాటక శాఖ వెంటనే బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి రెండు రోజులు మాత్రమే తెరచి ఉంచకుండా పర్యాటకులకు అందుబాటులో తేవాలని ప్రజలు కోరుతున్నారు.



లైబ్రరీ కోసం నాటి నిర్మాణం ఇలా..

నేడు బాపూ ఘాట్‌కు గవర్నర్, సీఎం



గాంధీ జయంతిని పురస్కరించుకొని లంగర్‌హౌస్‌లోని బాపూ ఘాట్‌ను ముస్తాబు చేశారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులు బాపూ ఘాట్‌కు విచ్చేసి ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తారు. అనంతరం బాపూ ధ్యానం మందిరానికి నడిచి వెళ్లి అక్కడ సర్వమత ప్రార్థనల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా బాపూ సమాధి, ధ్యాన మందిరాలను అందంగా ముస్తాబు చేశారు.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి..



నిత్యం బాపూ ఘాట్‌ను తెరిచి ఉంచి పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. ముఖ్యంగా పాఠశాలల విద్యార్థులకు గాంధీజీ గురించి తెలుసుకునే అవకాశం కల్పిస్తూ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. ఇక్కడ చెత్త కుప్పలుగా మారిన బాపూ ఘాట్‌ను శుభ్రంగా ఉంచి సమస్యలు పరిష్కరించాలి.

– పరమానందం, బాపూ స్మృతి సభ్యుడు

యువతి ఆత్మహత్య



ఇషిక (ఫైల్)



ఇషిక మృతదేహం

రాజేంద్రనగర్: అనుమానాస్పదస్థితిలో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివురాలిలా ఉన్నాయి. హైదర్‌గూడ ప్రాంతానికి చెందిన రమేష్ కుమార్తె ఇషిక (29) ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి అక్కడే ప్రముఖ సంస్థలో ఉన్నత ఉద్యోగం చేస్తోంది. జూన్ చివరి వారంలో నగరంలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చిన ఆమె అప్పటి నుంచి ఇక్కడే ఉంటూ వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేస్తోంది. బుధవారం మధ్యాహ్నం గదిలో నుంచి బయటికి రాకపోవడంతో తల్లి రాత్రి 7 గంటల ప్రాంతంలో బెడ్‌రూమ్ వద్దకు వెళ్లి చూడగా ఉరేసుకుని కనిపించింది. దీంతో రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు కారణాలపై కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు.

వాటర్ ట్యాంకులో శవమై తేలిన ఏడేళ్ల బాలిక

చేతులు కట్టేసి బాలిక హత్య

- ఆస్తి వివాదాలే కారణమా?

చంచల్‌గూడ: అమ్మమ్మ ఇంటికి వచ్చిన ఏడేళ్ల బాలిక అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించింది. మొదట బాలిక ఇంటి నుంచి తప్పిపోయిందని భావించిన కుటుంబ సభ్యులు మంగళవారం మాదన్నపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం సదరు బాలిక అమ్మమ్మ ఇంట్లోని వాటర్ ట్యాంక్‌లో శవమై తేలింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. సంతోష్‌నగర్‌కు చెందిన షబానా బేగం తన కుమార్తె (7)తో కలిసి మంగళవారం మధ్యాహ్నం యాఖుత్‌పురాలోని పుట్టింటికి వచ్చింది. బాలికను ఇంట్లోనే వదిలి షాపింగ్‌కు చార్మినార్ వెళ్లింది. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కూతురు కనిపించకపోవడంతో అన్ని చోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ ఫుటేజీలు వెతికినా ఫలితం లేకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు.. బాధితురాలి ఇంట్లో పరిశీలించగా వాటర్ ట్యాంక్‌లో శవమై కనిపించింది. బాలిక చేతులు వెనక నుంచి తాడు కట్టి ట్యాంక్‌లో పడేసి ఉండవచ్చిన పోలీసులు అనుమానిస్తున్నారు. కొంత కాలంగా బాధితురాలి తల్లి ఆస్తి విషయమై వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలో బాలికను లక్ష్యంగా చేసుకుని హత్య చేశారా? అనే కోణంలో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

మురుగుపై సమరమే

మ్యాన్‌హోల్ టు మ్యాన్‌హోల్ డీ సిల్టింగ్

- పైసా ఖర్చు లేకుండా దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం
- 365 రోజుల్లో 4,040 కి.మీ పైపులైన్ క్లీనింగ్
- 31,850 ప్రాంతాల్లో 3.20 లక్షల మ్యాన్‌హోళ్లలో డీసిల్టింగ్
- సగానికి పైగా తగ్గిన సీవరేజీ ఓవర్‌ఫ్లో ఫిర్యాదులు
- ఇక నిరంతరాయంగా స్పెషల్ డ్రైవ్ డీసిల్టింగ్ ఆపరేషన్

సాక్షి, సిటీబ్యూరో: మహా నగరంలో మురుగు పరుగులు తీస్తోంది. డ్రైనేజీ మ్యాన్‌హోల్ టు మ్యాన్‌హోల్ డీ సిల్టింగ్ కొనసాగుతుండటంతో పైపులైన్‌లలో మురుగు సాఫీగా సాగుతోంది. పైసా ఖర్చు లేకుండా దీర్ఘకాలిక సీవరేజీ ఓవర్‌ఫ్లో సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. కాలం చెల్లిన పైపులైన్లు సైతం బయటపడి రీమోడలింగ్, కొత్త పైపులైన్ల ఏర్పాటుకు మార్గం సుగమమవుతోంది. వంద శాతం మురుగు పొంగురహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు జలమండలి చేపట్టిన 'సీవరేజీ డీసిల్టింగ్ ఆపరేషన్ స్పెషల్ డ్రైవ్‌కు గురువారం నాటికి ఏడాది పూర్తయింది. దీంతో సీవరేజీ ఆపరేషన్ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని జలమండలి నిర్ణయించింది.

ఏడాది క్రితం గాంధీ జయంతి రోజున..

ఇతర మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లో సీవరేజీ సమస్య తక్కువగా ఉన్నప్పటికీ.. ప్రధానంగా డ్రైనేజీ పైపులైన్లలో పూడిక పేరుకుపోవడం, ఎప్పటికప్పుడు తొలగింపులో నిర్లక్ష్యం, ఏళ్ల నాటి భూగర్భ పైపులైన్లు దెబ్బతినడం, సామర్థ్యాన్ని మంచి కనెక్షన్లు ఉండటం, మురుగులో వ్యర్థాలు అధికంగా రావడం, పైపులైన్లు జామ్ కావడం, మ్యాన్‌హోల్స్ మూతలు దెబ్బతిని ఉండటం వంటివి సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యకు ప్రధాన కారణాలుగా గుర్తించారు. ఏడాది క్రితం గాంధీ జయంతి రోజు మురుగు పైపులైన్ల క్లీనింగ్ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది.

అంతర్గత రహదారుల వరకు

మహా నగరంలోని ప్రధాన రహదారుల నుంచి అంతర్గత రోడ్ల వరకు డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు ఓవర్‌ఫ్లో సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడం కంటే పూర్తి స్థాయిలో శాశ్వతంగా చెక్ పెట్టేందుకు కార్యాచరణ కొనసాగుతోంది. సెక్షన్లవారీగా సీవరేజీ జెట్టింగ్, ఎయిర్ టెక్, సిల్ట్ మిషన్లతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దింపి ఫిర్యాదులతో సంబంధం లేకుండా పైపులైన్ల క్లీనింగ్ పనులు నిర్వహిస్తూ వస్తోంది. డీప్ మ్యాన్‌హోల్స్ పైపులైన్ల డీసిల్టింగ్‌ను బకెట్ క్లీనింగ్ ద్వారా కొనసాగిస్తోంది. బయటికి తీసిన సిల్ట్‌ను సైతం 24 గంటల్లోపు తరలించేలా చర్యలు చేపడుతోంది. క్షేత్రస్థాయిలో మ్యాన్‌హోల్ టు మ్యాన్‌హోల్ పక్రియను ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన డ్యాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షిస్తోంది. దీంతో సీవరేజీ ఓవర్‌ఫ్లోపై ఫిర్యాదులు సగానికి పైగా తగ్గాయి.

జలమండలి పరిధిలో మొత్తం సీవరేజీ నెట్‌వర్క్ ఇలా..	
ప్రాంతం	కి.మీ
కోర్‌సిటీలో పైపులైన్లు	5,570
జీహెచ్‌ఎంసీ పరిధిలో..	4,199
ట్రంక్ లైన్ పైపులైన్లు	612

స్పెషల్ డ్రైవ్‌లో మ్యాన్‌హోల్ టు మ్యాన్‌హోల్ డీసిల్టింగ్ చేయడంతో పైసా ఖర్చు లేకుండానే, పైపులైన్ల రీమోడలింగ్ జరగకుండానే పలు ప్రాంతాల్లో దీర్ఘకాలిక సీవరేజీ సమస్యలకు సైతం ఫుల్‌స్టాప్ పడింది. పాతబస్తీ దారుషిఫా సెక్షన్‌లో ఏళ్ల తరబడి పురానా హవేలీ ఎక్స్‌రోడ్ నుంచి దారుషిఫా గ్రౌండ్ వరకు సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్య ప్రధాన పైపులైన్ రీమోడలింగ్, ఎలాంటి ఖర్చు లేకుండానే పరిష్కారమైంది. మాసబ్‌ట్యాంక్ రోడ్‌లోని ఏసీగార్డ్స్ నుంచి పీటీఐ బిల్డింగ్- మెహిదీ ఫంక్షన్ హాల్, లక్డీకాపూల్ మెయిన్ రోడ్ వరకు మ్యాన్‌హోల్ టు మ్యాన్‌హోల్ పైపులైన్ల డీసిల్టింగ్ చేయడంతో నాలుగేళ్ల సీవరేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం పైపులైన్ల రీమోడలింగ్, కొత్త పైపులైన్ల అవసరాలను గుర్తించి పనులకు మంజూరు ఇస్తోంది..

4,040 కిలో మీటర్ల పైపులైన్ క్లీనింగ్

ఏడాది కాలంలో సీవరేజీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సుమారు 4,040 కిలో మీటర్ల సీవరేజ్ పైపులైన్ మార్గంలో డీసిల్టింగ్ నిర్వహించినట్లు జలమండలి అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అందుబాటులో ఉన్న 227 ఎయిర్‌టెక్ మిషన్లు, 144 సిల్ట్ కార్ట్ మిషన్లు వినియోగించి సుమారు. 31,850 ఏరియాల్లో దాదాపు 3,20,400 మ్యాన్‌హోళ్ల ద్వారా పూడికతీత పనులు పూర్తి చేసింది. వాటినుంచి టన్నుల కొద్దీ సిల్ట్ బయటపడింది.



సీవరేజీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డీ సిల్టింగ్ (ఫైల్)

టార్గెట్ సీవరేజీ.. ఓవర్‌ఫ్లో ఫ్రీ సిటీ



సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షల మేరకు వంద శాతం మురుగు రహిత నగరంగా మార్చేందుకు అడుగులు వేస్తున్నాం. సీవరేజీ స్పెషల్ డ్రైవ్‌లో నిరంతరం మ్యాన్‌హోల్ టు మ్యాన్‌హోల్ పైపులైన్ డీసిల్టింగ్ చేపడుతున్నాం. మురుగు ఓవర్ ఫ్లో సమస్యకు గల ప్రధాన అడ్డంకులను గుర్తిస్తున్నాం. కొన్ని ప్రాంతాల్లో ఎలాంటి అదనపు భారం లేకుండా సీవరేజీ సమస్యను పరిష్కరిస్తున్నాం. నగరవాసులు డ్రైనేజీలో ఘన పదార్థాలు వదలకుండా మురుగు సాఫీగా సాగేలా సహకరించాలి. – అశోక్ రెడ్డి, జలమండలి ఎండీ

బోర్డు అమర్చారు.. అక్షరాలను కప్పేశారు

తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్ పేరుతో ఏర్పాటు

- ఒక్కరోజు గడవకముందే ఇలా చేసేశారు

సాక్షి, సిటీబ్యూరో: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారంటూ తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌ను తెలంగాణ తల్లిగా మారుస్తూ బోర్డు ఏర్పాటు చేసిన జీహెచ్ఎంసీ అధికారులు.. ఒక్క రోజు కూడా గడవకముందే బోర్డుమీది అక్షరాలు కనపడకుండా మూసేశారు. ఎందుకలా చేశారో అర్థం కాక పలువురు పలుపలు విధాల ఆలోచనలు చేశారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌పేరును తెలంగాణ తల్లిగా మారుస్తూ ఇటీవలే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో నిర్ణయం తీసుకోవడంతో అందుకనుగుణంగా ఏర్పాటు చేశారని భావించారు. కానీ.. బోర్డుపై అక్షరాలు కనపడకుండా ఎందుకు కప్పేశారో తెలియక అయోమయంలో పడ్డారు. పేరు మార్పుపై వివాదాలు చెలరేగుతున్న తరుణంలో బోర్డు కనపడకుండా చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి.

ఇంతకీ ఏం జరిగిందంటే..

- తాను ఆదేశించినా పని జాప్యం కావడంతో సీఎం అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పాత సచివాలయం వైపు నుంచి ఫ్లై ఓవర్‌పైకి ఎక్కే ఎంట్రెన్స్‌లో బోర్డును ఏర్పాటు చేశారు. దానిపై అక్షరాలు కనపడకుండా ఎందుకు మూసేశారో ఆరా తీస్తే.. కట్ట మైసమ్మ గుడి (లోయర్ ట్యాంక్‌బండ్‌వైపు) వైపు నుంచి ఫ్లై ఓవర్ పైకి ఎక్కే ఎంట్రెన్స్‌లో ఇంకా బోర్డు ఏర్పాటు కానందున, అది కూడా ఏర్పాటు చేశాక రెండువైపుల నుంచి ప్రవేశించే వారికి కూడా అక్షరాలు, వాటిపై సూచికలు కనిపించేలా ఉండాలని భావించారట. అప్పటి దాకా ఇప్పటికే ఏర్పాటు చేసిన బోర్డుపై అక్షరాలు కూడా కనిపించకుండా ఉండేందుకు ఇలా మూసేశారు. ఆ పనేదో తొలుతనే చేసి ఉండవచ్చు కదా అనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

- ఈ నేపథ్యంలో తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్ పేరులో ఎలాంటి మార్పు లేదని బోర్డును ఏర్పాటు చేసిన జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ విభాగం ప్రకటన విడుదల చేసింది. రెండో వైపు పనులు కూడా రెండు రోజుల్లో పూర్తిచేసి అక్కడ కూడా బోర్డు ఏర్పాటు చేస్తామని చీఫ్ ఇంజినీర్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. రెండింటినీ కలిపి ఒకేసారి ప్రారంభిస్తామని, అందుకే కప్పి ఉంచామని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది.



అక్షరాలు కనిపించకుండా కప్పిన ప్లాస్టిక్ కవర్

ఆరికపూడి గాంధీపై హైడ్రాకు ఫిర్యాదు

సాక్షి, సిటీబ్యూరో, ఆల్విన్ కాలనీ: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ గాజులరామారంలో భూకబ్జాకు పాల్పడ్డారని బీఆర్ఎస్ పార్టీ నేతల బృందం బుధవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఫిర్యాదు చేసింది. సర్వే నెం.307లో ఉన్న వేల ఎకరాలను ఆక్రమించిన గాంధీపై చర్యలు తీసుకోవాలని కోరింది. హైడ్రా కమిషనర్‌ను కలిసి వారిలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తదితరులు ఉన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ స్పందిస్తూ తనపై వస్తున్న ఆరోపణలు నిరాధారమని, రాజకీయ ప్రేరేపితమైనవని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గాజుల రామారాం సర్వే నెంబర్ 307కు సంబంధించి భూమి, ల్యాండ్ రికార్డు చట్టం ప్రకారం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 1991 నుంచి రెవెన్యూ రికార్డుల్లో సదరు భూమిని పట్టా భూమిగానే పేర్కొన్నారని, తన కుటుంబ సభ్యులు, మరి కొందరితో కలిసి రెవెన్యూ రికార్డుల ప్రకారం మ్యూటేషన్ అయిన 11 ఎకరాల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కనువిందు చేయనున్న గుజరాత్ జీబ్రాలు

బహదూర్‌పుర : జూపార్కులో జీబ్రాలు సందర్శకులను కనువిందు చేయనున్నాయి. గుజరాత్‌లోని వంతారా జూనుంచి మూడు జీబ్రాలను అధికారులు జూకు తీసుకువచ్చారు. జంతు మార్పిడిలో భాగంగా వంతారా జూపార్కుకు 20 మూషిక జింకలను ఇచ్చి అక్కడి జూపార్కు నుంచి మూడు జీబ్రాలను తీసుకువచ్చారు. ఈ మూడు ప్రయాణ బడలిక నుంచి కోలుకుని పూర్తి ఆరోగ్యంగా ఉన్నాయన్నారు. ఈనెల 6వ తేదీన జరగనున్న ''జూ డే'' ఉత్సవాల సందర్భంగా జీబ్రాలను సందర్శకులు తిలకించడానికి వీలుగా అందుబాటులో ఉంచుతామని జూ అధికారులు తెలిపారు.

2 నుంచి 6 వరకు
వన్యప్రాణి సప్తహ వారోత్సవాలు

బహదూర్‌పుర : అక్టోబర్ 2 నుంచి 6వ తేదీ వరకు నెహ్రూ జూలాజికల్ పార్క్ లో వన్యప్రాణి సప్తహ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు క్యూరేటర్ జే.వసంత తెలిపారు. పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ తోపాటు ఇతర పోటీలను నిర్వహించనున్నమన్నారు. జూడేను పురస్కరించుకొని జూ పార్కు సిబ్బందికి కూడా ప్రత్యేక ఆటల పోటీలను నిర్వహిస్తామన్నారు.

కీర్తి హోమ్స్ విల్లాస్‌లో భారీ చోరీ..

14 తులాల బంగారు నగలు, రూ. 18 వేల నగదు అపహరణ

దుండిగల్: సినిమా వెళ్లి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడి 14 తులాల బంగారు నగలు, నగదు ఎత్తుకెళ్లిన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. భౌరంపేట్ కీర్తిహోమ్స్ ఫేజ్–2లోని ప్లాట్ నెంబరు 4లో సాఫ్టవేర్ ఇంజినీర్ కృష్ణారెడ్డి కుటుంబం నివాసం ఉంటోంది. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి అతను సినిమా చూసేందుకు వెళ్లాడు. తల్లి ఒక్కరే ఇంట్లో ఉండటంతో బయట తాళం వేసి వెళ్లారు. రాత్రి కీర్తిహోమ్స్ గేటెడ్ విల్లాస్‌లోకి ప్రవేశించిన దొంగలు మొదట ప్లాట్ నెంబరు 14లోకి వెళ్లారు. అయితే అక్కడ మనుషులు ఉండటంతో కృష్ణారెడ్డి ఉంటున్న ప్లాట్‌లోకి చొరబడ్డారు. మొదటి అంతస్తులోని గదిలో ఉన్న రూ.18వేల నగదు, 14 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. అర్ధరాత్రి ఇంటికి వచ్చిన కృష్ణారెడ్డి ఇంటి మెయిన్ డోర్ తెరిచి ఉండడంతో దొంగలు పడినట్లు గ్రహించాడు. లోపలికి వెళ్లి చూడగా బంగారు నగలు, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసుల క్లూస్‌టీమ్‌తో ఆధారాలు సేకరించారు. సీసీ పుటేజీలను పరిశీలించగా మాస్కులు ధరించిన ఇద్దరు వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


బీరువా తెరిచిన దృశ్యం..


ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

గిల్ట్ నగలు వదిలి అసలు నగలు చోరీ..

కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు నగలు ఉంచిన గదిలో వాటితో పాటు వన్ గ్రామ్ గోల్డ్ నగల బాక్స్‌లను కలిపి ఉంచారు. అయితే దొంగలు ఒరిజినల్ నగలను ఎత్తుకెళ్లి గిల్ట్ నగలను వదిలేశారు. అనంతరం కృష్ణారెడ్డి తల్లి ఉంటున్న గది తలుపులు తెరిచేందుకు యత్నించగా ఆమె తన కుమారుడు వచ్చాడని కృష్ణా.. కృష్ణా.. అని పిలవగా దొంగలు పరారయ్యారు.

ఇప్పటి వరకు నాలుగు చోరీలు

భౌరంపేట్ కీర్తిహోమ్స్ విల్లాస్‌లో ఇప్పటి వరకు నాలుగు చోరీలు జరిగినట్లు విల్లా వాసులు పేర్కొంటున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు దొంగలను పట్టుకోలేదని, రాత్రి వేళల్లో తమ ఏరియాలో గస్తీ పెంచాలని కోరుతున్నారు.

దుర్గం చెరువు పనులు త్వరితంగా పూర్తిచేయాలి

జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్



సాక్షి, సిటీబ్యూరో: దుర్గం చెరువును రాష్ట్రంలో ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన పనులు త్వరితంగా పూర్తిచేయాని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ సూచించారు. జీహెచ్ఎంసీ అధికారులతోపాటు పనుల్లో భాగస్వామిగా ఉన్న రహేజా ఐటీపార్క్ ప్రతినిధులకు పలు సూచనలిచ్చారు. బుధవారం దుర్గం చెరువును పరిశీలించిన కమిషనర్ చెరువు పరిరక్షణ చర్యలతోపాటు పర్యాటక అభివృద్ధి పనులు త్వరితంగా పూర్తిచేయాలన్నారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో పరిసర కాలనీలు ముంపు బారిన పడకుండా ఉండేందుకు చెరువు నీరు ఎఫ్‌టీఎల్ దాకా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

కత్తితో రౌడీషీటర్ హల్‌చల్

సంతోష్‌నగర్: గంజాయి మత్తులో ఉన్న ఓ రౌడీషీటర్ కత్తితో సంచరిస్తూ హల్‌చల్ చేసిన సంఘటన ఐ.ఎస్.సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ జి.నాగరాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. ఐ.ఎస్.సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ నసీర్ మంగళవారం రాత్రి నెహ్రూనగర్‌లో కత్తితో సంచరిస్తూ స్థానికంగా ఉన్న వాహనాలపై దాడి చేసి ప్రజలపై దాడికి యత్నిస్తూ భయభ్రాంతులకు గురి చేశాడు. దీనిపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేసరికి అతను అక్కడి నుంచి పరారయ్యాడు. నసీర్‌పై పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో హత్యాయత్నం, చైన్ స్నాచింగ్, దొంగతనం తదితర కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు పరారీలో ఉన్న నసీర్ కోసం గాలిస్తున్నారు.

రైలులో హ్యాండ్‌బ్యాగ్ చోరీ

కాచిగూడ: రైలులో బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్‌బ్యాగ్ చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్ ప్రాంతానికి చెందిన సోనీదేవి (32) కాచిగూడకు రావడానికి దీన్‌దయాల్ రైల్వే స్టేషన్‌లో యశ్వంతపూర్ రెల్లో ప్రయాణిస్తోంది. బల్లార్ష వద్దకు రాగానే గుర్తు తెలియని వ్యక్తి బ్యాగు దొంగిలించారు. బ్యాగులో 25 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు సెల్ ఫోన్లు ఉన్నాయి. ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి వార్ధా రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

చండీ హోమంలో పాల్గొన్న సీపీ సజ్జనర్ దంపతులు

నల్లకుంట: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం నల్లకుంట పాత రామాలయంలో నిర్వహించిన చండీ హోమం పూర్ణాహుతిలో హైదరాబాద్ కొత్త కొత్వాల్ విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అనంతాచార్యులు సజ్జనర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందించి హోమం తీర్థ, ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా పాత రామాలయంలో నిర్వహించే హోమము, ఇతర ముఖ్యమైన పూజాది కార్యక్రమాల్లో అప్పుడప్పుడు పాల్గొంటూ ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య పాల్గొన్నారు.

ఏటీసీ సెంటర్ల ప్రాంగణంలో అగ్ని ప్రమాదం

- కాలిపోయిన రికార్డులు, ఫర్నీచర్, కంప్యూటర్లు
- మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది

నాంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఏటీసీ సెంటర్ల ప్రాంగణంలో బుధవారం సాయంత్రం 5 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. ఇందులోనే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) కార్యాలయం కూడా ఉంది. వారం క్రితమే సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఎగిసి పడుతున్న మంటలను చూసిన స్థానికులు వెంటనే నాంపల్లి పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటినా ఫైరింజన్‌తో అక్కడికి చేరుకున్నారు. అప్పటికే రికార్డులు, కంప్యూటర్లు, ఫర్నీచర్, ఉపాధి శిక్షణా సామగ్రి వంటివి కాలిపోయాయి. ఫైరింజన్ సహాయంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

దసరా వేడుకలతోనే..

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయ సిబ్బంది బుధవారం దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సిబ్బంది గదిలోని ఓ టేబుల్ మీద అమ్మవారి ఫొటో ఉంచారు. దాని పక్కనే దీపాన్ని వెలిగించారు. సమీపంలోని పేపర్లు, ఫర్నీచర్ ఉండడంతో దీపం కాగితాలకు అంటుకుని కార్యాలయంలోని ఇతర గదుల్లోని ఫర్నీచర్స్‌కు వ్యాపించాయి. సిబ్బంది నిర్లక్ష్యంతోనే అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఘటనా స్థలాన్ని నాంపల్లి పోలీసులు పరిశీలించారు. ఎలా జరిగింది? ఏయే రికార్డులు కాలిపోయాయి, విలువైన సామగ్రి, సమాచారం ఏమైనా దగ్ధమయ్యిందా? ఏ మేర ఆస్తినష్టం జరిగిందనే కోణంలో వారు దర్యాప్తు చేస్తున్నారు.

బతుకమ్మకుంట బాధ్యత హైడ్రా తీసుకోవాలి


హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను సత్కరిస్తున్న మాజీ ఎంపీ వీహెచ్

అంబర్‌పేట: అంబర్‌పేటలో బతుకమ్మకుంట పరిరక్షణ బాధ్యతను హైడ్రా తీసుకోవాలని మాజీ ఎంపీ వీ.హనుమంతారావు అన్నారు. బుధవారం హైడ్రా కార్యాలయంలో కమిషనర్ రంగనాథ్‌ను కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కమిషనర్‌కు వీహెచ్ వినితి పత్రం అందజేశారు. బతుకమ్మ కుంటలో సౌకర్యాలు కల్పించి హైడ్రా పర్యవేక్షించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, నారాయణస్వామి తదితరులు ఉన్నారు.



మద్యం మత్తులో భర్తను హత్య చేసిన భార్య


బాలస్వామి మృతదేహం

రహమత్‌నగర్: మద్యం మత్తులో ఓ మహిళ భర్తను సుత్తితో మోది హత్య చేసిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీ,బాలస్వామి దంపతులు ఎస్పీ ఆర్‌హిల్స్‌లోని రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో నివాసముంటున్నారు. ,వీరికి నలుగురు కూమార్తెలు, కుమారుడు ఉన్నారు. కూలీ పనిచేసే వారు మద్యం సేవించి తరచూ గొడవ పడేవారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి లక్ష్మీ,బాలస్వామి మధ్య గొడవ జరిగింది. మత్తులో ఉన్న లక్ష్మీ ఇంట్లోని సుత్తితో బాలస్వామి (60) తల పై బలంగా మోదడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బోరబండ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిందితురాలు లక్ష్మీ అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

వేధింపులు తాళలేక మరో మహిళ..


శ్రీనివాస్ మృతదేహం

మేడ్చల్‌రూరల్: వేధింపులకు తాళలేక ఓ మహిళ భర్తను హత్య చేసిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మేడ్చల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్(45), భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన అతను తరచూ భార్య సావిత్రితో గొడవ పడుతూ మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. బుధవారం కూడా భార్యతో గొడవ పడ్డారు. అతడి వేధింపులు భరించలేని సావిత్రి ఎదురు తిరిగింది. కట్టెతో విచక్షణా రహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయ పడిన శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. నిందితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

శాఖాహారం ఆర్డర్ చేస్తే మాంసాహారం

- బాధితునికి రూ.20 వేలు పరిహారం చెల్లించాలి
- వినియోగదారుల సంక్షేమ నిధికి రూ.30 వేలు చెల్లించాలి
- బిగ్ బౌల్ స్పెషల్ చాప్సూయ్, జోమోటో కంపెనీలకు కమిషన్ ఆదేశం

సిటీ కోర్టులు: 'బిగ్ బౌల్ స్పెషల్ చాప్సూయ్' రెస్టారెంట్ నుంచి శాఖాహారాన్ని ఆర్డర్ చేస్తే మాంసాహారాన్ని పంపడం ముమ్మాటికీ రెస్టారెంట్ తప్పేనని రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ అభిప్రాయపడింది. అందుకు బాధితుడికి రూ.20 వేల నష్టాపరిహారాన్ని అందజేయాలని ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ మొత్తాన్ని 45 రోజుల్లోపు చెల్లించాలని పేర్కొంది.

వివరాల్లోకి వెళితే.. కొండాపూర్‌కు చెందిన వెంకట శరత్ అనే వ్యక్తి జొమోటో ద్వారా 'బిగ్ బౌల్ స్పెషల్ చాప్సూయ్' రెస్టారెంట్ నుంచి శాఖాహారాన్ని ఆర్డర్ చేశాడు. అయితే జొమోటో నుంచి అసంపూర్తిగా ఉన్న శాఖాహారం వచ్చింది. వెంటనే సంబంధిత రెస్టారెంట్‌కు ఫిర్యాదు చేయగా వారు క్షమాపణలు చెప్పి తిరిగి ఆర్డర్ డెలివరీ చేశారు. అప్పుడు వచ్చిన ఆర్డర్ తీసుకొని తింటూ ఉండగా అది శాఖాహారం కాదని, మాంసాహారమని గుర్తించిన అతను రెస్టారెంట్ నిర్వాహకులకు ఫిర్యాదు చేసేందుకు ఎంత ప్రయత్నించినా వారు ఫిర్యాదును తీసుకోకపోవడమే కాకుండా కనీసం ఎలాంటి చర్యలు కూడా చేపట్టలేదు. దీంతో బాధితుడు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల ఫోరంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన కమిషన్ మొదట్లో అసంపూర్తిగా ఉన్న శాఖాహారాన్ని పంపిన రెస్టారెంట్ తర్వాత శాఖాహారం కాకుండా మాంసహారం ఎలా పంపుతారని ప్రశ్నించింది. ఇంతటి నిర్లక్ష్యానికి పాల్పడిన రెస్టారెంట్, జొమోటో కంపెనీలు ఒక్కొక్కరూ రూ.5 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అదేవిధంగా కోర్టు ఖర్చుల నిమిత్తం చెరో రూ.5 వేలు ఫిర్యాదు దారుడికి 45 రోజుల్లోపు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఆ లోపు చెల్లించకుంటే కోర్టు ఆర్డర్‌కు రెట్టింపు అంటే ఒక్కొక్కరూ రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అంతేకాకుండా వినియోగదారుల రక్షణ చట్టం 2019లోని సెక్షన్ 39(1)(డీ) ప్రకారంగా ఒక్కొక్కరు రూ.15 వేల చొప్పున మొత్తం రూ.30 వేలను వినియోగదారుల సంక్షేమ నిధికి చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్



సాక్షి, సిటీబ్యూరో: క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా అమలయ్యేందుకు పర్యవేక్షణ బలోపేతం కావాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చెత్త ఎక్కువగా పేరుకుపోయే బహిరంగ ప్రదేశాల్లో డంపర్‌బిన్లను పెంచాలన్నారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణలో లోటుపాట్లు గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేకరణ వాహనాలపై పర్యవేక్షణ ఉండాలని, నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలు మరింత మెరుగుపడేందుకు అధికారులకు జవాబుదారీ తనం ఉండాలని సూచించారు. సమయానుకూలంగా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకునేందుకు పర్యవేక్షణ పెరగాలని ఆదేశించారు.

పీఎం కిసాన్ లింక్ పంపి రూ. 1.45 లక్షలు స్వాహా

నాగోలు: వాట్సాప్‌కు పీఎం కిసాన్ లింక్ పంపి రూ. 1,45 లక్షలు కాజేసిన సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి..మాన్సూరాబాద్‌కు చెందిన కొల్లు శ్రీనివాస్‌రెడ్డికి గత నెల 29న వాట్సాప్‌కు గుర్తు తెలియని నంబర్ నుంచి పీఎం కిసాన్ లింక్ వచ్చింది. అతను లింక్‌ను అతను ఓపెన్ చేయగానే అతని తెలంగాణ గ్రామీణ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఖాతాల నుంచి ఎటువంటి ఓటీపీలు లేకుండానే రూ. లక్ష, మరో సారి రూ. 5 వేలు గల్లంతయ్యాయి. బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ ఖాతాల నుంచి మరో సారి రూ.13 వేలు, రూ. 27 వేలు డెబిట్ అయ్యాయి. నేరస్తులు బాధితుడి బ్యాంక్ ఖాతాల నుంచి మొత్తం రూ. 1.45 లక్షలు కాజేశారు. బుధవారం అతను ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు సంపులో పడి మహిళ మృతి


అనిత మృతదేహం

మైలార్‌దేవ్‌పల్లి: ప్రమాదవశాత్తు మహిళ నీటి సంపులో పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. లక్ష్మిగూడ వాంబే కాలనీకి చెందిన అనిత(48) నివసిస్తుంది. మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి బయటికి రాగా ప్రమాదవశాత్తు నీటి సంపులో పడిపోయింది. దీనిని గుర్తించిన కుటుంబ సభ్యులు ఆమెను బయటికి తీసి చూడగా అప్పటికే మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు అదుపుతప్పి యువకుడి దుర్మరణం


తనుష్ (ఫైల్)


ప్రమాదంలో ధ్వంసమైన కారు

శామీర్‌పేట్: కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొనడంతో యువకుడు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సం ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ, ఆద్రాస్‌పల్లికి చెందిన దొండ తనుష్ (19), తన స్నేహితుడు సాయిదీపక్ లు కలిసి కారులో మూడుచింతలపల్లి నుంచి ఇంటికి వెళుతుండగా మూడుచింతలపల్లి పరిధిలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను కీసరలో ఓ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు తనుష్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

దాతల సహకారంతో మెరుగైన సౌకర్యాలు


భారతీ సిమెంట్స్ జనరల్ మేనేజర్ కొండల్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న ఆలయ అర్చకులు

చంపాపేట: భక్తుల సహకారాలతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజినేయ స్వామి ఆలయ ఈఓ లావణ్య అన్నారు. బుధవారం భారతీ సిమెంట్స్ జనరల్ మేనేజర్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి పుర ఊరేగింపునకు ఉపయోగపడే అయిదు గొడుగులు, గోడ గడియారం, భక్తుల రద్దీని క్రమబద్దీకరించటానికి ఉపయోగపడే పన్నెండు బారికేడ్లను ఆలయ ఈఓ లావణ్య, ఆలయ పాలకమండలి చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డిలకు అందచేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు దాత కొండల్‌రెడ్డిని వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తోకటి కిరణ్ కుమార్, సంతోష్, శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటినుంచి నగదు రహిత చెల్లింపుల కౌంటర్ ప్రారంభం


గురువారం నుంచి భక్తులు స్వామివారికి అర్జిత సేవలు, ప్రసాదాలు తీసుకునేందుకు నగదు రహిత చెల్లింపుల సేవా టికెట్ల కౌంటర్ ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఈఓ లావణ్య స్పష్టం చేశారు.

మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి మాతృవియోగం

బండ్లగూడ: బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తల్లి అనారోగ్యంతో తల్లి చెర్లకోల లక్ష్మమ్మ బుధవారం మృతి చెందారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీష్‌రావు బుధవారం బండ్లగూడ జాగీర్ స్నేహితహిల్స్‌లోని లక్ష్మారెడ్డి నివాసానికి చేరుకుని పరామర్శించారు. లక్ష్మమ్మ అంత్యక్రియలు జడ్చర్లలో ఆమంచ గ్రామంలో నిర్వహిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు.

ఇస్లామిక్ బుక్ ఫెయిర్ ప్రారంభం

ఈ నెల5వ తేదీ వరకు ప్రదర్శన



సాక్షి, సిటీబ్యూరో: నగరంలో హుదా ఇస్లామిక్ బుక్ ఫెయిర్ బుధవారం ప్రారంభమైంది. సిటీ సివిల్ కోర్టు సమీపంలోని పురానీ హవేలీ రోడ్‌లోని హుదా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ఈనెల 5 వరకు కొనసాగనుంది. దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న ప్రచురణకర్తల పుస్తకాలు కొలువుదీరాయి. ప్రారంభ కార్యక్రమానికి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికార్ అలీ, ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రియాజుల్ హసన్ ఎఫెండీ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని హుదా బుక్ డిస్ట్రిబ్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అబ్దుల్ బాసిత్ షకీల్ పర్యవేక్షించారు.





ఉత్సాహంగా దసరా వేడుకలు




ఫిలింనగర్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాంచన వల్లి దసరా విశిష్టతను వివరించారు. సత్యం, ధర్మం ఎల్లప్పుడు చివరికి విజయం సాధిస్తుందన్నారు. విద్యార్థులుగా మీరు మీ జీవితాల్లో ఈ విలువలను పెంపొందించుకోవాలని, ప్రతికూలతకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడాలని, సమాజానికి సానుకూలంగా దోహద పడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సన్మానం



బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం–1లోని ప్రేమ్‌నగర్ బస్తీలో 25 సంవత్సరాలుగా గంగా జమున యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రేమ్‌నగర్ పంచాయతీ కమిటీ సభ్యులు గంగా జమున యువజన సంఘం యువకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహేష్ కుమార్, దాసరి విశ్వనాథం, రాంచందర్, భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

సుంకవల్లి సత్తిరాజుకు అక్షరశిల్పి అవార్డు



హిమాయత్‌నగర్: సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజును అక్షర శిల్పి అవార్డుకు ఎంపిక చేసినట్లు విశ్వ జనని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

వరద ముంపుపై హైడ్రాకు ఫిర్యాదు

బంజారాహిల్స్: వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో నాలాల ఆక్రమణలతో పాటు ముంపు సమస్యలపై అదేస్థాయిలో హైడ్రాకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఆక్రమణలతో తమ కాలనీలు, ఇళ్లు నీట మునుగుతున్నాయని హైడ్రాకు ప్రజావాణిలో సోమాజిగూడ డివిజన్ కుందన్ బాగ్ సమీపంలోని మెథడిస్ట్ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. వర్షం కురిసినప్పుడు పైనుంచి బేగంపేట రైల్వే స్టేషన్, కంట్రీ క్లబ్, కుందన్‌బాగ్ మీదుగా వస్తున్న వరద తమ కాలనీల్లో నిలిచిపోతుందని వాపోయారు. 660 ఇళ్లతో పాటు చుట్టుపక్కల ఉన్న అపార్ట్‌మెంట్‌వాసులు కూడా ఇబ్బందులు పడుతున్నామని హైడ్రా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయండి

ముషీరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు పోటీకి సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం బీసీ భవన్‌లో 18 బీసీ సంఘాల సమావేశం ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో సుదీర్ఘంగా 42 శాతం రిజర్వేషన్లు రక్షించుకోవడానికి అందరం కృషి చేయాలని కోరారు. బీసీలు చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించామని ప్రభుత్వం స్పందించి జీవో 9 జారీ చేశారన్నారు. దీన్ని ప్రకారం ఎన్నికలు జరపడానికి దీనిని కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నేతలు జుగ్గ కృష్ణ, సి.రాజేందర్, కోలా జనార్ధన్, బర్క కృష్ణ, కోట్ల శ్రీనివాస్, జల్లపల్లి అంజి, మణికంఠ, రాజునేత, అనంతయ్య, గోరిగే మల్లేష్‌యాదవ్, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలి

కాచిగూడ: స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా హైకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. కోర్టులో పిటిషన్ వేసిన వారితో మాట్లాడి విరమించుకునేలా ప్రభుత్వం చూడాలని ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీలకు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 42 శాతానికి పెంచిందని తెలిపారు. దీంతో అట్టడుగున ఉన్న బీసీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా చట్ట సభలలో ప్రాతినిధ్యం దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.



మహిషాసుర మర్దినిగా జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి



పూజలందుకుంటున్న బంజారాహిల్స్ కనక దుర్గా దేవి



మహిషాసుర మర్దినిగా మాగంటి కాలనీ విజయ కనక దుర్గాదేవి



దైవసన్నిధానం రాజరాజేశ్వరి దేవి



శ్రీనగర్ కాలనీ భ్రమరాంబికా దేవి

జయ జయహే..మహిషాసుర మర్దిని

బంజారాహిల్స్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. శ్రీనగర్‌కాలనీ శ్రీ భ్రమరాంబికా సమత దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న చండీహోమం బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిపిరి అర్జున్ యాదవ్‌తో పాటు ఈవో శ్రీనివాస శర్మ పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీ ఆలయంలోని భ్రమరాంబికా దేవితో పాటు బంజారాహిల్స్ కనక దుర్గాదేవి, మాగంటి కాలనీ విజయ కనక దుర్గాదేవి, దైవసన్నిదానంలోని రాజరాజేశ్వరి దేవి అమ్మవారు మహిషాసుర మర్దిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



ఫిలింనగర్‌లో అమ్మవారి మండపంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం



విజయగణపతి స్వామి ఆలయంలోని అమ్మవారు



మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు



పెద్దమ్మతల్లి సన్నిధిలో సీఎం కూతురు నైమిషా రెడ్డి



వైద్యులతో కలిసి పూజల్లో పాల్గొన్న నిమ్స్ డైరెక్టర్ బీరప్ప

మహిళా పక్షపాతి ప్రధాని మోదీ



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

వెంగళరావునగర్: భారత ప్రధాని నరేంద్రమోదీ మహిళా పక్షపాతి అని, మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి వారిని ఆర్థికంగా ఉన్నతులుగా మార్చాలన్నదే ఆయన ధ్యేయమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో మంగళవారం రాత్రి బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లంకెల దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళల కోసమే ఎన్నోరకాలకు ఉపయోగపడే జీఎస్‌టీని తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో కావ్య కిషన్‌రెడ్డి, పద్మ వీరపనేని, శిల్పారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, కీర్తి రెడ్డి, అనూహ్యారెడ్డి, గౌతంరావు, కిలారి మనోహర్, ప్రేమ్‌కుమార్, ఆలపాటి లక్ష్మీనారాయణ, కె.గంగరాజు, ఆర్.సాయి కృష్ణ, బి.రూప, సుప్రియ, నవీన్, జబ్బార్ పాల్గొన్నారు.

సమాజసేవలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు



దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

బంజారాహిల్స్: సమాజ సేవలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దివ్యాంగులకు ఉచితంగా వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ..దివ్యాంగులకు అండగా నిలవడం మనందరి బాధ్యత అని, కేవలం శాంతిభద్రల పరిరక్షణే కాకుండా, మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడంలో కూడా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (శాంతిభద్రతలు) తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీ కె.అపూర్వ రావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

శ్రీనగర్‌కాలనీ: సోమాజీగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కార్పొరేటర్ వనం సంగీత అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిగూడ పీజేఆర్ కమ్యూనిటీ హాల్ పనులకు రూ.50 లక్షలు, వెస్ట్ శ్రీనివాస్‌కాలనీ, ఎల్లారెడ్డిగూడలో సుమారు రూ. కోటితో సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. సోమజీగూడ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వనం శ్రీనివాసయాదవ్, కిరణ్‌యాదవ్, మాజిద్, చిన్నా ముదిరాజ్, శరత్‌గౌడ్, చినబాబు, మహేష్, విక్రమ్‌యాదవ్, ప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వనం సంగీత

రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కృషి చేయండి



రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేస్తున్న దుండ్ర కుమారస్వామి

కాచిగూడ: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బీసీ బిల్లులకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపే విధంగా కృషి చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. బుధవారం బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం అత్యవసరమని అన్నారు. అందువల్ల గవర్నర్‌పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లులకు బీజేపీ ఇప్పటికే మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. బీసీ బిల్లులకు రాజ్యాంగ భద్రత కల్పించే బాధ్యత బీజేపీ పైన ఉందని అన్నారు.

నేడు బోరబండ బస్టాప్ వద్ద రావణ దహనం

రహమత్‌నగర్ : బోరబండ బస్టాప్ వద్ద గురువారం సాయంత్రం రావణ దహన కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ నాయకుడు కాసుల మహేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు నిర్వహించే రావణ దహన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు బస్తీ వాసులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రాజ్యాధికారానికి పోరాటం చేయాలి



మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణ స్వరూప్

హిమాయత్‌నగర్ : రాష్ట్రంలో దళితుల రక్షణ, రాజ్యాధికార సాధన, దోపిడీలకు పాల్పడుతున్న పార్టీలపై పోరాటం చేయాలని దళిత బహుజన పార్టీ(డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడారు. తెలంగాణ, ఏపీలో దళితులకు రక్షణ లేదని ఏపీలో రాజ్యాంగం కల్పించిన సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి దళితులను అణిచివేశారని విద్యా, ఉద్యోగ, ఉపాధి, జీవన రంగాల్లో మెజారిటీ మాలలకు అవకాశాలు దక్కనివ్వకుండా చేశారని మండిపడ్డారు. ఈ సమావేశంలో డా.వి.ఎల్.రాజు, ఎం.లోకేశ్వరి, తలారి బతయ్య, యా.సురేంద్ర, మొగిలయ్య, టి.జ్ఞాన ప్రకాష్ పాల్గొన్నారు.

డీఆర్‌సీ కేంద్రం సందర్శన



వెంగళరావునగర్: త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఎన్నికల అధికారులను నియమించింది. ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా సికింద్రాబాద్ ఆర్‌డీఓ పి.సాయిరామ్, అసిస్టెంట్ ఎన్నికల అధికారులుగా సర్కిల్–19 ఉప కమిషనర్ రజినీకాంత్‌రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ కమల్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఎన్.ప్రసీద, ఖైరతాబాద్ తహసీల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ షేక్ మహ్మద్ అజారుద్దీన్‌ను నియమించారు. బుధవారం వారు యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలించారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం



చంటి

ఫిలింనగర్: అనుమానాస్పద స్థితిలో ఆటో డ్రైవర్ అదృశ్యమైన సంఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... ఫిలింనగర్‌లోని ఎమ్మార్పీ కాలనీకి చెందిన చంటి ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 25న చంటి ఆటోలో గ్యాస్ ఫిల్లింగ్ చేసుకొని వస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. అతడి కోసం గాలించినా ఆచూకీ తెలియక పోవడంతో అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

చుక్కా రామయ్యకు పద్మ విభూషణ్ ఇవ్వాలి

నల్లకుంట: ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్యకు పద్మ విభూషణ్ ఇచ్చి సత్కరించాలని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ప్రముఖ గాంధేయవాది, రచయిత డాక్టర్ నాగసూరి రచించిన 'గ్లోబల్ రోల్ మోడల్ మహాత్మా గాంధీ' పుస్తకాన్ని బుధవారం నల్లకుంట విజ్ఞానపురి కాలనిలో చుక్కారామయ్య నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ.. అమెరికాలోని సిలికాన్ వాలీ తెలుగు విద్యార్థులతో నిండిపోవడంలో చుక్కా రామయ్య కృషి ఎంతో ఉందని అన్నారు. తెలంగాణ గ్రామాల విముక్తి కోసం చుక్కా రామయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితాన్ని గడిపారని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. పుస్తక రచయిత డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ మాట్లాడుతూ.. గాంధీని విడదీసి భారతదేశాన్ని చూస్తే కొత్తగా, మనది కాదన్నట్లుగా కనిపిస్తుందని చెప్పారు. తెలంగాణ పబ్లికేషన్స్ వ్యవస్థాపకుడు కోయ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరాన్ని సందర్శించిన అంజన్‌కుమార్‌యాదవ్

శ్రీనగర్‌కాలనీ: ప్రజారోగ్యం కోసం ఏకేవై ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్ సూచించారు. బుధవారం షేక్‌పేటలో ఏకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు బస్తీల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాలను ఆయన సందర్శించారు. వైద్యులు స్థానిక ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, తగు సలహాలు, సూచనలు చేసి మందులను అందించారు. ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, జ్యోతి, రమేష్, సోను, రఘు, బాలు దయానంద్ పాల్గొన్నారు.

సాక్షి సిటీ ప్లస్
12
హైదరాబాద్, గురువారం, 2, అక్టోబర్, 2025


ఫ్యాషన్ షో


మలైకా అరోరా

షో స్టాపర్‌గా బాలీవుడ్ నటి మలైకా అరోరా

సాక్షి, సిటీబ్యూరో: రేస్ 2 విన్ ఫౌండేషన్‌తో కలిసి దేశవ్యాప్తంగా పేరొందిన డిజైనర్ ద్వయం రోహిత్ గాంధీ, రాహుల్ ఖన్నా ఈనెల 5వ తేదీన హైదరాబాద్ రేస్ క్లబ్‌లో 'ది డెర్బీ ఈవినింగ్: ఫ్యాషన్ ఇన్ ఇట్స్ ప్యూరెస్ట్ ఫామ్' పేరిట ఫ్యాషన్ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని నిర్వాహక సంస్థ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ రేస్ క్లబ్ వేదికగా నిర్వహించే ఈ ప్రదర్శన ఫ్యాషన్, చారిటీల మేలు కలయికగా దీనిని ఏర్పాటు చేశామని, ప్రత్యేక థీమ్‌తో ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకునేలా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో షో స్టాపర్‌గా ప్రముఖ బాలీవుడ్ నటి మలైకా అరోరా పాల్గొంటారని తెలిపారు.

వహ్..వహ్.. సంప్రదాయ సంగీతం



సాక్షి, సిటీబ్యూరో: ప్రాచుర్యం కోల్పోతున్న మెహ్‌ఫిల్, బైఠక్ సంగీత సంప్రదాయాలను పునరుద్ధరించడానికి అంకితమైన సాంస్కృతిక సంస్థ ఐటీ ఐబీటీఐడీఏ-ఏక్ మెహ్‌ఫిల్ నగరంలో ఓ కార్యక్రమం నిర్వహించింది. బంజారాహిల్స్‌లోని ఓ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత విద్వాంసుడు ఉస్తాద్ షుజాత్ హుస్సేన్ ఖాన్ హాజరై ప్రదర్శన ఇచ్చారు.. ఆయన విలక్షణమైన గయాకి అంగ్, భావోద్వేగ సితార్ స్వరాలు.. హిందూస్థానీ సంగీతాభిమానులను అలరించాయి. ఈ సందర్భంగా ఉస్తాద్ షుజాత్ హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ 'సంగీతం కేవలం నోట్స్ లయ గురించి కాదు, అది ఒక సంబంధాన్ని సృష్టిస్తుంది. మెహ్‌ఫిల్ కళాకారుడిని ప్రేక్షకులను సన్నిహితం చేస్తుంది.. భావోద్వేగాలను వాటి స్వచ్ఛమైన రూపంలో పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది.' అంటూ చెప్పారు. కార్యక్రమంలో ఐబీటీఐడీఏ -ఏక్ మెహ్‌ఫిల్ క్యూరేటర్లు తన్విసింగ్ భాటియా, అనుభవ్ జైన్ పాల్గొన్నారు.

దుర్గాదేవి పాత్ర రంగస్థలం, నాట్యరంగం, సినిమాల మీద గొప్ప ప్రభావం చూపింది. ఎందరో మహిళా కళాకారులు శక్తిమాత రూపాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు.

దేశవ్యాప్తంగా నాటక సమాజంలో దుర్గాదేవి పాత్రలో అనేక మంది ప్రాచుర్యం పొందారు. ముఖ్యంగా 'మహిషాసుర మర్దిని' నాటకంలో బుచ్చి లక్ష్మి చేసిన అభినయం, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అదేవిధంగా సురభి కమలాబాయి, సురభి రమణ వంటివారు దేవి శక్తిరూపాన్ని రంగస్థలంపై జీవంతో నింపారు. గ్రామీణ జాతర, యక్షగానం, బుర్రకథలు, హరిదాసు పాటల్లోనూ దుర్గమాత రూపాన్ని అనేక మంది మహిళలు అత్యంత భక్తితో ప్రదర్శించారు. సినిమాల్లోనూ పెద్ద హీరోయిన్లు అమ్మవారి పాత్రలను పోషించి పాత్రలో జీవించారు. - సాక్షి, సిటీబ్యూరో





శక్తి రూపం.. అభినయదీపం

అమ్మవారిలా మెప్పించడం అద్భుత అనుభవం

- తెలియని శక్తి ఆవహించినట్టు అనిపిస్తుంది..
- ఎన్నిసార్లు అభినయించినా తనివి తీరదు..
- రంగస్థలమైనా, రంగుల తెరపై అయినా..
- అమ్మ పాత్ర పోషణ గొప్ప అనుభూతి: నటీమణులు



నాట్యకళల్లో (కూచిపూడి, భరతనాట్యం, ఒడిస్సీ) పలువురు మహిళా నర్తకీమణులు దుర్గమ్మ ప్రతిరూపాలుగా మెరిశారు. కూచిపూడిలో 'మహిషాసుర మర్దిని' తారంగములో దుర్గాదేవి ఆవిష్కరణ చేశారు. దేవి శక్తిరూపాన్ని శిల్పసుందరంగా, ఆధ్యాత్మికంగా ప్రదర్శించిన వారిలో శోభానాయుడు, అలేఖ్య పుంజల, యామిని కృష్ణమూర్తి తదితరులు ఎందరో దుర్గామాత శక్తి, వీరత్వాన్ని ఆవిష్కరించిన గొప్ప నర్తకీమణులుగా పేరొందారు.

వెండితెర 'వేల్పులు'..

'మాయాబజార్' 'చూడామణి' 'శకుంతల' వంటి చిత్రాల్లో భక్తిపాత్రలు పోషించిన అంజలీదేవి దేవి, శక్తి రూపంలో కూడా తెరపై జీవించారు. అదేవిధంగా బి.సరోజాదేవి, జమున, కాంచనమాల పురాణ గాధా చిత్రాలలో దుర్గాదేవి పాత్రలు ధరించారు. ఆ తర్వాతి తరంలో శ్రీవిద్య, జయసుధ, జయప్రద, రమ్యకృష్ణ, రాధ, భానుప్రియ వంటి హీరోయిన్లు అమ్మవారిలా భక్తుల మనసులు గెలుచుకున్నారు. సౌందర్య, మీనాక్షి శేషాద్రి కూడా నవరాత్రి, మహిషాసుర మర్దిని అంశాలతో రూపొందిన పాటలు, సన్నివేశాలలో శక్తిమాత రూపాన్ని ఆవిష్కరించారు.



అమ్మవారు పూనినట్టే..

సురభి కళాకారిణిగా పాతాళభైరవి అనే నాటకంలో అమ్మవారి పాత్ర పోషించడం మరుపురాని జ్ఞాపకం. ఆ పాత్ర అభినయం అయిపోయిన తర్వాత చాలాసేపు అదే భావనలో ఉండిపోయా.. అంతగా లీనమవ్వడం మరే పాత్రలోనూ జరిగేది కాదు. - నిర్మల, సురభి నాట్యకళాకారిణి.

ఆ అనుభూతి సాటిలేనిది...

నర్తనశాల, భక్త ప్రహ్లాద, మహిషాసుర మర్దిని.. ఇలా ఎన్నో నాటకాల్లో అమ్మవారి పాత్రలు పోషించాను. తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ప్రదర్శనల్లో పాల్గొన్నాను. ముఖ్యంగా దేవీ నవరాత్రుల సమయంలో నా ప్రదర్శనలు ఎక్కువగా ఉంటాయి. దాదాపుగా 100కిపైగా నాటకాల్లో అమ్మ రూపాలను అభినయించాను. ఎన్నిసార్లు ఆ పాత్ర పోషించినా, తనివి తీరదు ఆ అనుభూతిని వర్ణించలేం. - వెంగమాంబ, రంగస్థల నటి

'దసరా అంటేనే మహిళల అపూర్వ శక్తికి పట్టం కట్టే అద్భుతమైన పండుగ. అందుకే ప్రతీ మహిళా ఈ పండుగతో మనసారా మమేకమవుతుంది' అంటున్నారు ప్రముఖ సినీనటి అర్చన. దసరా పండుగ నేపథ్యంలో 'సాక్షి'తో తన మనోభావాలను పంచుకున్నారు. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే..
- సాక్షి, సిటీబ్యూరో

ఉగ్ర తాండవం.. అనిర్వచనీయం..



నాకు అమ్మవారి పట్ల ఉన్న ఎనలేని భక్తి ఇప్పటిది కాదు. ముఖ్యంగా దుర్గామాత, సరస్వతీ దేవి రూపాలు అంటే చాలా ఇష్టం. సినిమాల్లో దేవీ పాత్రలు చేసిన అనుభవం ఉన్నప్పటికీ.. ఈ దసరా నాకెందుకు ప్రత్యేకం అంటే ప్రస్తుతం నేను చేస్తున్న కర్మస్థలం అనే సినిమా. ఈ సినిమా కోసం నేను గతంలో ఎన్నడూ చేయని విధంగా అమ్మవారి ఉగ్రరూపం ధరించి తాండవం చేశాను. మహిషాసుర మర్దిని మూర్తి ఎదురుగా చేసిన ఆ నాట్యం మరిచిపోలేని అనుభూతి అందించింది. మాతా తుల్జాభవాని తాకిన చీరను నాకు ఆ సన్నివేశంలో ధరింపజేశామని ఆ సినిమా యూనిట్ ఆ తర్వాత నాకు చెప్పారు.

మహిళా శక్తిని బంధించలేరు..

మన సమాజం చాలాకాలం పాటు మహిళల శక్తి సామర్థ్యాలను రకరకాలుగా అణచివేసిన నిబంధనలు, పరిస్థితులు మనం చూశాం. అయితే ఇప్పుడు అవన్నీ మారిపోతున్నాయి. అనేక మంది మహిళలు తమను తాము నిరూపించుకుంటూ తమ శక్తిని తమ కోసం మాత్రమే కాదు సమాజంలో మార్పు కోసం కూడా వినియోగిస్తూ సాగుతున్నారు. అన్యాయం జరిగిందని తెలిసిన వెంటనే గొడ్డలి పట్టుకుని వెళ్లి నరకడమే శక్తికి ప్రతీక కాదు.. అవసరమైనప్పుడు తన గురించి తాను, తన చుట్టూ ఉన్నవారి గురించి తాను ధైర్యంగా నిలవగలిగితే చాలు. దాదాపుగా ఇప్పుడు చాలా మంది మహిళల్లో ఆ ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో మరింత స్ఫూర్తివంతంగా ఈ పండుగ వేడుకలు జరగాలని కోరుకుంటూ దసరా శుభాకాంక్షలు అందిస్తున్నాను.

అలయ్ బలయ్..

ఒక ఆలింగన వేడుక.. అందరం బాగుండాలనే ఆకాంక్ష.. కులమతాలకు అతీతంగా, పార్టీలు, సిద్ధాంతాలు, భావజాల సంఘర్షణలను పక్కన పెట్టి 'మనమంతా ఒక్కటే'ననే సమైక్యత భావన స్ఫూర్తిని అందజేసే పండుగ.. ఆనందోత్సాహాలతో చేసుకొనే దసరా ఉత్సవాలకు ముగింపు వేడుక.. సద్దుల బతుకమ్మ, దసరా వేడుకల మాదిరే అలయ్ బలయ్ కూడా తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచింది. తెలంగాణకే ప్రత్యేకమైన వంటకాలతో, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు తెలంగాణ జన జీవితాన్ని ప్రతిబింబించే కళారూపాలకు వేదికగా నిలుస్తోంది. రెండు దశాబ్దాలుగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.
- సాక్షి, సిటీబ్యూరో



తెలంగాణ సాంస్కృతికోత్సవం.. అలయ్ బలయ్

తెలంగాణ అస్తిత్వానికి ఆవిష్కరణ	రెండు దశాబ్దాలుగా వేడుకలు	3న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 20 ఏళ్ల పండగ	గవర్నర్, సీఎంతో పాటు తరలిరానున్న ప్రముఖులు

ఈ నెల 3వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 20వ సంవత్సర అలయ్‌బలయ్ ఉత్సవాలు జరుగుతాయి. ప్రస్తుత హర్యానా మాజీ గవర్నర్, బీజేపీ నేత బండారు దత్తాత్రేయ ఈ వేడుకలను 2005లో ప్రారంభించారు. ప్రతి సంవత్సరం దసరా మరుసటి రోజు ఘనంగా నిర్వహించే అలయ్ బలయ్ ఉత్సవాలకు ఆయన కూతురు బండారు విజయలక్ష్మి ఆరేళ్లుగా సారథ్యం వహిస్తున్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించింది..

ఈ ఉత్సవం 'మాయమైపోతున్న మనిషిని' నిలబెట్టింది. ఆ మనిషి చుట్టూ అల్లుకున్న సామాజిక బంధాలకు, అనుబంధాలకు విలువనిచ్చింది. తెలంగాణ ఆత్మగౌరవానికి పట్టం కట్టింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, ఉద్యమకారులు, రాజకీయ పార్టీలు, నాయకులందరినీ ఒక్కతాటి మీదకు తెచ్చేందుకు అలయ్‌బలయ్ ఎంతో దోహదం చేసింది. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా, భారతీయ జనతా పార్టీ క్రియాశీలమైన నేతగా సుదీర్ఘమైన అనుభవం ఉన్న బండారు దత్తాత్రేయ పార్టీలకు, సిద్ధాంతాలకు అతీతంగా అందరికీ 'దత్తన్న'గా చేరువయ్యారు. ఆ సమైక్యతాభావాన్ని సంఘటితం చేయాలనేదే దత్తన్న ఆకాంక్ష కూడా.. అందుకే ప్రతి సంవత్సరం అలయ్ బలయ్ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానిస్తూ కనీసం 10 వేల మందిని ఆయన సాదరంగా ఆహ్వానిస్తారు. మాన్యుల నుంచి సామాన్యుల వరకు ప్రతి ఒక్కరినీ ఆయన స్వయంగా స్వాగతిస్తారు.





600 మందికి పైగా కళాకారులు..

అలయ్‌బలయ్ 20 ఏళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు బండారు విజయలక్ష్మి తెలిపారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన అలయ్‌బలయ్ కార్యనిర్వాహక కమిటీ నెల రోజులుగా ఈ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ వేడుకలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన సుమారు 600 మందికి పైగా కళాకారులు తరలి వస్తారు. బతుకమ్మ, బోనాలు, పోతరాజులు, సదర్ ఉత్సవాలతో పాటు ఆదివాసీ, గిరిజన సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించనున్నారు. ఈసారి వేడుకల్లో అతిథులకు వడ్డించేందుకు 85 రకాల తెలంగాణ ప్రత్యేక వంటకాలను సిద్ధం చేశాం. వెజ్, నాన్ వెజ్ వంటలతో పాటు వివిధ రకాల పిండివంటలు, స్వీట్లు వడ్డించనున్నాం. తెలంగాణకే ప్రత్యేకమైన అంబలి, జొన్న గట్క, సర్వ పిండి, మలీదముద్దలు, తలకాయ, బోటి, మటన్, చికెన్‌లలో రకరకాల వెరైటీలతో పాటు పచ్చిపులుసు, రకరకాల ఆకుకూరలు, కూరగాయలతో చేసిన శాఖాహార వంటలను కూడా వడ్డించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. - బండారు విజయలక్ష్మి


సింగపూర్‌లోని మరీనా బరాజ్

నీటి విలువ తెలిసింది!

- సింగపూర్ వెళ్లివచ్చిన హెచ్‌పీఎస్ విద్యార్థి బృందం
- 43 మందిలో భాగమైన ఆరో తరగతి స్టూడెంట్ నేహ
- తాగునీటి విలువ తెలిసిందని వ్యాఖ్య

ఉదయం బ్రష్ చేయడం మొదలు రాత్రి వరకు ఒక్కొక్కరు ఎంతో నీటిని వృథా చేస్తున్నాం.. అవసరం ఉన్నంత వరకు మాత్రమే భోజనం చేసే మనం.. నీటి పొదుపునకు మాత్రం ఏ మాత్రం విలువనివ్వడం లేదు. నిత్యం లక్షల లీటర్ల నీటిని డ్రైనేజీలో కలిపేస్తున్నాం. సింగపూర్ దేశం పేరు చెబితే వావ్.. అనే మనం అక్కడి తాగునీటి పరిస్థితి గురించి తెలిస్తే మాత్రం వామ్మో.. అనాల్సిందే.. బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 6వ తరగతి చదువుతున్న చిన్నారి అక్కడి పరిస్థితులను వివరిస్తుంటే.. ఆలోచనలో పడాల్సిందే..
- సాక్షి, సిటీబ్యూరో

బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్(హెచ్‌పీఎస్)కు చెందిన 43 మంది విద్యార్థులు ఇటీవల సింగపూర్‌లో పర్యటించి వచ్చారు. ఆ బృందంలో ఆరో తరగతి చదువుతున్న అనమల నేహాశ్రిత కూడా ఉన్నారు. ఆ పర్యటన తనకు తాగునీటి విలువ తెలిసేలా చేసిందని, ఇకపై నీరు వృథా చేయకూడదని నిర్ణయించుకున్నానని చెబుతోంది. ఈ సందర్భంగా చిన్నారి నేహా బుధవారం 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడింది. ఆ వివరాలు ఇలా..


అనమల నేహాశ్రిత

'నాలుగు రోజుల పర్యటనలో యూనివర్సల్ స్టూడియో, మెరైన్ పార్క్ సహా అనేక ప్రాంతాలు తిరిగాం. అన్నింటికంటే మరీనా బరాజ్ ఎన్నో విషయాలు నేర్పింది. సింగపూర్‌లో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. నదులు లేకపోవడంతో పాటు భూగర్భ జలాలు చాలా తక్కువ. ఈ బరేజ్‌లో వర్షపు నీటిని నిల్వ చేయడంతో పాటు సముద్ర జలాలను తాగునీరుగా మారుస్తున్నారు. తాగునీటి సమస్యను అధిగమించడానికి సింగపూర్ ప్రభుత్వం మలేషియా నుంచి కొనుగోలు చేస్తోంది. సీవేజ్, వేస్ట్ వాటర్‌ను రీసైకిల్ చేసి వాడుకుంటోంది. ఈ నీరు తాగడం ఇష్టం లేక బాటిల్ కొనుక్కోవాలంటే 2.8 సింగపూర్ డాలర్లు (రూ.193) వెచ్చించాలి. అక్కడ ఉన్న పరిస్థితులు, నీటి భద్రతను జాతీయ భద్రతగా భావిస్తున్న ఆ ప్రభుత్వం.. ఇలా అన్నీ చూసిన తర్వాత తాగునీటి విలువ ఏంటో తెలిసింది. మనకు ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే కాలుష్య, నీటి వృథా ఉండకూడదని తెలుసుకున్నా. ఇవి పాటించడంతో పాటు నాకు తెలిసిన వారికీ వివరిస్తూ పాటించాలని సూచిస్తా. దీనికోసం ఓ పవర్ పాయింట్ ప్రజెంటేషన్(పీపీటీ) తయారు చేస్తున్నా. నాలో మార్పు తీసుకువచ్చిన ఈ సింగపూర్ పర్యటనకు అవకాశం ఇచ్చిన స్కూల్, మాతో వచ్చి కొత్త విషయాలు నేర్పించిన టీచర్స్‌కు ధన్యవాదాలు'.


మరీనా బరాజ్ నమూనాను తిలకిస్తున్న విద్యార్థులు

క్లుప్తంగా...

గవర్నర్, సీఎం దసరా శుభాకాంక్షలు




సాక్షి, హైదరాబాద్: విజయదశమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ సందర్భంగా.. వ్యాధులు, పర్యావరణ విపత్తులు, విదేశీ కుట్రలు వంటి చెడులపై పోరుకు అందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ కూడా శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ దసరా శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: ఓటమి నుంచి రాష్ట్ర ప్రజల జీవితాలు గెలుపు దిశగా పయనించాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆకాంక్షించారు. విజయదశమి పండుగ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు ప్రజలకు వైఎస్ జగన్ దసరా శుభాకాంక్షలు



సాక్షి, అమరావతి: దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు.. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని పేర్కొన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందన్నారు. అమ్మలగన్న యమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ అనుగ్రహం కోసం.. నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని.. ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

కిషన్‌రెడ్డి శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: దసరా పండుగ సందర్భంగా.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హిందూ బంధువులందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: మంత్రి కోమటిరెడ్డి



సాక్షి,హైదరాబాద్: దుర్గామాత ఆశీర్వాదాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. విజయదశమి పురస్కరించుకుని సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సీహెచ్ ప్రియాంక, సచివాలయ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మహాసరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన నిర్మల్ జిల్లా బాసరలోని సరస్వతీ అమ్మవారు - బాసర



శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పదో రోజు మహిషాసురమర్దని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వరంగల్ భద్రకాళి - హనుమకొండ కల్చరల్



ఇంద్రకీలాద్రిపై దసరా వేడుకలు చివరి దశకు చేరాయి. పదోరోజు బుధవారం మహిషాసురమర్ద నీదేవి రూపంలో అమ్మవారు దర్శనం ఇద్దారు. - సాక్షి ప్రతినిధి, విజయవాడ



శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం రమావాణీసేవిత రాజరాజేశ్వరి అలంకారంలో భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. - శ్రీశైలం టెంపుల్

ఇక్కడ ఓన్లీ ఖాకీ బుక్...!

అందులో అన్ని చట్టాలు ఉంటాయి
- వాటి ప్రకారమే పోలీసులు పని చేస్తారు
- మావోయిస్టులు లొంగిపోతే సహకరిస్తాం
- పోలీస్ విభాగంలో 17 వేల ఖాళీలు
- కొత్త డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి వెల్లడి
- గవర్నర్, సీఎంతో మర్యాదపూర్వక భేటీ



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పుష్పగుచ్ఛం ఇస్తున్న డీజీపీ శివధర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: 'తెలంగాణ పోలీసులకు పింక్, రెడ్, బ్లూ, వైట్.. ఇలా ఏ బుక్కూ ఉండదు. మాకు ఉండేది కేవలం ఖాకీ బుక్. అందులో అన్ని చట్టాలు, నిబంధనలు ఉంటాయి. వాటి ప్రకారమే పని చేస్తాం'అని కొత్త డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ఆరో డీజీపీగా ఆయన బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. అనంతరం డీజీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

స్థానిక ఎన్నికలకే ఇప్పుడు ప్రాధాన్యం

ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించటమే తమ ప్రథమ ప్రాధాన్యమని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. 'ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చడానికి, తెలంగాణ అభివృద్ధికి అవసరమైన స్థాయిలో పని చేస్తా. ప్రస్తుతం మా ముందు ఉన్న తొలి సవాల్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ. వీటిని పూర్తి శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించడానికి కసరత్తు చేస్తున్నాం. ఇప్పటికే అన్ని స్థాయిల అధికారులు అందుకు సన్నద్ధమయ్యారు. త్వరలోనే బందోబస్తు, భద్రత ఏర్పాట్లపై తుది నిర్ణయాలు తీసుకుంటాం. బేసిక్ పోలీసింగ్‌లో పెట్రోలింగ్ ఓ భాగం. 'పూట్స్ ఆన్ ఏ గ్రౌండ్'సూత్రం అత్యంత కీలకం. అసాంఘిక శక్తులపై నిఘా, సమాచారం సేకరణకు క్షేత్రస్థాయిలో ఫిజికల్‌గా ఉండటం అనివార్యం. అదే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకుంటాం. అటు బేసిక్ పోలీసింగ్.. ఇటు టెక్నాలజీని సమ్మిళితం చేసి పోలీసింగ్ నిర్వహిస్తాం'అని తెలిపారు.

మావోయిస్టులు ఆయుధాలు వదలాలి

మావోయిస్టులు ఉద్యమాన్ని వదిలి లొంగిపోతే స్వాగతిస్తామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. 'మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ ఆగస్టు 15న విడుదల చేసిన ప్రకటనలో అనేక విషయాలు స్పష్టంగా ఉన్నాయి. తాము యుద్ధం ఆపడానికి, బయటకు రావడానికి సిద్ధంగా ఉన్నామని అందులో పేర్కొన్నారు. ఇది ఆ పార్టీ సెంట్రల్ కమిటీ తీర్మానంగా భావిస్తున్నాం. ఈ ప్రకటనతో తమ సిద్ధాంతం విఫలమైందని వారికి తెలిసిందనేది మా ఉద్దేశం. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి రావాలని కోరుతున్నాం. అలా లొంగిపోయిన వారికి పోలీసుల నుంచి ఎలాంటి వేధింపులు ఉండవు. వారికి మద్దతుగా ఉండి, సహాయం అందిస్తాం. ఇటీవల అనారోగ్య కారణాలతో లొంగిపోయిన సుజాతక్కకు వైద్యం చేయించడంలో మా వంతు సహకారం అందిస్తున్నాం. మేము చేసిన ప్రయత్నాలతో ఇప్పటికే అనేక మంది లొంగిపోయారు. మావోయిస్టులతో చర్చలు జరిపి ఉపయోగం లేదు. ఇది కేవలం తెలంగాణకు సంబంధించిన సమస్య కాదు. చర్చలతో ఫలితమూ ఉండదు' అని పేర్కొన్నారు.

17 వేల పోలీస్ ఖాళీలు

ఎవరైనా తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసనలు తెలిపితే పోలీసులు సహకరిస్తారని డీజీపీ తెలిపారు. 'ప్రజాస్వామ్యంలో నిరసనలు ఒక భాగం. చట్టప్రకారం నిరసన వ్యక్తం చేసే అవకాశం అందరికీ ఇస్తాం. అలా నిర్వహించే వారికి మద్దతు ఇస్తాం. చట్టాన్ని అతిక్రమించే ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాలో దూషణలు, వ్యక్తిత్వ హననాలు, ఎదుటి వారిని కించపరచడాలు వద్దు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. తెలంగాణ పోలీసు విభాగంలో 17 వేలకు పైగా ఖాళీలు ఉన్నాయి. వీటి భర్తీ కోసం ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు వెళ్లాయి. త్వరలోనే అందుకు అవసరమైన చర్యలు ప్రారంభమవుతాయి'అని వివరించారు.

విజయ్ 'మీట్ ది పీపుల్' వాయిదా

టీవీకే కీలక నేతల అరెస్టుకు మూడు బృందాలు
- మరో నేతపై కేసు
- ప్రచార రథంలోని సీసీ కెమెరాల దృశ్యాలపై పోలీసుల దృష్టి



సాక్షి, చెన్నై: కరూర్ విషాద ఘటన నేపథ్యంలో తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ అధినేత, సినీ నటుడు విజయ్ చేపట్టిన 'మీట్ ది పీపుల్' ప్రచార కార్యక్రమాన్ని రెండు వారాలు వాయిదా వేస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు బుధవారం టీవీకే పార్టీ 'ఎక్స్' పేజీలో వివరాలను పోస్టు చేసింది. 'తొలుత విజయ్ గత నెల 13 నుంచి డిసెంబరు 20వ తేదీ వరకు మీట్ ది పీపుల్ పేరుతో ప్రచారం చేయాలని నిర్ణయించారు. ప్రతి శనివారం మూడు జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించినా, తొలి పర్యటన సందర్భంగా అన్ని జిల్లాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో పర్యటనల్లో మార్పు చేసి ప్రతి శనివారం రెండు జిల్లాలు చొప్పున 2026 ఫిబ్రవరి 20వ తేదీ వరకు షెడ్యూల్ రూపొందించారు. అయితే గత నెల 27న కరూర్ సభలో జరిగిన ఘోర ఘటన 41 మందిని బలిగొంది. ఈ ఘటనతో విజయ్ తీవ్ర మనోవేదనలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చే శనివారం 4వ తేదీ వేలూరు, రాణిపేట జిల్లాలు, 11న పుదుచ్చేరి, కడలూరు జిల్లాల్లో విజయ్ మీట్ ది పీపుల్ కార్యక్రమం వాయిదా వేశారు. కరూర్ ఘటనలో ఆప్తులను కోల్పోయామని, ఈ విషాదం మిగిల్చిన మనోవేదన కారణంగా రెండు వారాల విజయ్ పర్యటనలను వాయిదా వేస్తున్నాం. తదుపరి పర్యటనల తేదీని తర్వాత ప్రకటిస్తాం' అని టీవీకే ఆ పోస్టులో వెల్లడించింది.

కీలక నేతల అరెస్టుకు మూడు బృందాలు

కరూర్ ఘటనకు సంబంధించి టీవీకే నేతలు మది అళగన్, పౌన్‌రాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో కీలకంగా ఉన్న టీవీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, సంయుక్త ప్రధాన కార్యదర్శి నిర్మల్‌కుమార్‌లను అరెస్టు చేయడానికి మూడు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. అదేవిధంగా తప్పుడు సమాచారం ఇస్తున్నారంటూ టీవీకే పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జునపై సైబర్ క్రైం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. చెన్నైలోని ఆయన కార్యాలయంలో కరూర్ నుంచి వచ్చిన ప్రత్యేక పోలీసు బృందం విచారణ జరిపింది. విజయ్ ప్రచార రథంలోని సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలు, టీవీకే నేతృత్వంలో ప్రచార సభ రోజు డ్రోన్లతో చిత్రీకరించిన అన్ని వీడియో పుటేజీలను ఈ నెల 3న తమకు సమర్పించాలని ఆదేశిస్తూ ఆయనకు సమన్లు అందజేశారు.

పశ్చాత్తాపం ఏదీ?: డీఎంకే

సీఎం సార్... అంటూ విజయ్ వీడియో విడుదల చేయడంపై డీఎంకే తీవ్రంగా స్పందించింది. కరూర్ డీఎంకే ఎమ్మెల్యే, మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఘోర విషాదం జరిగినా విజయ్ కనీసం పశ్చాత్తాపం వ్యక్తం చేయకుండా వీడియో విడుదల చేయడం అంటే డైవర్షన్ డ్రామా ఆడుతున్నట్లు ఉందని మండిపడ్డారు. ప్రజలను రక్షించేందుకు రాత్రికి రాత్రే సీఎం, మంత్రులు, అధికారులు కరూర్‌కు వచ్చి శ్రమిస్తే, వారిపై నిందలు వేసే విధంగా కక్ష సాధింపు చర్య అని వ్యాఖ్యలు చేయడం సమంజసమా? అని ప్రశ్నించారు. వేలమంది రద్దీతో కిక్కిరిసిన ప్రదేశంలో ఒకరిద్దరు ప్రవేశించి అసాధారణ పరిస్థితిని సృష్టించేందుకు వీలుంటుందా? అన్నది విజయ్ గుర్తించాలని హితవుపలికారు. టీవీకే వర్గాలు కనీసం ఒక్క బాటిల్ నీళ్లు కూడా ఇవ్వకపోవడం వల్లే ప్రజలు నీరసించిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. మరోవైపు వీసీకే పార్టీ నేత, ఎంపీ తిరుమావళవన్ స్పందిస్తూ, విజయ్ తాజా వ్యాఖ్యలు చూస్తుంటే ఆయన వెనుక సంఘ్ పరివార్ ఉన్నట్టు స్పష్టమవుతోందన్నారు. కాగా, కరూర్‌లో సభ వద్ద జనరేటర్లు పని చేయకుండా ఆపేసింది టీవీకే వర్గాలేనని పేర్కొంటూ డీఎంకే నేతలు ఒక వీడియో విడుదల చేశారు.

నేడు కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి

బంధుమిత్రులతో కలసి దసరా వేడుకల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి

వంగూరు/కొడంగల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం తన స్వగ్రామంలో జరగనున్న దసరా వేడుకల్లో పాల్గొననున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్‌లో చేరుకుంటారు. బంధుమిత్రులను కలిసి దసరా వేడుకల్లో పాల్గొన్న అనంతరం రాత్రి 8 గంటలకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని నివాసానికి చేరుకుంటారు. నాగర్‌కర్నూల్ ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి కొడంగల్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నిలపై దిశానిర్దేశం చేస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు.



బుధవారం తెలంగాణ ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీగా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయ్ కుమార్

తెలంగాణకు మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలు

ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో విద్యాభివృద్ధికి 11 ఏళ్లుగా అన్నిరకాలుగా సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో 4 కేంద్రీయ విద్యాలయాలు (కేవీ) కేటాయించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నాలుగు విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లో నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకం కానున్నాయని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణకు మంజూరైన కేవీలు...

1. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్)
2. ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం)
3. జగిత్యాల జిల్లా–జగిత్యాల రూరల్ మండలం–చెల్గల్
4. వనపర్తి జిల్లా–నాగవరం శివార్

ఇవి కాకుండా.. గత రెండేళ్లలోనే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ.400 కోట్లతో 832 పీఎం–శ్రీ స్కూల్స్, సమగ్రశిక్షా అభియాన్ పథకం కింద దాదాపు రూ.2వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. సుమారు రూ.1,000 కోట్లతో.. ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.

ఇంటికో కట్టె

- అంత్యక్రియలు పూర్తయ్యేదాకా అందరూ ఉండాల్సిందే
- ఎర్రాపహాడ్‌లో తరతరాలుగా వస్తున్న సంప్రదాయం



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామం

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: ఆ ఊరిలో ఎవరైనా చనిపోతే శవ దహనానికి అవసరమైన కట్టెలను ఇంటికి ఒకటి చొప్పున సేకరిస్తారు. అంత్యక్రియలు పూర్తయ్యేదాకా ఇంటికొకరైనా ఉంటారు. ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ మృతుల కుటుంబాలకు మేమున్నామన్న భరోసా ఇస్తున్నారు కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు.

ఎర్రాపహాడ్ గ్రామంలో రెడ్డి కులస్తులతోపాటు ఒకటి రెండు కులాల వారు మాత్రమే మృతదేహాలను దహనం చేస్తారు. మిగతా కులాల వారు ఖననం చేస్తారు. ఈ గ్రామంలో 201 రెడ్డి కుటుంబాలున్నాయి. ఇక్కడ ఎవరు చనిపోయినా దహన సంస్కారాలు చేయడానికి ఇంటికో కర్ర (కట్టె) జమ చేస్తారు. తాతల కాలం నుంచీ వస్తున్న ఈ ఆనవాయితీ.. ప్రస్తుతం కూడా కొనసాగుతోంది. కులస్తులు ఎవరు చనిపోయినా వెంటనే ఎవరో ఒకరు ట్రాక్టర్‌ను రెడ్డి కుటుంబాలు నివసించే కూడలి వద్దకు తీసుకెళతారు. పశువుల కొట్టాల దగ్గరనో, ఇంటి పెరడులోనో ఉంచిన కట్టెల నుంచి తలా ఒక కట్టెను పట్టుకొని వచ్చి ట్రాక్టర్‌లో వేస్తారు. ట్రాక్టర్ నిండగానే తీసుకెళ్లి శ్మశానవాటికలో కాడు పేరుస్తారు. అంత్యక్రియలు పూర్తయ్యేదాకా అందరూ ఉంటారు. అందుబాటులో లేకపోతే, అనారోగ్యంతో బాధపడుతుంటే, ఇతర ఇబ్బందులు ఏమైనా ఉంటే మినహాయింపు ఉంటుంది. అలా కుల కట్టుబాటు చేసుకున్నారు. మొత్తం కార్యక్రమం పూర్తయిన తర్వాతే ఎవరి ఇళ్లకు వారు వెళతారు. అమెరికాలో ఉంటున్న అదే గ్రామానికి చెందిన ఏనుగు ప్రభాకర్‌రెడ్డి తన తండ్రి లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని అందించారు. ఎవరు చనిపోయినా మృతదేహాన్ని వైకుంఠ రథం ద్వారా శ్మశాన వాటికకు తీసుకెళతారు. అయితే శవయాత్ర జరుగుతున్నపుడు అందరూ శవం వెనకాలే నడవాలని పెద్దమనుషులు చెప్పడంతో అది కూడా పాటిస్తున్నారు.

ఇరిగేషన్ హైదరాబాద్ ఇన్‌చార్జి సీఈగా సత్యనారాయణ రెడ్డి

సాక్షి, హైదరాబాద్: నీటిపారుదల శాఖ హైదరాబాద్ సర్కిల్ సీఈగా మహబూబ్‌నగర్ సీఈ ఎ.సత్యనారాయణ రెడ్డికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. వరంగల్ సీఈ ఆర్.సుధీర్‌కు కొత్తగూడెం సీఈగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం సీఈ, హైదరాబాద్ ఇన్‌చార్జి సీఈ శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉద్యోగ విరమణ చేయడంతో.. ఆయన స్థానంలో ఈమేరకు కొత్తవారిని ప్రభుత్వం నియమించింది.

12లోగా 'రీయింబర్స్‌మెంట్' ఇవ్వాలి

▶ మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని, ఇందులో రూ.1,200 కోట్లలో రూ.600 కోట్లు తక్షణం, మిగతా రూ.600 కోట్లు దీపావళిలోపు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. అప్పట్నుంచీ ప్రభుత్వం చుట్టూ తిరిగామని, అయినా బకాయిలు చెల్లించలేదన్నారు. ఇప్పటివరకు కేవలం రూ. 200 కోట్లే ఇచ్చారని, మిగతాదానికి సీఎంవో నుంచి క్లియరెన్స్ లేదని అధికారులు చెప్పడం శోచనీయమన్నారు. తమ ఉద్యోగులు కనీసం దసరా పండుగ చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు.

ఇక ఉపేక్షించం

విద్యారంగంపై ప్రభుత్వం శీతకన్ను చూపుతోందని, ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని రమేష్‌బాబు అన్నారు. ఇక ఏమాత్రం ఉపేక్షించలేమని, బకాయిలు ఇవ్వకపోతే 13వ తేదీ నుంచి వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. క్లాసులు నిర్వహించకపోవడం, విద్యార్థులతో చలో హైదరాబాద్, చలో సెక్రటేరియట్, బంద్‌లు, రాస్తారోకోలు చేపడతామన్నారు. ఈ నెల 12లోగా రూ.వెయ్యి కోట్లు ఇవ్వాలని, మిగిలిన మొత్తాన్ని ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలన్నారు. ఈ నెల 12 నుంచి 18వ తేదీలోపు కాలేజీల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.సునీల్ కుమార్, ట్రెజరర్ కె.కృష్ణారావు, జనరల్ సెక్రటరీ కేఎస్ శివ కుమార్, సంఘం నేత నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మూసీ.. అందాల రాశి!

▶ మొదటి పేజీ తరువాయి

వ్యయంలో రూ.4,100 కోట్లు ఏడీబీ నుంచి రుణం రూపంలో పొందనుండగా.. మిగతా నిధులను రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చుకోనుంది.

493 ఎకరాలు అవసరం

మూసీ తొలి దశ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వానికి 493 ఎకరాల (199.89 హెక్టార్లు) భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఇందులో 340 ఎకరాలు (137.72 హెక్టార్లు) పట్టా భూములు కాగా.. మిగిలిన 153 ఎకరాలు (62.17 హెక్టార్లు) ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి. భూ సేకరణ, పునరావాసం, నాణ్యమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం (ఆర్‌ఎఫ్‌సీటీఎల్‌ఏఆర్‌ఆర్)–2013 కింద భూ సేకరణ చేపట్టనున్నారు. సేకరించే భూమిలో మూసీ చుట్టూ గ్రీన్ బెల్ట్ కోసమే సుమారు 270 ఎకరాలు (109.42 హెక్టార్లు) కేటాయించనున్నారు.

ఇరువైపులా రిటైనింగ్ వాల్‌లు

మూసీకి పునరుజ్జీవం కల్పించాలంటే తొలుత ఘన, జల వ్యర్థాలతో నిండిపోయిన నదిని శుభ్రం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు నదిలో 2 మీటర్ల లోతు వరకు వ్యర్థాలు, పూడిక తీయనున్నారు. నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్‌లను నిర్మిస్తారు. ఆ తర్వాత నదిలోకి గోదావరి జలాలను వదులుతారు. ఈ నీళ్లు 24/7 ఉండేలా చూస్తూ గండిపేట నుంచి బాపూఘాట్ వరకు బోటింగ్ సౌకర్యాన్ని కల్పించనున్నారు. నది సరిహద్దుల నుంచి 20 మీటర్ల వెడల్పు వరకు గ్రీన్ బెల్ట్ ఉంటుంది. ఇందులో గ్రీనరీ పెంపకంతో పాటు వాక్ వేలు, సైక్లింగ్ ట్రాక్‌లు, భూగర్భ జలాల రీచార్జ్ కోసం పార్కులు, వర్షపు తోటలు, గ్రీన్‌రూఫ్‌లు, బ్యాటరీతో నడిచే వాహనాలు, ఎలక్ట్రిక్ రిక్షాలు వంటివి ఉంటాయి.

వరదల నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ

నదికి ఇరువైపులా 50 మీటర్లు బఫర్ జోన్‌గా అధికారులు నిర్ణయించారు. ఈ ప్రాంతాన్ని కూడా ప్రాజెక్టులో అంతర్భాగంగా అభివృద్ధి చేస్తారు. మరోవైపు మూసీ వరదలను నియంత్రించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. బఫర్ జోన్‌లో వరద నియంత్రణ కాల్వలు, నాలాలు, పంపింగ్ స్టేషన్లు, వరద నియంత్రణ గోడలు, వరద పర్యవేక్షణ భవనాలు, వరద నిరోధక డెక్‌ల వంటి పటిష్టమైన మౌలిక సదుపాయాలుంటాయి.

త్వరలో 'మూసీ ఉద్యోగాల' భర్తీ

మూసీని సుందరీకరించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు. నది పునరుజ్జీవ ప్రాజెక్టు నిర్మాణ దశలో 100 శాశ్వత పోస్టులను ఏర్పాటు చేసి భర్తీ చేయడంతో పాటు తాత్కాలిక ప్రాతిపదికన 3 వేల మంది ఉద్యోగులను నియమించనున్నారు. 200 శాశ్వత పోస్టులతో పాటు తాత్కాలిక ప్రాతిపదికన మరో 200 పోస్టులు ఏర్పాటు చేసి నియామకాలు జరుపుతారు. మూసీని నైట్ (రాత్రి) ఎకానమీగా, అదనపు ఆదాయాన్ని సమకూర్చే వనరుగా అభివృద్ధి చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు మూసీ చుట్టూ యాంఫీ థియేటర్లు, షాపింగ్ మాల్స్, ఎంటర్‌టైన్‌మెంట్ పార్కులు, వీధి విక్రేతల దుకాణాలు, కియోస్కులు వంటి వ్యాపార, వాణిజ్య నిర్మాణాలను చేపడతారు. లైట్ అండ్ సౌండ్ షోలు, వాటర్ స్పోర్ట్స్, మేళాలు, సాంస్కృతిక వేదికలు కూడా ఉంటాయి.

సందేహం వస్తే.. బ్లాక్ చేయండి



అనుమానాస్పద డిపాజిట్లకు అడ్డుకట్ట.. ఐడీ కార్డులనూ బ్లాక్ లిస్టులో ఉంచాలి

ఇలా చేస్తే ఆర్థిక మోసాలకు చెక్ పెట్టొచ్చు.. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ప్రతిపాదన

సాక్షి, స్పెషల్ డెస్క్: ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు రోజురోజుకూ పెరుగుతూ ఉన్నాయి. వీటికి సంబంధించిన వార్తలు పేపర్లు, టీవీలు, సామాజిక మాధ్యమాల్లో నిత్యం కళ్లముందు ప్రత్యక్షం అవుతూనే ఉన్నాయి. ప్రభుత్వం, పోలీసు శాఖ, బ్యాంకులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు చిక్కుకుంటూనే ఉన్నారు. బాధితుల్లో ఉన్నత విద్యనభ్యసించినవారు, పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నవారూ ఉండడం గమనార్హం. ఒకటి కాదు, రెండు కాదు.. కోట్ల రూపాయల కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. ఇలాంటి ఆన్‌లైన్ ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పలు సూచనలు చేసింది.

➤ మోసపూరిత లావాదేవీ గుర్తిస్తే.. ఆధార్, పాన్ కార్డు వంటి గుర్తింపు కార్డులతో అనుసంధానమైన అన్ని బ్యాంక్ ఖాతాలను (మ్యూల్) స్తంభింపజేయాలని హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ప్రతిపాదించింది. అలాగే ఐడీ కార్డులను బ్లాక్ లిస్టులో ఉంచాలని, దీంతో మోసగాళ్లు మరో ఖాతా తెరవడానికి వీలు కాదని.. ఆగస్టులో పార్లమెంట్‌కు సమర్పించిన నివేదికలో కమిటీ సూచించింది. తద్వారా సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మును ఇతర ఖాతాలను మళ్లించే దారులు మూసుకుపోతాయని అభిప్రాయపడింది. అధీకృత వ్యక్తులే డిపాజిట్ చేస్తున్నారని నిర్ధారించుకోవడానికి ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ వంటి డిజిటల్ గుర్తింపు తనిఖీలను చేపట్టాలని, తద్వారా నేరస్థులు దోపిడీ చేసే అవకాశాలను పరిమితం చేయవచ్చని కమిటీ తెలిపింది. ఈ ప్రతిపాదనలు కీలక ముందడుగు అని నిపుణులు చెబుతుంటే... అమలు అంత సులువు కాదని బ్యాంకులు వాదిస్తున్నాయి.

వెంటనే నివేదిస్తే బహుమతి!

నో యువర్ కస్టమర్ (కేవైసీ) నియమాలు అమలవుతున్నప్పటికీ మ్యూల్ ఖాతాలను సైబర్ నేరగాళ్లు తెరుస్తూనే ఉన్నారు. టైపింగ్ వేగం, మౌస్ కదలికల తీరును విశ్లేషించేందుకు బయోమెట్రిక్ వ్యవస్థను బ్యాంకులు అమలు చేయాలని కమిటీ సూచించింది. మోసాన్ని వెంటనే నివేదించే వినియోగదారులకు బహుమతులు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని ఆర్‌బీఐకి సూచించింది.

➤ అసాధారణ కార్యకలాపాలను గుర్తించి, అనుమానిత డిపాజిట్లను తాత్కాలికంగా నిరోధించాలని (బ్లాక్) తెలిపింది. మోసగాడి బారిన పడటం వల్ల కలిగే పరిణామాలు, కస్టమర్ బాధ్యత అనే అంశాన్ని పునఃపరిశీలించాలని కమిటీ సిఫార్సు చేసింది. ➤ ప్రజలకు కూడా భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ఉంటుందని.. ఈ విషయంలో వారికి మరింత అవగాహన కల్పించాలని సూచించింది.

సవాల్‌తో కూడుకున్నది ▶

ఆర్థిక మోసాల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో భారతదేశ సైబర్ నేరాలకు సంబంధించిన నిబంధనలను పునఃసమీక్షించడం, వినియోగదారుల కోసం నియమాలను ఏర్పాటు చేయడం గురించి కమిటీ సిఫార్సులు చర్చలకు తెరలేపాయి. కమిటీ సూచనలపై బ్యాంకులు ఆందోళన వ్యక్తం చేశాయి. బ్యాంకింగ్ వ్యవస్థలోని అన్ని గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం, వాటిని పర్యవేక్షణ చేయడం భారీ కార్యాచరణతో కూడుకున్న సవాల్ అని బ్యాంకులు అంటున్నాయి.

ఆర్థిక నేరాలు మూడింతలు ▶

➤ డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆర్థిక నేరగాళ్లు చేస్తున్న దందా మన దేశంలో కొన్ని నెలలుగా ముప్పుగా పరిణమించింది. ఆన్‌లైన్ ఆర్థిక నేరాలు గత ఏడాది మూడింతలు అయ్యాయంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ) ప్రకారం 2024లో ఆన్‌లైన్ ఆర్థిక నేరాల్లో సామాన్యులు రూ.21,181 కోట్లు పోగొట్టుకున్నారు. 2023తో పోలిస్తే ఈ మొత్తం దాదాపు మూడు రెట్లు ఎక్కువ కావడం గమనార్హం. 2024లో పోగొట్టుకున్న దాంట్లో సుమారు 12% మాత్రమే.. అంటే రూ.2,530 కోట్లు స్తంభింపజేయడం లేదా రికవరీ జరిగింది. ఆన్‌లైన్ ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌కు సంబంధించి గత ఏడాది ఎన్‌సీఆర్‌పీ ఏకంగా 20 లక్షల పైచిలుకు ఫిర్యాదులు స్వీకరించడం.. మోసాల తీవ్రతకు అద్దం పడుతోంది.

నియంత్రణ యంత్రాంగం

బ్యాంకులు, సంస్థలు, వినియోగదారులు, ఇతర భాగస్వామ్య పక్షాలు అనుసరించాల్సిన చట్టపరమైన విధానాలను నిర్దేశించే ఒకే నియంత్రణ యంత్రాంగం ఏర్పాటు ప్రతిపాదనతో సహా.. జాతీయ భద్రతా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కమిటీ ప్రతిపాదనలను ఎలా అమలు చేయాలన్న అంశంపై మంత్రిత్వ స్థాయిలో వివిధ దశల్లో చర్చలు జరుగుతున్నాయని డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలిపింది. ప్యానెల్ సిఫార్సుల అమలును ఇండియన్ సైబర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ పర్యవేక్షించనున్నాయి. పలు బ్యాంకులు ఈ చర్చల్లో పాల్గొన్నట్టు సమాచారం.

భారీగా ఫిర్యాదులు.. నష్టం!

ఎన్‌సీఆర్‌పీ ప్రకారం ఆర్థిక నేరాల తీరు ఇలా..

● ఫిర్యాదులు (లక్షల్లో)
● ఆర్థిక నేరాల నికర విలువ (రూ.కోట్లలో)
● బ్యాంకులు స్తంభింపజేసిన మొత్తం (రూ.కోట్లలో)

2021	4.5	551	36
2022	10.3	2,306	165
2023	15.9	7,496	921
2024	20.3	21,181	253

క్లుప్తంగా...

'మంత్రి రాజన్న'జెండాలు!



చండూరు: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ చిత్రంతో.. మంత్రి రాజన్న అంటూ బుధవారం సాయంత్రం నల్లగొండ జిల్లా చండూరు పట్టణంలో ఆయన అభిమానులు జెండాలను ఏర్పాటు చేశారు. పట్టణంలో పలు స్తంభాలకు ఈ జెండాలను కట్టడం చర్చనీయాంశమైంది. స్థానిక పార్టీ నాయకులు మాత్రం తమకేమీ సంబంధం లేదని.. అవి ఎమ్మెల్యే అభిమానులు ఏర్పాటు చేసుకున్నారని చెబుతున్నారు.

మైనారిటీలకు ఇచ్చిన హామీలను ఎగవేశారు

ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ మైనార్టీల ఆగ్రహం

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందని, మైనార్టీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ విమర్శించారు. రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో ముస్లిం మంత్రి లేరని, కొడంగల్‌లో దర్గా, శ్మశానవాటికలను బుల్డోజర్లతో కూల్చారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్‌ఎస్ మైనార్టీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ హయాంలోనే మైనార్టీలకు న్యాయం జరిగిందని చెప్పారు. మైనార్టీ కమిషన్ మాజీ చైర్మన్ అబిద్ రసూల్ ఖాన్ మాట్లాడుతూ, మైనార్టీ గురుకులాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రేవంత్ బీజేపీ ఎజెండాను అనుసరిస్తున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు.

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా రైతు కమిషన్

కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



సాక్షి, హైదరాబాద్: రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఏర్పాటైన రైతు కమిషన్ ఏడాది కాలంగా అందుకోసం నిరంతరం కృషి చేస్తోందని కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి చెప్పారు. దేశంలోనే విప్లవాత్మక నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు కమిషన్ ఏర్పాటు చేశారని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా కమిషన్ పనిచేస్తోందని పేర్కొన్నారు. రైతు కమిషన్ ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా కోదండరెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ రైతు వెల్ఫేర్ కమిషన్‌పై సీఎం హామీ నిలబెట్టుకున్నారని అన్నారు. రైతు కమిషన్ సభ్యులం రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పంట దిగుబడి, పురుగు మందులు, విత్తనాలు, అప్పుల బాధలను తెలుసుకొని తదనుగుణంగా ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేసినట్లు చెప్పారు. మరికొన్ని రోజుల్లో విత్తన చట్టం రాబోతుందని కోదండరెడ్డి తెలిపారు. అలాగే భూమి హక్కు పత్రాలు లేక చాలా మంది రైతులు ఇబ్బంది పడ్డారని, సమగ్రమైన భూభారతి చట్టం ద్వారా వేగంగా భూ సమస్యలు పరిష్కారం చేస్తున్నామని వెల్లడించారు.

'బీసీ' బిల్లును కేంద్రం ఆమోదిస్తుందా.. లేదా?

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీలో పాస్ అయిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రంలో ఆమోదిస్తారో.. లేదో బీజేపీ చెప్పాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఆమె జాగృతి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల ను అడ్డుకునేందుకు రేవంత్‌రెడ్డి దగ్గరి మను షులు కోర్టుల్లో కేసులు వేశారని, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ కుట్ర ఉందని ఆరోపించారు. మరో వైపు పంచాయతీ ఎన్నికల పేరుతో డబ్బులు వృథా చేసుకోవద్దని, ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో తెలియదన్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్.. తెలంగాణ బీసీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈటల రాజేందర్ వ్యాఖ్యలు వ్యక్తిగతమా? లేక బీజేపీ వైఖరా వెల్లడించాలని కోరారు.

జైలులో నన్ను తీవ్రవాదిలా చూశారు

సాధారణ ఖైదీలకు ఇచ్చే వసతులు కూడా నిరాకరించారు

- కోర్టు తీర్పు తరువాతే నాకు సౌకర్యాలు కల్పించారు
- టీడీపీ కక్షసాధింపులకు బెదిరే ప్రసక్తేలేదు
- తప్పుడు కేసులతో భయపెట్టాలనుకోవడం అవివేకం
- నాపై కేసులు బనాయించడం ద్వారా వారు సాధించిందేమీలేదు
- టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా తప్పుడు కేసులు మామూలే
- కష్ట కాలంలో అండగా నిలిచిన మాజీ సీఎం వైఎస్ జగన్, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు: పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, తిరుపతి: ఒక తీవ్రవాదిని చూసినట్లుగా జైలులో తనపట్ల వ్యవహరించారని.. తానున్న బ్లాక్‌లో మరో వ్యక్తి లేకుండా చూశారని వైఎస్సార్‌సీపీ లోక్‌సభాపక్ష నేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆరోపించారు. కేవలం ములాఖత్‌ల సమయంలో, లేదా ఇంటికి మూడు ఫోన్‌కాల్స్ చేసుకునే అవకాశం తప్ప మరొకటి లేకుండా చేశారన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ కూటమి ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటామని ఆయన స్పష్టంచేశారు. టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా తప్పుడు కేసులు పెట్టడం అలవాటేనని ఆయన ఆరోపించారు. తిరుపతి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ అసమర్థతపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిన ప్రతీసారి, ప్రజల దృష్టిని మళ్లించేందుకు సంబంధంలేని అంశాలను ముందుకుతెచ్చి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి చర్యలతో తమను భయపెట్టాలను కోవడం వారి అవివేకమన్నారు. మిథున్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే..

కేసులతో వేధించడం టీడీపీకి మామూలే..

న్యాయస్థానం బెయిల్ ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశాలు నూటికి నూరుశాతం వాస్తవం. వాటిని చదివితే నాపై నమోదైన కేసుకు సంబంధించిన నిజాలు ప్రజలకు అర్థమవుతాయి. కోర్టు ఉత్తర్వులవల్ల నా కేసుకు సంబంధించి మాట్లడలేకపోతున్నా. అయితే, టీడీపీ కూటమి ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు పెట్టినా భయపడేదిలేదు. అన్నింటినీ ఎదుర్కొనేందుకు సిద్ధం. టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఇలా కేసులతో వేధించడం వారికి మామూలే. గత టీడీపీ ప్రభుత్వంలో నాతోపాటు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బియ్యపు మధుసూదన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. నేను ఇంజినీరింగ్ చదివే సమయంలో నాపైన మొట్టమొదట కేసు పెట్టింది కూడా టీడీపీ ప్రభుత్వమే. ఇప్పుడు లేని లిక్కర్ స్కాంలో జైలుకు పంపినా కూడా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పార్టీ శ్రేణులు నాకు అండగా నిలిచారు. నాపైన పెట్టిన కేసు ద్వారా కూటమి నేతలు ఒక పైశాచిక ఆనందం పొందడం తప్ప వారు సాధించిందేమీలేదు. నా తల్లిదండ్రులను క్షోభపెట్టడం తప్ప వారికి ఒరిగింది ఏమీలేదు. ఇలాంటి తప్పుడు కేసులు ఎన్ని పెట్టినా వెనకడుగు వేసే ప్రసక్తేలేదు. మరింత గట్టిగా ప్రజల్లోకి వెళ్తాం. ప్రభుత్వ అసమర్థత బయటపడుతున్న ప్రతి సందర్భంలోనూ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. దానిలో భాగంగానే సంబంధంలేని అంశాలను అంటగడుతూ తప్పుడు కేసులు బనాయించి, ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు.

జైలులో సీసీ కెమెరాలతో నిఘా..

ఇక నా కదలికలను ఇరవై నాలుగు గంటలు పరిశీలించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. ఆ కెమెరా ఫుటేజీ ఎవరు చూస్తున్నారో తెలీదు. విజయవాడలో కూర్చుని కూడా ఆ ఫుటేజీని చూసే అవకాశముందని తెలుసు. జైలు అధికారులపై ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున ఒత్తిడి ఉంది. అందుకే వారు కూడా నిబంధనల ప్రకారం సాధారణ ఖైదీలకు ఇచ్చే వసతులను కూడా ఇవ్వలేదు. జైలు అధికారులు సైతం నాతో మాట్లాడేందుకు భయపడ్డారు. వసతుల విషయంలో కోర్టు ఆదేశాలిచ్చే వరకు ఏ వసతీ కల్పించలేదు. ఈ మీడియా సమావేశంలో వైఎస్సార్ జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్, మాజీ ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ సునీల్‌కుమార్, వైఎస్సార్‌సీపీ చిత్తూరు, సత్యవేడు నియోజకవర్గాల సమన్వయకర్తలు విజయానందరెడ్డి, నూకతోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

6న పీసీసీ స్క్రీనింగ్ కమిటీ భేటీ

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థి ఎంపికపై చర్చ

జాబితా సిద్ధం చేయాలని పీసీసీ చీఫ్, ముగ్గురు మంత్రులను ఆదేశించిన సీఎం రేవంత్

తన నివాసంలో సమీక్ష...

హాజరైన పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు పొన్నం, వివేక్, తుమ్మల



సాక్షి, హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై అధికార కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెంచింది. ఇప్పటికే బీఆర్‌ఎస్ అభ్యర్థి ఖరారైన నేపథ్యంలో తమ అభ్యర్థిని కూడా రంగంలోకి దించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థిని ఎంపిక చేయడంలో భాగంగా ఈనెల ఆరో తేదీన పీసీసీ స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అభ్యర్థిత్వాలపై చర్చించేందుకు ఆశావహుల జాబితాను తయారు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తన నివాసంలో బుధవారం ఉదయం ఆయన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సమీక్షించారు. టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, జి.వివేక్‌లు హాజరు కాగా మరో మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు వర్చువల్‌గా పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా సీఎం మాట్లాడుతూ, గెలుపే ధ్యేయంగా అభ్యర్థిత్వాలను ప్రతిపాదించాలని వారికి సూచించారు.

మూకుమ్మడిగా పిటిషన్లు..

కాగా, బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు విచారిస్తోన్న పిటిషన్‌లో మూకుమ్మడిగా ఇంప్లీడ్ కావాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈనెల 8వ తేదీన కోర్టు మరోమారు ఈ కేసును విచారిస్తున్నందున ఈలోపే పార్టీకి చెందిన బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు బీసీ వర్గాలకు చెందిన నేతలు ఇంప్లీడ్ కావాలని బుధవారం మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ పాల్గొన్న సమావేశంలో నిర్ణయించినట్టు సమాచారం.

రిజర్వేషన్లపై 'అఖిలపక్షం'

5న అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం

సాక్షి, హైదరాబాద్: బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్ణయించింది. రిజర్వేషన్ల జీవోపై ఈనెల 8వ తేదీన హైకోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో 5వ తేదీన హైదరాబాద్‌లో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలతో సమావేశం నిర్వహించనుంది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం పంపింది. రానున్న పంచాయతీరాజ్ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల బడ్జెట్‌ను పెంచాలనే డిమాండ్లతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అఖిలపక్షా నికి ప్రతినిధులను పంపాలని కోరుతూ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ బుధవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హెచ్‌ను కలిసి కోరారు.

మేమూ ఇంప్లీడ్ అవుతాం

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను కొట్టివేయాలంటూ కొందరు హైకోర్టులో దాఖలు చేసిన కేసులో తాము కూడా ఇంప్లీడ్ అవుతామని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వెల్లడించారు. ఈనెల 3వ తేదీ నుంచి ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యే ప్రక్రియను బీసీ వర్గాలకు చెందిన ప్రజలు, సంఘాల నేతలు మొదలుపెట్టాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌లు పట్టుపట్టి బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీలంతా ఒక్కటయి రిజర్వేషన్లను అమలు చేయించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు.

బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నాం

క్రాస్ ఎగ్జామినేషన్‌లో 'ఫిరాయింపు' ఎమ్మెల్యేల సమాధానాలు.. సుదీర్ఘంగా సాగిన ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్య క్రాస్ ఎగ్జామినేషన్

సాక్షి, హైదరాబాద్: పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు ఎమ్మెల్యేలను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల తరఫున న్యాయవాదులు బుధవారం క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిటిషనర్‌గా ఉన్న కేసులో ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్యను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. తాము పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదని, బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నామని ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు క్రాస్ ఎగ్జామినేషన్‌లో వెల్లడించినట్లు తెలిసింది. కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రిని కలిశామని పదేపదే చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లుగా మీడియాలో వచ్చిన వార్తలతోపాటు పలు ఆధారాలను కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్ ముందు పెట్టి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు ప్రశ్నలు గుప్పించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో దిగిన ఫొటోలను చూపించి వివరణ కోరారు. తాము సీఎంను కలిసేందుకు ఢిల్లీకి వెళ్లిన సమయంలో ఖర్గే తదితరులను కాకతాళీయంగా కలిశామని, అందులో ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని వివరణ ఇచ్చినట్లు సమాచారం. సమయాభావంతో గూడెం మహిపాల్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి విచారణను ఈ నెల 4వ తేదీకి వాయిదా వేశారు. పిటిషనర్లుగా ఉన్న ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచారణకు హాజరు కాలేదు. వారి తరఫు న్యాయవాదులు హాజరై క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు.

ఇచ్చంపల్లికి షరతులతో ఓకే

▶ మొదటి పేజీ తరువాయి

సూచించింది. కేంద్ర జలశక్తి శాఖ పరిధిలోని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ) బుధవారం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా నిర్వహించిన పాలకమండలి సమావేశంలో తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ ఇంజనీర్లు పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) అంజాద్ హుస్సేన్, హైడ్రాలజీ ఎస్‌ఈ వెంకటరమణ, అంతర్రాష్ట్ర జల విభాగం ఎస్‌ఈ ఎస్.విజయ్‌కుమార్, గోదావరి బేసిన్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రమణ్యం ప్రసాద్ రాష్ట్రం తరఫున వాదనలు వినిపించారు.

74 టీఎంసీలు కేటాయించాలి: ప్రాజెక్టు ద్వారా తరలించనున్న 148 టీఎంసీల్లో రాష్ట్రానికి కేవలం 45 టీఎంసీలే కేటాయించారని, అలా కాకుండా 50 శాతం (74 టీఎంసీలు) కేటాయించాలని తెలంగాణ మరోసారి డిమాండ్ చేసింది. కరువు పీడిత ప్రాంతాల తాగు, సాగునీటి అవసరాలను తీర్చడానికి అదనంగా మరో 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి అనుమతించాలని కోరింది. ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని కృష్ణా పరీవాహకం పరిధిలో రెండు జలాశయాలను, కాల్వలను నిర్మించాలని, రాష్ట్రానికి కేటాయించిన కోటాను తాము ఎక్కడైనా వాడుకునే స్వేచ్ఛను కల్పించాలని విజ్ఞప్తి చేసింది. సాగర్/టెయిల్‌పాండ్ కింద రాష్ట్రంలో ఉన్న ఆయకట్టు భూములు ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించే కాల్వల కారణంగా ముంపునకు గురికాకుండా రక్షణ కల్పించాలని, భూసేకరణను సాధ్యమైనంతగా తగ్గించాలని సూచించింది. ప్రాజెక్టుకు సంబంధించిన సరస్పర అవగాహన ఒప్పందం (ఎంఓయూ)లోని నిబంధనల విషయంలో అన్ని రాష్ట్రాల అంగీకారం తీసుకున్న తర్వాతే సంతకాల సేకరణ జరపాలని పేర్కొంది.

ఏపీ ప్రతిపాదనలపై అభ్యంతరం: గోదావరి–కావేరి అనుసంధానంలో అంతర్భాగంగా చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, గుండ్రేవుల రిజర్వాయర్ అనే నాలుగు ఇంట్రా లింక్ ప్రాజెక్టులను చేపట్టేందుకు అనుమతి కోరుతూ ఏపీ చేసిన ప్రతిపాదనలపై ఈ సమావేశంలో తెలంగాణ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసింది. గోదావరి, కృష్ణా ట్రిబ్యునళ్ల తీర్పులతో పాటు రాష్ట్ర పునర్విభజన చట్టానికి ఈ ప్రతిపాదనలు విరుద్ధమని స్పష్టం చేసింది.

రెండేళ్లలో 700 మంది రైతుల బలవన్మరణం

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో 700కు పైగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసు కున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళనవ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రైతుల జీవితాల్లో స్వర్ణ యుగం సాగిందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక పేర్కొందన్నారు. ఈ మేరకు బుధవారం కేటీఆర్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉంటే 2023 నాటికి ఆ సంఖ్య కేవలం 56గా నమోదైందన్నారు. అంటే రైతుల బలవన్మరణాల్లో 95.84 శాతం తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభు త్వం అమలు చేసిన రైతుబంధు వంటి కార్య క్రమాలు రైతుల ప్రగతికి బాటలు వేశాయ న్నారు. కాగా, బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు పెరగడం పట్ల కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఉద్యోగులు ప్రశ్నిస్తే.. సీఎం పగబడుతున్నారు

విజిలెన్స్, ఏసీబీ దాడుల పేరుతో బెదిరిస్తున్నారు: హరీశ్‌రావు



సాక్షి, సిద్దిపేట: ప్రభుత్వ ఉద్యోగులు తమ హక్కులు, రావాల్సిన వాటి గురించి ప్రశ్నిస్తే సీఎం రేవంత్ రెడ్డి పగబడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. విజిలెన్స్ విచారణ, ఏసీబీ దాడుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతు న్నారని, జైలు పాలు చేస్తున్నారని చెప్పారు. ఉద్యో గులకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3% డీఏ పెంచి దసరాకు తీపి కబురును అందిస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చేదు గుళికలనే మిగిల్చిందన్నారు. సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం హరీశ్‌రావు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు, పీఆర్‌సీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నది ఒక్క తెలంగాణలోనే అని చెప్పారు. రేవంత్‌రెడ్డి దృష్టిలో డీఏ అంటే 'డోంట్ ఆస్క్' అని అర్థమన్నారు. ఉద్యోగుల జీతం నుంచి కట్ చేసిన సీపీఎస్ డబ్బులు రూ. 5,500 కోట్లను మళ్లించారని, వాటిని వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులకు స్టేషన్ అలవెన్స్‌లు, సరెండర్ లీవ్‌ల బకాయిలు, టీఏ బిల్లులు చెల్లించడం లేదన్నారు. పోలీసుల వాహనాలకు పెట్రోల్ డబ్బులు కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై చిన్న చూపు చూస్తోందని ధ్వజమెత్తారు. గోధుమల మద్దతు ధరను రూ 160 పెంచితే.. వరికి రూ.69 మాత్రమే పెంచిందన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండేది తెలంగాణలోనే అని, గోధుమ రైతులకు ఓ నీతి, వరి రైతులకు ఓ నీతా అని ప్రశ్నించారు. దీనిపై నోరు విప్పాలని రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలను నిలదీశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సన్నద్ధం

సీపీఎం కార్యదర్శి జాన్‌వెస్లీ



సాక్షి, హైదరాబాద్: పార్టీ బలంగా ఉన్న ప్రాంతాల్లో, ప్రజా ఉద్యమాలను నిర్మించిన చోట స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సన్నద్ధమవుతున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల్లో సర్దుబాటు, కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై ఈనెల నాలుగో తేదీన జరగనున్న పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ రాజకీయ కర్తవ్యమని స్పష్టం చేశారు.

ఏజెన్సీ ప్రాంత జెడ్పీ చైర్మన్ స్థానాలు ఎస్టీలకే..

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదో షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు రిజర్వేషన్ అమలు చేయకూడదనే నిబంధనలున్నాయని, గిరిజన జనాభా అధికంగా ఉన్న జిల్లాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలకు ఎస్టీ రిజర్వేషన్ ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జిల్లా పరిషత్ రిజర్వేషన్‌లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న జెడ్పీ చైర్మన్ స్థానాలకు ఎస్టీ రిజర్వేషన్ కొనసాగించేలా ఉత్తర్వులను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.

కాళేశ్వరం పునరుద్ధరణకు డిజైన్లు ఇవ్వండి

ఆసక్తి వ్యక్తీకరణ కోరిన నీటిపారుదల శాఖ

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణకు డిజైన్లతో పాటు సమగ్ర పునరుద్ధరణ ప్రణాళికను అందించడా నికి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ)ను ఆహ్వానిస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ బుధవారం ప్రకటన జారీ చేసింది. ఈ బరాజ్‌ల పున రుద్ధరణ విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ (ఎన్డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ చేసిన సిఫారసులకు అనుగుణంగా డిజైన్లు అందించాలని కోరింది. బరాజ్‌ల పటిష్టతపై మదింపు, హైడ్రాలజీ, హైడ్రాలిక్ రివ్యూ, వరదలు/భూకంపాలు వంటి విపత్తులను ఎదుర్కోవడంలో బరాజ్‌లకు ఉన్న సామర్థ్యం మదింపు, గేట్లు/ పియర్లు/ స్టిల్లింగ్ బేసిన్/కటాఫ్ వాల్స్ వంటి బరాజ్‌లలోని కీలక విభాగా లను పటిష్టం చేసేందుకు డిజైన్లు అందించడం వంటి సేవలను అందించాలని పేర్కొంది.

ప్రస్తుత డిజైన్లను పునఃసమీక్షించండి: బరాజ్‌ల ప్రస్తుత డిజైన్లతో పాటు ఎన్డీఎస్‌ఏ నివేదికల్లోని సిఫారసులను పునఃసమీక్షించాలని కోరింది. అవసరమైతే క్షేత్ర స్థాయిలో పర్యటించి జియోటెక్నికల్, జియోఫిజికల్ వంటి పరీక్షలు నిర్వహించాలని సూచించింది. ఈ పరీక్షల ద్వారా బరాజ్‌లలో ఉన్న అన్ని రకాల లోపాలను గుర్తించాలని కోరింది. ఎన్డీఎస్‌ఏ సిఫారసుల మేరకు మేడిగడ్డ బరాజ్‌లో కుంగిన 7వ బ్లాకును సుస్థిరం చేయడం లేదా సురక్షితంగా తొలగించే అంశంపై అధ్యయనం జరిపి తగిన పరిష్కారాలను సూచించాలని తెలిపింది. ఎంపికైన సంస్థ అందించే డిజైన్లు, డ్రాయింగ్స్‌కు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆమోదం తెలపాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఆసక్తి గల సంస్థ/జాయింట్ వెంచర్ కంపెనీ గత 15 ఏళ్లలో కనీసం ఒకటి రెండు ప్రాజెక్టుల పునరుద్ధరణ కోసం ఇలాంటి పనులు చేసి ఉండాలంటూ అర్హతలను నిర్దేశించింది.

ఒక్కో మెట్టు.. ఆరోగ్యం సూపర్ హిట్టు



మెట్ల నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు

రోజూ కనీసం 50 అడుగులతో ఎంతో మేలు

సాక్షి, స్పెషల్ డెస్క్: ఆరోగ్యంగా ఉండాలంటే శ్రమతో కూడిన పనులో, వ్యాయామమో చేయాలి. ఈ విషయం తెలిసి కూడా చాలామంది విస్మరిస్తుంటారు. ఉరుకుల పరుగుల జీవితం, గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చునే ఉద్యోగాలు, మరోవైపు కుటుంబ బాధ్యతలు.. ఇలా ఎన్నో కారణాలు. మరి దీనికి పరిష్కారం? సింపుల్.... వ్యాయామం చేయడం వీలు కాకపోతే, మెట్లు ఎక్కి, దిగండి! సులభమైన, అత్యంత ప్రభావవంతమైన వ్యాయామాల్లో ఇది ఒకటని అధ్యయనాలు చెబుతున్నాయి. క్రమం తప్పకుండా రోజుకు మూడు అంతస్తులు.. అలా ఆడుతూ పాడుతూ ఎక్కి దిగేస్తుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు! దీంతో శారీరక స్థిరత్వం పెరుగుతుంది. హృద్రోగాల ప్రమాదం తగ్గుతుంది. యూఎస్‌లోని టూలేన్ విశ్వవిద్యాలయం 2023లో జరిపిన ఒక అధ్యయనంలో ప్రతిరోజూ కనీసం 50 అడుగులు మెట్లు ఎక్కడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తేలింది. 'కండరాలకు ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యం పెరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), ట్రైగ్లిజరైడ్స్ తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరిగేందుకు దోహదం చేస్తుంది' అని ఈ అధ్యయనం వివరించింది.

నడకను మించిన కేలరీలు

మెట్లు ఎక్కి, దిగడం వల్ల జాగింగ్, బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పటికంటే ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ నివేదిక ప్రకారం 70 కిలోల బరువున్న వ్యక్తి 30 నిమిషాల పాటు మెట్లు ఎక్కడం వల్ల దాదాపు 223 కేలరీలు బర్న్ అవుతాయి.

కాళ్లు పటిష్టంగా..

కాళ్ళు బలంగా మారతాయి. ప్రతి అడుగులో కాళ్ళు గురుత్వాకర్షణకు వ్యతిరేకంగా శరీరాన్ని ఎత్తుతాయి. దీంతో కాళ్ళు, పిరుదులు, ఉదర కండరాలపై ప్రభావం పడుతుంది. వాటి ఆరోగ్యమూ మెరుగుపడుతుంది.

మానసిక ఆరోగ్యం..

వ్యాయామం శరీరాన్ని ఫిట్‌గా ఉంచడమే కాకుండా మానసిక ఆరోగ్యాన్నీ పెంచుతుంది. ఏ రకమైన వ్యాయామం అయినా ఒత్తిడిని తగ్గిస్తుంది. శారీరక శ్రమతో ఎండార్ఫిన్ విడుదలై మానసిక స్థితి మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

ఎముకల ఆరోగ్యం:

మెట్లు ఎక్కడం వంటి వ్యాయామాలు ఎముకల ఆరోగ్యానికి అద్భుతమైనవి. ఎముక బలంగా పెరుగుతుంది. బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే ఇది అందరికీ వర్తించకపోవచ్చు. ఇప్పటికే కాళ్ల సమస్యలు ఉన్నవారు, వృద్ధులు వైద్యులను సంప్రదించి తగు వ్యాయామాలు చేయాలి.

ఆ ప్రమాదం తక్కువ..

యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ ఇటీవలి సమావేశంలో సమర్పించిన విశ్లేషణ ప్రకారం.. మెట్లు ఎక్కని వారితో పోలిస్తే మెట్లు ఎక్కేవారు గుండె జబ్బుల వల్ల మరణించే అవకాశం 39% తక్కువగా ఉంది. వారిలో గుండెపోటు, స్ట్రోక్‌ల ప్రమాదం కూడా తక్కువగా ఉందట.

సులభ వ్యాయామం

జిమ్ వంటి దినచర్యల మాదిరిగా కాకుండా మెట్ల నడకకు ఎలాంటి పరికరాలు అవసరం లేదు. ఖర్చూ ఉండదు. తీరిక లేనివారికి ఇది సులభమైన వ్యాయామం.

రక్తంలో చక్కెర నియంత్రణ..

చిన్న మొత్తంలో చేసే శారీరక శ్రమ సైతం ఇన్సులిన్, గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తుంది. మెట్లు ఎక్కడం.. సమతల నేలపై నడవడంతో పోలిస్తే రక్తంలో చక్కెరను మరింత సమర్థవంతంగా తగ్గించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఎన్ని మెట్లు ఎక్కాలి?

రోజుకు 3 అంతస్తులు ఎక్కి, దిగడం ద్వారా రోజువారీ దినచర్యలకు సరిపోయే స్థిరమైన ఫిట్‌నెస్ అందుకోవచ్చు. వ్యక్తుల ఫిట్‌నెస్ స్థాయినిబట్టి మెట్ల సంఖ్యను పెంచుకోవచ్చు.
- బిగినర్ అయితే 1–2 అంతస్తులు.. అంటే 20–40 మెట్లతో ప్రారంభించండి.
- సీనియర్ అయితే ఫిట్‌నెస్‌ను బట్టి 5–10 అంతస్తులు లక్ష్యంగా పెట్టుకోవచ్చు.

వైద్యుల సలహాతోనే..

మెట్లు ఎక్కడం చాలా మందికి సురక్షితం. కానీ ఈ కింది జాబితాలో ఉన్నవారు, ఇవి కాకుండా ఇతరత్రా అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం వైద్యుల సలహాతో వ్యాయామం చేయాలి.
1. ఊబకాయం 2. కీళ్ల వ్యాధి 3. తూలిపడే సమస్య ఉన్నవారు 4. వృద్ధులు, బలహీనమైన వ్యక్తులు 5. గుండె, ఊపిరితిత్తుల వ్యాధి 6. ఇటీవలి కాలంలో శస్త్రచికిత్సలు చేయించుకున్నవారు.

రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూత

- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దామన్న
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన దామోదర్‌రెడ్డి
- వైఎస్సార్ హయాంలో ఐటీ శాఖ మంత్రిగా సేవలు



మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డితో దామోదర్‌రెడ్డి(ఫైల్)

సాక్షి ప్రతినిధి, నల్లగొండ/ సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 'టైగర్ దామన్న'గా సుపరిచితులైన మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో రాంరెడ్డి నారాయణ రెడ్డి, కమలాదేవి దంపతులకు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి 1952 సెప్టెంబర్ 14న జన్మించారు. ఖమ్మం జిల్లాలో జన్మించినా తుంగతుర్తిలోనే ఆయన రాజకీయంగా ఎదిగారు. ప్రాథమిక విద్యను స్వగ్రామంలోనే చదువుకున్న ఆయన, ఆ తరువాత హైస్కూల్ విద్యను హైదరాబాద్‌లో పూర్తి చేశారు. డిగ్రీ వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో చదివారు. తుంగతుర్తికి చెందిన వరూధినీ దేవిని వివాహం చేసుకొని అక్కడే స్థిరపడ్డారు. 1985లో రాజకీయాల్లో చేరి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా వ్యవహరించారు. 2008లో నియోజకవర్గాల పునర్విభజన జరిగే వరకు తుంగతుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1985, 1989, 2004లో మూడుసార్లు గెలుపొందారు. 1994లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత 2009 ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో పోటీ చేసినా స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఆయన 1992లో నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి కేబినెట్‌లో ఐటీ శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఆయన సోదరుడు రాంరెడ్డి వెంకట్‌రెడ్డి ఖమ్మం జిల్లా నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

కాంగ్రెస్‌లో దామన్నది ప్రత్యేక స్థానం

ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ జిల్లా రాజకీయాల్లో దామోదర్‌రెడ్డిది ప్రత్యేక స్థానం. కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న ఉమ్మడి జిల్లాలో దామోదర్‌రెడ్డి రాజకీయ ప్రవేశంతో తుంగతుర్తిలో రాజకీయం మారిపోయింది. కమ్యూనిస్టులు, టీడీపీ ప్రభంజనం కొనసాగుతున్న రోజుల్లో దామన్న, ఆయన సతీమణి 'వరూధినీదేవిని వెంటబెట్టుకుని జిల్లాలో పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. కమ్యూనిస్టు యోధులు భీంరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం గెలుపొందిన తుంగతుర్తి నుంచి ఆయన నాలుగుసార్లు గెలుపొందడం విశేషం. వైఎస్ రాజశేఖరరెడ్డి పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలోనే సూర్యాపేటలో బహిరంగ సభలు, ఖమ్మం జిల్లాలో సదస్సులు పెట్టి పార్టీలో 'టైగర్ దామన్న'గా గుర్తింపు పొందారు.

సీఎం దిగ్భ్రాంతి

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. రాంరెడ్డి మృతిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

గోదావరి తగ్గినా ముంపులోనే రోడ్లు..

ములుగు జిల్లాలో కుళ్లిన మిర్చి పంట



గోదావరి వరదతో కుళ్లి పోయిన మిర్చి మొక్కలు

వాజేడు: కొద్దిరోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా శాంతిస్తోంది. నదిలో వరద తగ్గు ముఖం పట్టింది. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు వద్ద మంగళవారం సాయంత్రం 16.780 మీటర్లకు చేరుకున్న గోదావరి, బుధవారం సాయంత్రానికి 15.350 మీటర్ల మేర తగ్గింది. టేకులగూడెం గ్రామ చివరన జాతీయ రహదారిపై ఇంకా పూర్తిగా వరద తగ్గలేదు. వాహనాలు ఆ నీటిలో నుంచే వెళ్తున్నాయి. వాజేడు–గుమ్మడిదొడ్డి, పేరూరు–కృష్ణాపురం, పూసూరు– ఏడ్జెర్లపల్లి, ఏడ్జెర్లపల్లి– బొమ్మనపల్లి గ్రామాల మధ్యన రహదారులపై నీరు ఇంకా పూర్తిగా తొలగి పోలేదు. గుమ్మడిదొడ్డి వైపు వెళ్లే వారు మోకాలు లోతు నీటిలో నడిచి వెళ్తున్నారు.

కుళ్లిన మిర్చి తోటలు: గోదావరి వరదతో మిర్చి మొక్కలు కుళ్లి చనిపోయాయి. వాజేడు మండలంలో 500 ఎకరాలకు పైగానే మిర్చి తోటలను వరద ముంచెత్తింది. దీంతో తీవ్రంగా నష్టపోయినట్లు రైతు కాకర్ల పూడి శ్రీనివాసరాజు తెలిపారు. తాను సాగు చేసిన 18 ఎకరాలకు ఇప్పటివరకు రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టానని, ఇప్పుడు మిరపనారు కోసం మళ్లీ 3 లక్షల వరకు అదనపు ఖర్చు చేయాల్సిన అవసరం ఏర్పడిందని వాపోయాడు. మిరప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

బాబు బ్యాచ్‌ది దుష్ప్రచారమే.. జగన్ పాలనలో సురక్షితం



- అప్పట్లో కల్తీ మద్యం జాడే లేదు
- అక్రమ, కల్తీ మద్యం సేవించిన కేసు ఒక్కటీ నమోదు కాలేదు
- ఏ ఒక్కరూ అస్వస్థతకు గురికాలేదు, ఎవరూ మరణించలేదు.. కల్తీ మద్యం తాగి వేల మంది మృతి చెందారని చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలే
- తేల్చిచెప్పిన కేంద్ర హోంశాఖ ఎన్‌సీఆర్‌బీ నివేదిక

సాక్షి, అమరావతి: మద్యంపై ఎన్నికల ముందు తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు బ్యాచ్ చేసిన ప్రచారం అంతా పచ్చి బోగస్ అని తేలింది. రాష్ట్రంలో అప్పట్లో అక్రమ, కల్తీ మద్యం జాడే లేదని సాక్షాత్తూ కేంద్రహోంశాఖ వెలువరించిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. 2022. 2023లో రాష్ట్రంలో కల్తీ మద్యం కేసు ఒక్కటీ నమోదు కాలేదు. ఏ ఒక్కరూ అస్వస్థతకు గురికాలేదు. ఏ ఒక్కరూ మరణించలేదు. ఈ విషయాలన్నింటినీ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన 2023 ఎన్‌సీఆర్‌బీ(నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో) నివేదిక స్పష్టంగా తేల్చిచెప్పింది. నాణ్యత లేని కల్తీ మద్యం తాగి వేల మంది ప్రాణాలు కోల్పోయారని, అనేక మంది అనారోగ్యానికి గురయ్యారంటూ ఎన్నికల ముందు చంద్రబాబుతోపాటు ఆయన భజన బృందం, ఎల్లో మీడియా పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేశాయి. ఆ ప్రచారాలన్నీ పచ్చి అబద్ధాలేనని తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు కుండబద్దలు కొట్టాయి. అంటే ఎన్నికల ముందు ఆఖరికి మద్యం విషయంలో కూడా చంద్రబాబు దిగజారిపోయి విషప్రచారం చేశారనేది సుస్పష్టమైంది.

ఇవిగో గణాంకాలు: ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం.. దేశంలో 2022లో అక్రమ, కల్తీ మద్యం కేసులు 507 కేసులు నమోదయ్యాయి. అక్రమ, కల్తీ మద్యం సేవించిన ఘటనల్లో 617 మంది మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 2022లో అక్రమ, కల్తీ మద్యం సేవించిన కేసు ఒక్కటీ నమోదు కాలేదు. ఎవరూ అస్వస్థతకు గురికాలేదు. ఒక్క మరణమూ నమోదు కాలేదు. 2022లో అక్రమ, కల్తీ మద్యం సేవించి బిహార్‌లో 134 మంది, కర్ణాటకలో 96 మంది, పంజాబ్‌లో 90 మంది, ఛత్తీస్‌గఢ్‌లో 60 మంది, జార్ఖండ్‌లో 55 మంది, ఉత్తరప్రదేశ్‌లో 50 మంది మరణించారు. అలాగే 2023లో దేశంలో అక్రమ, కల్తీ మద్యం సేవించిన కేసులు 456 నమోదు కాగా ఈ ఘటనల్లో 522 మంది మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అక్రమ, కల్తీ మద్యం సేవించిన ఒక్క కేసూ నమోదు కాలేదు. ఎవరూ అస్వస్థతకు గురికాలేదు. మరణాలు సంభవించలేదు. 2023లో అక్రమ, కల్తీ మద్యం సేవించిన ఘటనల్లో అత్యధికంగా జార్ఖండ్‌లో 194 మంది మరణించగా, కర్ణాటకలో 79 మంది, బిహార్‌లో 57 మంది, ఛత్తీస్‌గఢ్‌లో 37 మంది, పంజాబ్‌లో33 మరణాలు, హిమాచల్ ప్రదేశ్‌లో 25 మంది మృతి చెందినట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక వెల్లడించింది.

పోస్ట్ డెలివరీ.. ఓటీపీతో..

- చార్జీలను సవరించిన తపాలా శాఖ
- 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త విధానం



సాక్షి, హైదరాబాద్: స్పీడ్ పోస్టు–రిజిస్టర్‌పోస్టులను విలీనం చేస్తూ రెండు రకాల సేవలను ఒకే పేరుతో తపాలాశాఖ నిర్వహిస్తోంది. గతంలో రిజిస్టర్ పోస్టు ఎవరి పేరుతో బుక్ చేస్తే వారికి మాత్రమే అందించే వారు. స్పీడ్ పోస్టు మాత్రం ఇంట్లో ఎవరికైనా అందజేసేవారు. ఇప్పుడు స్పీడ్ పోస్టును కూడా రిజిస్ట్రేషన్ చేసి నిర్ధారిత వ్యక్తికి మాత్రమే అందించాలని కోరితే అలాగే అందిస్తామని అధికారులు ప్రకటించారు. ఇక ఓటీపీ ఆప్షన్‌ను కూడా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. స్పీడ్ పోస్టును బుక్ చేసే సమయంలోనే, ఓటీపీ ఆధారిత డెలివరీ చేయాలని ఆప్షన్ ఎంచుకుంటే దాన్ని కూడా అమలు చేస్తామని వెల్లడించారు. రియల్ టైమ్ ట్రాకింగ్, వేగంగా గమ్యం చేర్చటం లాంటి సేవలను కూడా ప్రారంభిస్తున్నందున, స్పీడ్ పోస్టు చార్జీలను కూడా సవరిస్తున్నట్లు తపాలా శాఖ ప్రకటించింది. అక్టోబర్ 1 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి.

ధరలు ఇలా..: ప్రస్తుతం 50 గ్రాముల బరువు వరకు స్థానికంగా రూ.15గా ఉన్న చార్జీని రూ.19కి, 200 కి.మీ. నుంచి 2 వేల కి.మీ. కంటే మించిన దూరంలోని గమ్యం వరకు అయితే రూ.35గా ఉన్న చార్జీని రూ.47కు, 51–200 గ్రాముల వరకు బరువున్న పార్శిళ్లకు స్థానికంగా రూ.25గా ఉన్న మొత్తాన్ని 250 కి.మీ. దూరం వరకు పెంచుతూ చార్జీని మాత్రం రూ.24కు తగ్గించింది. 200 కి.మీ. వరకు రూ.35గా ఉన్న మొత్తాన్ని రూ.59కి, వేయి కి.మీ వరకు రూ.40గా ఉన్న మొత్తాన్ని రూ.63కు, 2 వేల కి.మీ. వరకు రూ.60గా ఉన్న మొత్తాన్ని రూ.72కు, 2 వేల కి.మీ. మించిన దూరానికి రూ.70 ఉండగా దాన్ని రూ.77కు పెంచింది. 500 గ్రాముల వరకు బరువున్న పార్శిళ్లకు స్థానికంగా రూ.30 ఉండగా దాన్ని రూ.28కి తగ్గించింది. 200 కి.మీ. వరకు రూ.50గా ఉన్న మొత్తాన్ని రూ.59కి, వేయి కి.మీ.వరకు రూ.60గా ఉన్న మొత్తాన్ని రూ.63కు, 2 వేల కి.మీ. వరకు రూ.80గా ఉన్న మొత్తాన్ని రూ.86కు, 2 వేల కి.మీ. మించిన దూరానికి రూ.90గా ఉన్న మొత్తాన్ని రూ.93కు సవరించింది. 2012 తర్వాత చార్జీలను సవరించలేదని, పెరిగిన నిర్వహణ భారాన్ని దృష్టిలో ఉంచుకుని స్వల్పంగా పెంచినట్టు తపాలా శాఖ వెల్లడించింది.



పూజ కోసం వాహనాల బారులు

ఆంథోల్ మైసమ్మ గుడి వద్ద 2 కిలోమీటర్ల మేర లారీల క్యూ

చౌటుప్పల్ రూరల్: విజయదశమి పర్వదినం నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శివారులోని ఆంథోల్ మైసమ్మ దేవాలయం వద్ద వాహన పూజల కోసం వాహనాలు బుధవారం మధ్యాహ్నం నుంచి బారులు దీరాయి. జాతీయ రహదారిపై రాత్రి వరకు వాహనాల రద్దీ కొనసాగింది. ఆలయంలో వాహనాల పూజలు నిర్వహిస్తుండటంతో విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై దండు మల్కాపురం నుంచి తుప్రాన్‌పేట శివారు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర లారీలు బారులు దీరాయి. వెయ్యికిపైగా లారీలకు పూజలు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడటంతో ఇండస్ట్రియల్ పార్క్ రోడ్డులో, ఆలయ ప్రాంగణంలోని స్థలాల్లో పార్కింగ్ చేశారు. వాహన పూజల కోసం ప్రత్యేకంగా ఇతర ప్రాంతాల నుంచి పురోహితులను రప్పించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం సుమారు 50 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.

ఆ గ్రామాలు మద్యం ముట్టవు..

పదేళ్లుగా కొనసాగుతున్న కట్టుబాటు

చిన్నశంకరంపేట(మెదక్): ఊరూవాడా బెల్ట్‌షాప్‌లు విచ్చలవిడిగా కొనసాగుతున్న రోజుల్లో.. కొన్ని గ్రామాలు మద్యం విక్రయాలను నిషేధించి తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట, జంగరాయి గ్రామాలు. అంబాజీపేట గ్రామంలో పదేళ్ల క్రితం మద్యం దుకాణం కోసం వేలం నిర్వహిస్తున్నారని తెలుసుకున్న మహిళా సంఘం సభ్యులు.. గ్రామసభ వద్దకు చేరుకుని మద్యం విక్రయాలు గ్రామంలో జరపవద్దని తీర్మానించారు. అప్పటి నుంచి గ్రామంలో మద్యం విక్రయాలను నిలిపివేశారు. జంగరాయి గ్రామంలో గ్రామస్తులు ఒక్కతాటిపైకి వచ్చి.. గ్రామంలో మద్యం విక్రయాలను నిర్వహించవద్దని తీర్మానించారు. అదే కట్టుబాటు ఇప్పటికీ కొనసాగుతోంది.

గూడూరు టోల్‌ప్లాజా వద్ద భువనగిరి వైపు నిలిచిపోయిన వాహనాలు



జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

టోల్‌ప్లాజాలకు దసరా ఎఫెక్ట్ ● కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

బీబీనగర్/ చౌటుప్పల్ రూరల్/ కేతేపల్లి/చౌటుప్పల్: దసరా పండుగ సందర్భంగా జంట నగరాల నుంచి ప్రజలు గ్రామాలకు తరలి వస్తుండటంతో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా గూడూరు, చౌటుప్పల్ మండలం పంతంగి, నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ నెలకొంది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రద్దీ నెలకొంది. ఉదయం నుంచే ఇరువైపులా వాహనాలు బారులుదీరి రాకపోకలు సాగించాయి. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు నిదానంగా ముందుకుసాగాయి. సాధారణ రోజులతో పోలిస్తే రెండింతలకు పైగానే వాహనాలు వెళ్లాయి. సివిల్, ట్రాఫిక్ పోలీసులు ఉదయం నుంచే ట్రాఫిక్ నియంత్రణా చర్యలు చేపట్టారు. హైవేపై రద్దీ నెలకొనడంతో వాహనాలు సర్వీస్ రోడ్డు మీదుగా కూడా ప్రయాణించాయి. ఆ క్రమంలో సర్వీస్ రోడ్లు సైతం పూర్తిగా స్తంభించాయి. అర్ధరాత్రి వరకు కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

పండుగ వేళా.. పంచాయతీ సిబ్బందికి పస్తులేనా?

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో ఇ–పంచాయతీ ఆపరేటర్‌గా పనిచేసే సోమిరెడ్డి రెండు నెలల కిందట డిప్యుటేషన్‌పై సూర్యాపేట డీపీవో కార్యాలయానికి వెళ్లాడు. ఇద్దరు కూతుళ్లు, భార్యతో కలిసి నల్లగొండలో ఉంటున్న ఆయన నిత్యం సూర్యాపేటకు వచ్చిపోయేవారు. భార్యాపిల్లలను పోషించుకునేందుకు వచ్చే జీతమే తక్కువకాగా, అదీ రెండు మూడు నెలలపాటు రాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. దీనికి ఆరు నెలల కిందట జరిగిన ప్రమాదం తర్వాత మరింత కుంగిపోయాడు. ఈ క్రమంలోనే తన బాధను ప్రకటిస్తూ, ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక పోతున్నానని పేర్కొంటూ తన స్నేహితుల గ్రూపులో మెసేజ్ పెట్టి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆవేదనలో కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంపీడబ్ల్యూ, ఓపీఎస్‌లు

- మూడు నెలలుగా వేతనాల్లేక అప్పుల బతుకులు
- ఇటీవల తుంగతుర్తిలో ఓ పంచాయతీ ఆపరేటర్ ఆత్మహత్య



సాక్షి ప్రతినిధి, నల్లగొండ: పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పనిచేసే సిబ్బంది వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 55వేల మంది వేతనాల కోసం విజ్ఞప్తులు చేస్తున్నా ఫలితం దక్కడం లేదు. మండల పరిషత్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో పనిచేసే 1,579 మంది ఇ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు జూలై నుంచి వేతనాలు లేక ఇబ్బందులు పడుతుండగా, 1,093 మంది ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు (ఓపీఎస్), 52,473 మంది గ్రామాల్లో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్స్‌కు (ఎంపీడబ్ల్యూ) జూలై నుంచి వేతనాలు అందకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. పండుగ పూట కూడా పస్తులు ఉండాలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలు రాక అప్పుల పాలు

ప్రతి నెలా వేతనాలు అందకపోవడంతో గ్రామ పంచాయతీల పరిధిలో పనిచేసే సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల స్కూల్ ఫీజులు, ఇంట్లో అవసరాలు, ఏదైనా కొనాలన్నా చేతిలో డబ్బుల్లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రతిసారి అప్పులు చేసేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నామని, చివరకు అప్పు కూడా లభించక, కుటుంబపోషణ భారంగా మారి తీవ్ర మానసిక క్షోభను అనుభవించాల్సి వస్తోందని వాపోతున్నారు.

ఉద్యోగ భద్రత లేక.. గ్రీన్ చానల్‌లో వేతనాలు అందక..

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఎలాగూ లేదని వాపోతున్నారు. 10 ఏళ్ల కిందటి నుంచే తాము పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత కల్పించడం లేదని చెబుతున్నారు. గ్రామంలో, మండలంలో ఏ కార్యక్రమం చేపట్టినా, ఏ సర్వే చేసినా, ఏ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన వివరాలనైనా ఇ–పంచాయతీ ఆపరేటర్లే ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. తమ ఉద్యోగానికి ఫలానా సమయమంటూ లేదని, ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు పనిచేస్తున్నా తమను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఓపీఎస్‌లు, ఎంపీడబ్ల్యూలు కూడా తాము ఎంత పనిచేసినా ఉద్యోగ భద్రత లేక మానసిక క్షోభను అనుభవించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు గ్రీన్ చానల్‌లో వేతనాలను ప్రతి నెలా ఇస్తామని మంత్రి సీతక్కతో సహా ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చినా కనీసం దానిని అమలు చేయడం లేదని వాపోతున్నారు. పండుగ వచ్చినా పస్తులే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, ఇంట్లో పిల్లలకు కనీసం కొత్త బట్టలు కొనలేని దుస్థితిలో మనుగడ సాగించాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే తమ వేతనాలను విడుదల చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చనిపోయిన ఉపాధ్యాయుడికి ఎన్నికల విధులు

- ఆపై శిక్షణకు హాజరు కాలేదని షోకాజ్ నోటీసు
- సిద్దిపేట జిల్లాలో అధికారుల నిర్వాకం

గజ్వేల్: చనిపోయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి (పీవో)గా నియమించడమేగాకుండా శిక్షణకు హాజరు కాలేదని షోకాజ్ నోటీసు సైతం జారీ చేసిన ఉదంతం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలో చోటుచేసుకుంది. గజ్వేల్ మండలంలోని జాలిగామ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్‌గా ఉప్పల శ్రీనివాసచారి పనిచేసేవారు. ఈయన భార్య శారద సైతం ప్రజ్ఞాపూర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పీజీహెచ్ఎంగా పనిచేస్తున్నారు. శ్రీనివాసచారి జూలై నెలాఖరులో అనూహ్యంగా అనారోగ్యం బారిన పడ్డారు. చికిత్స పొందుతూ ఆగస్టు 14న మృతి చెందారు. అయితే సెప్టెంబర్ 24న శ్రీనివాసచారిని స్థానిక ఎన్నికలకు సంబంధించి పీవోగా నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలిచ్చారు. ఈ క్రమంలో 26న గజ్వేల్‌లో నిర్వహించే ఎన్నికల శిక్షణకు హాజరుకావాలని కూడా ఆదేశాల్లో సూచించారు. చనిపోయిన విషయం తెలుసుకోకుండానే ఆదేశాలివ్వడమేగాకుండా తాజాగా బుధవారం ఆయన ఎన్నికల శిక్షణకు హాజరు కాలేదని మరోసారి షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. చనిపోయిన ఉపాధ్యాయునికి ఎన్నికల విధులను అప్పగించడమేగాకుండా, ట్రైనింగ్‌కు హాజరు కాలేదని షోకాజ్ నోటీసు ఇవ్వడం జిల్లాలో అధికారుల పనితీరును బట్టబయలు చేసింది.



దసరా అంటే ఆయుధాల పూజ మాత్రమే
కాదు బంతి పూల సింగడీ పూజ.
లేఎండ తగిలిన పచ్చగడ్డి భూతల్లికి వేసే ఆవిరి ధూపం.
మెట్ట ప్రాంతాల సౌరభం.
స్త్రీలు ఎర్రమట్టితో అలికే ఇంటి ముంగిలి కళ.
చెరువులు నిండి, వాగులు పొంగే కాలం.
ప్రతి ఊరిలో పట్టనలవిగాని సంబరం...
'దసరా' గురించి వాగ్గేయకారుడు గోరటి వెంకన్న చెబుతున్న విశేషాలు.

పాలపిట్టలు ప్రాకృతిక శోభలు


గోరటి వెంకన్న, వాగ్గేయకారుడు

దసరా పండుగ మా దక్షిణ తెలంగాణలో గొప్పగా జరుపుకుంటాం. దుందుభి, కృష్ణ నదుల నడిమధ్యన ఉండే ప్రాంతం మాది. చిన్నప్పుడు దసరా వస్తే ఊళ్లో 'అమ్మా వినవే జామి'... అని జమ్మిచెట్టు మీద కట్టిన జానపద పాటలు స్త్రీల నోటి నుంచి వినిపించేవి. జమ్మి చెట్టు మీద పాండవులు ఆయుధాలు దాచడం, వాటిని కిందకు దించాక అర్జునుడు యుద్ధం చేసి గెలవడం ఈ విరాట పర్వం అంతా ప్రజలకు ఇష్టంగా మారిన గాథ. అందుకే దసరాకు పాడుకుంటారు. దసరా సమయంలో యక్షగానం ఊరూరా ఉంటుంది. కొన్ని చోట్ల శశిరేఖా పరిణయం ఆడతారు. దసరా పండుగ ప్రాకృతిక శోభ నిండి ఉన్నప్పుడు వస్తుంది. భూమాత వానకు తడిసి, ఎండ తగలడం వల్ల అంత తడిగా, పొడిగా కాకుండా మెత్తగా ఉంటుంది. వేరుశనగ బుడ్లలు అప్పుడప్పుడే గింజ గట్టి పడుతూ ఉంటాయి. జొన్న, సజ్జ, రాగి, కంది పొలాలు పంటతో మురిసిపోతూ ఉంటాయి. అలసందలు ఆ సమయంలోనే కోతకు వస్తాయి. పెసర, బీర తీగలు, కాకర పాదులు, చిక్కుడు చెట్లు కళకళలాడుతుంటాయి. నా చిన్నప్పుడు మాకున్నది మూడు నాలుగు ఎకరాలే అయినా మా చేనులో చిన్న గుడిసె ఉంటే అక్కడే ఉండేవాణ్ణి. పంటలు పండిన పొలాల మీదకు గువ్వలు వస్తాయి. వాటిలో పాలపిట్టను చూసి సంతోషపడేది. పండగ రోజు మాత్రమే కాదు.. ఆ సీజన్లో ఎప్పుడు పాల పిట్ట కనపడినా ఎంతో సంతోషం కలుగుతుంది. దానిని చూడటం శుభకరం అని భావిస్తారు.

దసరా నాటికి వానలు పడి చెరువులు నిండి ఉంటాయి. వాగులు పారుతుంటాయి. చేపలు ఎదురెక్కుతుంటాయి. నల్ల తుమ్మలు నిండుగా గాలికి ఊగుతుంటాయి. వలస పక్షులు వాలుతాయి. పండగ సమయంలో దేవతలు, యక్షులు పక్షుల రూపంలో వచ్చి వాలుతాయని అనుకునేది. అందుకే 'తిప్ప తీగల వీణ మీటుతూ రాగమాలికలు పాడే పిట్టలు' అని రాశాను. తెలంగాణలో దసరా పండగకు తప్పనిసరిగా ఆడబిడ్డలను పదిరోజుల ముందే తీసుకు వస్తారు. స్త్రీలు ఎర్రమట్టి తెచ్చి ఇల్లంతా సుందరంగా అలుక్కుంటారు. ఆ ఎర్రమన్ను తెచ్చుకునే సమయంలో స్త్రీలు కదిలి వస్తుంటే చూసి పిల్లలందరం పండగ కళ రాబోతున్నదని కేరింతలు కొట్టేవాళ్లం. దసరా సమయానికే సీతాఫలం చెట్లు విరగకాసి ఉంటాయి. మా చిన్నప్పుడు వాటిని కాల్చుకుని తినడం గొప్ప ఆహారం. ఎన్ని తినేవారమో లెక్కే లేదు. దసరా అంటే పూల పండగ. సమయంలో ఊరిలో, ఇళ్లలో, పొలాల గట్ల మీద బంతి పూలు పూస్తాయి. వాటిని తెచ్చి మామిడాకులు, పోక పూలు అన్ని కలిపి ప్రతి ఇంటి దర్వాజాలకు, ద్వారబంధాలకు కళాత్మకంగా కట్టి శోభను తీసుకు వస్తారు.

దసరా అంటే బరిలో గెలిచిన ఆయుధ పూజ మాత్రమే కాదు బంతిపూల సింగడి పూజ.

దసరా సమయంలో నేలంతా రకరకాల గడ్డి మొలిచి ఉంటుంది. ఎండ తగిలినప్పుడు సూర్యకిరణాల తాపంతో వీటి నుంచి సన్నటి ఆవిరి లేచి భూతల్లికి ధూపం వేసినట్టు ఉంటుంది. ఆ గడ్డి మీదుగా వీచే గాలిలోని వాసన ఎంతో అద్భుతంగా ఉంటుంది. పండగ రోజు జమ్మి కోసం వెళ్లడం... దానికి బండ్లు కట్టడం అదో ఉత్సవం. నా చిన్నప్పుడు నా స్నేహితులు నాగయ్య, మల్లయ్య, బుచ్చయ్య, అంజయ్య, కూర్మయ్య మా మేనమామ నరసింహయ్య మేమందరం తప్పనిసరిగా కలిసేవాళ్లం. మేం మాత్రమే కట్టుగా ఉండి పొలాల వెంట తిరిగేవాళ్లం. ఈ కాలంలోనే ఈత కల్లు మొదలవుతుంది. నురగ పడుతది.

దసరా పండగలో తినడం, సంతోషంగా గడపడం ప్రజలకు కొత్త ఉత్సాహం ఇస్తుంది. దసరా దశ దిశలా సంతోషాలు తెచ్చే పండుగ.

"మనలో లక్ష్మి, పార్వతి, దుర్గ... ఈ అమ్మవార్లు అందరూ ఉన్నారు. అయితే వాళ్లు ఉన్న సంగతి మనం గ్రహించాలి. మనలోని ఆ శక్తిని ఉపయోగించుకుని అనుకున్నది సాధించాలి. అమ్మాయిలు అనుకోవాలే కానీ సాధించలేనిదంటూ ఏదీ లేదు" అని రాశీ ఖన్నా అన్నారు. సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా దూసుకెళుతున్న ఈ నార్త్ బ్యూటీ 'దసరా' సందర్భంగా 'సాక్షి'తో పంచుకున్న విశేషాలు.

అమ్మవారిలా... ఐరన్ నారిలా...


రాశీ ఖన్నా

● ఢిల్లీలో ఉన్నప్పుడు మా ఫ్యామిలీ అందరం కలిసి 'రామ్‌లీలా'కి వెళ్లేవాళ్లం. అక్కడ రావణ దహనం చూసేవాళ్లం. చెడు అంతం అవుతుంటే చూడ్డానికి చాలా బాగుంటుంది. దసరా అంటే చెడు పై మంచి గెలవడం. అది నాకు బాగా నచ్చుతుంది. ఎందుకంటే మంచి గెలవాలి.

● హీరోయిన్ అయిన తర్వాత ఇంతకు ముందులా స్వేచ్ఛగా పబ్లిక్‌లోకి రావడం కుదరదు కాబట్టి, ఇంట్లోనే ఉండి పూజ చేస్తున్నాను. మాకు నార్త్‌లో నవరాత్రికి చిన్న పిల్లలను అమ్మవారిలా భావించి, పూజించడం అలవాటు. చిన్న చిన్న అమ్మాయిలు అమ్మవారిలా డ్రెసప్ అయి, వేరే వాళ్ల ఇంటికి వెళతారు. అక్కడ వాళ్లు ఈ పిల్లలను అమ్మవారిలా భావించి, పూజ చేస్తారు. నా చిన్నప్పుడు నేను అలా వేరేవాళ్ల ఇంటికి వెళ్లేదాన్ని. అలా అలంకరించుకుని వెళ్లడం నాకు ఇప్పటికీ ఓ తీపి గుర్తులా మిగిలిపోయింది. ఈ నవరాత్రికి నా బ్రదర్‌వాళ్లు మా ఇంటికి వచ్చారు. నేను మా ట్రెడిషన్‌ని ఫాలో అయి, నా మేనకోడలిని అమ్మవారిలా అలంకరించి, పూజ చేశాను. అందుకే ఈ నవరాత్రి నాకు స్పెషల్.

● పూరీ, హల్వా మాకు పండగ స్పెషల్. ఉడకబెట్టిన శెనగలను కూడా ప్రసాదంగా పెడతాం. హల్వా చేయడం కష్టం అంటారు కానీ నాకు చాలా ఈజీ. పండగకి నేను హల్వా చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి.

● మహిళలు ఒకరినొకరు సపోర్ట్ చేసుకోవాలి. అయితే కొందరు అమ్మాయిలు వేరే అమ్మాయిలను సపోర్ట్ చేయరు. సినిమా ఇండస్ట్రీలోనే కాదు... బయట కూడా సపోర్ట్ చేయనివాళ్లు ఉన్నారు. చాలామంది 'స్త్రీవాదం' అని అమ్మాయిలకు ఏదో న్యాయం చేసేట్లు మాట్లాడతారు. కానీ 'ఫేక్ ఫెమినిజమ్'ని కూడా చూశాను. అమ్మాయిలే ఇలా ఉంటే.. మగవాళ్లు సపోర్ట్ చేయాలని ఎలా ఆశిస్తాం. మహిళలందరం ఒకరినొకరు సపోర్ట్ చేసుకుని, ఎదగాలి.

● జీవితంలో ధైర్యంగా ఉండే అమ్మాయిలను, పిరికి వాళ్లను చూస్తాం. అయితే పిరికిగా ఉన్నారని తప్పుబట్టను. ఎందుకంటే మనం ఎలా ఉండాలనేది మన ఇంటి పెంపకం కూడా నిర్ణయిస్తుందని నా అభిప్రాయం. ఒకవేళ వాళ్ల అమ్మ అలా పిరికిగా ఉండి ఉంటారు. ఆమెని చూసి వాళ్లు అలా ఉంటారేమో. కానీ నా జీవితంలో చాలామంది పవర్‌ఫుల్ ఉమెన్ ఉన్నారు. మా అమ్మ, బామ్మ, నా ఫ్రెండ్స్... ఇలా నా చుట్టూ ఉన్న వాళ్లందరూ శక్తిమంతులే. అందుకే నేనూ వాళ్లలా స్ట్రాంగ్ లేడీలా ఉంటున్నా. లక్ష్మి, దుర్గా, పార్వతి... ఈ అమ్మవార్లందరూ మనలోనే ఉన్నారు. అయితే మనం తెలుసుకోగలగాలి. 'నా వల్ల ఏమీ కాదు' అని కొందరు ఫిక్స్ అయిపోతారు. మన పవర్‌ని తక్కువ అంచనా వేసుకోకూడదు.

> నేను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతాను. మనలో మంచి ఉంటే మనకు అదే వస్తుందని నా నమ్మకం. నా లైఫ్‌లో నాకు చాలాసార్లు ఇది అనుభవమైంది. దసరా సందేశంలానే... చెడుపై మంచి గెలవడం అనేది జరిగే తీరుతుంది. నేను దేవుణ్ణి బాగా నమ్ముతాను. దేవుడు ఉన్నప్పుడు న్యాయానికి స్థానం ఉంటుంది.

● 50 ఏళ్ల క్రితం స్త్రీలు ఇంటికే పరిమితం అయ్యే పరిస్థితి ఉండేది. అలాంటి పరిస్థితుల్లోనూ కొందరు స్త్రీలు ఎందరికో ఆదర్శంగా నిలిచే పనులు చేశారు. కానీ ఇప్పుడు అనుకున్నది సాధించే పరిస్థితులు ఉన్నాయి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. అఫ్‌కోర్స్ అమ్మాయిలు ఏదైనా సాధించాలనుకున్నప్పుడు వెనక్కి లాగడానికి ప్రయత్నించేవాళ్లు ఉంటారు. వాళ్లని పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ వెళ్లడమే.

● స్కూల్లో ఫంక్షన్స్ కోసం నేను దుర్గా మాతలా అలంకరించుకున్న సందర్భాలు ఉన్నాయి. ఘాగ్రా వేసుకుని, పెద్ద బొట్టు పెట్టుకుని, జుట్టు విరబోసుకుని... మొత్తం అలంకరణ అయ్యాక అద్దంలో చూసుకున్నప్పుడు తెలియని ఫీలింగ్ కలిగేది. ఆ గెటప్‌లో ఉన్నప్పుడు పవర్‌ఫుల్‌గా అనిపించేది.

● సినిమాల్లో అమ్మవారి క్యారెక్టర్ చేయాలని ఉంది. అయితే అమ్మవారి గెటప్ అంటే ఆషామాషీ కాదు. ఆ గెటప్‌లో ఉన్నంతవరకూ నిష్ఠగా ఉండాలి. భక్తితో ఉండాలి. అమ్మవారి క్యారెక్టర్ చేయాలనే నా కల నెరవేరే అవకాశం వస్తే మాత్రం శ్రద్ధాభక్తులతో చేస్తాను.

– డి.జి. భవాని

స్త్రీ శక్తే విజయ దశమి



అమ్మవారిని తొమ్మిది రోజులు పూజిస్తే, ఏడాదంతా శుభప్రదంగా... జయకరంగా ఉంటుందని శాస్త్రోక్తి.

బ్రహ్మవిష్ణుమహేశ్వరులకు త్రిమూర్తులనీ, వారికి సృష్టిస్థితి లయకారులనీ పేరు. వీరు ముగ్గురూ తామే ఆ కార్యక్రమాలని నిరాటంకంగా చేసేస్తున్నారా అంటే వారికి విలువ, అస్తిత్వం ఆధిక్యమనేవి తమ తమ భార్యల వల్లనే కలుగుతున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎందుకంటే బ్రహ్మకి గుడి, పూజలు లేకపోయినా, ఆయన నోట దాగిన ఆ సరస్వతి కారణంగానే ఆయనను పూజిస్తారు.

అదేతీరుగా శ్రీహరికి గుర్తింపూ విలువా లక్ష్మీదేవి వల్లనే. శ్రీవేంకటేశ్వరుడు కన్పించేది కూడా ఎనలేని విలువైన ఐశ్వర్యం వెనుకనే. ఆయన్ని భక్తజనం కొలిచేది కూడా ఐశ్వర్యం కోసమే. అంటే కేవలం ధనం కోసమే కాదు... అది పదవి, అధికారం, జీవితానికి సంబంధించి లేదా ధనానికి సంబంధించిన వాటికోసం అదేవిధంగా శక్తి లేని శివుడు ఏ ప్రయోజనాన్నీ చేకూర్చలేడట. అందుకే అర్ధనారీశ్వర రూపంలో ఆయన ఉన్నాడు.

కేవలం తమ తమ భార్యల ద్వారా గుర్తింపు ఈ త్రిమూర్తులకీ ఉండడమే కాదు– తమ తమ భర్తలకు కష్టం వచ్చినప్పుడు రక్షించి ఒడ్డెక్కించింది కూడా తమ తమ భార్యలే. అందుకే వీరికి త్రిశక్తులని పేరు.

ఈ త్రి శక్తి దేవతల సమష్టి పండగే విజయ దశమి.

జమ్మిచెట్టును ఎందుకు పూజిస్తారు?

శ్లోకం: శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనం
అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియ దర్శనం

జమ్మి చెట్టును సంస్కృతంలో శమీవృక్షం అంటారు. త్రేతాయుగంలో శ్రీరాముడు శమీ పూజ చేసి లంకకు వెళ్లి విజయం సాధించాడని రామాయణ గాథ చెప్తోంది. అలాగే మహాభారతంలో పాండవులు అజ్ఞాత వాసానికి వెళ్లేటపుడు తమ ఆయుధాలను, ధనుర్బాణాలను శవాకారంలో మూటలా కట్టి ఆ మూటను శమీ వృక్షం పై ఉంచి తాము అజ్ఞాత వాసం వీడే వరకు వాటిని జాగ్రత్తగా కాపాడాలని జమ్మి చెట్టుకు నమస్కరించి వెళ్ళారట. తిరిగి అజ్ఞాత వాసం వీడిన అనంతరం జమ్మిచెట్టుకు పూజలు చేసి చెట్టు పై నుండి ఆయుధాలు తీసుకుని యుద్ధంలో కౌరవులను ఓడించారని మహా భారతకథ చెపుతోంది. నాటి నుండి నేటి వరకు విజయ దశమి రోజున శమీ వృక్షాన్ని పూజిస్తే అపజయం ఉండదని అందరి నమ్మకం. విజయ దశమి రోజున నక్షత్ర దర్శన సమయాన జమ్మిచెట్టు వద్ద అపరాజితా దేవిని పూజించి పైన పేర్కొన్న శ్లోకం చదివి చెట్టుకు ప్రదక్షిణ చేసిన తరువాత ఆ చెట్టు ఆకులు తెంపుకుని పెద్ద వారికి ఇచ్చి దండం పెట్టి ఆశీర్వాదాలు తీసుకుంటారు. ఇది నేటికీ ఆనవాయితీగా కొనసాగుతోంది.

ఆయుధ పూజలోని అంతర్యం?

అజ్ఞాతవాస ముగింపులో విజయ దశమి నాడు పాండవ మధ్యముడు విజయుడు జమ్మిచెట్టు మీదున్న ఆయుధాలను బయటికి తీసి పూజచేసి ఉత్తర గోగ్రహణ యుద్ధాన్ని చేసి దిగ్విజయుడైనాడు. కనుక ఆశ్వీయుజ శుద్ధ దశమి విజయదశమి అయింది. ఆరోజున దుర్గా దేవి, అర్జునుడు విజయం సాధించారు కనుక ప్రజలు తమకు జీవనాధారమైన పనిముట్లకు కృతజ్ఞతా పూర్వకంగా పూజలు చేసి తమ జీవితం విజయవంతం కావాలని అమ్మవారిని వేడుకుంటారు. ఇదే ఆయుధపూజ.

విద్యార్థులు పాఠ్య పుస్తకాలను, ఇతరులు తమ వృత్తికి సంబంధించిన పుస్తకాలను పూజలో పెట్టడం ఆనవాయితీ. ఉత్తరాయణంలో అక్షరాభ్యాసం కాని పిల్లలకు ఈ రోజున అక్షరాభ్యాసం చేయడం, ఏదైనా కొత్త అంశాలను ఆరంభించడం ఈనాటి ఆచారాలలో ఒకటి.

– డి.వి.ఆర్.

పాలపిట్ట దర్శనం ఎందుకు?

పురాణ గాథల్లోకి వెళితే పాండవులు అరణ్య, అజ్ఞాత వాసాలను ముగించుకుని తిరుగు ప్రయాణమై తమ రాజ్యానికి వెళుతున్న సమయంలో వారికి పాలపిట్ట దర్శనం కావడం జరిగిందని, నాటి నుండి వారి కష్టాలు తొలగిపోయి కురుక్షేత్ర సంగ్రామంలో విజయం సాధించడంతో పాటు పోగొట్టుకున్న రాజ్యాన్ని తిరిగి పొందారట. అందుకే పాండవులకు కలిగిన శుభాలు పాలపిట్టను చూస్తే అందరికి కలుగుతాయని ప్రజల నమ్మకం. అందుకే విజయ దశమి రోజు పాలపిట్ట దర్శనం కోసం గ్రామాల్లో సాయంత్రం వేళ జమ్మి పూజ అనంతరం పంట పొలాల వైపు ప్రజలు ఆడ, మగ తండోపతండాలుగా వెళతారు. పాలపిట్ట దర్శనం చేసుకుని ఆనందంగా ఇళ్లకు చేరుకుంటారు.

● బొమ్మల కొలువు


గీసుకొండ రిషిక, మెహిదీపట్నం, హైదరాబాద్


దుగ్గరాజు లక్ష్మీపద్మజ, తార్నాక, హైదరాబాద్

పల్లెటూరి అమ్మాయి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనుకుంటుంది.
కాని ఎన్నో అడ్డంకులు. ఆటంకాలు. ఆడపిల్లకు అవసరమా అని ప్రశ్నలు.
కాని సంకల్పమే శక్తిగా ఆ అమ్మాయి అనుకున్నది సాధిస్తుంది.
ఓటీటీలో విశేష ఆదరణ పొందుతున్న 'కన్యాకుమారి'లో హీరోయిన్ గీత్ సైనీ
తన సంకల్పాల గురించి దసరా దాండియా గురించి చెబుతున్న విశేషాలు.

సంకల్పమే శక్తి స్వరూపం

'నేను చిన్నప్పటి నుంచి ఎంతో బాగా చదువుకున్నాను. స్కూలు ఫస్ట్ వచ్చాను. కాలేజీ ఫస్ట్ వచ్చాను. ఎంసెట్‌లో ర్యాంక్ తెచ్చుకున్నాను. అయినా సరే నా కోరికలు ఏవీ మీరు పట్టించుకోలేదు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతానంటే డిగ్రీలో చేర్పించారు. ఇంత తెలివి పెట్టుకుని చీరల కొట్టులో సేల్స్‌గర్ల్‌లా చీరలు అమ్ముకుంటున్నాను' అని తల్లిదండ్రులను, అన్నయ్యను నిలదీసి తన వేదనను చెప్పుకుంటుంది కన్యాకుమారి అనే అమ్మాయి 'కన్యాకుమారి' సినిమాలో.

కన్యాకుమారిది ఒకటే కల. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనేది. కాని ఇంటి పరిస్థితులు, అమ్మాయి అనే కారణంతో చదివించకపోవడం... ఇవన్నీ ఆమె కలలను సగంలోనే తుంచేస్తాయి. కాని కన్యాకుమారి తన కలను లోలోపల సజీవంగా ఉంచుకుంటుంది. తను ప్రేమించిన వ్యక్తి ప్రేమను గౌరవిస్తూనే, రైతుగా ఉండాలనే అతని అభిలాషను గౌరవిస్తూనే తన లక్ష్యం తీవ్రతను అందరికీ తెలియచేసి హైదరాబాద్‌కు వెళ్లి సాఫ్ట్‌వేర్ కోర్సులు చేయడమే కాదు పెద్ద కంపెనీలో ఉద్యోగం తెచ్చుకుని అమెరికాకు కూడా వెళ్లి వచ్చి అప్పుడు పెళ్లి చేసుకుంటుంది.

ఇటీవల ఇలాంటి పట్టుదల ఉన్న అమ్మాయి కథ తెలుగులో లేదు. అందుకే ఓటీటీలో 'కన్యాకుమారి' సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. ఆ పాత్ర పోషించిన గీత్ సైనీకి ప్రేక్షకులు ఫుల్‌మార్కులు వేస్తున్నారు. గీత్‌తో సంభాషణ:

● **మీ పేరు తెలుగు పేరనిపించడం లేదు.**

గీత్ సైనీ: మా పూర్వీకులది రాజస్థాన్. మా తాతల కాలంలోనే ఆదిలాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. ఆదిలాబాద్‌లో నేను పుట్టి పెరిగాను. ఆ తర్వాత హైదరాబాద్‌లో మా కుటుంబం సెటిల్ అయ్యింది. మా నాన్న టీచర్. అమ్మ హౌస్ వైఫ్.

● **యాక్టింగ్ మీద ఆసక్తి ఎలా?**

జ: స్కూల్లో బాగా అల్లరి చేసేదాన్ని. టీచర్లను ఇమిటేట్ చేసి ఫ్రెండ్స్‌ను నవ్వించేదాన్ని. డాన్సర్ కావాలనుకున్నాను. అయితే టెన్త్ క్లాస్ అయ్యాక అందరు ఫ్రెండ్స్ నా ఆటోగ్రాఫ్ బుక్‌లో 'నువ్వు మంచి నటివి అవుతావు' అని రాశారు. వారు రాసింది చూశాక నేను నటిని కావాలనుకునే కోరిక నాలో నా చుట్టూ ఉందనిపించింది.

● **తొలి అవకాశం ఎలా వచ్చింది?**

జ: నేను ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదివాను. థర్డ్ ఇయర్‌లో ఉండగా కాలేజీ ఈవెంట్లో డాన్స్ చేస్తే ఒక సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ చూసి 'అల' అనే షార్ట్‌ఫిల్మ్ కోసం నన్ను సంప్రదించారు. అయితే ఈ అవకాశం వచ్చినట్టు నాన్నకు చెప్పే ధైర్యం లేక మెసేజ్ చేశాను– ఇలా చాన్స్ వచ్చింది... నో చెప్పేశాను అని. నాన్న కాసేపటికి ఫోన్ చేసి 'మంచి డైరెక్టర్ అంటున్నావు కదా బేటా చేయి' అన్నారు. చాలా ఆశ్చర్యపోయాను.

● **తొలి సినిమా అవకాశం?**

జ: సృజన్ అట్టాడ తన 'పుష్పక విమానం' కోసం కాస్టింగ్ కాల్ ప్రకటన ఇస్తే నా ఫ్రెండ్ నా ఫోటోలు పంపింది. అలా ఆ సినిమాలోని రెండు ఫిమేల్ లీడ్ క్యారెక్టర్లలో ఒకటిగా చేశాను. అయితే సృజన్ తీయబోతున్న 'కన్యాకుమారి'లో నాకు హీరోయిన్ చాన్స్ వస్తుందనుకోలేదు. శ్రీకాకుళం అమ్మాయిగా మారి ఆడిషన్ ఇచ్చాక ఆయన సంతృప్తి చెంది ఈ అవకాశం ఇచ్చారు.




గీత్ సైనీ

● **కన్యాకుమారి పాత్రను ఎలా ఓన్ చేసుకున్నారు?**

జ: నేను బయట మామూలుగా చాలా కామ్‌గా ఉంటాను. ఎవరైనా బాగా పరిచయమైతే ఇక నా వాగుడు తట్టుకోవడం కష్టం. ఆ లోపలి మనిషిని ఈ పాత్ర కోసం బయటకు తెచ్చాను. ఆడపిల్లలు తమ రెక్కలను పూర్తిగా సాచాలి. సీతాకోక చిలుకల్లా ఎగరాలి. అందుకే పోస్టర్‌లో సీతాకోక చిలుక ఉంటుంది. అలాంటి గట్టి పాత్ర చేసినందుకు చాలా సంతోషంగా ఉన్నాను. అందులో చీరల పేర్లన్నీ చెప్పే క్లిప్ బాగా వైరల్ అవుతోంది.

● **చిన్నపుడు మీరు దసరా ఎలా జరుపుకునేవారు?**

జ: ఆదిలాబాద్‌లో మిక్స్‌డ్ కల్చర్ ఉంటుంది. సరిహద్దు ప్రాంతం కాబట్టి. దసరా వస్తే బాగా దాండియా ఆడేవాళ్లం. బతుకమ్మ కూడా ఆడేదాన్ని. కన్యాకుమారి షూట్ సమయంలో శ్రీకాకుళంలో ఉన్నప్పుడు దసరా వచ్చింది. అక్కడ దసరా సందడి వేరేగా అనిపించింది. వీధి వీధికి దుర్గ మంటపాలు, కోలాటం... చాలా సందడి చేశాం అందరం.

● **నేటి అమ్మాయిలకు ఏం చెప్తారు?**

జ: ఏ సందర్భంలోనూ ఓటమి ఒప్పుకోవద్దు. కల ముగిసిపోయిందని అనుకోవద్దు. మరుగున పడ్డ లక్ష్యాలను తిరిగి సజీవం చేసుకుని పోరాడాలి. ఏదో ఒకరోజుకు గెలుస్తాం.

– సాక్షి ఫ్యామిలీ ప్రతినిధి

బులియన్
బంగారం 10 గ్రా.: వెండి కిలో
అక్టోబర్ 1న ముగింపు రూ.లలో

హైదరాబాద్		విజయవాడ		విశాఖపట్నం		రాజమండ్రి		ప్రొద్దుటూరు		చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	1,21,710	బంగారం (24 క్యారెట్లు)	1,20,620	బంగారం (24 క్యారెట్లు)	1,18,640	బంగారం (24 క్యారెట్లు)	1,20,620	బంగారం (24 క్యారెట్లు)	1,21,900	బంగారం (24 క్యారెట్లు)	1,18,800
బంగారం (22 క్యారెట్లు)	1,14,356	బంగారం (22 క్యారెట్లు)	1,03,750	బంగారం (22 క్యారెట్లు)	1,08,750	బంగారం (22 క్యారెట్లు)	1,11,210	బంగారం (22 క్యారెట్లు)	1,12,150	బంగారం (22 క్యారెట్లు)	1,08,900
వెండి	1,53,000	వెండి	1,49,200	వెండి	1,60,000	వెండి	1,49,200	వెండి	1,50,000	వెండి	1,61,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.



నేటి నుంచి ప్రైమ్ వాలీబాల్ లీగ్

సాక్షి, హైదరాబాద్: ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నేడు హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. టోర్నీలో మొత్తం 10 జట్లు బరిలోకి దిగుతున్నాయి. నాలుగో సీజన్ పోటీల్లో భాగంగా జరిగే తొలి పోరులో డిఫెండింగ్ చాంపియన్స్ కాలికట్ హీరోస్‌తో హైదరాబాద్ బ్లాక్ హాక్స్ తలపడుతుంది. మ్యాచ్‌లకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదిక కాగా, అక్టోబర్ 26న ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో లీగ్ సహ వ్యవస్థాపకుడు తుహిన్ మిశ్రా, సీఈఓ జాయ్ భట్టాచార్య తదితరులు పాల్గొని టోర్నీ వివరాలను ప్రకటించారు. గత మూడు సీజన్లతో పోలిస్తే ఈసారి లీగ్‌పై అభిమానుల్లో ఆసక్తి పెరిగిందని, టోర్నీని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వారు వెల్లడించారు. మరోవైపు హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు పీవీఎల్ సీజన్ కోసం కొత్త జెర్సీని రూపొందించింది. తెలంగాణలోని ప్రఖ్యాత పోచంపల్లి ఇక్కత్ డిజైనింగ్ స్ఫూర్తిగా దీనిని తయారు చేసినట్లు టీమ్ యజమాని కంకణాల అభిషేక్ రెడ్డి వెల్లడించారు.



ఆస్ట్రేలియా బోణీ

- యాష్లే గార్డ్‌నర్ సెంచరీ
- 89 పరుగులతో ఓడిన న్యూజిలాండ్

ఇండోర్: మహిళల వన్డే వరల్డ్‌కప్ క్రికెట్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 89 పరుగుల తేడాతో గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 326 పరుగులకు ఆలౌటైంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' యాష్లే గార్డ్‌నర్ (83 బంతుల్లో 115; 16 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడి సెంచరీ సాధించింది. న్యూజిలాండ్ బౌలర్లలో లీ తహుహు, జెస్ కెర్ 3 వికెట్ల చొప్పున... బ్రీ ఇల్లింగ్, అమెలియా కెర్ 2 వికెట్ల చొప్పున పడగొట్టారు. 327 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 43.2 ఓవర్లలో 237 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. కెప్టెన్ సోఫీ డివైన్ (112 బంతుల్లో 111; 12 ఫోర్లు, 3 సిక్స్‌లు) వీరోచిత సెంచరీ సాధించినా ఫలితం లేకపోయింది. ఆసీస్ బౌలర్లలో సోఫీ, అనాబెల్ 3 వికెట్ల చొప్పున తీశారు. కొలంబోలో నేడు జరిగే మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో పాకిస్తాన్ తలపడుతుంది.

'ట్రోఫీ కావాలంటే వచ్చి తీసుకెళ్లండి'

ఆసియా కప్‌పై నఖ్వీ మంకుపట్టు

దుబాయ్: ఆసియా కప్ విజేతగా నిలిచిన భారత జట్టుకు ట్రోఫీని అందించకుండా అట్టి పెట్టుకున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్ మొహసిన్ నఖ్వీ మళ్లీ తన దురుద్దేశాన్ని బయటపెట్టాడు. టీమిండియాకు ట్రోఫీ కావాలంటే ఆసియా క్రికెట్ కౌన్సిల్ కార్యాలయానికి వచ్చి తీసుకోవచ్చని, అయితే అప్పుడు కూడా తానే ఇస్తానని అతను తన మొండితనాన్ని ప్రదర్శించాడు. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్, కేంద్ర మంత్రి కూడా అయిన నఖ్వీ నుంచి తాము ట్రోఫీని అందుకోమని ఫైనల్ తర్వాత స్పష్టం చేసిన భారత జట్టు... కప్ లేకుండానే స్వదేశానికి వెళ్లిపోయింది. దాంతో నఖ్వీపై అన్ని వైపుల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి.

క్లీన్‌స్వీప్‌పై భారత్ గురి

సొంతగడ్డపై టెస్టుల్లో భారత్ దాదాపు 12 ఏళ్ల పాటు ఎదురులేని జట్టుగా ఒక్క సిరీస్ కూడా ఓడిపోకుండా ఆధిపత్యం ప్రదర్శించింది. పర్యటనకు వచ్చిన పెద్ద జట్లు కూడా టీమిండియా జోరును ఆపలేకపోయాయి. అయితే పుష్కర కాలం తర్వాత బలహీనం అనుకున్న న్యూజిలాండ్ పెద్ద దెబ్బ కొట్టింది. గత ఏడాది అనూహ్యంగా కివీస్ చేతిలో భారత్ క్లీన్‌స్వీప్‌నకు గురైంది. ఆ తర్వాత ఇప్పుడు మళ్లీ మన టీమ్ స్వదేశంలో టెస్టు మ్యాచ్ బరిలోకి దిగుతోంది. ఈసారి కూడా బలహీనమైన వెస్టిండీస్ ఎదురుగా ఉంది. ఇంగ్లండ్‌పై చక్కటి ప్రదర్శన తర్వాత ఎలాంటి ఉదాసీనతకు తావు ఇవ్వకుండా ఆడితే విండీస్‌పై పైచేయి ఖాయం. ఈ నేపథ్యంలో రెండు మ్యాచ్‌ల సిరీస్‌కు రంగం సిద్ధమైంది.

- నేటి నుంచి వెస్టిండీస్‌తో తొలి టెస్టు
- జోరు మీదున్న గిల్ బృందం
- సంచలనంపై విండీస్ ఆశలు
- ఉదయం గం. 9:30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం


గిల్


రోస్టన్ ఛేజ్

అహ్మదాబాద్: శుబ్‌మన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు సొంతగడ్డపై తొలి టెస్టు సిరీస్ ఆడనుంది. వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా నేటి నుంచి మొదటి టెస్టు జరుగుతుంది. సీనియర్లు కోహ్లి, రోహిత్, అశ్విన్‌ల రిటైర్మెంట్ తర్వాత టీమిండియా స్వదేశంలో ఆడనున్న మొదటి టెస్టు ఇదే కానుంది. ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ఆటతో సిరీస్‌ను సమం చేసుకున్న టీమిండియా పటిష్టంగా కనిపిస్తోంది. మరోవైపు ఆసీస్‌తో ఆడిన గత టెస్టులో '27 ఆలౌట్' తర్వాత విండీస్ ఇదే మ్యాచ్‌లో బరిలోకి దిగుతోంది. బలాబలాల్లో ఎంతో అంతరం కనిపిస్తుండగా, కరీబియన్ టీమ్ ఇక్కడ ఏమాత్రం పోటీనిస్తుందనేది సందేహమే.

అదనపు పేసర్‌తో...

సాధారణంగా స్వదేశంలో నల్లరేగడి మట్టితో సిద్ధం చేసే స్పిన్ అనుకూల పిచ్‌లపై భారత్ ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి టీమ్ మేనేజ్‌మెంట్ ఉద్దేశపూర్వకంగా పేస్‌కు అనుకూలించే 'ఎర్ర మట్టి' పిచ్‌పై తమ సత్తాను పరీక్షించుకోవాలని భావిస్తోంది. దీని ప్రకారమే తుది జట్టు ఉండవచ్చు. ఇద్దరు ప్రధాన పేసర్లుగా బుమ్రా, సిరాజ్ ఖాయం. స్పిన్ ఆల్‌రౌండర్లుగా జడేజా, సుందర్ ఖాయం. అయితే మూడో స్పిన్నర్ అయిన కుల్దీప్, మరో పేసర్ మధ్య పోటీ ఉండవచ్చు. పిచ్‌ను బట్టి చూస్తే ప్రసిధ్ వైపే మొగ్గు కనిపిస్తోంది. అయితే ఆరో స్థానంలో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డిని ఆడిస్తే అప్పుడు కుల్దీప్‌కు అవకాశం ఉంటుంది. నితీశ్ జట్టులోకి వస్తే బ్యాటర్ పడిక్కల్‌ను కూడా పక్కన పెట్టాల్సి రావచ్చు. ఇంగ్లండ్‌లో పెద్దగా ఆకట్టుకోకపోయినా నితీశ్‌పై సెలక్టర్లు నమ్మకం ఉంచారు. బ్యాటింగ్‌పరంగా యశస్వి, గిల్, రాహుల్ చక్కటి ఫామ్‌లో ఉండగా సుదర్శన్ కూడా ఇటీవల ఆస్ట్రేలియా 'ఎ'పై సత్తా చాటాడు.

అందరూ అంతంతే!

'మా గెలుపుపై ఎవరికీ అంచనాలు లేకపోవడమే మా బలం. ఓటమి భయం లేకుండా స్వేచ్ఛగా ఆడతాం. కివీస్‌ను ఆదర్శంగా తీసుకుంటాం' అని వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ చెబుతున్నాడు. కానీ భారత్‌లో టెస్టులు అంటే ఎంతో కష్టమో విండీస్‌కు బాగా తెలుసు. 1994లో భారత్‌ను ఓడించిన తర్వాత ఇక్కడ ఆడిన 10 టెస్టుల్లో విండీస్ 8 ఓడి, 2 'డ్రా' చేసుకుంది. 2018లో ఆడిన సిరీస్‌లో 2 టెస్టులూ మూడు రోజులకే ముగిశాయి! పట్టుదలగా క్రీజ్‌లో నిలబడి జట్టును నడిపించగల బ్యాటర్ ఎవరూ కనిపించడం లేదు. హోప్, ఛేజ్, వారికన్‌లకు మాత్రమే ఇక్కడ ఆడిన అనుభవం ఉండగా, జేడెన్ సీల్స్ ఇటీవల ఆకట్టుకుంటున్నాడు. ప్రధాన పేసర్లు అల్జారీ జోసెఫ్, షామర్ జోసెఫ్ గాయంతో సిరీస్‌కు దూరం కావడం పెద్ద లోటు. విండీస్ కూడా ముగ్గురు పేసర్లతో ఆడనుంది.

తుది జట్లు (అంచనా)

భారత్: గిల్ (కెప్టెన్), జైస్వాల్, రాహుల్, సుదర్శన్, జురేల్, నితీశ్ రెడ్డి/పడిక్కల్, జడేజా, సుందర్, బుమ్రా, సిరాజ్, కుల్దీప్/ప్రసిధ్. **వెస్టిండీస్:** ఛేజ్ (కెప్టెన్), చందర్‌పాల్, కెవ్లాన్ అండర్సన్, అతనజె, బ్రెండన్ కింగ్, షై హోప్, గ్రీవ్స్, పైర్, వారికన్, ఫిలిప్ అండర్సన్, సీల్స్.

పిచ్, వాతావరణం

పిచ్‌పై పచ్చికను ఎక్కువగా ఉంచారు. పేస్ బౌలింగ్‌కు అనుకూలం కాగా బ్యాటర్లు పట్టుదల కనబర్చాల్సి ఉంది. నగరంలో అనూహ్యంగా కురుస్తున్న వర్షాలు మ్యాచ్‌కు స్వల్పంగా అంతరాయం కలిగించవచ్చు.

అభిషేక్ అదుర్స్

టి20 ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత ఓపెనర్



దుబాయ్: ఇటీవల ముగిసిన ఆసియాకప్ టి20 టోర్నమెంట్‌లో దంచికొట్టిన భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ... అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ర్యాంకింగ్స్‌లోనూ సత్తా చాటాడు. ఈ ఫార్మాట్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన ప్లేయర్‌గా అభిషేక్ రికార్డు నెలకొల్పాడు. బుధవారం విడుదల చేసిన టి20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అభిషేక్ 931 రేటింగ్ పాయింట్లతో 'టాప్'లో నిలిచాడు. 2020లో ఇంగ్లండ్ ప్లేయర్ డేవిడ్ మలాన్ 919 రేటింగ్ పాయింట్లు **సాధించి రికార్డు సృష్టించగా... ఐదేళ్ల తర్వాత దాన్ని** అభిషేక్ సవరించాడు. టీమిండియా తరఫున గతంలో సూర్యకుమార్ యాదవ్ 912 రేటింగ్ పాయింట్లు, విరాట్ కోహ్లి 909 రేటింగ్ పాయింట్లు సాధించగా... ఇప్పుడు అభిషేక్ ఆ ఇద్దరినీ దాటేసి అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు. ప్రస్తుతం ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో ఉన్న ఫిల్ సాల్ట్ (844 పాయింట్లు) కంటే అభిషేక్ 82 రేటింగ్ పాయింట్లు ముందున్నాడు. పాకిస్తాన్‌తో ఆసియా కప్ ఫైనల్లో అజేయ అర్ధశతకంతో జట్టును గెలిపించిన హైదరాబాద్ ప్లేయర్ తిలక్ వర్మ (819 పాయింట్లు) మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (698 పాయింట్లు) రెండు స్థానాలు కోల్పోయి 8వ ర్యాంక్‌లో ఉన్నాడు. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 పాయింట్లు) అగ్రస్థానంలో కొనసాగుతుండగా... ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా (233 పాయింట్లు) 'టాప్' ర్యాంక్ నుంచి రెండో స్థానానికి చేరగా... పాకిస్తాన్ ప్లేయర్ సయీమ్ అయూబ్ (241 పాయింట్లు) నాలుగు ర్యాంక్‌లు మెరుగు పరుచుకొని అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఆసియాకప్‌లో బ్యాట్‌తో ఆకట్టుకోలేకపోయిన అయూబ్ బంతితో 8 వికెట్లు తీశాడు.

ముకేశ్‌కు పసిడి పతకం

న్యూఢిల్లీ: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచకప్ టోర్నీని భారత్ 'టాప్' ర్యాంక్‌తో ముగించింది. చివరిరోజు బుధవారం భారత్‌కు మూడు పతకాలు లభించాయి. జూనియర్ పురుషుల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ షూటర్ ముకేశ్ నేలవల్లి స్వర్ణ పతకాన్ని సాధించాడు. గుంటూరు జిల్లాకు చెందిన ముకేశ్ 585 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. భారత్‌కే చెందిన సాహిల్ 573 పాయింట్లతో కాంస్య పతకాన్ని గెల్చుకున్నాడు. ఈ టోర్నీలో ముకేశ్‌కిది రెండో పతకం. అంతకుముందు ముకేశ్ 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో రజతం గెలిచాడు. జూనియర్ మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్ ఫైనల్లో భారత షూటర్ తేజస్విని 30 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించింది. ఓవరాల్‌గా భారత్ 8 స్వర్ణాలు, 10 రజతాలు, 8 కాంస్యాలతో కలిపి మొత్తం 26 పతకాలతో 'టాప్' ర్యాంక్‌లో నిలిచింది.



మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ఫ్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సాక్షి సినిమా

ఓజీ విజయం నా ఒక్కడిది కాదు - పవన్ కల్యాణ్

''ఓజీ' సినిమా విజయం నా ఒక్కడిది కాదు.. ఇందుకు కారణమైన మా టీమ్‌కి ధన్యవాదాలు'' అని పవన్ కల్యాణ్ చెప్పారు. ఆయన హీరోగా, ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ సినిమా సెప్టెంబరు 25న రిలీజ్ అయ్యింది. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఓజీ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్'లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ– ''ఓ మూవీ ఫెయిల్యూర్‌కి నేనెప్పుడూ భయపడలేదు. ఇటీవల విడుదలైన 'హరి హర వీరమల్లు' సినిమాకి కూడా. నేను చాలా సార్లు ఫెయిల్ అయింది టీమ్ వర్క్ లేకే తప్ప నా ఎఫర్ట్స్ ఎప్పుడూ తగ్గవు. నాకు అన్నం పెట్టిన తల్లి సినిమా. ఈ రోజు ఉప ముఖ్యమంత్రిగా నేనున్నానంటే అది సినిమా ఇచ్చిందే. ఓడిపోతే నిస్సహాయత ఎలా ఉంటుందో తెలుసు.. సినిమా అపజయమైతే ఆ నిస్సహాయత ఎలా ఉంటుందో తెలుసు. సినిమా బాగున్నప్పుడు అందరూ ఉంటారు కానీ, బాగాలేనప్పుడు మన దగ్గర ఎవరు నిలబడతారో వాళ్లే మనవాళ్లు. నేనెప్పుడూ ఫెయిల్యూర్‌ని ఎదుగుదలకు ఒక మెట్టుగా చూస్తానే తప్ప అవరోధంగా చూడను. నేను సినిమా కంటే పెద్దది చేస్తున్నాను.. అదే రాజకీయం. చాలా కష్టమైన పని. సినిమాల్లో విలన్స్‌తో గొడవ పడటం ఈజీ. నిజ జీవితంలో అలా ఉండదు.. తల ఎగిరిపోవచ్చు కూడా. అది నాకు ఎక్స్‌ట్రా రిస్క్. కానీ, దేశంపై నాకు పిచ్చి ప్రేమ ఉంది. అందరి హీరోల సినిమాలు చూస్తాను. ప్రతి హీరో కష్టాన్ని నేను అభినందిస్తాను. అందరి హీరోల అభిమానులను నేను కోరుకునేది ఒక్కటే. ఫ్యాన్ వాయిస్‌ని ఆపేయండి.. అలాంటి స్లోగన్స్‌తో దయచేసి సినిమాని చంపేయకండి. ఇప్పుడు ఓ సినిమా జీవితం అనేది కేవలం ఆరు రోజులు అయిపోయింది. నిర్మాతలు సినిమాలు చేసేందుకు ముందుకు రాకపోతే ఎంతోమంది ఉపాధి కోల్పోతారు'' అన్నారు.


సుజీత్, పవన్ కల్యాణ్, డీవీవీ దానయ్య, తమన్

శశిరేఖ పరిచయం

చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. 'పండగకి వస్తున్నారు' అన్నది ట్యాగ్ లైన్. 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ సినిమా 2026 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే... ఈ చిత్రంలో నయనతార చేస్తున్న శశిరేఖ పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కెమెరా: సమీర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్. కృష్ణ, లైన్ ప్రొడ్యూసర్: నవీన్ గారపాటి.


నయనతార


సోనాక్షీ సిన్హా

సుధీర్ బాబు, సోనాక్షీ సిన్హా లీడ్ రోల్స్‌లో నటించిన సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ పాన్–ఇండియా ద్విభాషా (తెలుగు, హిందీ) చిత్రానికి వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో ధన పిశాచిగా కనిపిస్తారు సోనాక్షీ సిన్హా. ఈ పాత్రకు సంబంధించిన 'ధన పిశాచి...' పాటను విడుదల చేశారు. సమీరా కొప్పికర్ స్వరపరచిన ఈ పాటకు శ్రీ హర్ష ఈమని సాహిత్యం అందించగా, సాహితీ చాగంటి ఆలపించారు. దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్ తదితరులు నటించిన ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, శిల్పా సింఘాల్, నిఖిల్ నందా నిర్మించారు. నవంబరు 7న హిందీ, తెలుగు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

మాస్ జాతర ఫిక్స్


రవితేజ

రవితేజ హీరోగా నటించిన 'మాస్ జాతర' చిత్రం కొత్త విడుదల తేదీ ఖరారు అయింది. ఈ నెల 31న ఈ చిత్రం విడుదల కానుంది. రవితేజ నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహించారు. 'ధమాకా' వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత రవితేజ–శ్రీలీల రెండోసారి జోడీగా నటించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. పలుమార్లు విడుదల వాయిదా పడ్డ ఈ చిత్రాన్ని ఈ నెల 31 విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ''వింటేజ్ వైబ్స్, పక్కా కమర్షియల్ అంశాలతో రూపొందిన చిత్రం 'మాస్ జాతర'. మాస్ ప్రేక్షకులతో పాటు కుటుంబ ప్రేక్షకులు కూడా మెచ్చే విధంగా వాణిజ్య అంశాలతో అసలైన పండగ సినిమాలా ఈ చిత్రాన్ని తీశారు భాను భోగవరపు. రవితేజను ఎలా చూడాలని అభిమానులు, ప్రేక్షకులు కోరుకుంటారో అందుకు తగ్గట్టుగానే అందరూ మెచ్చేలా మాస్ రాజాను తెరపై చూపించారాయన. మా సినిమా థియేటర్లలో అసలు సిసలైన మాస్ పండగను తీసుకురాబోతోంది'' అని మేకర్స్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, సంగీతం: భీమ్స్.

నిశ్చితార్థానికి వేళాయె


అల్లు శిరీష్

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తనయుడు, హీరో అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. ఈ నెల 31న నయనికతో తన నిశ్చితార్థం జరగనున్నట్లు బుధవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు శిరీష్. కాబోయే భార్యతో ఈఫిల్ టవర్ వద్ద దిగిన ఓ ఫొటోను (చేతులు మాత్రమే కనిపించేలా) పంచుకున్నారు. ''మా తాత అల్లు రామలింగయ్య జయంతి (అక్టోబరు 1) సందర్భంగా నా మనసుకు దగ్గరైన ఒక విషయాన్ని అందరితో పంచుకుంటున్నాను. నేను, నయనిక ఈ నెల 31న నిశ్చితార్థం చేసుకోబోతున్నాం. ఇటీవల కన్నుమూసిన మా నానమ్మ కనకరత్నంగారు ఎప్పుడూ నేను పెళ్లి చేసుకోవాలని కోరుకునేవారు. ఇప్పుడు ఆమె మా మధ్య లేకపోయినప్పటికీ మమ్మల్ని ఆమె ఆశీర్వదిస్తారని నమ్ముతున్నాను'' అంటూ పోస్ట్ చేశారు. నయనిక హైదరాబాద్‌కు చెందిన అమ్మాయి అని టాక్. అయితే ఆమె గురించి పూర్తి వివరాలు మాత్రం తెలియాల్సి ఉంది.

సరికొత్త విలయ తాండవం


ఆకాశ్ పూరి, కార్తీక్ రాజు

కార్తీక్ రాజు, పార్వతి అరుణ్, 'పుష్ప' మూవీ ఫేమ్ జగదీష్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'విలయ తాండవం'. వీఎస్ వాసు దర్శకత్వంలో జీఎంఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై మందల ధర్మారావు, గుంపు భాస్కరరావు నిర్మించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమా టైటిల్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో ఆకాశ్ పూరి, డైరెక్టర్ భీమనేని శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆకాశ్ పూరి మాట్లాడుతూ– ''విలయ తాండవం' టైటిల్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉంది. టైటిల్ పోస్టర్ చూస్తుంటే గూస్ బంప్స్ వస్తున్నాయి'' అన్నారు. ''నేను తీసిన 'కౌసల్యా కృష్ణమూర్తి' చిత్రంలో కార్తీక్ నటించాడు. 'విలయ తాండవం'తో తనకి మరో హిట్ రావాలి'' అన్నారు భీమనేని శ్రీనివాసరావు. ''సరికొత్త పాయింట్, కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు డైరెక్టర్ వాసు'' అని కార్తీక్ రాజు చెప్పారు. ''అద్భుతమైన కథతో ఈ సినిమా తీశాం'' అన్నారు మందల ధర్మా రావు, గుంపు భాస్కర రావు, వీఎస్ వాసు.

వేట షురూ



గుణి, తరుణ్ భాస్కర్, వేణు

టీను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ లగుసాని, విష్ణు, కార్తికేయ, విస్మయశ్రీ, మాళవి ప్రధాన పాత్రల్లో రూపొందనున్న చిత్రం 'బా బా బ్లాక్ షీప్'. గుణి మంచికంటి దర్శకత్వంలో దోణెపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోణెపూడి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన కథ, కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తూ ఓ మోషన్ పోస్టర్‌ను డైరెక్టర్ తరుణ్ భాస్కర్ చేతుల మీదుగా రిలీజ్ చేయించారు. ''గన్స్, గోల్డ్ చుట్టూ జరిగే వేట.. ముగ్గురి తెలివితేటలు... ఒక రోజులో జరిగే ఘటనలు... ఓ ఆరుగురి ప్రయాణంతో న్యూ ఏజ్ క్రైమ్ కామెడీగా ఈ చిత్రం రాబోతోంది'' అని యూనిట్ పేర్కొంది.

టీజర్ చాలా బాగుంది - అనిల్ రావిపూడి


గోపాల్, రామచంద్ర, అనిల్ రావిపూడి, రమణ్

''మటన్ సూప్' టైటిల్ బాగుంది. టీజర్ చాలా బాగుంది. దర్శకుడు రామచంద్ర, హీరో రమణ్, చిత్రయూనిట్‌కి అభినందనలు. ఈ నెల 10న రాబోతున్న ఈ చిత్రాన్ని అందరూ చూసి, పెద్ద విజయం అందించాలి'' అని డైరెక్టర్ అనిల్ రావిపూడి తెలిపారు. రమణ్, వర్ష విశ్వనాథ్ జంటగా రామచంద్ర వట్టికూటి దర్శకత్వం వహించిన చిత్రం 'మటన్ సూప్'. రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు బ్యానర్లపై మల్లికార్జున ఎలికా (గోపాల్), అరుణ్ చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మించారు. ఈ నెల 10న ఈ చిత్రం విడుదల కానుంది. బుధవారం ఈ సినిమా టీజర్‌ను అనిల్ రావిపూడి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర వట్టికూటి మాట్లాడుతూ– ''మా సినిమాని అందరూ పెద్ద హిట్ చేయాలి'' అని కోరారు. ''మంచి స్క్రీన్ ప్లేతో మా చిత్రం రాబోతోంది'' అన్నారు మల్లికార్జున ఎలికా. ''నేటి ట్రెండ్‌కు తగ్గ కథ ఇది'' అని రామకృష్ణ సనపల, అరుణ్ చంద్ర వట్టికూటి చెప్పారు. ''మా దర్శక, నిర్మాతలు ఎంతో కష్టపడి ఈ సినిమా రూపొందించారు'' అన్నారు రమణ్.

ఫ్యామిలీ ఎంటర్‌టైనర్


విరాజ్, యశశ్రీ రావు

విరాజ్ అశ్విన్, ప్రియదర్శిని రామ్, బాబూ మోహన్, యశశ్రీ రావు, పవన్ సిద్ధు, టేస్టీ తేజ, సూర్య గోపీనాథ్, శివన్నారాయణ ముఖ్య తారలుగా కొత్త సినిమాకి కొబ్బరికాయ కొట్టారు. వినోద్ గాలి రచన, దర్శకత్వంలో ఈటీవీ విన్‌తో కలిసి 90స్ కిడ్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై శరత్ చంద్ర నాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రం బుధవారం ఆరంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రవిశంకర్ కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు హరీష్ శంకర్ క్లాప్ కొట్టగా, నిర్మాత ఎస్‌కేఎన్ దర్శకత్వం వహించారు. నిర్మాత బన్నీ వాసు, డైరెక్టర్ మెహర్ రమేశ్, ప్రసాద్ నిమ్మకాలయ, నిఖిల కోనేరు తదితరులు అతిథులుగా హాజరై, యూనిట్‌కి అభినందనలు తెలిపారు. ''బలమైన భావోద్వేగాలతో కూడిన బడ్డీ కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: రెహాన్ షేక్, సంగీతం: సుహాస్.

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సూచీ	మార్పు	ముగింపు
సెన్సెక్స్ ▲	715	80,983
నిఫ్టీ ▲	225	24,836

విదేశీ సూచీలు

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	22,703	▲	43
డోజోన్స్	46,367	▼	31
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,452	▲	101
డాక్స్	21,158	▲	278
షాంఘై	3,883	▲	20
నికాయ్	44,551	▼	382

అమెరికా · బ్రిటన్ · జర్మనీ · చైనా · జపాన్

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	88.40	89.42
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	117.99	120.97
€	యూరో	ఎస్‌బీఐ	102.94	105.75
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	59	60.54
AU$	ఆస్ట్రేలియా డాలర్	థామస్‌కుక్	56.17	60.02
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	66.51	70.22
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	22.77	24.26
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.27	24.51
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.58	13.40

జీఎస్‌టీ వసూళ్లు 9 శాతం అప్

సెప్టెంబర్‌లో రూ. 1.89 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: గత నెల(సెప్టెంబర్)లో వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ) వసూళ్లు 9 శాతం ఎగశాయి. రూ. 1.89 లక్షల కోట్లను తాకాయి. గత నెల 22 నుంచి జీఎస్‌టీ 2.0 సంస్కరణలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో తాజా వసూళ్లు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



అంతక్రితం నెల (ఆగస్ట్)తో పోలిస్తే 1.5 శాతం పుంజుకోగా.. 2024 సెప్టెంబర్‌తో చూస్తే 9% పైగా వృద్ధి నమోదైంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం స్థూల వసూళ్లు 1.89 లక్షల కోట్లకు చేరాయి. 2024 సెప్టెంబర్‌లో రూ. 1.73 లక్షల కోట్లు వసూలయ్యాయి. జీఎస్‌టీ రేట్లు, శ్లాబులను క్రమబద్ధీకరించడంతో వసూళ్లలో వృద్ధి నమోదైంది. రేట్ల మార్పు ప్రభావంతో కిచెన్ అప్లయెన్సెస్‌తోపాటు.. ఎలక్ట్రానిక్స్‌వరకూ 375 వస్తువుల ధరలు చౌకయ్యాయి. వీటిలో ఔషధాలు, ఆటోమొబైల్స్ సైతం చేరాయి. జీఎస్‌టీ తగ్గడంతో పలు ప్రాడక్టులకు డిమాండ్ పుంజుకుంది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..

మళ్లీ ముకేశ్ నంబర్ వన్! | సెజ్ చెంతకు 6 కంపెనీలు

మల్హోత్రా.. మరో 'సారీ'!

- వృద్ధి అంచనాలు 6.8 శాతానికి పెంపు
- గత చర్యలు పూర్తి ఫలితమివ్వాలి
- వృద్ధిపై వాణిజ్య అనిశ్చితుల ప్రభావం
- అవసరమైతే భవిష్యత్తులో రేట్ల కోత
- ఆర్‌బీఐ గవర్నర్ సంకేతం...

ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లు యథాతథం

ముంబై: ఒకవైపు అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌లతో ఎగుమతులకు ఏర్పడిన అవరోధాలు, హెచ్1బీ వీసా నిబంధనల కట్టడి.. మరోవైపు గతంలో చేపట్టిన రేట్ల తగ్గింపు ఫలితం పూర్తి స్థాయిలో కనిపించాల్సి ఉండడం, ఇటీవలి జీఎస్‌టీ రేట్ల తగ్గింపు, రూపాయి విలువ పతనం నేపథ్యంలో ఆర్‌బీఐ వరుసగా రెండో విడత కీలక రేట్లను యథాతథంగా కొనసాగిస్తూ నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను గతంలో వేసిన 6.5% నుంచి 6.8 శాతానికి పెంచింది. ద్రవ్యోల్బణం కనిష్ట స్థాయికి దిగిరావడం రేట్ల తగ్గింపు పరంగా వెసులుబాటు కల్పించినప్పటికీ.. దీనికంటే ముందు గతంలో తీసుకున్న చర్యల తాలూకూ ఫలితంపై పూర్తి స్థాయి స్పష్టత అవసరమని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పాలసీ భేటీ తర్వాత మీడియాకు తెలిపారు. అమెరికా టారిఫ్‌ల నుంచి ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందులు ఎదురైతే రానున్న నెలల్లో రేట్ల తగ్గింపుతో మద్దతుగా నిలుస్తామని సంకేతం ఇచ్చారు. ప్రస్తుత స్థూల ఆర్థిక పరిస్థితులు సైతం రేట్ల తగ్గింపునకు అనుకూలంగా ఉన్నట్టు చెప్పారు. ఆర్థిక స్థిరత్వంతో పాటు, వృద్ధికి విఘాతం ఉండకూడదన్నారు. యూపీఐ లావాదేవీలపై ఎలాంటి చార్జీలు వసూలు చేసే ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు.

వృద్ధి బలంగా...: ఎగుమతుల డిమాండ్ బలహీనంగా ఉన్నప్పటికీ.. వర్షాలు సమృద్ధిగా కురవడం, తక్కువ ద్రవ్యోల్బణం, గతంలో రెపో రేటు తగ్గింపు, జీఎస్‌టీ రేట్ల తగ్గింపు కారణంగా ఏర్పడే సానుకూల ప్రయోజనంతో దేశ వృద్ధి అవకాశాలు బలంగా ఉన్నట్టు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. 2025–26 సంవత్సరంలో జీడీపీ 6.8 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. ఆగస్ట్ సమీక్షలో ఈ అంచనా 6.5 శాతంగా ఉంది. వాణిజ్యపరమైన అనిశ్చితుల **నేపథ్యంలో క్యూ3 (అక్టోబర్–డిసెంబర్), ఆ తర్వాతి కాలానికి వృద్ధి అంచనాలను స్వల్పంగా** తగ్గించింది. 2025–26 క్యూ1లో (జూన్ త్రైమాసికం) జీడీపీ 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేయడం తెలిసిందే. క్యూ2లో (సెప్టెంబర్ త్రైమాసికం) 7%, క్యూ3లో 6.4%, క్యూ4లో 6.2 శాతం చొప్పున ఉండొచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. అమెరికా విధించిన టారిఫ్‌లతో ఎగుమతులు మోస్తరు స్థాయికి పరిమితం కావొచ్చని అంచనా వేసింది.



షేర్లపై రుణ పరిమితి పెంపు

షేర్ల తనఖాపై ఒక వ్యక్తికి ఇచ్చే రుణ పరిమితిని ఆర్‌బీఐ రూ.కోటికి పెంచింది. ప్రస్తుతం ఈ పరిమితి రూ.20 లక్షలుగా ఉంది. ఒక వ్యక్తి ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌లో (ఐపీవో) పాల్గొనేందుకు బ్యాంక్‌ల నుంచి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకే రుణం తీసుకోగలరు. దీన్ని రూ.25 లక్షలకు పెంచింది.

ఎగుమతిదారులకు అండ..

అమెరికా టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతిదారులకు అండగా ఆర్‌బీఐ పలు చర్యలు ప్రకటించింది. 'ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్' (ఐఎఫ్‌ఎస్‌సీ)లోని ఫారిన్ కరెన్సీ అకౌంట్ల నుంచి నిధులను స్వదేశానికి బదిలీ చేసేందుకు ఇప్పటి వరకు ఉన్న నెల గడువును మూడు నెలలకు పొడిగించింది. వస్తు వాణిజ్య లావాదేవీలకు సంబంధించి చెల్లింపుల **గడువును నాలుగు నెలల నుంచి ఆరు నెలలకు పెంచింది. ఇక చిన్న తరహా ఎగుమతి/దిగుమతిదారు**లకు నిబంధనల అమలు భారాన్ని తగ్గించే చర్యలను సైతం ప్రకటించింది.

రూపాయి అంతర్జాతీయం

అంతర్జాతీయంగా రూపాయి ప్రాతినిధ్యాన్ని పెంచే చర్యలను సైతం ఆర్‌బీఐ ప్రకటించింది. భూటాన్, నేపాల్, శ్రీలంక దేశ వాసులకు ద్వైపాక్షిక వాణిజ్యం కోసం రూపాయి మారకంలో రుణాల మంజూరుకు బ్యాంక్‌లను అనుమతించింది.



ముఖ్యాంశాలు..

→ రెపో రేటును 5.5 శాతం వద్ద కొనసాగించేందుకు ఆరుగురు సభ్యుల ఎంపీసీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రివర్స్ రెపో రేటు సైతం 3.35 శాతంగా కొనసాగుతుంది.

→ భవిష్యత్తులో పరిస్థితులకు అనుగుణంగా రేట్లపై ఎటువంటి చర్యను అయినా చేపట్టేందుకు వీలుగా తటస్థ విధానాన్నే కొనసాగించింది.

→ ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ మధ్య ఆర్‌బీఐ 1 శాతం రెపో రేటును తగ్గించింది. ఆగస్ట్ సమీక్ష నుంచి యథాతథ స్థితిని కొనసాగిస్తోంది.

→ 2025–26 సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను 2.6 శాతానికి తగ్గించింది. 4 శాతం నిర్దేశిత లక్ష్యం కంటే ఇది తక్కువే. లోగడ ఇది 3.1 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ అంచనా. ఆగస్ట్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 2.07 శాతంగా ఉంది.

→ సేవల ఎగుమతులు, విదేశాల నుంచి స్వదేశానికి నిధుల బదిలీ (రెమిటెన్స్‌లు) దన్నుతో కరెంటు ఖాతా లోటు నియంత్రణలోనే ఉంటుంది.

→ ఆర్‌బీఐ తదుపరి సమీక్ష సమీక్ష డిసెంబర్ 3–5 వరకు జరుగుతుంది.

మార్కెట్‌కు 'పాలసీ' జోష్!

- 8 రోజుల వరుస నష్టాలకు చెక్
- బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్లు జంప్
- 716 పాయింట్లు ఎగసిన సెన్సెక్స్
- నిఫ్టీ 225 పాయింట్లు అప్
- నేడు మార్కెట్లకు సెలవు



ముంబై: నష్టాల బాటలో సాగుతున్న దేశీ మార్కెట్లలో రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) పాలసీ సమీక్ష ఫుల్ జోష్ నింపింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌కు డిమాండ్ పుంజుకోవడంతో సూచీలు పరుగులు తీశాయి. 8 రోజుల వరుస నష్టాలకు చెక్ పెడుతూ సెన్సెక్స్ 715 పాయింట్లు దూసుకెళ్లి, 80,983 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 225 పాయింట్లు జంప్ చేసి 24,836 వద్ద క్లోజయ్యింది. ఆర్‌బీఐ పాలసీ సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించినప్పటికీ.. రానున్న నెలల్లో రేట్ల కోత ఉండొచ్చంటూ సిగ్నల్స్ ఇచ్చారు. అదేవిధంగా జీడీపీ వృద్ధి రేటు అంచనాలను 6.5 శాతం నుంచి 6.8 శాతానికి పెంచారు. షేర్లు, బాండ్ల తనఖాపై రుణ పరిమితిని ఇప్పుడున్న రూ.20 లక్షల నుంచి రూ.కోటికి, ఐపీఓ ఫైనాన్సింగ్‌ను కూడా ప్రస్తుత రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచింది. ఈ చర్యలు మార్కెట్ వర్గాల్లో ఉత్సాహం నింపింది. టాటా మోటార్స్ (5.5%) కోటక్ మహీంద్రా బ్యాంక్ (3.45%), ట్రెంట్ (3.3), సన్ ఫార్మా (2.58), యాక్సిస్ బ్యాంక్ (2.43%), ఐసీసీఐ బ్యాంక్ (1.77%) కూడా లాభాల్లో నిలిచాయి.దసరా పండుగతో పాటు గాంధీ జయంతి సందర్భంగా నేడు (గురువారం) స్టాక్ మార్కెట్లు పని చేయవు.

జైన్ రిసోర్స్ బంపర్ లిస్టింగ్...

జైన్ రిసోర్స్ రీసైక్లింగ్ స్టాక్ బంపర్ లిస్టింగ్‌తో ఇన్వెస్టర్లకు కాసులు కురిపించింది. ఇష్యూ ధర రూ.232తో పోలిస్తే 14.3 శాతం ప్రీమియంతో రూ.265 వద్ద ప్రారంభమైంది. 37 శాతం జంప్‌తో అప్పర్ సర్క్యూట్ తాకి రూ.318 వద్ద స్థిరపడింది.

మరో రెండు నిరాశ..

ఈప్యాక్ ప్రీఫ్యాబ్ టెక్నాలజీస్ లిస్టింగ్ నిరాశపరిచింది. 10% డిస్కౌంట్‌తో రూ. 186 వద్ద మొదలై చివరికి 6.3 శాతం నష్టంతో రూ. 191 వద్ద స్థిరపడింది. దీని ఇష్యూ ధర రూ.204. ఇక బీఎండబ్ల్యూ వెంచర్స్ కూడా తీవ్ర నష్టాలు మిగిల్చింది. ఇష్యూ ధర రూ.99తో పోలిస్తే 19% నష్టంతో రూ. 80 వద్ద ప్రారంభమైంది. చివరకు 23% నష్టంతో రూ.76 వద్ద ముగిసింది.

ఆటో విక్రయాలు జూమ్

- డబుల్ డిజిట్ వృద్ధి
- ఫలితమిచ్చిన రేట్ల తగ్గింపు
- దసరా సందర్భంగా పెరిగిన డిమాండ్

న్యూఢిల్లీ: జీఎస్‌టీ శ్లాబుల క్రమబద్ధీకరణ ఫలితంగా కార్ల ధరలు గణనీయంగా తగ్గడంతో సెప్టెంబర్ నెలలో విక్రయాలు బలంగా పుంజుకున్నాయి. టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో చక్కని వృద్ధిని నమోదు చేశాయి. నిర్దేశిత సామర్థ్యం కలిగిన పెట్రోల్, డీజిల్ వాహనాలను 28 శాతం నుంచి 18 శాతం రేటు కిందకు మార్చడం తెలిసిందే. ఎలాంటి లెవీ లేకుండా విలాసవంతమైన కార్లపై 40 శాతం పన్ను విధించడంతో వాటి ధరలు సైతం తగ్గడం అమ్మకాలు పెరిగేందుకు దారితీసింది. కొత్త రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి



రావడం తెలిసిందే. మారుతీ మొత్తం విక్రయాల పరంగా 3% వృద్ధిని నమోదు చేసినప్పటికీ, దేశీయంగా చూస్తే డీలర్లకు సెప్టెంబర్ నెలలో ప్యాసింజర్ వాహనాల డిస్పాచ్ క్రితం ఏడాది ఇదే నెలతో పోల్చి చూస్తే 8% తగ్గి 1,32,820 యూనిట్లుగా ఉంది. రిటైల్ విక్రయాలు 27.5 శాతం పెరిగి 1.73 లక్ష లయూనిట్లుగా ఉన్నట్టు కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థోబెనర్జీ తెలిపారు. దసరా నవరాత్రుల్లో మొదటి ఎనిమిది రోజుల్లోనే 1.65 లక్షల యూనిట్లను విక్రయించినట్టు, మరో రెండు రోజుల్లో కలిపి 2 లక్షల యూనిట్ల విక్రయాన్ని అధిగమిస్తామని చెప్పారు.

సెప్టెంబర్ విక్రయాల జోరు ఇలా..

కంపెనీ	2025	2024	వృద్ధి (%)
టాటా మోటార్స్	60,907	-	47
ఎంఅండ్ఎం	1,00,298	-	16
మారుతీ సుజుకీ	1,89,665	1,84,727	3
హ్యుందాయ్	70,347	64,201	10
టయోటా	31,091	26,847	16
బజాజ్ ఆటో	5,10,504	4,69,531	9
రాయల్ ఎన్‌ఫీల్డ్	1,24,328	86,978	43
అశోక్ లేలాండ్	18,813	17,209	7
జేఎస్‌డబ్ల్యూ ఎంజీ	6,728	5,021	34

భవిత

స్పర్థయా వర్ధతే విద్య

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..

» సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం–తెలంగాణ హిస్టరీ » టెట్/డీఎస్సీ ప్రత్యేకం–మెథడాలజీ
» గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం–రసాయన శాస్త్రం » బ్యాంక్ ఎగ్జామ్స్ ప్రత్యేకం–జనరల్ ఇంగ్లిష్

విద్య, ఉద్యోగ సమాచారం

ఆర్‌ఆర్‌సీ-ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో 1,149 అప్రెంటిస్‌లు

పాట్నా(బీహార్)లోని రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ (ఆర్‌ఆర్‌సీ) ఈస్ట్ సెంట్రల్ రైల్వే(ఈసీఆర్) పరిధిలోని డివిజన్‌లలో అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 1,149.
» **డివిజన్‌లు:** దనపూర్ డివిజన్, ధన్‌బాద్ డివిజన్, పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ డివిజన్, సోన్‌పూర్ డివిజన్, సమస్తిపూర్ డివిజన్, ప్లాంట్ డిపోట్, క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్/హర్నాట్, మెకానికల్ వర్క్‌షాప్/సమస్తిపూర్.
» **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/పదో తరగతి లేదా తత్సమాన విద్యార్హతతో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి. ఎన్‌సీవీటీ/ఎస్‌సీవీటీ జారీ చేసిన నేషనల్ ట్రేడ్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి.
» **ట్రేడులు:** ఫిట్టర్, వెల్డర్, మెకానిక్(డీజిల్), మెషినిస్ట్, కార్పెంటర్, పెయింటర్, లైన్‌మ్యాన్, వైర్‌మ్యాన్, ఎలక్ట్రీషియన్, ఎంఎంటీఎం, సివిల్ ఇంజనీర్, టర్నర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ మెకానిక్, ఎలక్ట్రానిక్ మెకానిక్, టర్నర్, ఫోర్జర్ అండ్ హీట్ ట్రీటర్ తదితరాలు.
» **వయసు:** 25.10.2025 నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** మెట్రిక్యులేషన్, ఐటీఐ మార్కులు, డాక్యుమెంటేషన్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 26.09.2025.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 25.10.2025
» **వెబ్‌సైట్:** https://ecr.indianrailways.gov.in

హడ్కోలో 37 మేనేజర్ పోస్టులు


న్యూఢిల్లీలోని హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(హడ్కో).. ఒప్పంద ప్రాతిపదికన మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 37.
» **పోస్టుల వివరాలు:** డిప్యూటీ జనరల్ మేనేజర్(ఈ–5)=10, అసిస్టెంట్ జనరల్ మేనేజర్(ఈ–4)–05, సీనియర్ మేనేజర్(ఈ–3)–13, మేనేజర్(ఈ–2)–08, డిప్యూటీ మేనేజర్–01.
» **విభాగాలు:** ఇంజనీరింగ్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎకనామిక్స్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ, సీఏ, సీఎంఏ, ఎంబీఏ, పీజీ, ఎల్ఎల్‌బీ, పీజీ డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం కలిగి ఉండాలి.
» **వేతనం:** బేసిక్ పే నెలకు డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు రూ.80,000, అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌కు రూ.70,000, సీనియర్ మేనేజర్‌కు రూ.60,000, మేనేజర్‌కు రూ.50,000, డిప్యూటీ మేనేజర్‌కు రూ.40,000.
» **వయసు:**డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు 45 ఏళ్లు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌కు 40 ఏళ్లు, సీనియర్ మేనేజర్‌కు 35 ఏళ్లు,మేనేజర్‌కు 30 ఏళ్లు, డిప్యూటీ మేనేజర్‌కు 30 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 27.09.2025.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 17.10.2025
» **వెబ్‌సైట్:** https://hudco.org.in

బెల్ బెంగళూరులో 610 ట్రైనీ ఇంజనీర్ పోస్టులు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) తాత్కాలిక ప్రాతిపదికన ట్రైనీ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 610.
» **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బీఈ/బీటెక్/బీఎస్సీ ఇంజనీరింగ్ (ఎలక్ట్రానిక్స్ /మెకానికల్/కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి. » **వయసు:** 01.09.2025 నాటికి 28 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** నెలకు మొదటి ఏడాది రూ.30,000, రెండో ఏడాది రూ.35,000, మూడో ఏడాది రూ.40,000.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 24.09.2025.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 07.10.2025
» **వెబ్‌సైట్:** https://bel-india.in



ఎయిమ్స్ డియోఘర్‌లో నాన్ ఫ్యాకల్టీ పోస్టులు

డియోఘర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) ఒప్పంద ప్రాతిపదికన నాన్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09.
» **పోస్టుల వివరాలు:** మెడికల్ ఫిజిసిస్ట్–02, మెడికల్ ఆఫీసర్(ఆయుష్)–01, క్లినికల్ సైకాలజిస్ట్–01, చైల్డ్ సైకాలజిస్ట్–01, అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్–04.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఎస్సీ,ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంఫిల్, పీహెచ్‌డీ(నర్సింగ్, సైకాలజీ, క్లినికల్ సైకాలజీ)లో ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వయసు:** 21 నుంచి 35 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 22.10.2025
» **వెబ్‌సైట్:** https://aiimspatna.edu.in

ఈఎస్ఐసీ, విజయవాడలో వివిధ ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సురెన్స్ కార్పొరేషన్(ఈఎస్ఐసీ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03.
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్)–01, జూనియర్ ఇంజనీర్ (సివిల్)–01, జూనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్)–01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, డిప్లొమా(ఎలక్ట్రికల్, సివిల్)లో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** 06.02.2025 నాటికి 64 ఏళ్లు ఉండాలి.
» **వేతనం:** నెలకు అసిస్టెంట్ ఇంజనీర్‌కు రూ. 45,000, జూనియర్ ఇంజనీర్‌కు రూ.33,630.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 06.10.2025
» **వెబ్‌సైట్:** https://esic.gov.in

నవోదయ విద్యాలయాల్లో 11వ తరగతి లేటరల్ ఎంట్రీ ప్రవేశాలు

దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయా (జేఎన్‌వీ)ల్లో 11వ తరగతి లేటరల్ ఎంట్రీ ప్రవేశాలకు గ్రామీణ ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపికచేస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య, వసతి సౌకర్యాలు అందిస్తారు.

» **అర్హత:** 2025–26 విద్యా సంవత్సరంలో (ఏప్రిల్ 2025–మార్చి 2026/జనవరి 2025–డిసెంబర్ 2025 సెషన్) ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
» **వయసు:** విద్యార్థులు 01.06.2009 నుంచి 31.07.2011 మధ్య జన్మించి ఉండాలి.
» **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికచేస్తారు. మొత్తం 100 మార్కులకు 100 ప్రశ్నలు ఉంటాయి. మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లిష్, సైన్స్, సోషల్ సైన్స్, మ్యాథ్‌మేటిక్స్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు వస్తాయి. పరీక్ష మాధ్యమం ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటుంది. పరీక్ష సమయం 2.30 గంటలు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 07.10.2025
» **ప్రవేశ పరీక్ష తేది:** 07.02.2026.
» **ఫలితాల ప్రకటన తేది:** మే/జూన్ 2026.
» **వెబ్‌సైట్:** www.navodaya.gov.in

బాలికల చదువుకు ప్రోత్సాహం

» సీబీఎస్‌ఈ సింగిల్ గర్ల్ చైల్డ్ మెరిట్ స్కాలర్‌షిప్
» ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ
» 11, 12 తరగతుల విద్యార్థినులు అర్హులు

పదో తరగతి ఉత్తీర్ణులయ్యారా.. తల్లిదండ్రులకు మీరు ఏకైక బాలికా సంతానమా.. అయితే మీకు గుడ్‌న్యూస్! సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ).. మీ కోసం సింగిల్ గర్ల్ చైల్డ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తులు కోరుతోంది. బాలికల చదువును ప్రోత్సహించేందుకు సీబీఎస్‌ఈ ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌ను అందిస్తోంది. 2025వ సంవత్సరానికి సంబంధించి అక్టోబర్ 23లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. గతేడాది ఈ స్కాలర్‌షిప్‌ను పొందిన వారు రెన్యువల్ చేసుకోవచ్చు.

సీబీఎస్‌ఈ మెరిట్ స్కాలర్‌షిప్‌లు

- సింగిల్ గర్ల్ చైల్డ్ స్కాలర్‌షిప్–క్లాస్ 10(2025 స్కీమ్): తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉండి.. 2025లో సీబీఎస్‌ఈ బోర్డ్ ద్వారా పదో తరగతి ఉత్తీర్ణులైన వారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. వీరు ప్రస్తుతం సీబీఎస్‌ఈ అనుబంధ స్కూల్స్‌లో పదకొండో తరగతి చదువుతుండాలి.
- సింగిల్ గర్ల్ చైల్డ్ స్కాలర్‌షిప్– పదోతరగతి–2024 (రెన్యువల్ ఇన్ 2025): తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉండి.. సీబీఎస్‌ఈ బోర్డ్ ద్వారా పదో తరగతి ఉత్తీర్ణులై 2024లో సీబీఎస్‌ఈ సింగిల్ గర్ల్ చైల్డ్ స్కాలర్‌షిప్ పొంది ఉండాలి. వీరు రెన్యువల్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం సీబీఎస్‌ఈ అనుబంధ స్కూల్స్‌లో 12 తరగతి చదువుతుండాలి.

ఈ స్కాలర్‌షిప్ స్కీమ్ లక్ష్యం

తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉన్న ప్రతిభావంతులైన బాలికల విద్యకు ప్రోత్సాహం అందించేందుకు సీబీఎస్‌ఈ సింగిల్ గర్ల్ చైల్డ్ మెరిట్ స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనిద్వారా బాలికల చదువుకోసం తల్లిదండ్రుల కృషిని గుర్తించాలని భావిస్తోంది. ప్రతి ఏటా ఇచ్చే స్కాలర్‌షిప్‌ల సంఖ్య మారుతూ ఉంటుంది.

స్కాలర్‌షిప్ మొత్తం

ఈ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు ఎంపికైన బాలికలకు నెలకు రూ.వెయ్యి అందజేస్తారు. ఈ మొత్తాన్ని విద్యార్థిని బ్యాంకు ఖాతాలో నేరుగా జమచేస్తారు. గరిష్ఠంగా రెండేళ్లపాటు స్కాలర్‌షిప్ అందుతుంది. అయితే ప్రతి ఏటా రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది.

అర్హతలు

- 2025లో సీబీఎస్‌ఈ బోర్డు ద్వారా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. పదో తరగతిలో కనీసం 70 శాతం మార్కులు పొందాలి.
- తల్లిదండ్రులకు ఏకైక బాలికా సంతానమై ఉండాలి.



- ప్రస్తుతం సీబీఎస్‌ఈ అనుబంధ స్కూల్స్‌లో 11వ, 12వ తరగతులు చదువుతుండాలి.
- విద్యార్థిని ట్యూషన్ ఫీజు నెలకు పదో తరగతిలో రూ.2500లకు; 11వ, 12వ తరగతిలో రూ.3వేలకు మించరాదు.
- తల్లిదండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షలకు మించరాదు.
- సీఈఎస్‌ఈ బోర్డులో విద్యను అభ్యసిస్తున్న ఎన్ఆర్ఐ అభ్యర్థులు కూడా దరఖాస్తుకు అర్హులే. అయితే వీరి ట్యూషన్ ఫీజు నెలకు రూ.6వేలకు మించి ఉండకూడదు.

ఎంపిక ప్రక్రియ

సీబీఎస్‌ఈ బోర్డు ద్వారా పదో తరగతి ఉత్తీర్ణులై.. 70 శాతం, ఆ పై మార్కులు సాధించిన బాలికలను మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. వీరి దరఖాస్తులను ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న పాఠశాల వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. అక్టోబర్ 30వ తేదీలోపు సంబంధిత స్కూల్ వెరిఫికేషన్‌ను పూర్తి చేయని దరఖాస్తులను తిరస్కరిస్తారు.


రెన్యువల్ ఇలా

2024లో సింగిల్ గర్ల్ చైల్డ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికై ఉండాలి.సీబీఎస్‌ఈ అనుబంధ పాఠశాలల్లో 11వ తరగతిని కనీసం 70శాతం మార్కులతో పూర్తిచేసుకోవాలి. 12వ తరగతికి ప్రమోట్ అయి ఉండాలి. ఇలాంటి విద్యార్థులు ఈ ఏడాది రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. స్కూల్‌కు రెగ్యులర్‌గా హాజరవడంతోపాటు సత్ప్రవర్తనను కలిగి ఉండాలి.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 23.10.2025
- సంబంధిత స్కూల్స్ వెరిఫికేషన్‌కు చివరి తేది: 30.10.2025
- పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.cbse.gov.in/cbsenew/cbse.html

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.


SAMSUNG
Galaxy S25 Ultra
Got a question? Go live. Get answers.
12:00
100
Google Gemini Live
Gemini, what's the best way to style this for a rock-meets-Indian party?
For a rock themed Indian party, you could pair it with a black leather jacket and some chunky silver jewelry.
Google Gemini
Own now at ₹ 111499 (1 unit)*
Get benefits worth ₹ 18500#
Pair up Galaxy Watch8 Classic Get ₹ 15000~ off
Samsung Care+ (Two year protection plan) Starting ₹ 425/month^
HDFC BANK
Samsung Finance+™
samsung.com
Please dispose of e-waste and plastic waste responsibly. Customers can WhatsApp on 180057267864 for information on e-waste/plastic waste.
Image simulated, actual may vary. Actual UX/UI may vary. Color and feature as per availability. Samsung disclaims any and all liabilities thereof. Google and Gemini are trademarks of Google LLC. Results for illustrative purposes and may vary. Check responses for accuracy. Compatible with certain features and with certain accounts. Internet connection required. Available on select devices, languages, and countries. Only available to users 18 years and older *T&C apply. Effective offer price of ₹ 111499 for 1 unit of Galaxy S25 Ultra 12GB|256GB, inclusive of instant cashback worth ₹ 6500 and an upgrade bonus worth ₹ 12000. #Cumulative benefits worth ₹ 18500, inclusive of instant cashback worth ₹ 6500 and an upgrade bonus worth ₹ 12000. Upgrade program provided by the brand/dealer at their sole discretion upon exchange of select devices. ~Discount amount of ₹ 15000 applicable only when purchasing 1 unit of Galaxy Watch8 Classic together with 1 unit of Galaxy S25 Ultra. ^1 unit of Samsung Care+ 2-year Complete Protection Plan worth ₹ 11999 available at ₹ 425/month, only when purchased with Galaxy S25 Ultra through Samsung Care+ partners. Customers are eligible for 1 claim per year under ADLD, as per applicable terms. Samsung Care+ EMI amount calculated post a 15% up-front down payment on the remaining 85% amount. Samsung disclaims any liabilities with the same. All third party logos/ marks shown are registered/owned/licensed logos/ marks of respective brand owners. Offers may be revised or withdrawn without prior notice.
Scan to meet your true AI companion
Or WhatsApp "S25" to 9870 494949 to buy at Samsung Exclusive Store


మీ పాత మ్యాట్రెస్‌ను
కొత్త మ్యాట్రెస్‌తో
మార్చుకోండి
ఎక్స్ఛేంజ్ విలువ
రూ. 10,000 వరకు
+
2 పిల్లోల విలువ
రూ. 999 వరకు
+
ఎంఆర్‌పీపై 15%
డిస్కౌంట్ పొందండి
హైడ్రాలిక్ స్టోరేజ్‌తో కింగ్ సైజ్ బెడ్ : కుషన్‌తో హై గ్లోస్ పెయింటింగ్ బెడ్ మరియు
2 బెడ్ సైడ్ టేబుల్స్ + బెడ్ షీట్ సెట్ (4 పీసులు)
రూ. 7000 విలువగలవి ఉచితం
MRP ₹99,499
Sale ₹ 39,999
PER DAY EMI ₹43
సఫారీ సోఫా సెట్ :
3+2+ దివాన్ (8 సీటర్)
+ ఉచితం సెంటర్ టేబుల్
మరియు కార్నర్ స్టాండ్
Same Day DELIVERY
MRP ₹62,999
Sale ₹ 24,444
PER DAY EMI ₹26
మహారాజా సోఫా సెట్ :
3+2+2
MRP ₹2,14,999
Sale ₹ 99,999
PER DAY EMI ₹108
మసాజర్ రిక్లైనర్ సోఫా సెట్ : 3+2+1 2 రిక్లైనర్స్‌తో 3 సీటర్
కప్ హోల్డర్ మరియు 2 రిక్లైనర్స్‌తో 2 సీటర్ రిక్లైనర్‌తో 1 సీటర్
MRP ₹2,09,999
Sale ₹ 79,999
PER DAY EMI ₹86
ప్రీమియం క్వాలిటీ ఎలక్ట్రిక్ రిక్లైనర్
లాంజర్‌తో
MRP ₹1,59,999
PER DAY EMI ₹75
Sale ₹ 69,999
స్టోరేజ్‌తో బెడ్ + 10" యూరో టాప్
స్ప్రింగ్ మ్యాట్రెస్ విలువ
రూ. 20,000 గలది ఉచితం
MRP ₹42,999
Sale ₹ 23,333
PER DAY EMI ₹25
50 ఎంఎం టేబుల్ టాప్ థిక్‌నెస్‌తో
6 అడుగుల ఆఫీస్ టేబుల్
MRP ₹79,499
Sale ₹ 29,999
PER DAY EMI ₹32
ఎల్ టైప్/కార్నర్ సోఫా సెట్ (7 సీటర్) + రూ. 12,000
విలువ గల కర్టెన్ మరియు పెయింటింగ్ ఉచితం
MRP ₹52,999
Sale ₹ 24,999
PER DAY EMI 24
హాయ్ : టేక్‌వుడ్
క్వీన్ సైజ్ బెడ్
రూ. 15,000 విలువ గల మ్యాట్రెస్ ఉచితం
MRP ₹46,999
Sale ₹ 23,333
PER DAY EMI ₹25
హై బ్యాక్ చైర్
MRP ₹9,499
Sale ₹ 7,999
PER DAY EMI ₹ 9
గ్లాస్ డైనింగ్ టేబుల్ :
1+4+ ఉచితం షో కేస్
MRP ₹38,999
Sale ₹ 17,999
PER DAY EMI ₹19
1+6+
ఉచితం
30 పీసుల
క్రాకరీ సెట్
విలువ
రూ. 12,000
Sale ₹ 26,999
PER DAY EMI ₹29
రివాల్వింగ్ చైర్
MRP ₹14,297 Sale ₹ 2,999


ఆసియాలో అతిపెద్ద
ఫర్నిచర్ అమ్మకం
63% తగ్గింపు
₹1 DOWN PAYMENT
36 MONTHS EMI
ఉచితం
ఎలక్ట్రిక్ బైక్ విత్
₹49,999
Furniture Purchase
No Lucky Draws | No Scratch Cards | Guaranteed Gifts
బైక్ ప్యాకేజీ: 3 సీటర్ సోఫా కమ్ బెడ్ + సెంటర్ టేబుల్ + గ్లాస్ డైనింగ్ టేబుల్, 4 చైర్స్‌తో + 2 సింగిల్ కాట్స్+ క్రాకరీ యూనిట్ + ఉచితం ఎలక్ట్రిక్ బైక్
బైక్ ఉచితం
ఒక కస్టమర్‌కు 1 బైక్ పరిమితం
MRP ₹1,24,999
Sale ₹49,999
PER DAY EMI ₹54
రాకీ సోఫా సెట్ 3+2+1
ఉచితం సెంటర్ టేబుల్
+ 2 సైడ్ టేబుల్స్
+ కార్పెట్ విలువ
రూ. 25,000/- గలవి
అదేరోజు డెలివరీ
MRP ₹64,999
Sale ₹33,333
PER DAY EMI ₹30
ప్రీమియం బెడ్ రూమ్ సెట్:
హైగ్లాస్ డ్యూకో పెయింటెడ్ హైడ్రాలిక్ కింగ్ సైజ్ బెడ్, 2 బెడ్ సైడ్ టేబుల్స్‌తో +5 డోర్ వార్డ్‌రోబ్ + డ్రెస్సింగ్ టేబుల్, స్టూల్‌తో
MRP ₹2,69,999
Sale ₹99,999
PER DAY EMI ₹108
కింగ్ సైజ్ కాట్, 2 బెడ్‌సైడ్ టేబుల్స్‌తో & హై గ్లోస్ ఫినిష్, కుషన్‌తో & హైడ్రాలిక్ స్టోరేజ్+ బైక్ ఉచితం
బైక్ ఉచితం
MRP ₹1,39,999
Sale ₹59,999
PER DAY EMI ₹65
రిక్లైనర్ సోఫా సెట్: 3+2+1
+ ఉచితం పెయింటింగ్, కార్పెట్, కార్నర్ స్టాండ్ & TV యూనిట్ రూ. 50,000 విలువగలవి
MRP ₹2,14,999
Sale ₹99,999
PER DAY EMI ₹108
బ్రెజిల్ సోఫా సెట్: 3+2+1+ డివైడర్ + ఉచితం షోకేస్ + కార్పెట్ + బైక్
MRP ₹ 1,09,999
Sale ₹49,999
PER DAY EMI ₹54
ఉచితం ◆ బైక్ ◆ బుక్ కేస్ ◆ కార్పెట్
4 చైర్స్‌తో మార్బుల్ డైనింగ్ టేబుల్+ ఉచితం సింగిల్ కాట్, రూ. 8,000 విలువ గలది
MRP ₹32,999
Sale ₹13,999
PER DAY EMI ₹15
An ISO-9001:2015 Certified Company
BANTIA
Furnitures
Affordable Lifestyles Since 1955
బాంటియా ఎస్టేట్, సిఖ్ రోడ్, సికింద్రాబాద్
● ఏదైనా డైనింగ్ టేబుల్ కొనండి మరియు పొందండి 30 పీసుల క్రాకరీ సెట్ ఉచితం ● ఏదైనా కాట్ కొనండి మరియు పొందండి 4 పీసుల బెడ్‌షీట్ సెట్ మరియు పెయింటింగ్ ఉచితం
● ఏదైనా సోఫా కొనండి మరియు పొందండి కార్పెట్ మరియు సెంటర్ టేబుల్ ఉచితం ● మ. 1 గం.కు ముందు కొనుగోలు చేయండి మరియు పొందండి కర్టెన్ మరియు సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఉచితం
✆ 79933 33351, 79950 00930
◆ ఎ.ఎస్. రావ్ నగర్ ◆ అత్తాపూర్ ◆ బోడుప్పల్ ◆ దిల్‌సుఖ్‌నగర్ ◆ హైటెక్ సిటీ ◆ కరీంనగర్ ◆ కర్మన్‌ఘాట్
◆ కొంపల్లి ◆ కూకట్‌పల్లి ◆ నాగోల్ ◆ సికింద్రాబాద్ ◆ వరంగల్ ◆ విజయవాడ ◆ www.bantia.in

విజయ దశమి నాటికి వందేళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుంటున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్

వందేళ్ల ఆరెస్సెస్ ప్రయాణంలో ఒడిదుడుకులు, సవాళ్లు, సమాజ సేవ

నిషేధాలు.. వివాదాల మధ్యే

పురోగాభివృద్ధి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ల చరిత్రలో నిషేధాలు, ప్రతిబంధకాలు, వివాదాలు ఎన్నో ఎదురైనప్పటికీ, ప్రతి దశలో తన శ్రేణులను విస్తరించుకుంటూ ముందుకెళ్లింది. హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, జాతీయ పునరుజ్జీవానికి దారితీసేలా కృషి చేసేందుకు ఇది ఏర్పాటైంది. యుద్ధాలు, ఎమర్జెన్సీ, రామజన్మభూమి ఉద్యమం వంటి కీలక దశల్లో ఆర్ఎస్ఎస్ పాత్ర దేశ రాజకీయ, సామాజిక మార్పులను ప్రభావితం చేసిందనే అభిప్రాయాన్ని చరిత్రకారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభంలో చిన్న వలంటీర్ బృందంగా ఏర్పడి, దేశంలోని అతిపెద్ద సామాజిక సంస్థగా ఎదిగింది. గాంధీజీ హత్య తరువాత వచ్చిన ప్రతికూలత, అత్యవసర పరిస్థితి సమయంలో ఎదుర్కొన్న అడ్డంకులు, అయోధ్య ఉద్యమం వంటి దశలు సంఘానికి మలుపుతిప్పే సంఘటనలుగా నిలిచాయి. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ లక్షలాది శాఖలతో సమాజంలో తన సిద్ధాంతాలను విస్తరించి, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ప్రభావం చూపుతోంది. బ్రిటిష్ వలస పాలనలో హిందూ సమాజాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్‌ను ప్రారంభించారు. మొదట్లో బ్రాహ్మణులు, యువకులు పాల్గొన్నారు. 1930లలో శాఖలు (స్వయం సేవకుల సమావేశాలు) విస్తరించాయి. 1940లో మాధవరావ్ సదాశివ గోల్వాల్కర్ (గురూజీ) సర్‌సంఘచాలక్‌గా నియమితులై, 'బంచ్ ఆఫ్ థాట్స్' పుస్తకంతో హిందూత్వ భావనను మరింత బలపరిచారు.

అంకురార్పణ ఇలా...

1925లో విజయదశమి నాడు...ప్రథమ సర్‌సంఘచాలక్ హెడ్గేవార్ ఇంటి వద్ద 17 మందితో జరిగిన సమావేశంలో ఈ సంస్థని ప్రకటించారు. ఈ సమావేశంలో హెడ్గేవార్‌తో పాటు విశ్వనాథ్ కేల్కర్, భావ్‌జీ గావ్‌డే, అన్నా సహా, బాలాజీ ఉద్దార్, బాపూరావ్ భేది వంటివారు ఉన్నారు. ఆ రోజుల్లో కేవలం హిందువులని ఏకం చేయాలన్నది ఒక్కటే ఆశయం. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనే పేరు సైతం 1926 ఏప్రిల్ 17న నిర్ణయించారు. అదేరోజున హెడ్గేవార్‌ని సంఘ్ ప్రముఖ్‌గా ఎన్నుకున్నారు. కానీ సర్‌సంఘచాలక్‌గా ఆయనను 1929 నవంబర్‌లో నియమించారు. ముందుగా మూడు పేర్లపై...రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, జరీ పట్కా మండల్ ఇంకా భారతోద్ధారక మండళ్లపై చర్చించారు. మొత్తం 26 మంది సభ్యుల్లో నుంచి 20 మంది సభ్యులు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కే ఓటు వేశారు. వ్యాయామశాలలు ఇంకా అఖాడాల ద్వారా హెడ్గేవార్ సంఘ కార్యక్రమాలను ముందుకు నడిపించారు.

- ఆధ్యాత్మిక రంగంలో విశ్వహిందూ పరిషత్, విద్యా రంగంలో ఏబీవీపీ, కార్మిక రంగంలో భారతీయ మజ్దూర్ సంఘ్, వ్యవసాయ రంగంలో భారతీయ కిసాన్ సంఘ్, వనవాసుల కోసం వనవాసీ కళ్యాణ అశ్రమ్, సేవారంగంలో సేవాభారతి, ఆరోగ్యం కోసం సక్షమ్, ఆరోగ్యభారతి, సహకార రంగం కోసం సహకార భారతి, స్వదేశీని ప్రోత్సహించేందుకు స్వదేశీ జాగరణ్ మంచ్, న్యాయం కోసం అధివక్త పరిషత్, ఉద్యోగుల కోసం లఘు ఉద్యోగ్ భారతి, క్రీడా రంగం కోసం క్రీడా భారతి, సాహిత్య రంగంలో సాహిత్య పరిషత్, సంస్కృత భారతి, వినియోగదారుల కోసం గ్రాహక్ పంచాయత్ ఇలా ప్రతి రంగంలోనూ విస్తరించాయి.

తెలుగునాట ఒకటిన్నర దశాబ్దం తరువాతే

- ఆవిర్భవించిన ఒకటిన్నర దశాబ్దానికి గాని తెలుగు ప్రాంతాలకు ఆర్ఎస్ఎస్ విస్తరించలేదు. మళ్లీ ఆనాటి మత, రాజకీయ పరిస్థితులు, ఆంధ్ర ప్రాంతంలో 1946 కాస్త ముందు, పదేళ్ల తరువాత నిజాం ప్రాంతానికి ఆర్ఎస్ఎస్ వచ్చింది. 1940 ముందు రాజమండ్రిలో శాఖ కార్యక్రమం ప్రారంభమయింది. షేవర్ మిల్లులో పనిచేసే కొందరు మరాఠీలు శాఖ నడిపే యత్నం చేశారని వెల్లడైంది. విశాఖలోనూ ఇలాంటి ప్రయత్నం ఒకటి జరిగింది. మొదటి శిక్షణ శిబిరం 1942ల్నో గుంటూరు సమీపంలోని నల్లపాడులో 100 మందితో నిర్వహించగలిగారు. రెండవది గోరంట్లలోను, మూడోది విజయవాడలోను నిర్వహించారు. 1948, జనవరిలో విజయవాడలో భారీ శిక్షణ శిబిరానికి ఏర్పాట్లు జరిగాయి.
- నిజాం ప్రాంతంలో కూడా పీఎల్ దేశ్‌ముఖ్ గోపాల్‌రావు ఠాకూర్ల ఆధ్వర్యంలోనే ఆర్ఎస్ఎస్ విస్తరించింది. 1950 ప్రాంతంలో వరంగల్, సికింద్రాబాద్, హైదరాబాద్‌లో కార్యకలాపాలు మొదలయ్యాయి. రామ్దార్ షా, రామ్ పార్టేకర్, రామమూర్తి వంటివారు పని చేశారు.
- 1960లో శ్రీశైలంలోను, 1963లో హైదరాబాద్‌లో శిబిరాలు నిర్వహించారు. ఇవి విస్తృతంగా జరిగాయి. సోమేపల్లి సోమయ్య, పిన్నమనేని లింగయ్య చౌదరి వంటివారు ఆనాడు విశేషంగా సంఘ విస్తరణకు కృషి చేశారు
- ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 73,500 శాఖలు ఉన్నాయని, నిత్యశాఖలకు హాజరయ్యే వారు వారాంతపు శాఖలకు హాజరయ్యేవారు దాదాపు 40 లక్షలని అంచనా. అయితే ఆర్ఎస్ఎస్ సభ్యత్వం అని ఏమీ ఉండదు. భారతీయ మూలాలను అంగీకరించే వారు ఎవరైనా శాఖకు రావచ్చునని ఆర్ఎస్ఎస్ చెబుతుంది.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో... 1940లలో ఆర్ఎస్ఎస్ ప్రవేశించింది. 1956 తర్వాత విస్తరించింది. 1940లలో హైదరాబాద్‌లో మొదటి శాఖలు. 1956 ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు తర్వాత హైదరాబాద్, వరంగల్‌లో విస్తరణ. 1969 తెలంగాణ ఉద్యమం సమయంలో హిందూత్వ ప్రచారం. 1977 దివిసీమ తుఫాను సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తల విస్తృత సేవలు.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 1,100 శాఖలు, 75,000 స్వయం సేవకులు ఉన్నారు. 1953 ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు తర్వాత విజయవాడ, రాజమహేంద్రవరం, శ్రీకాకుళంలలో శాఖలు. 1952లో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు ప్రారంభం. 1977 తుఫానులో స్వయం సేవకులు 35,000 మంది సేవలు. 1980లలో విజయవాడ, అనంతపురం, విశాఖపట్నంలో విస్తరణ.
- ఆర్ఎస్ఎస్ ప్రస్థానంలో తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ఉన్న ఒక ప్రత్యేక స్థానాన్ని గుర్తు చేసుకోవాలి. సంఘ్ వ్యవస్థాపకులైన డాక్టర్ హెడ్గేవార్ పూర్వీకులు తెలంగాణలోని ఇందూరు జిల్లా కందకుర్తి గ్రామానికి చెందినవారు.

> 1963లో సంఘ్‌లో చేరిన నేను 1970 నుంచి (55 ఏళ్లుగా) ఆరెస్సెస్ ప్రచారక్‌గా కొనసాగుతున్నాను. ప్రారంభం నుంచి మాతృభూమిపట్ల భక్తి, ప్రేమ, సమాజం పట్ల సంవేదన, ఆత్మీయత జాతీయ భావాలు ప్రేరణగా మేమంతా చేరాము. అంతకు ముందు స్వామి వివేకానంద ఆలోచనలు స్ఫూర్తిని నింపితే సంఘ్ వాటినే సమ్మిళితం చేసుకుని ముందుకు సాగింది. రోజువారీ సంఘ్ నిర్వహించే శాఖల ద్వారా సంవేదన, సంఘటిత సామర్థ్యం, సమాజంతో కలిసి నడవడం వంటివి అలవడుతున్నాయి. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మా శాఖకు ముఖ్యసూచిగా నాకంటే ఒక ఏడాది సీనియర్. మా అన్నయ్య ఆయనకు సీనియర్. తర్వాత ఉమ్మడి ఏపీలో విశాఖలో పదేళ్లు, విజయవాడలో 23 ఏళ్లు, హైదరాబాద్‌లో ఐదేళ్లు, బెంగళూరులో ఆరేళ్లు, పశ్చిమబెంగాల్‌లో 12 ఏళ్లు, గత మూడేళ్లుగా గువాహతి కేంద్రంగా అస్సాంలో పనిచేస్తున్నాను. దేశవ్యాప్తంగా అనేక బాధ్యతలు నిర్వహించిన సందర్భంగా దేశ ప్రజల్లో ఏకాత్మత అనేది కనిపించింది. ఈ విధంగా జాతీయత ఆధారంగా అసంఘటిత శక్తి నిర్మాణమైంది. ఎమర్జెన్సీలో 13 నెలలు అండర్‌గ్రౌండ్‌లో ఉండి ఆ తర్వాత మీసా కింద అరెస్ట్ అయ్యి ఆరునెలలు జైల్లో ఉన్నాను. ఎమర్జెన్సీ తర్వాత సేవా కార్యక్రమాలు మరింత పెరిగాయి. ప్రస్తుతం గ్రామ వికాసం, సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, పౌరవిధులు, స్వదేశీ భావాల వ్యాప్తి తదితరాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి పనిచేస్తున్నాము. ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్‌లో ఓ పెద్దశక్తిగా సంఘ్ పనిచేస్తోంది. వ్యక్తిగత, కుటుంబస్థాయిలలో సామాజిక పరివర్తన కోసం కృషి సాగుతోంది. జాతీయత, హిందుత్వం ఆధారంగా...'వర్కింగ్ టుగెదర్ సెపరేట్లీ' అనే నినాదంతో కూడా ముందుకెళుతున్నాము. మతం ఆధారంగా కాకుండా జాతీయత, మాతృభూమి ఆధారంగా సమాజనిర్మాణం జరుగుతుందని వ్యవస్థాపకులు హెడ్గేవార్ నుంచి సంఘ్ నమ్ముతోంది.
>
> – భాగయ్య, అఖిల భారత కార్యకారిణి సభ్యులు, ఆర్ఎస్ఎస్

ఇదీ వందేళ్ల పరిణామక్రమం...

- 1925లో నాగపూర్‌లో కేశవ్ బాలీరామ్ హెడ్గేవర్ ఆధ్వర్యంలో స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), ఆరంభంలో ఒక చిన్న వలంటీర్ సంఘంగా మొదలై, ఆ తరువాత దేశవ్యాప్తంగా ప్రభావం చూపిన పెద్ద సామాజిక-రాజకీయ శక్తిగా ఎదిగింది
- 1930లలో ఆర్ఎస్ఎస్ తన శాఖల రూపంలో విస్తరణ
- 1939లో రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో కూడా వీటి ద్వారా యువతను శారీరక-మానసికంగా తీర్చిదిద్దే ప్రయత్నం జరిగింది
- 1940లో మహారాజ్ భగవత్ వంటి నేతలు సంఘ విస్తరణలో ప్రధాన పాత్ర పోషించారు
- 1947-1950: స్వాతంత్ర్యం తర్వాత కాలం
- మహాత్మాగాంధీ హత్య (1948) తరువాత ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధింపు (మొదటిసారి నిషేధం)
- అనంతరం కొత్త రాజ్యాంగానికి లోబడి సంఘాన్ని కొనసాగించేందుకు ప్రతిజ్ఞ, తద్వారా నిషేధం ఎత్తివేత
- 1950-1960 దశకంలో సంఘ్ సేవా కార్యక్రమాలు విస్తరణ
- 1960-63 మధ్య చైనా యుద్ధం నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు దేశ సేవలో పాల్గొన్నారు
- 1965 ఇండో-పాక్ యుద్ధ సమయంలో కూడా ఆర్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందాయి.
- 1975-77: అత్యవసర పరిస్థితి
- ప్రధాని ఇందిరా గాంధీ విధించిన అత్యవసర పరిస్థితి సమయంలో ఆర్ఎస్ఎస్‌పై మళ్లీ నిషేధం (రెండోసారి నిషేధం-వేలాది మంది స్వయంసేవకులు జైలు జీవితం
- 1980-1990...మొదట జనసంఘ్, తరువాత బీజేపీలో ఆర్ఎస్ఎస్ ప్రభావం పెరుగుదల
- 1992లో అయోధ్య రామజన్మభూమి ఉద్యమం సమయంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషించింది
- 1992లో బాబ్రీమసీదు కూలిన సందర్భంగా మూడోసారి నిషేధం
- 2000ల నుంచి ఇప్పటివరకు...విద్య, ఆరోగ్యం, గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ఆర్ఎస్ఎస్ విస్తృత కార్యకలాపాలు కొనసాగిస్తోంది
- దేశ రాజకీయాల్లోనూ, ప్రత్యేకించి రాజకీయంగా బీజేపీ ఎదుగుదలలో ఆర్ఎస్ఎస్ కీలకపాత్ర
- 2020-21 – కరోనా మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా సహాయక చర్యలు
- 2022-75వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆర్ఎస్ఎస్ శాఖల ప్రత్యేక కార్యక్రమాలు
- 2025 – ఆర్ఎస్ఎస్ శతాబ్ది దిశగా అడుగులు. 100 ఏళ్ల పూర్తి వేడుకల కోసం దేశవ్యాప్తంగా ఏర్పాట్లు

యాసంగి పంటలకు అనుకూల వాతావరణం



రాబోయే నాలుగు రోజుల్లో కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు

- చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు
- వరి, మిరప, పత్తి, కంది తదితర పంటలకు చీడపీడలు ఆశించడానికి అనుకూల వాతావరణం
- రైతులు తగిన మందులు పిచికారీ చేసుకొని పంటలను కాపాడుకోవాలి
- వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ లీలారాణి

సాక్షి, హైదరాబాద్: నేలలో సరైన మోతాదులో తేమ ఉన్నందున.. యాసంగి పెసర, మినుము, వేరుశనగ, పొద్దుతిరుగుడు, కంది, మొక్కజొన్న, ఆముదం పంటలను నీటిపారుదల కింద విత్తుకోవటానికి అనుకూల సమయమని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమీ) డాక్టర్ పి.లీలారాణి బుధవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులుగా అనేక జిల్లాల్లో.. భారీ వర్షాలు, కొన్నిచోట్ల ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం సమాచారం ప్రకారం.. రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు, చాలా జిల్లాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుంచి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య, రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుంచి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదు కావచ్చన్నారు.

భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుంచి మురుగు నీటిని వీలైనంత త్వరగా తొలగించాలి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున.. రైతులు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండాలి. రైతులు చెట్ల కింద నిలబడకూడదు. పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల కింద ఉంచకూడదని సూచించారు.

వరిలో కంకినల్లి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కంకినల్లి ఆశించే అవకాశం ఉంది. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించటానికి అనుకూలం. నివారణకు నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి.
- పొలం నుంచి నీటిని తీసివేయాలి. ప్లాంటోమైసిన్ 0.2 గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వరిలో ఆకుముడత గమనించాం. దీని నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంత్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో పాము పొడతెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రిఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యూ జీ మందును లీటరు నీటికి కలిపి కాండం మొదలు తడిచేలా పిచికారీ చేయాలి.



- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో మానిపండు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు 1.0 మి. లీ ప్రోపికోనజోల్ లేదా 1.0 గ్రా. కార్బెండజిమ్ లేదా 0.4 ట్రిఫ్లోక్సిస్ట్రోబిన్ + టేబుకోనజోల్ మందును లీటరు నీటికి కలిపి (10-15 శాతం వెన్ను బయటకు వచ్చిన సమయంలో) పిచికారీ చేయాలి.

పత్తి వడలు తెగులు

- ప్రస్తుతం కురిసిన వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో వడలు తెగులు గమనించాం. నివారణకు, మురుగు నీటిని తీసివేయడంతో పాటు.. పైపాటుగా 13-0-45 ఎరువులను 10 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి 2-3 రోజుల వ్యవధిలో పిచికారీతో పాటు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ చుట్టూ నేల తడిచేలా పోయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పత్తిలో పచ్చదోమ, తామర పురుగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. 1500 పీపీయం వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.3గ్రా. ఫ్లునికామిడ్ లేదా 0.75 మి.లీ. సల్ఫాక్సాఫ్లోర్ మందును 5 మి.లీ. 1500 పీపీయం వేపనూనెతో పాటు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పత్తిలో ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు లేదా కొమ్మ ఎండుతెగులు లేదా సేర్కొస్పోర ఆకుమచ్చ తెగులు లేదా ఎర్ర బొంగు రోగం ఆశించడానికి అనుకూలం. నివారణకు, 2.5గ్రా. కార్బండజిమ్+ మ్యాంకోజెబ్ లేదా 1మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 3గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మేటిరాం మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పత్తిలో గులాబీ రంగు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణకు
- పొలం గట్ల మీద ఉన్న వయ్యారి భామ కలుపును తీసివేయాలి. ఎకరాకు 8-10 లింగాకర్షక బుట్టల ద్వారా సామూహికంగా రెక్కల పురుగులను బంధించడం లేదా ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చి వరుసగా 2-3 రోజుల్లో బుట్టకు 7-8 రెక్కల పురుగులు గమనించినట్లయితే నివారణ చర్యలు చేపట్టాలి.
- నివారణకు 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఈ పురుగు నివారణకు మందుల పిచికారీ ఉదయం 10 గంటల్లోపు లేదా సాయంత్రం 4 గంటల తరువాత చేసుకోవాలి.

కంకులకు ఎండ తగలాలి

కోత దశలో ఉన్న మొక్కజొన్న కంకులు మొక్కపైనే ఉన్నట్లయితే.. కంకి చుట్టూ ఉన్న రేకులను తెరిచి ఉంచి కంకికి ఎండ తగిలేటట్లు చేస్తే బూజు రాకుండా ఉంటుంది.

కంది గొడ్డుమోతు తెగులు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో గొడ్డుమోతు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకపు పొడిని లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కంది పంటలో ఫైటాప్తోర ఎండుతెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి తెగులు ఆశించిన మొక్కల మొదళ్ల చుట్టూ పోయాలి.

మిరపలో కాయకుళ్లు తెగులు

- మిరపలో కాయకుళ్లు తెగులు గమనించాం. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- మిరపలో శనగపచ్చ పురుగు గమనించాం. నివారణకు, 0.5 మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఎట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- మిరపలో బూడిద తెగులు గమనించాం. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1మి.లీ. అజాక్సిస్ట్రోబిన్ లేదా 2.5 గ్రా. టేబుకొనజోల్ + గంధకం లేదా 1.5గ్రా. కార్బండజిమ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు ఎకరానికి 8-10 (నీలం, పసుపు, ఎరుపు రంగు) జిగురు అట్టలను అమర్చాలి. 2 మి.లీ. థయాక్లోప్రిడ్ లేదా 2మి.లీ. క్లోర్ ఫెనపిర్ లేదా 2.5మి.లీ. టోల్ ఫెన్ పైరాడ్ లేదా 1.2గ్రా. డైఫెన్ థయూరాన్ మందును 5మి.లీ. 1500 పీపీయం వేపనూనెతో పాటు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

టమాటా ఆకుమాడు తెగులు

- టమాటాలో ఆకుమాడు తెగులు గమనించాం. నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మిలీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటాలో కాయకుళ్లు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు 2.5గ్రా. కార్బండజిమ్ + మాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పప్పు దినుసులతో అమ్మవారి చిత్రం



దేవిన సిస్టర్స్ రూపొందించిన అమ్మవారి చిత్రం

రంగంపేట: పప్పు, మసాలా దినుసులతో రూపొందించిన అమ్మవారి చిత్రం విశేషంగా ఆకట్టుకుంటోంది. విజయ దశమి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రంగంపేటకు చెందిన సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ కుమార్తెలు సోహిత, ధన్యత (దేవిన సిస్టర్స్)లు అమ్మవారి రూపాన్ని 30 రకాల పప్పు దినుసులు, మసాలా దినుసులతో సుమారు 15 గంటలు శ్రమించి రూపొందించారు.

పైకొచ్చిన పాతాళ గంగ



వ్యవసాయబోరులో చిమ్ముతున్న నీరు

రొంపిచెర్ల: వ్యవసాయ బోరులో నీరు చిమ్ముతున్న సంఘటన చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం బండకిందపల్లె గ్రామ పంచాయతీలో జరిగింది. మటోళ్లపల్లెకు చెందిన రైతు సదాశివ రెడ్డి వ్యవసాయ పొలంలో 20 సంవత్సరాల క్రితం బోరువేశారు. కొన్ని సంవత్సరాల తర్వాత ఆ బోరులో నుంచి నీరు రాక పోవడంతో అలాగే వదిలేశారు. అయితే గత 10 రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూగర్భ జలాలు అభివృద్ధి చెందింది. ఈ క్రమంలోనే రైతు సదాశివరెడ్డి పొలంలో వేసిన బోరులో నుంచి నీరు భూమి మీదకు ఉబికి వస్తున్నాయి. ఈబోరు జాతీయ రహదారి పక్కనే ఉండడంతో పలువురు చూసి ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.

ఆంధ్రా 'పెరటి'లో ఆఫ్రికా 'రక్కసి'

పెరటి తోటలను కబళిస్తున్న ఆఫ్రికా నత్తలు

- నిన్న విశాఖ, మన్యం.. నేడు ఉభయగోదావరి జిల్లాలపై దాడి
- బొప్పాయి, జామ, అరటి, కూరగాయల పంటలకు తీవ్ర నష్టం
- వణికిపోతున్న అన్నదాతలు
- ఉప్పు ద్రావణంతో నిర్మూలన: ఉద్యాన శాస్త్రవేత్తలు



నల్లజర్ల మండలంలో చెట్లకు పట్టిన ఆఫ్రికా నత్తలు



బొప్పాయికి పట్టిన ఆఫ్రికా నత్తలు

తాడేపల్లిగూడెం: పెరటి తోటల రైతులను ఆఫ్రికా నత్తలు వణికిస్తున్నాయి. మొన్నటి దాకా విశాఖ, మన్యం జిల్లా రైతులను కలవరానికి గురిచేసి.. తాజాగా ఉభయగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలపై దాడి చేశాయి. అయితే వీటి ఉనికిని రైతులు ఐదు నెలల తర్వాత గుర్తించడంతో అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. బొప్పాయి, జామ వంటి పంటలతో పాటు మినుము పైరుకూ తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ పరిస్థితుల్లో ఆఫ్రికా నత్తల సమస్యకు పరిష్కారం చూపేందుకు డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తోటల బాట పట్టారు.

ఏమరుపాటుతో భారీ మూల్యం

ఇతర ప్రాంతాల నుంచి మొక్కలను ఇక్కడకు తీసుకొచ్చే సమయంలో వాటిపై నత్తల గుడ్లు, చిన్న చిన్న నత్తలు వంటివి ఉన్నాయేమో రైతులు జాగ్రత్తగా గమనించాలి. వాటిని నిర్మూలించాకే వక్క వంటి మొక్కలను ఇక్కడకు తెచ్చుకోవాలి. ఈ విషయాన్ని విస్మరించామో.. ఆ తర్వాత భారీమూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు తలెత్తుతాయి. నీరు ఎక్కువగా ఉండే వరి పంటను ఆఫ్రికా నత్తలు ఆశించవు. వీటికి వాతావరణం అనుకూలించే చిత్తడి నేలల్లోకి వెళ్లి ఉంటాయి.

వందేళ్ల కిందటే వలస

ఆఫ్రికా నత్తలు వందేళ్ల కిందటే భారత దేశానికి వలసొచ్చాయి. తోట పంటలపై వీటి దాడి మూడేళ్లగా మొదలైంది. ముఖ్యంగా తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో ఆఫ్రికా నత్తలు విజృంభించాయి. కేరళ నుంచి వక్క చెట్లను ఇక్కడకు దిగుమతి చేసుకోవడంతో ఆఫ్రికా నత్తల ప్రభావం ఉభయగోదావరి, మన్యం, విశాఖ జిల్లాలకు వ్యాపించింది. పార్వతీపురం, మన్యం జిల్లా, విశాఖ జిల్లా ఎస్.కోట ప్రాంతాల్లో ఆఫ్రికా నత్తల దాడిని రైతులు వెంటనే గుర్తించారు. తూర్పుగోదావరి జిల్లా రావుల పాలెంలోని జొన్నాడ ప్రాంతంలోనూ వీటి ఉనికి బయటపడింది. తాజాగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల మండలం మినుము తోటపై ఆఫ్రికా నత్తల దాడిని గమనించారు. ఇదే మండలంలోని ఆవపాడులోనూ ఈ నత్తల ఆనవాళ్లను కనిపెట్టారు. ఆఫ్రికా నత్తలు గుడ్లను ఏటా జూలై నుంచి ఫిబ్రవరి వరకు పెడతాయి. ఒక్కో నత్త వంద నుంచి 400 వందల వరకు గుడ్లు పెడుతుంది. నత్త జీవితకాలం ఐదేళ్ల నుంచి ఆరేళ్లు. ఈ సమయంలో ఒక్కో నత్త సుమారు 1000 నుంచి 1,200 పిల్లలకు జన్మనిస్తుంది. తుప్పలు, ఆకుల కింద, వెలుతురు తగలని ప్రాంతాల్లో ఇవి నివశిస్తాయి. బొప్పాయి, అరటి, జామ, కూరగాయలు, మొక్కజొన్న, పత్తి, వక్క, ఆయిల్‌పామ్ పంటలతో పాటుగా నర్సరీలను ఆశ్రయించి రైతులకు అపార నష్టం కలిగిస్తాయి.



నత్తల ప్రభావాన్ని పరిశీలిస్తున్న ఉద్యాన వర్సిటీ అధికారులు

జాగ్రత్తలిలా..

- పంట తోటలను ఒత్తుగా వేసుకోకూడదు.
- తోటల్లో కలుపు, చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలి.
- అంతర సేద్యంపై దృష్టి పెట్టాలి.
- రాత్రులు తోటల్లో నీరు పారించకూడదు.
- తోటల్లో కోళ్లు, బాతులను పెంచుకోవాలి.

వారానికి మూడు రోజులు ఇలా చేస్తే సరి..



ఆఫ్రికా నత్తల నివారణకు ఒక కిలో ఉప్పును నాలుగు లీటర్ల నీటిలో కలిపి ఆ నీటిలో గోనె సంచిని తడిపి గట్లపై వేస్తే ఈ సంచులపైకి వెళ్లిన నత్తలు ద్రావణం ఘాటుకు చనిపోతాయి. ఆకర్షక ఎర ఏర్పాటులో భాగంగా 25 కిలోల వరి తవుడుకు వంద గ్రాముల థయోడీకార్బ్ గుళికలు, మూడు కిలోల బెల్లం, వంద గ్రాముల ఆముదాన్ని కలిపి చిన్న ఉండలుగా చేయాలి. ఈ ఉండలను బొప్పాయి, క్యాబేజీ ఆకుల కింద పెట్టాలి. వీటిని తిన్న ఆఫ్రికా నత్తలు చనిపోవడం లేదా నిర్వీర్యం అయిపోతాయి. అనంతరం వీటిని ఉప్పు ద్రావణంలో వేస్తే చనిపోతాయి. ఇలా వారానికి రెండు మూడు రోజుల పాటు 15 రోజుల వరకూ చేయాలి. నత్తల ద్వారా మానవులకు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున వీటిని ఏరివేసే సమయంలో చేతికి తప్పనిసరిగా గ్లౌజులు ధరించాలి.

– గోవిందరాజులు, విస్తరణ సంచాలకులు, చలపతిరావు, శాస్త్రవేత్త

శ్రీవారి దర్శనానికి 15 గంటలు



తిరుమల: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 14 కంపార్ట్‌మెంట్లు నిండాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 73,275 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 21,973 మంది తలనీలాలు అర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.77 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనం లభిస్తోంది. దర్శన టిక్కెట్లు లేని వారు స్వామిని దర్శించుకోవడానికి 15 గంటల సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది. ఇదిలా ఉంటే సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికే క్యూలోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. కేటాయించిన సమయానికంటే ముందు వెళ్లిన భక్తులను క్యూలోకి అనుమతించరని స్పష్టం చేసింది.

మహిషాసురమర్ధినిగా బోయకొండ గంగమ్మ



చౌడేపల్లె: చిత్తూరు జిల్లా బోయకొండలోని గంగమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని బుధవారం శత్రు సంహారి మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఉగ్రరూపం దాల్చుతూ సింహంపై నిలువరించి ఒక చేతిలో ఖడ్గం, మరో చేతిలో త్రిశూలం, గదను ఎత్తుకొని శత్రువుని సంహరిస్తూ ఉన్నవిధంగా అర్చకులు అలంకరించారు.

వడివడిగా పసిడి పరుగు

- తానూ తగ్గేది లేదంటున్న రజతం
- నెల రోజుల్లో 10 గ్రాములకు రూ.20 వేల పెరుగుదల
- సామాన్య, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన



రాయవరం: 'ఏవండీ దసరా పండుగకు నెక్లెస్ కొంటారా..' అంటూ గారాలు పోతున్న భార్యల వైపు భర్తలు బేల చూపులు చూడాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే బంగారం ధర చూస్తే బేర్‌మనే పరిస్థితి నెలకొంది. ఇప్పుడు 10 గ్రాముల బంగారం ధర రూ.1.20 లక్షల మార్కుకు చేరుకుంది. బంగారం ధరలు కళ్లెం లేని గుర్రంలా దౌడు తీస్తున్నాయి. కదం తొక్కుతున్న కాంచనానికి ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయలేకపోతున్నాయి. పుత్తడితో పాటుగా తానూ ఏమీ తక్కువ తినలేదన్నట్లుగా వెండి ధరలు కూడా విర్రవీగుతున్నాయి. స్వర్ణం వైపు చూడాలంటేనే సామాన్య, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వివాహాల సీజన్ తిరిగి ప్రారంభం కావడంతో వివాహాలు నిర్వహించే సామాన్య, మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటేనే భయం భయంగా షాపుల వైపు అడుగులు వేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇంతింతై వటుడింతై అన్నట్లుగా...

పసిడి, వెండి ధరలు ఇంతింతై వటుడింతై అన్న చందంగా పెరుగుతున్నాయి. ఒకదానికొకటి పోటీ పడి మరీ పెరుగుతున్నాయి. జనవరి నెలలో 10 గ్రాముల బంగారం రూ.80 వేల వరకు పలకగా, జూలై నాటికి రూ.లక్షకు చేరుకుంది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో రోజుకు రూ.1,000 నుంచి రూ.1,500 వరకు పెరుగుతూ ప్రస్తుతం 10 గ్రాముల బంగారం రూ.1.20 వేలకు చేరుకుంది. ఆగస్టు, సెప్టెంబరు నెలలో సుమారు 10 గ్రాములకు రూ.20 వేల వరకు పెరిగింది. ఇదిలా ఉంటే వెండి కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. ఈ ఏడాది జనవరిలో కేజీ వెండి ధర రూ.92 వేలు పలుకగా, జూన్‌లో రూ.1.10 లక్షలు, జూలైలో రూ.1.11 లక్షలు, ఆగస్టులో రూ.1.11 లక్షలు ఉన్న కేజీ వెండి ధర నేడు రూ.1.50 లక్షలకు చేరింది. వెండిపై పెట్టుబడి పెట్టిన వారికి అదే తరహాలో లాభాలు వచ్చాయి. బంగారంతో పాటుగా వెండి ధర కూడా పరుగులు తీస్తూనే ఉంది. త్వరలోనే కేజీ రూ.2 లక్షలకు చేరుతుందన్న ఊహాగానాలున్నాయి.

మదుపరుల ముందుచూపే కారణమా?

పసిడి, వెండి ధరలు పెరుగుదలకు బులియన్ మార్కెట్ విశ్లేషకులు పలు రకాల కారణాలు పేర్కొంటున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్, గాజా మధ్య జరుగుతున్న యుద్ధంతో పాటుగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాల ప్రభావంతో పసిడి ధర రోజు రోజుకు పరుగులు తీస్తోంది. దీనికితోడు బంగారంపై పెట్టుబడి సురక్షితంగా భావిస్తున్న మదుపరులు భారీగా కొనుగోలు చేస్తున్నారు. ఒక్క భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండడం బంగారం, వెండి ధరల పెరుగుదలకు కారణంగా వర్తకులు భావిస్తున్నారు.

'తూర్పు'లో పరిస్థితి ఇదీ..

కరోనా తర్వాత బంగారం వ్యాపారం బాగా తగ్గిపోయినట్లుగా వ్యాపారులు చెబుతున్నారు. అంతకు ముందు వారానికి ఆరు రోజులు వ్యాపారం సాగగా, ఇప్పుడు వారానికి నాలుగు రోజులు మాత్రమే వ్యాపారం సాగుతున్నట్లుగా వ్యాపారులు చెబుతున్నారు. పెద్ద షాపుల్లో రోజుకు 500 గ్రాముల వరకు అమ్మకాలు జరుగుతుండగా, చిన్న షాపుల్లో 20 గ్రాముల నుంచి 50 గ్రాముల వరకు అమ్మకాలు సాగుతున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చిన్నా, పెద్దా కలిపి 2,500 వరకు బంగారం విక్రయాల షాపులున్నాయి. ఉమ్మడి జిల్లాలో కరోనాకు ముందు రోజుకు 20 కేజీల చొప్పున బంగారం అమ్మకాలు జరగ్గా, ప్రస్తుతం 15 నుంచి 18 కేజీల వరకు అమ్మకాలు సాగుతున్నాయి. సీజన్ బట్టి ఈ అమ్మకాలు అటూఇటూగా ఉంటాయి. బంగారంతో పాటుగా వెండి అమ్మకాలు కూడా తగ్గాయి. ఆరు నెలల క్రితం వెండి కిలో రూ.50వేలు ఉండగా, ఆరు నెలల కాలంలో రూ.1.50 లక్షలకు చేరింది. చైనా, జపాన్ వంటి దేశాల్లో వెండిని ఎలక్ట్రానిక్స్, సాంకేతిక అవసరాలకు ఉపయోగించడం, ప్రపంచ వ్యాప్తంగా బంగారం, వెండిపై పెట్టుబడి పెట్టడంతో బంగారం, వెండి ధరలు ఊహించని పెరుగుదల కన్పించి ఆల్‌టైమ్ రికార్డుకు వాటి ధరలు చేరుకున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

లాభాలు కళ్ల చూస్తున్న బడాబాబులు

బంగారం ధర పెరగడంతో బడాబాబులు లాభాలు కళ్ల జూస్తున్నారు. ధర పెరుగుతుందన్న ముందుచూపుతో పలువురు మదుపరులు బంగారంపై పెట్టుబడులు పెట్టారు. వడ్డీ వ్యాపారం చేసే వారు కూడా బంగారంపై పెట్టుబడి పెట్టేందుకే మొగ్గు చూపారు. దీంతో 100 గ్రాముల వంతున బిస్కెట్లు కొన్నారు. మరికొందరు 50 నుంచి 70 కాసుల మధ్య వడ్డాణం వంటి వస్తువుల్ని తయారు చేయించుకున్నారు. ప్రస్తుతం ధర రూ.లక్ష దాటడంతో వీరందరిలో జోష్ నెలకొంది. పెట్టిన పెట్టుబడుల్లో 30 నుంచి 40 శాతం వరకు లాభాలను చూశారు.

దసరా సందడేది?

- రాష్ట్రంలో నామమాత్రంగానే పండుగ
- ప్రజల్లో కనిపించని పర్వదిన సంతోషం
- పండుగ ఖర్చులకు డబ్బులు కరువు
- ఒకప్పుడు చేతిలో సంక్షేమ పథకాల నగదు
- ఇప్పుడు రాబడి లేక దిగాలుపడ్డ జనం

అసలే సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. ఇచ్చే అరకొర పథకాలకు అర్థం లేని నిబంధనలు పెట్టి... ఇదివరకు అర్హులైన వారిని సైతం అనర్హుల జాబితాలో చేరుస్తున్నారు. ఏ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందడం లేదు. –పేదల రోదన

పాలన చేతగాక... హామీలు అమలు చేయలేక పదహారు నెలలు గడిపేశారు. ఆ బాబులకేం...? పొరుగు రాష్ట్రంలో ప్యాలెస్‌లు కట్టుకుని పండుగ చేసుకుంటున్నారు. కానీ, మా ఇళ్లల్లో మాత్రం దసరా సందడి కరువైంది. –మధ్య తరగతి ప్రజల మనోగతం

ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగం అంటే చాలా గౌరవం ఉండేది. పిల్లలు ప్రభుత్వ ఉద్యోగి కావాలని మధ్య తరగతి తల్లిదండ్రులు కలలుగనేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇస్తున్న జీతానికి, చేస్తున్న పనికి ఏమాత్రం సంబంధం లేదు. వేధింపులతో అల్లాడే దుస్థితి. మా ఇంట కూడా దసరా సంతోషం మాయమైంది. –ప్రభుత్వ ఉద్యోగుల ఆవేదన

సాక్షి, అమరావతి: గత ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ ప్రతి నెల ఏదో ఒక సంక్షేమ పథకంతో డబ్బులు వచ్చేవి. దళారులు ప్రమేయం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేవి. వాటితో ఇంటిల్లిపాది పండుగలను అవసరమైన వస్తువులు, దుస్తులు, నగలు కొనుక్కుని సంతోషంగా ఉండేవారు. నగదు లావాదేవీలతో వాణిజ్యం బాగుండేది. వ్యాపారులు సంతోషంగా ఉండేవారు. ఇప్పుడు ఏ పథకమూ లేక ఖాతాలు ఖాళీ అయిపోయాయి. ప్రజల చేతిలో డబ్బులు లేక వ్యాపారాలు డీలాపడ్డాయి. ఇక పేదలకు ఆసరాగా నిలిచే రేషన్ దుకాణాలను మినీ సూపర్ మార్కెట్లు చేస్తామని, అన్ని నిత్యావసర సరుకులు తక్కువ ధరకే అందుబాటులో ఉంటాయని చెప్పారు కూటమి నాయకులు. చివరికి గతంలో ఇచ్చిన కందిపప్పు, పంచదార, గోధుమ పిండి కూడా ఇవ్వడం మానేశారు.

పేద, మధ్య తరగతికి తప్పని యాతన

పేద, మధ్య తరగతి గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. కుటుంబాన్ని పోషించుకోవడానికి మరింత శ్రమిస్తున్నారు. కారణం... ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు..! మిర్చి, టమాట, పత్తి, ఉల్లి రైతుల కన్నీళ్లు ఆగడం లేదు. రాయలసీమలో ఉల్లికి గిట్టుబాటు ధర కాదు కదా కనీసం పెట్టుబడి, కూలి డబ్బులు కూడా రాకపోవడంతో పారబోస్తున్నారు.

ఔనా.. నిజమా?

ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయకుండా కూటమి పెద్దలు 'సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్' అంటూ ఈవెంట్లు జరిపి, జెండాలు ఊపేసి సంబరాలు చేసేశారు. ఇటీవల ఆ దృశ్యాన్ని చూసిన సామాన్యులందరిలోనూ మెదిలిన ఒకే ఒక ప్రశ్న.. 'అసలు ఈ సూపర్‌సిక్స్ హామీలేంటి..? ఎప్పుడు అమలు చేశారు?' అని. అంటే ప్రజలకు తెలియకుండానే, లబ్ధి చేకూరకుండానే పథకాలన్నీ ఇచ్చేశామంటూ చెప్పుకోవడం కూటమికే చెల్లింది.

ఎవరూ సంతోషంగా లేరు

నెలనెల జీతం తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులైనా సంతోషంగా దసరాకు సిద్ధం అయ్యారా? అంటే అదీ లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇవ్వాల్సిన 4 డీఏలను ఇంతవరకు ఇవ్వలేదు. పీఆర్సీ ప్రకటించి జీతాలు పెంచలేదు. ఐఆర్ అయినా మంజూరు చేస్తారంటే అదీ లేదు. దీంతో వారంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల పరిస్థితి మరీ ఘోరం. పండుగ ముందు రోజు కూడా వారు ఇంటింటికీ తిరిగి వలంటీర్ల విధులు నిర్వర్తించారు. కూటమి వస్తే రూ.5 వేలు ఉన్న జీతాన్ని రూ.10 వేలకు పెంచుతామని వాలంటీర్లను నమ్మించి వెన్నుపోటు పొడిచిన నేతలు, వారి పనులను సచివాలయ ఉద్యోగులతో చేయిస్తున్నారు.

- పీజీ కోర్సుల్లో ఇన్‌సర్వీస్ కోటాను కూటమి ప్రభుత్వం కుదించడంతో పీహెచ్‌సీ వైద్యులు విధులు బహిష్కరించారు. కనీస డిమాండ్లను కూడా కూటమి ప్రభుత్వం నెరవేర్చకపోవడంతో విద్యుత్ సంస్థల ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు దిగారు. ఈ నెల 15 నుంచి నిరవధిక సమ్మెకు నోటీసులిచ్చారు.

కొనసాగుతున్న కూటమి కోతలు

- మొదట కందిపప్పు దూరం
- తాజాగా జొన్నలు, రాగుల పంపిణీకి మంగళం
- బియ్యం, చక్కెరతోనే సరి
- పేదలపై మోయలేని భారం



రేషన్ కోసం చౌక దుకాణం వద్ద క్యూలో నిల్చున్న కార్డుదారులు (ఫైల్)

రేషన్ కట్ కటా!

అనంతపురం అర్బన్: కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం కనుమరుగవుతోంది. రేషన్‌లో 'కోత' కొనసాగుతోంది. కార్డుదారులకు సరుకులను ఒక్కొక్కటిగా దూరం చేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కందిపప్పు పంపిణీ నిలిపేశారు. కాదు కాదు.. ఎగనామం పెట్టారు! పేదలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన జొన్నలు, రాగుల పంపిణీకి తాజాగా కూటమి సర్కారు మంగళం పాడింది. గత నెల వరకు జొన్నలను అరకొరగా స్టోర్లకు సరఫరా చేస్తూ వచ్చిన ప్రభుత్వం.. అక్టోబరుకు సంబంధించి చౌక దుకాణాలకు జొన్నలు, రాగుల సరఫరాను పూర్తిగా నిలిపివేసింది. అనంతపురం జిల్లావ్యాప్తంగా కార్డుదారులకు కిలో కందిపప్పు చొప్పున నెలసరి కోటా 615 టన్నులు, అదే విధంగా జొన్నలు 1,100 టన్నులు, రాగులు 1,100 టన్నులు కేటాయించాల్సి ఉన్నా ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కందిపప్పు పంపిణీ చేయడం లేదు. మూడు నెలలుగా అరకొరగా జొన్నలు పంపిణీ చేస్తూ వచ్చిన ప్రభుత్వం నేడు పూర్తిగా ఎగనామం పెట్టేసింది. అదే బాటలో రాగుల పంపిణీని కూడా నిలిపివేసింది.

ఇచ్చిందీ గతంలో కొనుగోలు చేసినవే..!

కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా కందిపప్పు కిలో రూ.67తో అందించాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అసలు కొత్తగా కందిపప్పు కొనుగోలు చేసేందే లేదు. గత ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ చేసిన స్టాక్ ఉన్నంత వరకే కందిపప్పును పంపిణీ చేయడం గమనార్హం.

ఏడు నెలలుగా అదే మాట..

రేషన్ కోతపై అధికారులు చెప్పే కారణాలు వింటే విస్తుపోవాల్సిందే. కందిపప్పు సరఫరాకు సంబంధించిన ప్రక్రియ ఇంకా టెండర్ దశలో ఉందని ఏడు నెలలుగా చెబుతుండడం చూస్తే సార్లూ 'ఏమి సెప్తిరి' అని ఎవరికైనా అనిపించకపోదు. జొన్నలు, రాగుల విషయానికి వస్తే స్టాక్ అయితే ఉందట.. కాకపోతే ఆన్‌లైన్‌లో సమస్య కారణంగా స్టోర్లకు సరఫరా చేయలేకున్నామని చెప్పడం గమనార్హం.

కోతలు... వాతలు కనిపించవా?

గత ప్రభుత్వ హయాంలో ప్రతినెలా నాణ్యమైన కందిపప్పు, జొన్నలు, రాగులు పంపిణీ చేశారు. అయినా కొందరు పనిగట్టుకుని అసత్య ప్రచారం చేశారు. ఆ 'పచ్చ' కళ్లకు నేడు కోతలు.. వాతలు కనిపించడం లేదనే విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి.

పేదలపై భారం


కందిపప్పు, జొన్నలు, రాగులను ప్రభుత్వం పంపిణీ చేయకపోవడంతో పేదలు బయటి మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రతి కుటుంబం నెలకు ఒక కిలో కందిపప్పు, మూడు కిలోల జొన్నలు, ఒక కిలో రాగులు వినియోగిస్తారు. ప్రభుత్వం కిలో కందిపప్పు రూ.67, జొన్నలు, రాగులు మూడు కిలోలు ఉచితంగా పంపిణీ చేయాల్సి ఉంది. ప్రస్తుతం మార్కెట్‌లో కందిపప్పు కిలో రూ.130, జొన్నలు రకాన్ని బట్టి కిలో రూ.40 నుంచి రూ.60 వరకు, రాగులు కిలో రూ.50 వరకు పలుకుతున్నాయి. సర్కారు పంపిణీ చేయకపోవడంతో కార్డుదారులు మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. కిలో కంది పప్పుపై రూ.73 అదనంగా, మూడు కిలోల జొన్నలకు రూ.120 నుంచి రూ.180, రాగులకు కిలో రూ.50 చొప్పున వెచ్చించాల్సి వస్తోంది.

చూపు లేని దారుల్లో... అంధమైన స్నేహం



ఆ చీకటి దారిలో వారిద్దరికీ కళ్లు కనిపించకపోవచ్చు. కానీ, ఒకరిపై ఒకరికి ఉన్న నమ్మకం, తోడుగా నడిచే దృఢ సంకల్పం వారి కళ్లకు వెలుగుగా మారింది. విశాఖలోని రద్దీగా ఉండే పూర్ణామార్కెట్ మెయిన్ రోడ్డుపై కనిపించిన ఈ దృశ్యం ఎందరికో స్ఫూర్తినిచ్చింది. ఓ పక్క వాహనాల రణగొణ ధ్వనులు, మరో పక్క జనసందోహం. నిత్యం ట్రాఫిక్‌తో కిటకిటలాడే ఆ రోడ్డును దాటడానికి సాధారణ వ్యక్తులే తటపటాయిస్తారు. అలాంటి చోట, ఇద్దరు అంధులు... తమ చేతుల్లోని స్టిక్స్ సహాయంతో, ఒకరికొకరు భుజంపై చేయి వేసి అడుగులో అడుగు వేస్తూ జాగ్రత్తగా ముందుకు సాగారు. ఆ ఇద్దరు మిత్రులకు ఆ ఊత కర్రలు కేవలం దారి చూపడానికి మాత్రమే కాదు, వారి అంధమైన స్నేహ బంధానికి ప్రతీకగా కూడా మారాయి. ఒకరి కర్ర మరొకరి అడుగుకు మార్గదర్శనం చేయగా, ఒకరి చేయి మరొకరి భయాన్ని తొలగించింది. అంధకారాన్ని కూడా ధైర్యంగా దాటగలమనే విశ్వాసాన్ని వారి బంధం చాటిచెప్పింది.

-ఫొటో: సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం





పైడితల్లికి ప్రణమిల్లి

కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, కొలిచిన భక్తుల కొంగుబంగారమై ఉత్తరాంధ్ర ప్రజలను చల్లగా కాపాడుతోంది శ్రీశ్రీశ్రీ పైడి తల్లి అమ్మవారు. విజయనగరంలో వెలిసిన ఆ తల్లి ఖ్యాతి రాష్ట్రాలు, ఖండాలు దాటి వ్యాపించింది. ఏటా నెలరోజుల పాటు నిర్వహించే పైడితల్లి అమ్మవారి జాతర ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రత్యేక పండగగా ప్రసిద్ధి చెందింది. పండగే ఓ ప్రత్యేకతైతే ఆ పండుగలో సిరిమానోత్సవం నభూతో నభవిష్యత్ అనిపించేలా జరుగుతుంది. విజయనగరంలో అమ్మవారు వెలిసిన నాటి నుంచి ఇక్కడి ప్రజలు కష్టాలే ఎరుగ లేదన్న విశ్వాసం గట్టిగా ఉంది. ఏ ఊరిని తుఫాను ముంచెత్తినా, ఏ ఊళ్లో కల్లోలాలు జరిగినా విజయనగరం మాత్రం ప్రశాంతంగా ఉండటాన్ని అమ్మవారి అపార కరుణకు నిదర్శనంగా ఇక్కడి ప్రజలు నమ్ముతుంటారు.

విజయనగరం రైల్వేస్టేషన్‌కి సమీపంలో పైడిమాంబ అమ్మవారి ఆలయం వనంగుడి ఉంది. వనం అంటే అడవి కనుక దీన్ని వనంగుడి అన్నారు. దీన్ని అమ్మపుట్టినిల్లుగా భావిస్తారు. ఊరి మధ్యలో ఉన్న చదురుగుడిని అమ్మవారి మెట్టినిల్లుగా పిలుస్తున్నారు. చదురుగుడిలో అమ్మవారికి ఇరువైపులా ఘటాలు (బిందెలు, కుండలు)ంటాయి. వీటిలో నీటిని అమ్మవారి తీర్థంగా భక్తులు పుచ్చుకుంటారు. ఈ గుడిలోనే రావి, వేప చెట్ల సంగమ వృక్షం ఉంది. దాని కిందనే అమ్మవారి సోదరుడిగా భావించే పోతురాజు పూజలందుకుంటున్నాడు.

అమ్మే దారి చూపిస్తుంది...

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి కీలకమైన సిరిమాను చెట్టును పూజారికి పైడిమాంబ కలలో కనిపించి చూపిస్తుందని ఒక నమ్మకం. ఇది తప్పనిసరిగా చింత చెట్టు అయి ఉంటుంది. అమ్మ చూపిన దిక్కుగా వెతుక్కుంటూ వెళ్లిన పూజారి చెట్టును గుర్తించి భక్తులు, అధికారుల సమక్షంలో సేకరిస్తారు. ఈ ఏడాది సిరిమాను చెట్టు గంట్యాడ మండలం కొండతామరాపల్లి గ్రామంలో పైడితల్లి సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావుకు సాక్షాత్కరించింది. అదే గ్రామంలో ఇరుసుమానును గుర్తించారు. అత్యంత పవిత్రమైనదిగా భావించే ఈ చెట్లకు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి విజయనగరం పట్టణంలోని హుకుంపేటకు తరలించారు. అక్కడ చెక్కి, నునుపైన మానుగా తీర్చిదిద్ది ఉత్సవానికి సిద్ధం చేస్తున్నారు. ఆలయం నుంచి కోట వరకూ సిరిమాను మూడుసార్లు తిరుగుతుంది. అనేక జానపద వేష ధారణలు సిరిమాను ముందు నడువగా, సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకుంటాయి.

సందడంతా తొలేళ్ల సంబరానిదే...

సిరిమానోత్సవం ముందు రోజు రాత్రి చదురుగుడి వద్ద నుంచి అమ్మవారి ఘటాలను మేళతాళాలతో కోటలోనికి తీసుకువెళతారు. కోటలో ఉన్న రౌండ్ మహల్ వద్దకు వెళ్లిన తర్వాత పూజారికి బోనాలు వాళ్లు అమ్మవారి చరిత్రను స్తుతిస్తూ రాగయుక్తంగా గానం చేస్తారు. అక్కడ పూజల అనంతరం ఘటాలు చదురుగుడి వద్దకు తరలిస్తారు. ఆ గుడి ఎదురుగా ఒక బడ్డీని ఏర్పాటుచేసి అక్కడ ఘటాలను ఉంచుతారు. తెలంగాణా ప్రాంతంలో అంగరంగ వైభవంగా జరిగే బోనాల ఉత్సవంలో వినిపించే భవిష్యవాణి మాదిరిగానే ఇక్కడ కూడా పైడిమాంబ మాటగా పూజారి భవిష్యవాణిని వినిపిస్తారు. అప్పటికే పూజారిపై ఆవహించిన పైడిమాంబ తన మాటగా భక్తులకు భవిష్యవాణి వివరిస్తుంది.రాబోయే ఏడాదికాలంలో జరిగే మంచి ,చెడులను అమ్మపలుకుతుంది. పంటల విషయంలోనూ, పాడి సంపదల్లోనూ ఈ ప్రాంతం అభివృద్ధి ఎలా ఉంటుందనేది కళ్లకు కట్టినట్లు అమ్మ పలికిస్తుంది. ఉపద్రవాలు వచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా సూచిస్తుంది. అందరికీ ఉపయోగపడే ఆ భవిష్యత్ వాణిని వినేందుకు రైతులు అక్కడకుచేరుకుంటారు. ఆ తర్వాత పూజారి ధాన్యపు గింజలను రైతులకు అందజేస్తారు. వాటిని తమ పొలాల్లో తొలివేరుగా విత్తుకుంటే ఆ ఏడాది పంటలు సమృద్ధిగా పండుతాయనేది రైతుల నమ్మకం. తొలేళ్ల ఉత్సవం సందర్భంగా వివిధ వేషధారణలతో పట్టణం కళకళలాడుతుంది. ఈ రాత్రంతా భక్తులు జాగారం మాదిరిగా పట్టణంలో కలియదిరుగుతారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన చిరు వ్యాపారులు వందలాది దుకాణాలు ఏర్పాటు చేస్తారు. రంగుల రాట్నం దగ్గర్నుంచి అనేక ఆటపాటలను అందుబాటులోకి తెస్తారు.





ఏటా విజయదశమి తర్వాతే సిరిమానోత్సవం...

పెద్దచెరువులో ఆత్మార్పణ చేసుకున్న పైడిమాంబను విగ్రహ రూపంలో చెరువు నుంచి బయటకు తీసి గుడిలో ప్రతిష్ఠించినది విజయదశమి తర్వాత వచ్చిన మంగళవారం రోజున అని ప్రతీతి. అందుకే ప్రతీ ఏటా విజయదశమి వెళ్లిన తర్వాత వచ్చే తొలి మంగళవారం రోజున అమ్మవారికి సిరిమానోత్సవం నిర్వహిస్తారు. ఇలాంటి ఉత్సవం దేశంలో మరెక్కడా ఉండదు. దాదాపు 40 నుంచి 60 అడుగుల పొడవుండే సిరిమాను (చింత మాను)కు ఆసనం అమర్చి ఆ ఆసనంలో పూజారిని అమ్మవారి ప్రతిరూపంగా కూర్చోబెట్టి చదురుగుడి వద్ద ఉన్న ఆలయం నుంచి కోట వరకూ మూడు సార్లు ఊరేగిస్తారు. సిరిమాను ఊరేగింపు సాగినంత మేర భక్తులు పారవశ్యంతో అరటిపండ్లు, పూలు, ఇతర ప్రసాదాలను సిరిమాను మీదకు విసురుతూ అమ్మదీవెనలు అందుకుంటారు. ఈ ఉత్సవానికి పూసపాటి వంశస్తులు తరలివచ్చి తమ ఇంటి ఆడపడుచుకు లాంఛనాలు సమర్పించుకుంటారు.

అద్భుతాలెన్నో...

సిరిమాను బయలుదేరుతుందనగా సిరిమానుకు ముందు అమ్మ విగ్రహాన్ని వెలికి తీసిన వలకు గుర్తుగా బెస్తవారి వలను నడిపిస్తారు. సంబరం ప్రారంభానికి ముందు పలువురు ఈటెలను ధరించి పాలధారగా అమ్మ ఆలయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి డప్పు వాయిద్యాలతో మహారాజ కోట పశ్చిమ భాగంవైపు వెళ్లి, కోటశక్తికి నమస్కరిస్తారు. వీరంతా సైనికులుగా ఆ సమయంలో పనిచేస్తారు. సిరిమాను జాతరలో అంజలి రథానిది ఓ విలక్షణమైన స్థానం. సిరిమానుకు అంజలి ఘటిస్తూ ముందుకు సాగే రథంపై ఐదుగురు పురుషులు స్త్రీల వేషాలను వేసుకుని కూర్చొంటారు. వీరంతా ఆరుమూరల నారచీరను, చేతికి వెండి ఆభరణాలను ధరించి సంబరంలో పాల్గొంటారు. స్త్రీ వేష ధారణలో ఉన్న వీరంతా అమ్మవారి పరిచారకులకు ప్రతీకలుగా వ్యవహరిస్తారు. వీరంతా అక్షింతలు పట్టుకుని సంబరం జరుగుతున్నంతసేపూ భక్తులపై విసురుతూ ఉంటారు. దానికి ప్రతిగా భక్తులు భక్తిభావంతో అరటిపళ్లను వారిపై విసురుతూ ఉంటారు. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు సిరిమానోత్సవానికి భక్తులు విశేషంగా తరలి వస్తారు.



– బోణం గణేష్,
సాక్షి ప్రతినిధి, అమరావతి,
ఫొటోలు: డి. సత్యనారాయణ మూర్తి

ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలకు సెప్టెంబరు 12న పందిరిరాటతో శ్రీకారం చుట్టారు. ఆ రోజు చదురగుడి, వనం గుడి వద్ద పందిరి రాట వేశారు. అదేరోజు అమ్మవారి మండల దీక్షలను చదురగుడి వద్ద ప్రారంభించారు. అక్టోబరు 2న అర్ధమండల దీక్ష మొదలుపెట్టారు. అక్టోబర్ 6, సోమవారం తొలేళ్ల ఉత్సవం, 7, మంగళవారం సిరిమానోత్సవం జరుగుతుంది. పెద్ద చెరువులో 14న తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారు. 19వ తేదీ ఆదివారం వనం గుడి నుంచి కలశజ్యోతి ఊరేగింపు, 21వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవం, 22న చండీహోమం, పూర్ణాహుతితో పైడిమాంబ ఉత్సవాలు ముగుస్తాయి.

సిరిమానుకు దారిలా

పైడితల్లి అ్మవారి కృపాకటాక్షాలు దక్కించుకోవడానికి హైదరాబాద్ నుంచి విజయనగరానికి నేరుగా రైళ్ల ద్వారా చేరుకోవచ్చు. దేశ, విదేశాల నుంచి విమానయానం ద్వారా రావాలనుకున్న వారు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడ నుంచి కేవలం గంటన్నర వ్యవధిలోనే విజయనగరం చేరుకోవచ్చు. అదేవిధంగా ఆర్టీసీ ద్వారా ప్రత్యేక సర్వీసులు నడుస్తున్నాయి. వీటితో పాటు ప్రైవేటు ట్రావెల్ బస్సులు అందుబాటులో ఉంటాయి. ఇక పక్కనే ఉన్న ఒడిశా నుంచి ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వీరంతా వాహనాలు, రైళ్లు ద్వారా నేరుగా విజయనగరం చేరుకోవచ్చు. ఒడిశా ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులో ఉన్నాయి. విజయనగరం రైల్వేస్టేషన్‌లో అడుగు పెట్టగానే ఎదురుగా పైడితల్లి అమ్మవారు వెలిసిన వనంగుడి భక్తులకు కనబడుతుంది. అమ్మవారిని దర్శించిన భక్తులు అక్కడ నుంచి ఆటో, కారు, ఇతర వాహనాల ద్వారా కేవలం 10 నిమషాల వ్యవధిలోనే కిలోమీటరున్నర దూరంలో ఉన్న కోట ప్రాంతానికి చేరుకోవచ్చు. కోట సమీపంలోని మూడులాంతర్లు వద్ద ఉన్న చదురుగుడిలో పైడితల్లిని దర్శించుకుని తరించి అమ్మవారి కృపకు పొందవచ్చు.

శ్రీ శారదాంబికా నమోస్తుతే!



భారతదేశంలో ఉన్న అపురూపమైన సరస్వతీ దేవి ఆలయాల్లో ఒకటి శృంగేరీ శారదాదేవి ఆలయం. కర్ణాటక రాష్ట్రంలో తుంగానదీ తీరంలో ఆదిశంకరులు స్థాపించిన దక్షిణామ్నాయపీఠం శృంగేరి. ఈ పీఠాధిష్ఠాత్రి కూడా ఆమే. శారదాదేవి ఇక్కడ నెలకొని ఉండటానికి ఒక వృత్తాంతం ఉంది. ఒక శాపవశాత్తూ బ్రహ్మ సరస్వతులిద్దరూ మండనమిశ్ర, ఉభయభారతులై భూమిపై జన్మించారు. ఆదిశంకరులతో జరిగిన వాదంలో మండనమిశ్రులవారు ఓడిపోయి సన్యాసం స్వీకరించి సురేశ్వరాచార్యులనే పేరిట శృంగేరీ పీఠాధిపతిగా ఆదిశంకరులవారిచే నియమితులయ్యారు. ఉభయభారతీదేవి సాక్షాత్తు సరస్వతీస్వరూపమని తెలిసి ఉన్న శంకరులవారు ఆమెను అక్కడే కొలువై ఉండమని ప్రార్థించారు.

శంకరుల విన్నపంతో ఉభయభారతీదేవి శారదాదేవిగా శృంగేరీలో కొలువు తీరింది. నిజానికి ఈ అమ్మవారి మూలరూపం చందనవిగ్రహం. అయితే ఈ విగ్రహాన్ని విద్యాశంకరుల ఆలయంలో ప్రతిష్ఠించి, తరువాతి కాలంలో ఇక్కడ స్వర్ణవిగ్రహరూపంలో పూజలందుకుంటోంది. శారదాదేవి రూపం స్వస్తికాసనంలో కూర్చుని కుడిచేతితో చిన్ముద్ర (జ్ఞానముద్ర)ను చూపుతూ, ఎడమచేతిలో పుస్తకం ధరించి ఉంటుంది.వెనుక కుడిచేత్తో జపమాలను, ఎడమచేత్తో అమృతకలశాన్ని ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారికి వెనుక చిలుక కూడా ఉంటుంది.

అఖండ విద్యాప్రదాయిని అయిన ఈ దేవి దర్శనంతో మనలోని అజ్ఞానపు మాలిన్యాలు తొలగి విజ్ఞానపు కాంతులు వెలుగొందుతాయి. చిన్ముద్ర, పుస్తకం, జపమాల, అమృత కలశం మొదలైనవన్నీ క్షయం లేనివనీ అవిద్యను రూపుమాపే విజ్ఞానపు సాధనాలనీ తెలుసుకోవాలి.

– డాక్టర్ ఛాయా కామాక్షీదేవి

● ఇస్లాం వెలుగు

నీ ధర్మమే నీకు రక్ష

పూర్వం కొంతమంది మిత్రులు కలిసి ఒక దూరదేశానికి ప్రయాణం కట్టారు. అలా వెళుతూ వెళుతూ ఒక దట్టమైన అడవిలో ప్రవేశించారు. అడవిగుండానే ప్రయాణం. కొంతదూరం వెళ్ళిన తరువాత వారు దారి తప్పారు. కొన్నిరోజులపాటు ప్రయాణించినా వారికి సరైన మార్గం దొరకలేదు. అడవిలో తిరిగీ తిరిగీ బాగా అలసిపొయ్యారు. వెంట తెచ్చుకున్న తినుబండారాలు కూడా నిండుకున్నాయి. ఈ క్రమంలో వారికి ఒక ఏనుగు పిల్ల కనిపించింది. వారు దాన్ని పట్టుకున్నారు. ప్రయాణ బృందానికి నాయకుడుగా ఉన్న అబ్దుల్లాహ్, ఆ పిల్ల ఏనుగును వదిలేయమన్నారు సహచరులతో.. కాని వారు, చాలా రోజులనుండి సరైన ఆహారం లేక ఆకలితో చచ్చిపోతున్నాం కనుక దీన్ని కోసుకొని తిని ఆకలి తీర్చుకుందామన్నారు. అబ్దుల్లా వారికి నచ్చజెప్పాడు. ఏనుగు మాంసాన్ని తినడం ధర్మ సమ్మతం కాదని, ఆకలితో ప్రాణం పోయే పరిస్థితులు ఏర్పడితే అప్పుడు ఆలోచించవచ్చు గాని, ఇంకా అలాంటి గడ్డుస్థితి రాలేదు కాబట్టి దైవనియమావళిని ఉల్లంఘించవద్దని వారించాడు.



దేవుడు తప్పకుండా ఏదో ఒక దారి చూపిస్తాడని భరోసా కల్పించాడు. ప్రస్తుతానికి దాన్ని వదిలేయమని బతిమాలాడు. కాని సహచరులు అబ్దుల్లా మాట వినకుండా దాన్ని కోసి వండుకొని తిన్నారు. అబ్దుల్లాను కూడా తినమని బలవంతం చేశారు. కాని అతను దాన్ని ముట్టలేదు. పైగా సహచరులు చేసిన పనికి చాలా బాధపడ్డాడు. చాలారోజుల తరువాత కడుపునిండా తిన్న సహచరులు అక్కడే ఒకచోట నిద్రకు ఉపక్రమించారు. తోటివాళ్ళంతా సుష్టుగా తిని గుర్రుపెట్టి నిద్రపోతుంటే, ఆకలి బాధతో అబ్దుల్లాకు నిద్రపట్టడం లేదు. అటూ ఇటూ దొర్లుతున్నాడు.

సరిగ్గా అర్ధరాత్రి సమయాన భూమి కదులుతున్నట్లు అనిపించసాగింది. ఆకలితో నిద్రపట్టక దొర్లుతున్న అబ్దుల్లాకు భూకంపం వస్తుందేమోనన్న అనుమానం కలిగింది. తీరా చూస్తే అది భూప్రకంపన కాదు. ఏనుగుల గుంపు. వారిని సమీపిస్తోంది. ఒక్కొక్కడి నోటిదగ్గర తొండాలతో వాసన చూస్తూ చీమల్ని నలిపినట్లు నలిపిపారేస్తున్నాయి. కొంతమంది మేల్కొని పారిపోడానికి ప్రయత్నించారు. కాని ఏనుగులు వారికి ఆ అవకాశమే ఇవ్వలేదు. అబ్దుల్లాకు గుండె ఆగినంత పనైంది. అంతలో ఒక ఏనుగు అబ్దుల్లాను సమీపించింది. గట్టిగా కళ్ళు మూసుకొని దైవాన్ని తలచుకున్నాడు. కాని ఏనుగు అబ్దుల్లాను వాసన చూసి వెనక్కి వెళ్ళిపోయింది. బతుకు జీవుడా అని ఊపిరి పీల్చుకునేంతలోనే మరో పెద్దఏనుగుతో కలిసి అతణ్ణి సమీపించింది. అది కూడా అబ్దుల్లాను వాసన చూసింది. కాని ఏమీ అనలేదు.

ఇంతలో అందరి పని పూర్తిచేసిన మిగతా ఏనుగులు కూడా అక్కడ గుమిగూడాయి. అన్నీ తమ తమ తొండాలను రాసుకొని ఏమో గుసగుసలాడాయి. పెద్దఏనుగు తన తొండంతో అబ్దుల్లాను ప్రేమతో నిమిరి, అపురూపంగా తొండంతో ఎత్తి వీపుపై కూర్చోబెట్టుకుంది. మిగతా గుంపంతా జయజయ ఘీంకారం చేస్తుండగా నాయక ఏనుగు అబ్దుల్లాను తీసుకొని ఊరి పొలిమేరల వద్దకు చేర్చింది. మరొక్కసారి ఏనుగులన్నీ నిశ్శబ్దంగా తమ తొండాలను పైకెత్తి అబ్దుల్లాకు అభివాదం చేసి అడవిలో అదృశ్యమైపొయ్యాయి.

కొంతదూరం నడిచి ఊళ్ళోకి చేరుకున్న అబ్దుల్లా, ధర్మాధర్మ విచక్షణను విడిచిపెట్టి, దైవ నియమావళిని ఉల్లంఘిస్తే సంభవించే దుష్పరిణామాలను ఊరివారికి సోదాహరణంగా వివరించాడు. ధర్మావలంబనలో ఉన్న మేలునూ, సాఫల్యాన్నీ విశదీకరించాడు. కట్టుబాట్లను, ధర్మాన్ని ఉల్లంఘిస్తే ఇహ పర వైఫల్యాలు తప్పవు.

– ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్



పెళ్లిలో వరుడి ఉత్తరీయాన్ని వధువు చీర కొంగు చివర అంచును కలిపి ముడి వేస్తారు. దానిలో ఏమైనా విశేషార్థం ఉందా?

– సంకా పవన్ కుమార్, హైదరాబాద్

మనకు వివాహంలో తలంబ్రాల అనంతరం జరిగే ప్రక్రియ బ్రహ్మముడి. ఈ బ్రహ్మముడి వేసేటప్పుడు వరుడి ఉత్తరీయాన్ని వధువు చీర కొంగు చివర అంచును కలిపి ముడి వేస్తారు. వారి బంధాన్ని పటిష్ఠపరిచే చర్య ఇది. ఇప్పటికీ ఏదైనా విడదీయరాని బంధం ఏర్పడితే బ్రహ్మముడి పడిందిరా అని అంటూ ఉంటారు. దీనినే బ్రహ్మగ్రంథి, కొంగులు ముడివెయ్యడం అని కూడా అంటారు. ఇద్దర్ని కలిపి కొత్త వ్యక్తిని సృష్టించడం. రెండు శరీరాలు, రెండు మనస్సులు ఏకమవ్వడమన్నది ఇక్కడ పరమార్థం.

ఇది కేవలం రెండు వస్త్రాలని కలపటం కాదు. ఇంటి ఇల్లాలిగా అన్నీ తీర్చిదిద్దడానికి నా ఇంటికి రా. ఒక యజమానురాలిగా గృహస్థ ధర్మాన్ని నిర్వహించు అని అర్థం.


ఇద్దరు వ్యక్తులను కలిపి కొంగొత్త ఆకారాన్ని సృష్టించడమే దీని లక్ష్యం. నీది అని ఏమీ లేదు. ఎవరు సంపాదించినా దాని మీద అధికారం ఇద్దరికీ ఉంటుంది. ఆదాయం, ఖర్చు, ప్రణాళిక కలిపి ఉమ్మడిగా చెయ్యవలసిన పనులని భావం.

● సువార్త
క్రీస్తు సేవాపరిమళాలు

చూడక నమ్మిన వారు ధన్యులు

రబ్బీ, రబ్బూనీ అనగా హెబ్రీయుల భాషలో 'బోధకుడు' అని అర్థం. ఒకటవ శతాబ్ద కాలంలో ఎషీరీయులనే యూదా మతస్తుల తెగ మృత సముద్రము దగ్గర నివసించేవారు. ముస్లిం సోదరులచే నిర్వహించే మదరసా శిక్షణ లాగా ఆశ్రమాలలో శిక్షణ ఇచ్చేవారు. ఆ సమయంలో పరి. యోహాను ఆ ప్రాంతంలో నుండే నీటిలోవున్న చిల్లికుండను నెత్తిపై పెట్టుకొని ఆ చుక్కా చుక్కల నీళ్ళతో బాప్తిస్మమనే దివ్యస్నానముతో ప్రక్షాళన చేసుకుంటూ యోర్దాను నదీ తీరానికి వచ్చి ఇశ్రాయేలీయులలోని పరిసయ్యులు, సద్దూకయ్యులకు, అనేక ప్రజలకు బాప్తిస్మం ఇచ్చాడని వాక్యం స్పష్టీకరించుచున్నది. (మత్తయి: 3:7)

భారతదేశ సంస్కృతిలో గురువును దేవుడుగా చూస్తాం. ప్రస్తుతాంశం యేసు క్రీస్తు వార్ని గురించి శిష్యులను గూర్చి. ఇక్కడ గురువును సత్యమును బోధించువాడుగాను, శిష్యులను అజ్ఞానం నుండి వెలుగులోనికి నడిపించే వారుగాను, చూస్తాం. అలాగే శిష్యులకు కావలసింది వినయ, విధేయతలను గురుతర విశ్వాసమును కాపరిని దైవకుమారునిగా ఆరాధిస్తారు. ఆ విధంగానే బైబుల్ గ్రంథంలో మంచి కాపరి తన గొర్రె కొరకు ప్రాణము అర్పించుతాడనే వాక్యాన్ని చూస్తాం. ఈ పదాలు అర్థం కాకపోవచ్చు హేళన చేసుకోవచ్చు, కాని దీని అంతరార్థం ఏమనగా మంచికాపరి అనగా సృష్టికర్తను మన సంరక్షుడుగాను, ప్రజలను గొర్రెలు/గొర్రెపిల్లలుగాను వర్ణింపబడిందని గమనార్హం. యోహాను అతని శిష్యులలో ఇద్దరితో ఆ దారినీ నడచుచున్న యేసుక్రీస్తు వైపు చూచి – ఇదిగో దేవుని గొర్రెపిల్ల అని చెప్పాడు (యోహాను 1:35). గొర్రెలకు మేకలకు స్వాభావిక భేదం ఉంది. గొర్రెలు తలవంచుకుని మంద కాపరిని అనుకరిస్తాయి. కాని మేకలు తలదించుకోవు, చెట్లకొమ్మలపైనున్న ఆకులను తినుటకు తల ఎత్తుతాయి. యోహాను – యేసుక్రీస్తును గొర్రెపిల్లగా శిష్యులతో పోల్చిచెప్పారు. పరిసయ్యులు, శాస్త్రులనే యాజకులు కలసి యేసుక్రీస్తుకు అన్యాయపు తీర్పు ద్వారా శిలువ అనే మరణ శాసనాన్ని గవర్నర్ పిలాతుచే విధించారు. ఆ పరిస్థితులలో కూడా ప్రభువు దౌర్జన్యమునొంది, బాధ పొందినా ఆయన నోరు తెరవలేదు. వధకు తేబడిన గొర్రెపిల్లవలెను, వధ వద్దకు ఉన్ని కత్తిరింపబడటకు వెళ్ళు గొర్రెవలె మౌనంగా నుండి పల్లెత్తి ఒక్క మాటైనా మాట్లాడలేదు, వినయంగా వున్నాడు. ఆయనను నరికి సజీవులుండు లోకం నుండి తొలగించారు. ఈ సాదృశ్యాన్ని యెషయా ప్రవక్త క్రీ.పూ. సుమారు 740లోనే ప్రవచించాడు. దీనినే 'మంచికాపరి తన గొర్రెల కొరకు ప్రాణం అర్పించును' అన్నట్లు యేసుక్రీస్తు ప్రాణం అర్పించాడు. (యెషయా 53:5-8).



యేసుక్రీస్తు చెప్పినట్లే పునురుత్థానుడైన తదుపరి ఆయన తొలుత మగ్ధలేనే అనే మర్థాల ప్రాంత నివాసి అయిన మరియకు దర్శనమిచ్చాడు. తదుపరి ఎమ్మాయి అనే గ్రామానికి వెళ్ళుచున్న వారికి మారు రూపములో కనిపించాడు. తదుపరి యేసుక్రీస్తు శిష్యులు ప్రాణభయముతో తలుపులు వేసుకొని వున్న వారి మధ్యకు వచ్చి 'మీకు సమాధానం కలుగును గాక' అని దర్శనమిచ్చాడు. అయితే పండ్రెండు మంది శిష్యులైన ఒకరిలో దిదుమ అనే తోమా వారితో లేడు, గనుక తక్కిన శిష్యులు-వారు ప్రభువును చూచామని అతనితో చెప్పారు, అయితే అతను-నేను ఆయిన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనని వారితో చెప్పాడు.

ఎనిమిది దినముల తరువాత ఆయన మరల శిష్యులందరు మేడ గదిలో తలుపులు వేసి ఉన్నప్పుడు ఆయన నిలిచి – తోమాను చూసి, నీ వేలు ఇటు చాచి నా చేతులు చూడు, నీ చెయ్యి నా పక్కలో ఉంచి అవిశ్వాసివికాక విశ్వాసివై యుండుమనగా... అందుకు తోమా –'నా ప్రభువా, నా దేవా' అన్నాడు. యేసువానితో-నీవు 'నన్ను చూసి నమ్మావు' కానీ, 'చూడక నమ్మిన వారు మరి ధన్యులన్నాడు'. (యోహాను 21:24-29).

ఆ తోమా అపోస్తలుడు గా క్రీస్తుశిష్యులలో ప్రత్యేకత పొందాడు. తోమా క్రీస్తు సువార్త కొరకు ఆగ్నేయ భూభాగంలో సేవలు చేశాడు ముఖ్యంగా కేరళ (మలబారు) చివరికి తమిళనాడులోని చెన్నైలో గుహలో ప్రార్థిస్తుండగా దుండగులు బల్లెపు శూలాలతో పొడిచి హత్య గావించడం జరిగింది. సేవాపరిమళాలు వ్యాపింప చేశాడు. వారి సేవాఫలితమే ప్రస్తుతం భారత్‌లో విద్య, వైద్యం సేవలు వ్యాపించాయి. ఆయన సేవలకు భారతదేశ ప్రభుత్వం గౌరవిస్తూ 1964 డిసెంబరు 2న తేదీన 15 పైసల స్టాంపు విడుదల చేసిన విషయం ముదావహం.

– కోట బిపిన్ చంద్రపాల్

బిజినెస్ రీల్

టాటా సన్స్ ఐపీవో గడువు మిస్

రిజిస్ట్రేషన్ రద్దయ్యేవరకూ కార్యకలాపాలకు ఓకే



ముంబై: ప్రయివేట్ రంగ దిగ్గజం టాటా సన్స్ పబ్లిక్ ఇష్యూ చేపట్టవలసిన గడువు ముగియడంతో తాజాగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ అంశంపై స్పందించారు. రిజిస్ట్రేషన్ రద్దయ్యేవరకూ కంపెనీ కార్యకలాపాలు నిర్వహించుకునే వీలున్నట్లు తెలియజేశారు. టాటా సన్స్‌సహా.. కొన్ని సంస్థలను ఆర్‌బీఐ ఈ ఏడాది సెప్టెంబర్ 30లోగా స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్‌కు ఆదేశించింది. అయితే డైవర్సిఫైడ్ దిగ్గజం టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ కీలక ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ(సీఐసీ) రిజిస్ట్రేషన్‌ను అప్పగించేందుకు గతేడాది ఆర్‌బీఐకు దరఖాస్తు చేసింది. తద్వారా తప్పనిసరి లిస్టింగ్‌ను తప్పించుకుకోనుంది. కాగా.. ఆర్‌బీఐ ఈ దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవలసి ఉంది. ఇప్పటికే అప్పర్ లేయర్ ఎన్‌బీఎఫ్‌సీలుగా గుర్తింపు పొందిన 15 సంస్థలను సెప్టెంబర్ 30లోగా ఐపీవో చేపట్టమంటూ ఆదేశించింది. టాటా సన్స్‌మినహా మిగిలిన కంపెనీలు నిబంధనలను పాటించాయి. కంపెనీ లిస్టయితే 18 శాతం వాటాతో అతిపెద్ద వాటాదారుగా నిలుస్తున్న షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్ లబ్ధి పొందనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

విదేశీ రుణం 747 బిలియన్ డాలర్లు



ముంబై: భారత్ విదేశీ రుణ భారం (ఎక్స్‌టర్నల్ డెట్) 2025 జూన్ నాటికి 747.2 బిలియన్ డాలర్లకు చేరింది. 2025 మార్చి నుంచి 11.2 బిలియన్ డాలర్లు పెరిగింది. జీడీపీలో విదేశీ రుణ భారం నిష్పత్తి మాత్రం 2025 మార్చి నాటికి ఉన్న 19.1 శాతం నుంచి 18.9 శాతానికి తగ్గినట్లు ఆర్‌బీఐ విడుదల చేసిన డేటా తెలియజేస్తోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ క్షీణించడం విదేశీ రుణ భారం అధికంగా పెరగడానికి దారితీసింది. ఈ ఏడాది మార్చి చివరి నుంచి జూన్ చివరికి రూపాయి మారకం విలువ ప్రభావాన్ని మినహాయించి చూస్తే నికరంగా పెరిగిన విదేశీ రుణ భారం 6.2 బిలియన్ డాలర్లుగానే ఉంది. మొత్తం విదేశీ రుణ భారంలో స్వల్పకాల రుణం 18.3 శాతం నుంచి 18.1 శాతానికి తగ్గింది. మొత్తం విదేశీ రుణ భారంలో డాలర్ రూపంలో తీసుకున్నది 53.8 శాతంగా ఉంది. రూపాయి మారకంలో రుణ భారం 30.6 శాతం, యెన్ రూపంలో 6.6 శాతం, సింగపూర్ డాలర్ రూపంలో 4.6 శాతం, యూరో మారకం రూపంలో 3.5 శాతం చొప్పున ఉంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

2-10-2025

విశాఖ	520-00
చిత్తూరు	543-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	530-00
విజయవాడ	525-00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	500-00
వరంగల్	502-00
రిటైల్ ధర	5.60

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TATAMOTORS	718.00	5.56
SHRIRAMFIN	647.90	5.16
KOTAKBANK	2,067.70	3.76
TRENT	4,843.00	3.54
ADANIENT	2,594.30	3.53

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
BAJFINANCE	987.35	-1.16
SBIN	865.15	-0.84
ULTRACEMCO	12,125.00	-0.79
TATASTEEL	167.56	-0.72
BAJAJ& AUTO	8,616.00	-0.72

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	8,499
ఎన్ఎస్ఈ	9,9,744
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,47,336
ఎఫ్ఐఐ	- 1,605
డీఐఐ	+ 2,916

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	61.78	$ 62.37
బ్రెంట్	65.43	$ 66.03

మళ్లీ ముకేశ్ నంబర్ వన్!

- దేశీ కుబేరుల జాబితాలో ఆధిపత్యం
- గౌతమ్ అదానీకి రెండో ర్యాంక్
- ఎంఃఐఎం హురున్ 2025 నివేదిక వెల్లడి



ముంబై: డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ మరోసారి దేశంలోకెల్లా ధనవంతుడిగా నిలిచారు. 2025 ఎం3ఎం హురున్ ఇండియా బిలియనీర్ జాబితా ప్రకారం అంబానీ సంపద 6 శాతం క్షీణించి రూ. 9.55 లక్షల కోట్లకు చేరింది. అయినప్పటికీ 2025లో దేశీయంగా అపర కుబేరుడిగా అవతరించారు. దీంతో అదానీ గ్రూప్ చీఫ్ గౌతమ్ అదానీ రూ. 8.14 లక్షల కోట్ల సంపదతో దేశీ బిలియనీర్లలో రెండో ర్యాంకుకు పరిమితమయ్యారు. గతేడాది అదానీ సంపద 95 శాతం జంప్‌చేసి రూ. 11.6 లక్షల కోట్లను తాకడంతో అంబానీని అధిగమిస్తూ టాప్ చెయిర్‌ను పొందిన సంగతి తెలిసిందే. నిజానికి యూఎస్ షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్ షేర్లు పతనమైనప్పటికీ తిరిగి నష్టాలు రికవర్ అయ్యాయి. కాగా.. తొలిసారి హెచ్‌సీఎల్ గ్రూప్ రోష్నీ నాడార్ మల్హోత్రా టాప్-3లో చోటు సాధించారు. రూ. 2.84 లక్షల కోట్ల సంపదతో మూడో ర్యాంకులో నిలవగా.. సైరస్ పూనావాలా, ఆయన కుటుంబం రూ. 2.46 లక్షల కోట్లతో నాలుగో ర్యాంకులో కొనసాగుతున్నారు. ఈ బాటలో కుమార మంగళం బిర్లా రూ. 2.32 లక్షల కోట్ల సంపదతో ఐదో ర్యాంకులో నిలిచారు. నీరజ్ బజాజ్, ఆయన కుటుంబం సంపద 43 శాతం జంప్‌చేసి రూ. 2.33 లక్షల కోట్లకు చేరడం ద్వారా నాలుగు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంకుకు చేరుకున్నారు.

దేశ జీడీపీలో

హురున్ జాబితాలో చోటుచేసుకున్న బిలియనీర్ల ఉమ్మడి సంపద రూ. 167 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది దేశ జీడీపీలో దాదాపు సగానికి సమానం. జాబితాలో రూ. 1,000 కోట్ల సంపదతో 1,687 మంది వ్యక్తులు స్థానం పొందగా.. ఈ సంఖ్య 284 పెరిగింది. వీరిలో 148 కొత్తగా చోటు సాధించారు. గత రెండేళ్లుగా భారత్‌లో ప్రతీ వారం ఒక బిలియనీర్ ఆవిర్భవిస్తున్నట్లు హురున్ పేర్కొంది. దీంతో జాబితాలో చోటు పొందినవారి ద్వారా ప్రస్తుతం రోజుకి రూ. 1,991 కోట్ల సంపద జమవుతున్నట్లు తెలియజేసింది. కాగా.. పెర్‌ప్లెక్సిటీ వ్యవస్థాపకుడు 31 ఏళ్ల అరవింద్ శ్రీనివాస్ రూ. 21,190 కోట్లతో జాబితాలో స్థానాన్ని పొందారు. తద్వారా యువ బిలియనీర్‌గా నిలిచారు. యువ బిలియనీర్లలో ఓయో వ్యవస్థాపకుడు 31 ఏళ్ల రితేష్ అగర్వాల్ సైతం రూ. 14,400 కోట్ల నెట్‌వర్త్‌తో పిన్న వయస్కుడిగా జాబితాలో చోటు సాధించారు.

జెప్టో వ్యవస్థాపకులకు చోటు

హురున్ తాజా జాబితాలో ఈకామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో సహవ్యవస్థాపకులు 23 ఏళ్ల ఆదిత్ పాలిచా, 22 ఏళ్ల కైవల్య వోహ్రా చోటు సంపాదించారు. బిలియనీర్లలో పిన్న వయస్కులు(జెన్ జెడ్)గా నిలిచారు. 2021లో ఏర్పాటైన జెప్టో వేగంగా వృద్ధి చెందడంతో వోహ్రా సంపద రూ. 4,480 కోట్లకు చేరగా, పాలిచా నెట్‌వర్త్ రూ. 5,380 కోట్లను తాకింది. కంపెనీ విలువ 5.9 బిలియన్ డాలర్లకు చేరింది. రూ. 1,140 కోట్ల సంపదతో ఎస్‌జీ ఫిన్‌సర్వ్ వ్యవస్థాపకుడు రోహన్ గుప్తా, ఆయన కుటుంబం సైతం చోటు సాధించారు.

బాలీవుడ్ స్టార్స్ జోరు

జాబితాలో షారుక్, జూహీ, హృతిక్, అమితాబ్

రూ. 12,490 కోట్ల సంపదతో బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్ ఖాన్‌కు ఎలైట్ బిలియనీర్ జాబితాలో చోటు లభించింది. షారుక్‌తోపాటు, ఆయన కుటుంబం నిర్వహిస్తున్న రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఐపీఎల్ ఫ్రాంచైజీసహా, ఆల్కహాల్ కంపెనీలలో వాటాలు తదితర విభిన్న బిజినెస్‌లు కలిగి ఉంది. 2025 ఎం3ఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్‌లో బాలీవుడ్ నటి జూహీ చావ్లాకు సైతం చోటు లభించింది. పలు సినిమాలలో షారుక్‌కు సహనటికావడంతోపాటు.. కోల్‌కతా నైట్ రైడర్స్ క్రికెట్ టీమ్‌కు బిజినెస్ భాగస్వామిగా వ్యవహరిస్తున్న జూహీ సంపద రూ. 7,790 కోట్లుగా నమోదైంది. సెలబ్రిటీల జాబితాలో జూహీ, ఆమె కుటుంబం ద్వితీయ ర్యాంకును కైవసం చేసుకుంది.

హెచ్‌ఆర్‌ఎక్స్ బ్రాండ్‌తో లైఫ్‌స్టైల్, ఫిట్‌నెస్ ప్రొడక్టులు, బిజినెస్‌లు నిర్వహిస్తున్న బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ రూ. 2,160 కోట్ల నెట్‌వర్త్‌తో మూడో ర్యాంకులో నిలిచారు. రూ. 1,880 కోట్ల సంపదతో ధర్మ ప్రొడక్షన్స్ అధినేత, బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు కరణ్ జోహార్, రూ. 1,630 కోట్ల నెట్‌వర్త్‌తో వెటరన్ బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్ సైతం జాబితాలో చోటు సాధించారు.

స్టాక్ మార్కెట్‌పై కుటుంబాల ఆసక్తి

- సెక్యూరిటీలలో 10 శాతం ఇన్వెస్ట్‌మెంట్స్
- సెబీ సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ: దేశీయంగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడులపట్ల కుటుంబాలలో ఆసక్తి కనిపిస్తున్నట్లు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ చేపట్టిన సర్వే పేర్కొంది. కుటుంబ ఆదాయాలలో 10 శాతం సెక్యూరిటీలలో ఇన్వెస్ట్ చేస్తున్నట్లు తెలియజేసింది. కుటుంబీకులలో 63 శాతం కనీసం ఒక మార్కెట్ ప్రొడక్ట్‌పై అవగాహన ఉన్నట్లు సెబీ ఇన్వెస్టర్ల సర్వే వెల్లడించింది. సెక్యూరిటీలలో పట్టణ ప్రాంతాల నుంచి 15 శాతం పార్టిసిపేషన్ కనిపించగా.. గ్రామీణ ప్రాంతాలలో 6 శాతమే పెట్టుబడులు నమోదయ్యాయి.

రాష్ట్రాలలో 20.7 శాతం వాటాతో ఢిల్లీ ఆధిపత్యంవహించగా.. 15.4 శాతం కుటుంబాల పార్టిసిపేషన్‌తో గుజరాత్ తదుపరి ర్యాంకులో నిలిచింది. అయితే 36 శాతంమంది ఇన్వెస్టర్లకు మాత్రమే సెక్యూరిటీ మార్కెట్లపట్ల ఓమాదిరి అవగాహన ఉన్నట్లు సర్వే తెలియజేసింది. దీంతో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ విస్తరించవలసిన అవసరం ఉన్నట్లు అభిప్రాయపడింది.

పెట్టుబడి రక్షణకే ఓటు

సెబీ తాజా సర్వే ప్రకారం 80 శాతం కుటుంబీకులు అధిక రిటర్నులకంటే పెట్టుబడి పరిరక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నారు. వెరసి వివిధ వయసులవారు రిస్క్ తీసుకోవడంలో విముఖత చూపుతున్నట్లు సర్వే తెలియజేసింది. నిజానికి జెన్‌జెడ్ కుటుంబీకులలోనూ 79 శాతంమంది రిస్కులకు వెనకాడుతున్నట్లు పేర్కొంది. ప్రధానంగా ఫైనాన్షియల్ ప్రొడక్టులలో క్లిష్టత, అవగాహనాలేమి, విశ్వాసరాహిత్యం, నష్టాల భయం వంటి అంశాలు అధికశాతం మందిలో పెట్టుబడులకు అడ్డుతగులుతున్నట్లు వివరించింది. దేశీ మ్యూచువల్ ఫండ్ అసోసియేషన్(యాంఫీ)తోపాటు.. ఎన్ఎస్ఈ, బీఎస్ఈ, ఎన్ఎస్‌డీఎల్, సీడీఎస్ఎల్ తదితర మార్కెట్ ఇన్‌ఫ్రా సంస్థల సహకారంతో సెబీ ఇన్వెస్టర్ల సర్వే చేపట్టింది. సుమారు 400 పట్టణాలలోని 90,000 కుటుంబాలు, 1,000 గ్రామాలలో సర్వే నిర్వహించింది.

జీఎస్‌టీ సంస్కరణలు వృద్ధిని బలపరుస్తాయ్

- వ్యాపార నిర్వహణ సులభతరమవుతుంది
- ఆర్‌బీఐ బులెటిన్ అభిప్రాయం



ముంబై: భారత ఆర్థిక వ్యవస్థపై జీఎస్‌టీ తాజా సంస్కరణలు సానుకూల ప్రభావం చూపిస్తాయని ఆర్‌బీఐ బులెటిన్ అభిప్రాయపడింది. వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తుందని, రిటైల్ ధరలు దిగొస్తాయని, వినియోగం బలపడుతుందని పేర్కొంది. అమెరికా విధించిన ప్రతీకార సుంకాలతో అనిశ్చితులు ఏర్పడినట్లు తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ క్వార్టర్‌లో (క్యూ1) జీడీపీ వృద్ధి ఐదు త్రైమాసికాల గరిష్ట స్థాయికి చేరి తన బలాన్ని చాటినట్టు పేర్కొంది. రిటైల్ ద్రవ్యోల్బణం గత నెలలో స్వల్పంగా పెరిగినప్పటికీ ఆర్‌బీఐ లక్ష్యానికంటే ఎంతో దిగువనే ఉన్నట్టు గుర్తు చేసింది. వ్యవస్థలో లిక్విడిటీ (నగదు లభ్యత) మిగులు ఉన్నట్టు తెలిపింది. క్యూ1లో కరెంట్ ఖాతా లోటు గతేడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే మోస్తరు స్థాయికి చేరినట్టు, సేవల ఎగుమతులు బలంగా ఉండడం, రెమిటెన్స్‌లు (విదేశాల నుంచి నగదు బదిలీలు) ఇందుకు సాయపడినట్టు బులెటిన్‌లో పేర్కొంది. జీఎస్‌టీ తాజా సంస్కరణలు చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు, జీఎస్‌టీలపై నిబంధనల అమలు భారాన్ని తగ్గిస్తుందని, పన్ను నిబంధనల అమలును పెంచుతుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌ల నుంచి 45 శాతం ఎగుమతులకు మినహాయింపు కల్పించడాన్ని ప్రస్తావించింది. సుంకాల ప్రభావం రంగాలవారీగా ఉండొచ్చని పేర్కొంది. వాణిజ్య అనిశ్చితులు నెలకొన్నప్పటికీ ఎగుమతులు బలంగా ఉండడాన్ని గుర్తు చేసింది. తయారీ, సేవల రంగాల పనితీరు దశాబ్ద గరిష్టానికి చేరినట్టు తెలిపింది.

సెప్టెంబర్‌లో నీరసించిన తయారీ రంగం

- నాలుగు నెలల కనిష్టానికి తగ్గిన కార్యకలాపాలు
- పీఎంఐ 57.7 శాతానికి పరిమితం



న్యూఢిల్లీ: తయారీ రంగంలో కార్యకలాపాలు సెప్టెంబర్ నెలలో నెమ్మదించాయి. హెచ్ఎస్‌బీసీ ఇండియా తయారీ రంగం పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 57.7 పాయింట్లకు తగ్గింది. ఆగస్ట్ నెలలో 59.3 పాయింట్లుగా ఉండడం గమనార్హం. సాధారణంగా 50 పాయింట్లకు పైన నమోదైతే కార్యకలాపాల విస్తరణగా, అంతకులోపు బలహీనతగా పరిగణిస్తారు. సెప్టెంబర్ నెలలో తయారీ కార్యకలాపాలు కొంత నెమ్మదించినప్పటికీ, దీర్ఘకాల సగటుకు ఎగువనే ఉన్నట్టు హెచ్ఎస్‌బీసీ ఇండియా ముఖ్య ఆర్థికవేత్త ప్రంజుల్ భండారీ తెలిపారు. సెప్టెంబర్ త్రైమాసికం చివర్లో అంతర్జాతీయ ఆర్డర్లు రాక పుంజుకున్నట్టు ఈ సర్వే నివేదిక తెలిపింది. ఆసియా, యూరప్, అమెరికా, మధ్యప్రాచ్యం నుంచి ఆర్డర్లలో పురోగతి ఉన్నట్టు పేర్కొంది. తయారీ వ్యయాలతో పాటు విక్రయ ధరలు సైతం సెప్టెంబర్‌లో పెరిగినట్టు వెల్లడించింది. రానున్న 12 నెలల కాలానికి సంబంధించి ఉత్పత్తి అంచనాల పరంగా భారత కంపెనీలు ఆశావహంగానే ఉన్నట్టు తెలిపింది. జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో ఉత్పత్తి పెంపు పట్ల విశ్వాసంతో ఉన్నట్టు పేర్కొంది.

ఆర్ఆర్ కేబల్ వాలీబాల్ లీగ్ భాగస్వామిగా పారగాన్ ఇకెన్

న్యూఢిల్లీ: ఆర్ఆర్ కేబల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ నాలుగో సీజన్‌కి సంబంధించి అఫీషియల్ పార్ట్‌నర్‌గా తమ ఇకెన్ బ్రాండ్ జట్టు కట్టినట్లు పారగాన్ ఫుట్‌వేర్ వెల్లడించింది. హైదరాబాద్‌లో అక్టోబర్ 2 నుంచి 26 వరకు జరిగే ఈ టోర్నమెంట్లో 10 జట్లు పోటీపడనున్నాయి. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో తెలుగు సహా కొన్ని ప్రాంతీయ భాషల్లో ఈ మ్యాచ్‌లు ప్రసారం అవుతాయి. దీనితో తమ ఇకెన్ బ్రాండ్‌కి విస్తృతంగా గుర్తింపు లభించగలదని పారగాన్ ఈవీపీ సచిన్ జోసెఫ్ పేర్కొన్నారు. దిగ్గజ బ్రాండ్‌ల భాగస్వామ్యంతో నిర్వహించబోయే టోర్నమెంట్ భారీ స్థాయిలో ఉండబోతోందని ఆర్ఆర్ కేబల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ సీఈవో జాయ్ భట్టాచార్య తెలిపారు.

రిలయన్స్ డిజిటల్ ఎలక్ట్రానిక్స్ పండగ

ముంబై: రిలయన్స్ డిజిటల్ 'ఫెస్టివల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్' పేరుతో విక్రయ కార్యక్రమాన్ని చేపట్టింది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులపై అద్భుతమైన ఆఫర్లు, తగ్గింపులు ఇస్తున్నట్టు ప్రకటించింది. ఎంపిక చేసిన ఉత్పత్తులను తగ్గించిన జీఎస్‌టీ రేట్లపై విక్రయిస్తున్నట్టు, అలాగే ప్రముఖ బ్యాంక్ కార్డులపై రూ.15,000 తక్షణ డిస్కౌంట్ ఇస్తున్నట్టు తెలిపింది. అన్ని రిలయన్స్ డిజిటల్ స్టోర్లు, మైజియో స్టోర్లు, జియోమార్ట్ డిజిటల్ స్టోర్లు, రిలయన్స్‌డిజిటల్ డాట్ ఇన్ పోర్టల్‌పై కొనుగోళ్లకు అక్టోబర్ 25 వరకు ఆఫర్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. ఐఫోన్ 16ఇ ఫోన్‌ను రూ.44,990కు, తోషిబా 65 అంగుళాల క్యూఎల్ఈడీ టీవీని రూ.45,990కు, ఒక టన్ను 3స్టార్ స్ప్లిట్ ఏసీలను రూ.17,990 నుంచి, టాప్ లోడింగ్ వాషింగ్ మెషిన్లను రూ.10,990 ధరల నుంచి విక్రయిస్తున్నట్టు తెలిపింది.

సెబీ చెంతకు 6 కంపెనీలు

- జాబితాలో విశ్వరాజ్ ఎన్విరాన్‌మెంట్
- కామ్‌టెల్ నెట్‌వర్క్స్, శంకేష్ జ్యువెలర్స్
- ప్రీమియర్ ఇండస్ట్రియల్, సీఎస్ఎం టెక్
- గౌడియం ఐవీఎఫ్ అండ్ విమెన్ హెల్త్

కొత్త కేలండర్ ఏడాదిలో సెకండరీ మార్కెట్లను ఓవర్‌టేక్ చేస్తూ చెలరేగుతున్న ప్రైమరీ మార్కెట్లు ఈ నెల (అక్టోబర్)లోనూ మరింత దూకుడు చూపనున్నాయి. శుక్రవారం(3న) వియ్‌వర్క్ ఇండియా ఐపీవో ప్రారంభంకానుండగా.. వచ్చే వారం దిగ్గజాలు టాటా క్యాపిటల్, ఎల్‌జీఎలక్ట్రానిక్స్ ఐపీవోలు ప్రారంభంకానున్నాయి. ఈ బాటలో మరో 6 కంపెనీలు నిధుల సమీకరణ బాట పట్టాయి. వివరాలు చూద్దాం..



ఐపీవో స్ట్రీట్

న్యూఢిల్లీ: కొద్ది నెలలుగా ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్న ప్రైమరీ మార్కెట్ల ప్రభావంతో తాజాగా 6 కంపెనీలు ఐపీవోకు అనుమతించమంటూ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేశాయి. ఈ జాబితాలో విశ్వరాజ్ ఎన్విరాన్‌మెంట్, గౌడియం ఐవీఎఫ్ అండ్ విమెన్ హెల్త్, కామ్‌టెల్ నెట్‌వర్క్స్, శంకేష్ జ్యువెలర్స్, ప్రీమియర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్, సీఎస్ఎం టెక్నాలజీస్ చేరాయి.

రూ. 2,250 కోట్లపై దృష్టి

నీటి వినియోగం, వృథా నీటి నిర్వహణ సంబంధ సర్వీసులందించే విశ్వరాజ్ ఎన్విరాన్‌మెంట్ ఐపీవో ద్వారా రూ. 2,250 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా రూ. 1,250 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. అంతేకాకుండా ప్రమోటర్ సంస్థ ప్రీమియర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మరో రూ. 1,000 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ చేయనుంది. ఈక్విటీ జారీ నిధులను అనుబంధ సంస్థల రుణ చెల్లింపులతోపాటు.. మూడు కీలక ప్రాజెక్టులలో పెట్టుబడులకు వెచ్చించనుంది. కంపెనీ ప్రధానంగా పారిశ్రామిక అవసరాలకు వినియోగించేందుకు వీలుగా వృథా నీటిని శుద్ధి చేయడం తదితరాలను చేపడుతోంది. 2025 మార్చి31కల్లా రూ. 16,011 కోట్ల విలువైన ఆర్డర్‌బుక్‌ను కలిగి ఉంది. గతేడాది(2024-25) రూ. 1,759 కోట్ల ఆదాయం, రూ. 266 కోట్ల నికర లాభం ఆర్జించింది.

19 కొత్త కేంద్రాల ఏర్పాటు

ఫెర్టిలిటీ సర్వీసులందించే గౌడియం ఐవీఎఫ్ అండ్ విమెన్ హెల్త్ ఐపీవోలో భాగంగా 1.14 కోట్ల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో 95 లక్షల షేర్లను ప్రమోటర్ మనికా ఖన్నా విక్రయించనున్నారు. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 50 కోట్లు దేశవ్యాప్తంగా 19 ఐవీఎఫ్ కేంద్రాల ఏర్పాటుకు వినియోగించనుంది. మరో రూ. 20 కోట్లు రుణ చెల్లింపులకు వెచ్చించనుంది. రీప్రొడక్టివ్ టెక్నాలజీస్‌లో కంపెనీ సేవలు విస్తరించింది. జనవరిలో కంపెనీ ప్రమోటర్లు ఐపీవో ద్వారా 25.31 లక్షల షేర్లు విక్రయించేందుకు ప్రతిపాదించారు. తద్వారా తాజాగా పరిమాణాన్ని పెంచారు. ఈక్విటీ జారీని 1.83 కోట్ల షేర్ల నుంచి తగ్గించారు. కంపెనీ గతేడాది(2024-25) రూ. 71 కోట్ల ఆదాయం, రూ. 19 కోట్ల నికర లాభం ఆర్జించింది.

ఇంజినీరింగ్ సంస్థ

ఐపీవోలో భాగంగా స్పెషలైజ్‌డ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కంపెనీ కామ్‌టెల్ నెట్‌వర్క్స్ రూ. 150 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో రూ. 750 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్ విక్రయించనున్నారు. ఈక్విటీ జారీ నిధులను ప్రధానంగా రుణ చెల్లింపులకు వినియోగించనుంది. కంపెనీ ప్రధానంగా ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ తదితర రంగాలకు కీలకమైన ఇంటిగ్రేటెడ్ టెలికమ్యూనికేషన్, సెక్యూరిటీ, సేఫ్టీ సిస్టమ్స్ డిజైనింగ్, బిల్డింగ్, ఇంప్లిమెంటింగ్ చేపడుతోంది.

వైర్ తయారీ కేంద్రం

ప్రీమియర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఐపీవోలో భాగంగా 2.25 కోట్ల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో 54 లక్షల షేర్లను ప్రమోటర్ విక్రయించనున్నారు. ఈక్విటీ జారీ నిధులను మహారాష్ట్రలోని హోనడ్(ఖాలాపూర్, రాయ్‌గఢ్) వద్ద వైర్ తయారీ యూనిట్ ఏర్పాటుతోపాటు.. వాడ(పాల్గర్) తయారీ యూనిట్ విస్తరణకు వెచ్చించనుంది. కంపెనీ వెల్డింగ్ కన్జూమబుల్స్ పరిశ్రమలో వినియోగించే పౌడర్లు, వైర్ల తయారీలో ఉంది.

రుణ చెల్లింపులకు

బంగారు ఆభరణ వర్తక కంపెనీ శంకేష్ జ్యువెలర్స్ ఐపీవోలో భాగంగా 3 కోట్ల ఈక్విటీ షేర్లను కొత్తగా జారీ చేయనుంది. అంతేకాకుండా మరో కోటి షేర్లను ప్రమోటర్లు ఆఫర్ చేయనున్నారు. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 158 కోట్లు రుణ చెల్లింపులకు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు రూ. 38 కోట్లు చొప్పున కేటాయించనుంది. కంపెనీ ప్రధానంగా క్లయింట్ల అవసరాలకు తగిన విధంగా బంగారు ఆభరణాల తయారీని చేపడుతోంది.

ప్రభుత్వ సేవలు..

డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, ప్రభుత్వ సర్వీసులు(గోవ్‌టెక్), ఐటీ కన్సల్టింగ్ సర్వీసులందించే సీఎస్ఎం టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా 1.29 కోట్ల షేర్లను తాజాగా జారీ చేయనుంది. తద్వారా భువనేశ్వర్ కంపెనీ రూ. 150 కోట్లు సమీకరించనుంది. నిధులను వృద్ధి, టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టత, రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. 1998లో సైబర్‌టెక్ సాఫ్ట్‌వేర్ అండ్ మల్టీమీడియాగా ప్రారంభమైన కంపెనీ 2014లో సీఎస్ఎం టెక్నాలజీస్‌గా అవతరించింది. ప్రధానంగా ప్రభుత్వాలు, పీఎస్‌యూలకు సర్వీసులు సమకూర్చే కంపెనీ పలు దేశాలలో అనుబంధ సంస్థలను నిర్వహిస్తోంది. గతేడాది(2024-25) రూ. 199 కోట్ల ఆదాయం, రూ. 14 కోట్ల నికర లాభం ఆర్జించింది.

పసిడి మరో కొత్త రికార్డు

ఢిల్లీలో రూ.1,21,000



న్యూఢిల్లీ: పసిడి ధరల పెరుగుదల కొనసాగుతోంది. గురువారం సైతం ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత పసిడి 10 గ్రాములకు రూ.1,100 పెరిగి మరో కొత్త జీవితకాల గరిష్ట స్థాయి రూ.1,21,000ను నమోదు చేసింది. వెండి ధర కిలోకి రూ.1,50,500 వద్ద ఫ్లాట్‌గా ట్రేడయ్యింది. అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ కావడం పసిడి ధరలపై ప్రభావం చూపించింది. అమెరికా లేబర్ మార్కెట్‌లో బలహీనత నేపథ్యంలో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు మద్దతునిచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు ఒక శాతానికి పైగా పెరిగి 3,895 డాలర్లకు చేరింది.

రాంకీ ఇన్‌ఫ్రా సీఈవోగా సునీల్ నాయర్


హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సీఈవోగా సునీల్ ఎస్ నాయర్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా శ్రవంత్ రాయపూడి నియమితులయ్యారు. గవర్నెన్స్‌ని పటిష్టం చేసుకునేందుకు, తదుపరి దశ వృద్ధి సాధనకు ఇది దోహదపడుతుందని సంస్థ తెలిపింది. అక్టోబర్ 1 నుంచి ఈ నియామకాలు అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈపీసీ, ఎనర్జీ తదితర విభాగాల్లో నాయర్‌కి దాదాపు మూడు దశాబ్దాల అనుభవం ఉంది. అటు రాయపూడికి విలీనాలు.. కొనుగోళ్లు, కార్పొరేట్ ఫైనాన్స్ వంటి విభాగాల్లో అపార అనుభవం ఉంది.

మిచెల్ మార్ష్ మెరుపులు


మిచెల్ మార్ష్

- 43 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 85
- తొలి టి20లో న్యూజిలాండ్‌పై ఆస్ట్రేలియా విజయం
- 16.3 ఓవర్లలో 182 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన ఆసీస్
- టిమ్ రాబిన్‌సన్ సెంచరీ వృథా

మౌంట్ మాంగనీ (న్యూజిలాండ్): కెప్టెన్ మిచెల్ మార్ష్ (43 బంతుల్లో 85; 9 ఫోర్లు, 5 సిక్స్‌లు) మెరిపించడంతో... న్యూజిలాండ్‌తో తొలి టి20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల చాపెల్–హ్యాడ్లీ సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో... టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. టిమ్ రాబిన్‌సన్ (66 బంతుల్లో 106 నాటౌట్; 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) కెరీర్‌లో తొలి సెంచరీతో చెలరేగగా... డారిల్ మిచెల్ (23 బంతుల్లో 34; 3 ఫోర్లు, 1 సిక్స్), బెవాన్ జాకబ్స్ (20) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. టిమ్ సీఫెర్ట్ (4), డెవాన్ కాన్వే (1), మార్క్ చాప్‌మన్ (0) విఫలమవడంతో రెండు ఓవర్లు కూడా ముగియక ముందే న్యూజిలాండ్ జట్టు 6/3తో నిలిచింది. ఈ దశలో మిచెల్ అండగా... రాబిన్‌సన్ విజృంభించాడు. ఆసీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టాడు. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన అతడు క్రీజులో కుదురుకున్నాక భారీ షాట్‌లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో రాబిన్‌సన్ 31 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. స్పిన్నర్ల రంగప్రవేశంతో స్కోరు వేగం మందగించగా... నాలుగో వికెట్‌కు మిచెల్‌తో కలిసి రాబిన్‌సన్ 55 బంతుల్లో 92 పరుగులు జోడించాడు. ఆ తర్వాత జాకబ్స్‌తో ఐదో వికెట్‌కు 47 బంతుల్లో 64 పరుగులు జతచేశాడు. చివరి ఓవర్‌లో సిక్స్‌తో రాబిన్‌సన్ తన కెరీర్‌లో తొలి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆసీస్ బౌలర్లలో బెన్ డ్వార్‌షుయ్ 2 వికెట్లు తీశాడు. అనంతరం లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా 16.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 185 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మార్ష్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులకు బౌండరీలు బాదిన అతడు... ఆఖరి వరకు అదే ఊపు కొనసాగించాడు. మరో ఎండ్ నుంచి ట్రావిస్ హెడ్ (18 బంతుల్లో 31; 6 ఫోర్లు) కూడా ఎడాపెడా బౌండరీలు బాదడు. ఈ జంట తొలి వికెట్‌కు 5.3 ఓవర్లలోనే 67 పరుగులు జోడించడంతో ఆసీస్‌కు శుభారంభం దక్కింది. హెడ్ అవుటైనా... మాథ్యూ షార్ట్ (18 బంతుల్లో 29, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) దంచికొట్టడంతో ఆసీస్ వేగం కొనసాగింది. 23 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న మార్ష్ రెండో వికెట్‌కు షార్ట్‌తో కలిసి 68 పరుగులు జోడించాడు. దీంతో ఛేదన సులువు కాగా... మొత్తంగా ఈ మ్యాచ్‌లో ఆసీస్ 20 ఫోర్లు, 9 సిక్స్‌లతో 21 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఇరు జట్ల మధ్య శుక్రవారం రెండో టి20 జరగనుంది.


టిమ్ రాబిన్‌సన్


వైభవ్ సూర్యవంశీ


వేదాంత్

వైభవ్ వీరబాదుడు

- 86 బంతుల్లో 9 ఫోర్లు, 8 సిక్స్‌లతో 113
- వేదాంత్ సూపర్ సెంచరీ
- భారత్ అండర్–19 తొలి ఇన్నింగ్స్ 81.3 ఓవర్లలో 428 ఆలౌట్

బ్రిస్బేన్: యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (86 బంతుల్లో 113; 9 ఫోర్లు, 8 సిక్స్‌లు) వీరవిహారం చేయడంతో... ఆస్ట్రేలియా అండర్–19 జట్టుతో జరుగుతున్న తొలి యూత్ టెస్టులో భారత్ అండర్–19 జట్టు పట్టు బిగించింది. వైభవ్‌తో పాటు వేదాంత్ త్రివేది (192 బంతుల్లో 140; 19 ఫోర్లు) కూడా 'శత'క్కొట్టడంతో భారత జట్టు రెండో రోజు తొలి ఇన్నింగ్స్‌లో 81.3 ఓవర్లలో 428 పరుగులకు ఆలౌటైంది. ఇప్పటికే ఐపీఎల్‌లో దంచి కొట్టిన 14 ఏళ్ల వైభవ్... టెస్టును సైతం టి20 తరహాలో ఆడాడు. ఆసీస్ బౌలర్లను ఏమాత్రం ఉపేక్షించకుండా... భారీ షాట్‌లతో విరుచుకు పడ్డాడు. ఈ పర్యటనలో భాగంగా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 'క్లీన్ స్వీప్' చేసిన యంగ్ ఇండియా... యూత్ టెస్టులోనూ అదే జోరు కొనసాగించింది. అంతకుముందు తొలి రోజు మంగళవారం ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 243 పరుగులకు ఆలౌట్ కాగా... రెండో రోజు మన బ్యాటర్లు వేగంగా ఆడారు. కెప్టెన్ ఆయుశ్ మాత్రే (21), అభిజ్ఞ కుందు (26), రాహుల్ కుమార్ (23) ఎక్కువసేపు నిలవలేకపోగా... విహాన్ మల్హోత్రా (6), అంబరీశ్ (7) విఫలమయ్యారు. ఆఖర్లో ఖిలాన్ పటేల్ (49 బంతుల్లో 49; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) విలువైన పరుగులు జోడించాడు. ఆసీస్ పేసర్లను ఓ ఆటాడుకున్న వైభవ్... వేదాంత్‌తో కలిసి మూడో వికెట్‌కు 152 పరుగులు జోడించాడు. దీంతో భారత జట్టు 185 పరుగుల ఆధిక్యం సాధించింది. ఆస్ట్రేలియా బౌలర్లలో హెడెన్, విల్ మలాచుక్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్ ఆట ముగిసే సమయానికి 6 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 8 పరుగులు చేసింది. చేతిలో 9 వికెట్లు ఉన్న ఆస్ట్రేలియా జట్టు... ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 177 పరుగులు వెనుకబడి ఉంది. అలెక్స్ టర్నర్ (6 బ్యాటింగ్), స్టీవెన్ హోగన్ (1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ ఒక వికెట్ పడగొట్టాడు.


అథర్వ తైడె
యశ్ రాథోడ్

అథర్వ అజేయ సెంచరీ

- విదర్భ తొలి ఇన్నింగ్స్ 280/5
- యశ్ రాథోడ్ సెంచరీ మిస్
- రెస్ట్ాఫ్ ఇండియాతో ఇరానీ కప్ మ్యాచ్

నాగ్‌పూర్: ఓపెనర్ అథర్వ తైడె (240 బంతుల్లో 118 బ్యాటింగ్; 12 ఫోర్లు, 1 సిక్స్) అజేయ శతకంతో కదంతొక్కడంతో... రెస్టాఫ్ ఇండియాతో జరుగుతున్న ఇరానీ కప్‌లో రంజీ చాంపియన్ విదర్భ జట్టు భారీ స్కోరు దిశగా సాగుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విదర్భ... బుధవారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి 84 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 280 పరుగులు చేసింది. దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో విజేతగా నిలిచిన విదర్భ... ఇక్కడ కూడా అదే నిలకడ కొనసాగించింది. అథర్వ చక్కటి సెంచరీతో చెలరేగగా... అతడికి యశ్ రాథోడ్ (153 బంతుల్లో 91; 6 ఫోర్లు, 1 సిక్స్) విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ఒక దశలో 7 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 40 పరుగులు చేసిన విదర్భ... ఆ తర్వాత వరుసగా మూడు వికెట్లు కోల్పోయింది. అమన్ (19), ధ్రువ్ షోరే (18), దానిశ్ మాలేవర్ (0) విఫలమయ్యారు. దీంతో ఆ జట్టు 80/3తో కష్టాల్లో పడ్డట్లు కనిపించింది. ఈ సమయంలో యశ్‌తో కలిసి అథర్వ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. రెస్టాఫ్ ఇండియా ఫీల్డింగ్ తప్పిదాలను వినియోగించుకున్న ఈ జోడీ... సింగిల్స్, డబుల్స్‌తో స్ట్రయిక్ రొటేట్ చేస్తూ ముందుకు సాగింది. టీమిండియా బౌలర్ ఆకాశ్‌దీప్ వేసిన రెండో ఓవర్ తొలి బంతికే అథర్వ క్లీన్ బౌల్డ్ అయినా... అది నోబాల్ కావడంతో బతికిపోయిన అతడు ఆ తర్వాత కూడా పలుమార్లు తడబడ్డాడు. ఆకాశ్‌దీప్ బంతి బంతికి పరీక్ష పెడుతున్నా... వాటిని కాచుకున్న అథర్వ ఆ తర్వాత సాధికారికంగా ఆడాడు. జట్టుకు అత్యవసర స్థితిలో యశ్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 184 పరుగులు జోడించాడు. దీంతో విదర్భ జట్టు 264/3తో పటిష్ట స్థితికి చేరినా... ఆఖర్లో యశ్, కెప్టెన్ అక్షయ్ వాడ్కర్ (5) వెంటవెంటనే అవుటవడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇరు జట్లు సమంగా నిలిచాయి. **రెస్టాఫ్ ఇండియా బౌలర్లలో మానవ్ సుతార్ 64 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా... ఆకాశ్‌దీప్ 35 పరుగులు ఇచ్చి** 2 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. అథర్వతో పాటు యశ్ ఠాకూర్ (16 బంతుల్లో 4 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు.

స్కోరు వివరాలు

విదర్భ తొలి ఇన్నింగ్స్: అథర్వ తైడె (బ్యాటింగ్) 118; అమన్ (సి) ఇషాన్ కిషన్ (బి) ఆకాశ్‌దీప్ 19; ధ్రువ్ షోరే (బి) మానవ్ సుతార్ 18; దానిశ్ మాలేవర్ (సి) ఇషాన్ కిషన్ (బి) మానవ్ సుతార్ 0; యశ్ రాథోడ్ (సి) గుర్‌నూర్ బ్రార్ (బి) మానవ్ సుతార్ 91; అక్షయ్ వాడ్కర్ (సి) ఇషాన్ కిషన్ (బి) ఆకాశ్‌దీప్ 5; యశ్ ఠాకూర్ (బ్యాటింగ్) 4; ఎక్స్‌ట్రాలు 25; **మొత్తం (84 ఓవర్లలో 5 వికెట్లకు) 280.** వికెట్ల పతనం: 1–40, 2–80, 3–80, 4–262, 5–275. బౌలింగ్: అన్షుల్ కంబోజ్ 9–1–34–0; ఆకాశ్‌దీప్ 14–3–35–2; గుర్‌నూర్ బ్రార్ 14–4–38–0; సారాంశ్ జైన్ 24–0–89–0; మానవ్ సుతార్ 23–4–64–3.

చైనా ఓపెన్ చాంపియన్ సినెర్

కెరీర్‌లో 21వ సింగిల్స్ టైటిల్ నెగ్గిన ఇటలీ స్టార్


యానిక్ సినెర్

బీజింగ్: ఆద్యంతం ఆధిపత్యం చలాయించిన ఇటలీ టెన్నిస్ స్టార్ యానిక్ సినెర్ తన కెరీర్‌లో 21వ సింగిల్స్ టైటిల్‌ను సాధించాడు. బుధవారం ముగిసిన చైనా ఓపెన్ ఏటీపీ–500 టోర్నీలో ప్రపంచ రెండో ర్యాంకర్ సినెర్ చాంపియన్‌గా అవతరించాడు. ప్రపంచ 52వ ర్యాంకర్ లెర్నర్ టియెన్ (అమెరికా)తో జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ సినెర్ 6–2, 6–2తో గెలుపొందాడు. 72 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సినెర్ పది ఏస్‌లు సంధించడంతోపాటు ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు. ఈ ఏడాది సినెర్‌కిది మూడో టైటిల్. విజేతగా నిలిచిన సినెర్‌కు 7,51,075 డాలర్ల (రూ. 6 కోట్ల 65 లక్షలు) ప్రైజ్‌మనీతోపాటు 500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. రన్నరప్ లెర్నర్ ఖాతాలో 4,04,105 డాలర్ల (రూ. 3 కోట్ల 58 లక్షలు) ప్రైజ్‌మనీతోపాటు 300 ర్యాంకింగ్ పాయింట్లు చేరాయి.

శ్రేయస్, ప్రియాంశ్ సెంచరీలు

ఆస్ట్రేలియా 'ఎ'పై భారత్ 'ఎ' ఘనవిజయం


శ్రేయస్

కాన్పూర్: శ్రేయస్ అయ్యర్ (83 బంతుల్లో 110; 12 ఫోర్లు, 4 సిక్స్‌లు), ప్రియాంశ్ ఆర్య (84 బంతుల్లో 101; 11 ఫోర్లు, 5 సిక్స్‌లు) శతకాలతో కదంతొక్కడంతో... ఆస్ట్రేలియా 'ఎ'తో జరిగిన తొలి అనధికారిక వన్డేలో భారత్ 'ఎ' 171 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ మంగళవారమే జరగాల్సి ఉన్నా... భారీ వర్షం కారణంగా బుధవారం నిర్వహించారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 413 పరుగులు చేసింది. శ్రేయస్, ప్రియాంశ్ సెంచరీలతో విజృంభిస్తే... వికెట్ కీపర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (53 బంతుల్లో 56; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), రియాన్ పరాగ్ (42 బంతుల్లో 67; 5 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధశతకాలు సాధించారు. చివర్లో ఆయుశ్ బదోనీ (27 బంతుల్లో 50; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగి హాఫ్‌సెంచరీ చేశాడు. క్రీజులో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరూ దంచికొట్టడమే పనిగా పెట్టుకోవడంతో భారత 'ఎ' జట్టు కొండంత స్కోరు చేయగలిగింది. ఆస్ట్రేలియా బౌలర్లలో విల్ సదర్లాండ్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా 'ఎ' జట్టు 33.1 ఓవర్లలో 242 పరుగులకు ఆలౌటైంది. మెకెంజీ హార్వే (62 బంతుల్లో 68; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ విల్ సదర్లాండ్ (33 బంతుల్లో 50; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో పోరాడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో నిశాంత్ 50 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టగా... రవి బిష్ణోయ్ 49 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. అంతకు ముందు ఆస్ట్రేలియా 'ఎ'తో జరిగిన రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్టు సిరీస్‌ను భారత 'ఎ' జట్టు 1–0తో చేజిక్కించుకుంది. ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక వన్డే శుక్రవారం ఇక్కడే జరగనుంది.

మనిక ఓటమి

బీజింగ్: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) చైనా స్మాష్ టోర్నీ సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారుల పోరాటం ముగిసింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో భారత రెండో ర్యాంకర్ మనిక బత్రా 6–11, 5–11, 7–11తో ప్రపంచ రెండో ర్యాంకర్ మాన్యు వాంగ్ (చైనా) చేతిలో ఓడిపోయింది. 23 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో మనిక తన సర్వీస్‌లో 8 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 10 పాయింట్లు స్కోరు చేసింది. రెండో రౌండ్‌లో ఓడిన మనికకు 9000 డాలర్ల (రూ. 8 లక్షలు) ప్రైజ్‌మనీతోపాటు 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో భారత నంబర్‌వన్ మానవ్ ఠక్కర్ 10–12, 7–11, 14–16తో ప్రపంచ 13వ ర్యాంకర్ ఆన్ జెహున్ (దక్షిణ కొరియా) చేతిలో పరాజయం పాలయ్యాడు.



విజేత ఇనియన్

సాక్షి, గుంటూరు: జాతీయ సీనియర్ పురుషుల చెస్ చాంపియన్‌షిప్‌లో తమిళనాడు గ్రాండ్‌మాస్టర్ ఇనియన్ విజేతగా అవతరించాడు. విజ్ఞాన్ యూనివర్సిటీలో బుధవారం ముగిసిన ఈ టోర్నీలో 23 ఏళ్ల ఇనియన్ 9 పాయింట్లతో టైటిల్‌ను దక్కించుకున్నాడు. నిర్ణీత 11 రౌండ్ల తర్వాత ఇనియన్, గౌతం కృష్ణ (కేరళ) 9 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను వర్గీకరించగా... ఇనియన్ విన్నర్స్ ట్రోఫీ, గౌతం కృష్ణకు రన్నరప్ ట్రోఫీ ఖరారైంది. పీఎస్‌పీబీకి చెందిన శశికిరణ్ కృష్ణన్‌కు మూడో స్థానం లభించగా... రైల్వేస్ ప్లేయర్ ఆయుశ్ శర్మకు నాలుగో స్థానం దక్కింది. పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు (పీఎస్‌పీబీ)కు ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్ బాబు 8.5 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు. తెలంగాణకు చెందిన వేములు విఘ్నేశ్ అద్వైత్ 8.5 పాయింట్లతో ఏడో స్థానంలో, ఉప్పల ప్రణీత్ 8 పాయింట్లతో 14వ స్థానంలో నిలిచారు.

13 పతకాలతో ముగింపు


శ్రీహరి నటరాజ్

అహ్మదాబాద్: ఆసియా అక్వాటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలను భారత్ 13 పతకాలతో ముగించింది. ఓవరాల్‌గా తొమ్మిదో స్థానంలో నిలిచిన భారత్‌కు నాలుగు రజతాలు, తొమ్మిది కాంస్యాలు లభించాయి. చివరిరోజు బుధవారం భారత్ ఖాతాలో నాలుగు కాంస్య పతకాలు చేరాయి. మహిళల 400 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో భవ్య సచ్‌దేవ (4ని:26.89 సెకన్లు) మూడో స్థానంలో నిలిచింది. పురుషుల 200 మీటర్ల బటర్‌ఫ్లయ్ ఈవెంట్‌లో సజన్ ప్రకాశ్ (1ని:57.90 సెకన్లు) కాంస్యం గెల్చుకున్నాడు. పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో శ్రీహరి నటరాజ్ (55.23 సెకన్లు) కాంస్య పతకాన్ని సాధించాడు. శ్రీహరి నటరాజ్, రోహిత్ బెనెడిక్షన్, థామస్ దురై, ఆకాశ్ మణిలతో కూడిన భారత బృందం పురుషుల 4×100 మీటర్ల రిలేలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని దక్కించుకుంది. ఓవరాల్‌గా ఈ టోర్నీలో శ్రీహరి ఏకంగా ఏడు పతకాలు సాధించడం విశేషం. చైనా 49 పతకాలతో 'టాప్' ర్యాంక్‌ను అందుకోగా... 18 పతకాలతో జపాన్ రెండో స్థానంలో నిలిచింది.

జైపూర్ పింక్ పాంథర్స్ ఆరో విజయం

చెన్నై: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ ఆరో విజయం నమోదు చేసుకుంది. హరియాణా స్టీలర్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో జైపూర్ 37–36 పాయింట్ల తేడాతో గెలిచింది. జైపూర్ తరఫున సాహిల్ 7, అలీ 6 పాయింట్లు సాధించారు. స్టీలర్స్ తరఫున వినయ్ 11 పాయింట్లతో పోరాడినా సరిపోలేదు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో స్టీలర్స్ 21 రెయిడ్ పాయింట్లు సాధించగా... జైపూర్ 16 రెయిడ్ పాయింట్లకే పరిమితమైంది. అయితే ఆలౌట్ పాయింట్లు, ఎక్స్‌ట్రా పాయింట్లలో ముందంజ వేసిన పింక్ పాంథర్స్ విజయం సాధించింది. తాజా సీజన్‌లో 10 మ్యాచ్‌లాడిన జైపూర్ పింక్ పాంథర్స్ 6 విజయాలు, 4 పరాజయాలతో 12 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో ఐదో స్థానానికి చేరింది. హర్యానా స్టీలర్స్ 10 మ్యాచ్‌లో 6 గెలిచి నాలుగింట ఓడి 12 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మరో మ్యాచ్‌లో యు ముంబా 42–24 పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్‌పై గెలుపొందింది. యు ముంబా తరఫున సందీప్ కుమార్ 12 పాయింట్లతో విజృంభించగా... తలైవాస్ తరఫున అత్యధికంగా రోహిత్ గోపాల్ 7 పాయింట్లు సాధించాడు. నేడు జరిగే మ్యాచ్‌ల్లో పుణేరి పల్టన్‌తో బెంగళూరు బుల్స్... గుజరాత్ జెయింట్స్‌తో యు ముంబా తలపడతాయి.

సాక్షి ప్లస్
గురువారం। 2-10-2025

ఖతార్‌లో ఎంఎఫ్ హుస్సేన్ మ్యూజియం

నవంబర్ 28న ప్రారంభం

దోహా: ప్రముఖ భారతీయ చిత్రకారుడు మక్బూల్ ఫిదా (ఎంఎఫ్) హుస్సేన్‌కు ఖతార్‌లో అరుదైన గౌరవం దక్కనుంది. ఎంఎఫహుస్సేన్ పేరుతో ఏర్పాటుచేసిన ప్రత్యేక మ్యూజియంను నవంబర్ 28న ఖతార్ రాజధాని దోహాలో ప్రారంభించనున్నారు. ఖతార్ ఫౌండేషన్ సంస్థ 'లాహ్ వా ఖ్వాలం: ఎంఎఫ్ హుస్సేన్ మ్యూజియం'పేరుతో దీనిని ఏర్పాటుచేసింది. ఆర్ట్ అండ్ కల్చర్ ద్వారా ఎవరైనా స్ఫూర్తి పొందేందుకు, నేర్చుకునేందుకు, ఆనందంగా గడిపేందుకు ఈ మ్యూజియం వేదికగా ఉంటుందని ఖతార్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కమ్యూనిటీ వ్యవహారాలు) ఖలౌద్ అల్ అలీ మంగళవారం తెలిపారు. ఖతార్ సంస్కృతికి ఈ మ్యూజియం అదనపు హంగుగా మారుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ మ్యూజియంలో ఎంఎఫ్ హుస్సేన్ వేసిన చిత్రాలు, ఆయన జీవిత విశేషాలు పొందుపరిచినట్లు వివరించారు. అరబ్ నాగరికతపై ఎంఎఫ్ హుస్సేన్ వేసిన పెయింటింగ్స్‌లో కొన్నింటిని ఈ మ్యూజియంలో ప్రదర్శిస్తారు. మ్యూజికం అద్దాలను కూడా హుస్సేన్ తన పెయింటింగ్స్‌లో చిత్రించిన చిత్రాల స్ఫూర్తితోనే రూపొందించటం విశేషం. ఆధునిక భారతీయ చిత్రకారుల్లో ఎంఎఫ్ హుస్సేన్ ఒకరు. ఆయన బాంబే ప్రోగ్రెస్సివ్ ఆర్టిస్ట్స్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరు. ఆయన చిత్రాల్లో భారతీయ నగర, గ్రామీణ జీవితం ఉట్టిపడుతుంది. ఆయన పలు చిత్రాలకు దర్శకత్వం కూడా వహించారు. 2006లో హిందూ దేవతలు, భారత మాతను నగ్నంగా చిత్రించినందుకు ఆయనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో ఖతార్‌కు వెళ్లిపోయారు. 2010లో ఖతార్ పౌరసత్వం తీసుకున్నారు. 2011 జూన్ 9న 95 ఏళ్ల వయసులో లండన్‌లో తుదిశ్వాస విడిచారు. భారతీయ చిత్రకళకు ఆయన ఎనలేని సేవ చేశారు.



రోడ్డు ప్రమాదాల్లో 1.97 లక్షల మంది బలి

ఎన్‌సీఆర్‌బీ నివేదిక
- మితిమీరిన వేగమే మరణాలకు ప్రధాన కారణం
- తెలంగాణలో ట్రాఫిక్ ప్రమాదాల్లో 8,435 మంది మృతి

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఏటా లక్షలాది మంది రోడ్డు ప్రమాదాల రూపంలో మృత్యువు ఒడికి చేరుతున్నారు. 2023 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన వివిధ ట్రాఫిక్ ప్రమాదాల్లో ఏకంగా 1,97,871 మంది ప్రాణాలు కోల్పోయారని జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) వెల్లడించింది. 'యాసిడెంటల్ డెత్స్-సూసైడ్స్ ఇన్ ఇండియా 2023'పేరుతో విడుదల చేసిన నివేదికలో ఈ దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022తో పోలిస్తే 2023లో మొత్తం ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య 4,72,467 నుంచి 4,91,190కి పెరిగింది. ఈ ప్రమాదాల్లో 4,51,228 మంది గాయపడ్డారు.

రోడ్డు ప్రమాదాలే అధికం

మొత్తం ట్రాఫిక్ ప్రమాదాల్లో అత్యధికం రోడ్డు ప్రమాదాలే ఉన్నాయి. 2023లో 4,64,029 రోడ్డు ప్రమాదాలు జరగగా, వీటిలో 1,73,826 మంది మరణించారు. వీటితో పాటు 24,678 రైల్వే ప్రమాదాల్లో 21,803 మంది, 2,483 రైల్వే క్రాసింగ్ ప్రమాదాల్లో 2,242 మంది చనిపోయారు. రాష్ట్రాల వారీగా చూస్తే, ట్రాఫిక్ ప్రమాద మరణాల్లో ఉత్తరప్రదేశ్ (28,103), తమిళనాడు (20,279), మహారాష్ట్ర (18,879) మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం ట్రాఫిక్ మరణాలలో 34% వాటాను కలిగి ఉన్నాయి. 2023లో తెలంగాణలో మొత్తం 23,673 ట్రాఫిక్ ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల కారణంగా 8,435 మంది మరణించారు. వీటిలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలే ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, వీటిలో 7,660 మంది మృత్యువాత పడ్డారు.

జాతీయ రహదారులపైనే ఎక్కువ

దేశంలోని మొత్తం రోడ్ల పొడవులో జాతీయ రహదారుల వాటా కేవలం 2.1% మాత్రమే అయినప్పటికీ, అత్యధిక ప్రమాదాలు, మరణాలు ఇక్కడే సంభవిస్తున్నాయి. మొత్తం రోడ్డు ప్రమాదాల్లో 30.3% జాతీయ రహదారులపైనే జరిగాయి. అదేవిధంగా, మొత్తం మరణాలలో 34.6% అంటే 60,127 ఈ రహదారులపైనే నమోదయ్యాయి. దీని తర్వాత రాష్ట్ర రహదారులపై 23.4% మరణాలు అంటే 40,611 సంభవించాయి. ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య జరుగుతున్నాయని నివేదిక పేర్కొంది. ఈ గణాంకాలు రహదారి భద్రతా నియమాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరాన్ని, ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నాయి.

అతివేగమే యమపాశం

రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మితిమీరిన వేగమేనని నివేదిక స్పష్టం చేసింది. మొత్తం రోడ్డు ప్రమాదాల్లో 61.4% అంటే 2,84,733 కేసులు అతివేగం వల్లనే జరిగాయి. రోడ్డు ప్రమాద మరణాల్లో 58.6% అంటే, 1,01,841 మంది అతివేగం కారణంగానే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదకరమైన/నిర్లక్ష్యపు డ్రైవింగ్ లేదా ఓవర్ టేకింగ్ కారణంగా 23.7% ప్రమాదాలు, 1,10,064 కేసుల్లో, 41,035 మంది, అంటే 23.6% మరణించారు.

ప్రమాదాల ముఖచిత్రం	(2023)
మొత్తం ట్రాఫిక్ ప్రమాదాలు	4,91,190
మొత్తం మరణాలు	1,97,871
రోడ్డు ప్రమాద మరణాలు	1,73,826
అతివేగంతో మరణాలు	1,01,841
ద్విచక్ర వాహనదారుల మరణాలు	79,533

మద్యం/డ్రగ్స్ సేవించి వాహనాలు నడపడం వల్ల 3,688 మంది మృత్యువాత పడ్డారు.

ద్విచక్ర వాహనదారులే ఎక్కువ

ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ద్విచక్ర వాహనదారులే అత్యధికంగా ఉన్నారు. మొత్తం రోడ్డు ప్రమాద మరణాల్లో 45.8% అంటే 79,533 మంది వీరివే కావడం ఆందోళన కలిగిస్తోంది. ఆ తర్వాత పాదచారులు 15.9%, 27,586 మంది, కారు/జీపు/ఎస్ యూవీ ప్రయాణికులు 14.3%, 24,776 మంది ఉన్నారు.

ఢిల్లీ స్కూళ్లలో ఆర్‌ఎస్‌ఎస్ పాఠాలు

న్యూఢిల్లీ: ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం స్కూలు పాఠ్యాంశాల్లో కీలకమైన మార్పులు చేపట్టేందుకు తీవ్రంగా యోచిస్తోంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్)కు సంబంధించిన అంశాలను ఒకటి నుంచి 12వ తరగతి విద్యార్థుల పాఠ్యాంశాల్లో భాగంగా చేయాలని భావిస్తోంది. దేశాభివృద్ధికి, జాతికి, సమాజానికి అందించిన ఆ సంస్థ అందించిన సేవలు, సాధించిన విజయాలకు ఇందులో ప్రధానంగా బోధించే అవకాశాలున్నాయి. విద్యార్థుల్లో ఆర్‌ఎస్‌ఎస్ గురించిన అవగాహనతోపాటు ఆ సంస్థ బోధనలను ఆకళింపు చేసుకోవడమే ఈ ప్రతిపాదన వెనుక ఉద్దేశంగా బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల అవతరణ ఉత్సవాలు జరుగుతున్న వేళ దేశ రాజధానిలోని బీజేపీ ప్రభుత్వం ఈ మేరకు ప్రయత్నాలు ప్రారంభించడం విశేషం. రాష్ట్రనీతి అనే కార్యక్రమంలో భాగంగానే పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకువస్తున్నట్లు పేర్కొంటున్నారు. కాగా, పాఠశాల సిలబస్‌లో మార్పుల ప్రతిపాదనపై కాంగ్రెస్, ఆప్ స్పందించాల్సి ఉంది.

జాతీయ గీతాలాపనలో నిలబడాలని బలవంతం

బీజేపీపై పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆగ్రహం

శ్రీనగర్: జాతీయ గీతం ఆలపించేటప్పుడు నిలబడాలని తుపాకీ చూపించి జమ్మూ కశ్మీర్ ప్రజలను బీజేపీ బలవంతం చేస్తోందని పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. తన బాల్యంలో జాతీయ గీతాలాపన జరిగినప్పుడు గౌరవంతో నిల్చునేవారిమని, అప్పుడెలాంటి బలవంతం లేదని ఆమె గుర్తు చేశారు. మెహబూబా బుధవారం నగరంలోని బగాత్ ప్రాంతంలో ముస్లిం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అనే ప్రైవేట్ పాఠశాలకు చెందిన క్రీడా మైదానాన్ని సందర్శించారు. ఈ స్థలంలో అమరవీరుల స్మారక చిహ్నాన్ని నిర్మించాలని పోలీసులు నిర్ణయించారన్న వార్తల నేపథ్యంలో ఆమె ఈ సందర్శించారు. మంగళవారం సాయంత్రం టీఆర్‌సీ ఫుట్‌బాల్ మైదానంలో జాతీయ గీతం ఆలపిస్తున్నప్పుడు.. కూర్చుని ఉన్న సుమారు డజను మంది యువకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె పై విధంగా స్పందించారు. పాఠశాల క్రీడా మైదానాన్ని వదిలిపెట్టాలని ఆమె డీజీపీకి విజ్ఞప్తి చేశారు. ఈ మైదానాన్ని కూడా లాక్కుంటే, యువత దారి తప్పి, మాదకద్రవ్యాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు బలయ్యే ప్రమాదముందని అభిప్రాయపడ్డారు.

చర్చి కూలి 25 మంది మృతి

వందమందికి పైగా గాయాలు • ఇథియోపియాలో విషాదం

అడిస్ అబాబా (ఇథియోపియా): ఇథియోపియాలోని అమ్హారా ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న చర్చి కూలి.. కనీసం 25 మంది మరణించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఉత్తర ఇథియోపియాలోని అమ్హారా ప్రాంతంలోని మంజార్ శెంకోరా అరెర్టి మరియం చర్చిలో.. బుధవారం తెల్లవారుజామున సెయింట్ మేరీ వార్షిక వేడుకకు భక్తులు గుమిగూడిన సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక ఆసుపత్రి వైద్యుడు సెయౌమ్ అల్తాయే మాట్లాడుతూ.. మృతుల్లో కొందరు పిల్లలు, వృద్ధులు కూడా ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 25 మంది మరణించినట్లు, వందకు పైగా గాయపడినట్లు వివరించారు. క్షతగాత్రుల వైద్యానికి రెడ్‌క్రాస్ సహాయం కోరుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక పరిపాలనాధికారి తేశాలే తిలహున్ మాట్లాడుతూ, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

నైజీరియాలో పడవ మునిగి 26 మంది మృతి

అబూజా: నైజీరియాలోని నైగర్ నదిలో మంగళవారం ఓ ప్రయాణికుల పడవ మునిగిపోవటంతో 26 మంది మరణించారు. కోగీ రాష్ట్రంలోని ఇబాజి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు బుధవారం తెలిపారు. మృతుల్లో చాలామంది సమీపంలోని ఎడో రాష్ట్రంలో సరుకులు విక్రయించేందుకు వెళ్తున్న వ్యాపారులేనని కోగి సమాచార కమిషనర్ కింగ్స్‌స్లే ఫానవో చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొన్నారు. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కడం వల్లే పడవ మునిగిందని భావిస్తున్నారు. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో పడవ ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి.

ఖతార్ భద్రత మా బాధ్యత

ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై ట్రంప్ సంతకం

దుబాయ్: ఖతార్ భద్రత తమ బాధ్యతని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఖతార్ రక్షణకు అవసరమైతే సైనిక పరంగా సాయమందిస్తామని స్పష్టం చేస్తూ తాజాగా ఆయన ఓ ఉత్తర్వు జారీ చేశారు. సోమవారం దీనిపై సంతకం చేయగా బుధవారం వైట్ హౌస్ వెబ్‌సైట్‌లో కనిపించింది. అయితే, దీనిపై అమెరికా ఏ మేరకు కట్టుబడి ఉంటుందన్నది స్పష్టం కావాల్సి ఉంది. గాజాలో కాల్పుల విరమణపై చర్చలు జరిపేందుకు ఖతార్ ఉన్న హమాస్ నేతలపై ఇటీవల ఇజ్రాయెల్ అనూహ్యంగా దాడికి దిగడం తెల్సిందే. సోమవారం వైట్ హౌస్‌లో ట్రంప్‌తో చర్చలు జరిపిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆయన సమక్షంలోనే ఖతార్ నాయకత్వానికి క్షమాపణ చెప్పడం తెల్సిందే. తాజాగా, ఖతార్‌కు మద్దతుగా ట్రంప్.. సన్నిహిత సహకారం, ఉమ్మడి ప్రయోజనాలే లక్ష్యంగా ఖతార్ ప్రాదేశిక సమగ్రతను కాపాడేందుకు, బయటి నుంచి జరిగే దాడుల నుంచి రక్షించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఆ ఉత్తర్వులో ప్రకటించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఖతార్ రాజధాని దోహాలోని హమాస్ కార్యాలయంలో ఉన్న ఆరుగురు చనిపోయారు. ఈ దాడి అనంతరం సౌదీ అరేబియా అణ్వాయుధాలు కలిగిన పాకిస్తాన్‌తో రక్షణ ఒప్పందం కుదుర్చుకోవడం గమనార్హం.

సంఘ్‌పై పటేల్ ఏమన్నారో మోదీకి తెలుసా?: కాంగ్రెస్

న్యూఢిల్లీ: ఆర్‌ఎస్‌ఎస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించడం పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. సంఘ్ గురించి అప్పటి కేంద్రంహోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ ఏమన్నారో మోదీకి తెలుసా? అని ప్రశ్నించారు. 1948 జూలై 18న డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి పటేల్ రాసిన లేఖను ప్రస్తావించారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో జైరామ్ రమేశ్ పోస్టుచేశారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల వల్ల దేశంలో భయానక వాతావరణం ఏర్పడిందని, అది అంతిమంగా మహాత్మాగాంధీ హత్యకు దారితీసినట్లు ఆ లేఖలో పటేల్ పేర్కొన్నారని గుర్తుచేశారు. సంఘ్‌తోపాటు హిందూ మహాసభ తీరును వ్యతిరేకిస్తూ పటేల్ ఆ లేఖలో రాశారని వెల్లడించారు. ముఖ్యంగా సంఘ్ కార్యకలాపాలు దేశ భద్రతకు, ప్రభుత్వానికి ముప్పుగా మారాయని పటేల్ తెలిపినట్లు గుర్తుచేశారు. 1948 డిసెంబర్ 19న జైపూర్ సభలో పటేల్ మాట్లాడుతూ సంఘ్ తీరుపై నిప్పులు చెరిగారని జైరామ్ రమేశ్ వెల్లడించారు. ఈ నిజాలను ప్రధాని మోదీ ఇకనైనా తెలుసుకోవాలని హితవు పలికారు.

రాజ్యాంగాన్ని కించపర్చారు: సీపీఎం

న్యూఢిల్లీ: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పోస్టల్ స్టాంప్, నాణేన్ని ప్రధాని మోదీ విడుదల చేయడాన్ని సీపీఎం ఖండించింది. రాజ్యాంగాన్ని కించపర్చారని మండిపడింది. మోదీ తీరు వల్ల రాజ్యాంగానికి తీవ్రగాయం తగిలిందని పేర్కొంది. అసలు భారత రాజ్యాంగాన్ని సంఘ్ ఏనాడూ అంగీకరించలేదని గుర్తుచేసింది. ఈ మేరకు సీపీఎం పొలిట్‌బ్యూరో బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. భరతమాత చిత్రంతో నాణేన్ని విడుదల చేయడం అత్యంత అభ్యంతరకరమని తేల్చిచెప్పింది. 1963 నాటికి రిపబ్లిక్ డే పరేడ్‌లో సంఘ్ కార్యకర్తలు పాల్గొన్న ఫోటోను పోస్టల్ స్టాంప్‌పై ముద్రించారని, ఇలా చేయడం చరిత్రను తప్పుగా చిత్రీకరించడమే అవుతుందని ఆక్షేపించింది. ఇండియా-చైనా యుద్ధ సమయంలో అందించిన సేవలకుగాను ఆర్‌ఎస్‌ఎస్‌ను అప్పటి ప్రధాని నెహ్రూ గణతంత్ర పరేడ్‌కు ఆహ్వానించారని చెప్పడం అబద్ధమేనని స్పష్టంచేసింది. ఆ పరేడ్‌కు లక్ష మంది హాజరయ్యారని, అందులో యూనిఫామ్ ధరించిన సంఘ్ కార్యకర్తలు కూడా ఉన్నారని తెలిపింది. ఇది యాదృచ్ఛికంగా జరిగిందేనని, సంఘ్‌కు ఆహ్వానం అందలేదని వివరించింది.

నాకు శాంతి నోబెల్ ఇవ్వకుంటే అమెరికాను అవమానించినట్టే

అయినా ఆ పురస్కారం నాకు ఇవ్వరు

ఏ పుస్తక రచయితకో ఇస్తారు: ట్రంప్



న్యూయార్క్: నోబెల్ శాంతి బహుమతి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా ఏకంగా బెదిరింపులకే దిగారు. తనకు శాంతి నోబెల్ ఇవ్వకుంటే అమెరికాను తీవ్రంగా అవమానించినట్టేనని వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా ఏడు సాయుధ ఘర్షణలను ఆపిన తనకు నోబెల్ బహుమతి ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. గాజా యుద్ధానికి ముగింపు పలికేందుకు తాను సోమవారం ప్రతిపాదించిన ప్రణాళికపై మంగళవారం క్వాంటికోలో మిలిటరీ అధికారులతో ట్రంప్ మాట్లాడారు. 'మనం సాధించాం. సమస్య పరిష్కారమైనట్టే అని భావిస్తున్నాను.. చూడాలి మరి. దీనిని హమాస్ అంగీకరించాల్సిందే (శాంతి ప్రణాళికను). లేదంటే వాళ్లు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అన్ని అరబ్‌దేశాలు, ముస్లిం దేశాలు ప్రణాళికను అంగీకరించాయి. ఇజ్రాయెల్ కూడా అంగీకరించింది. ఇది అద్భుతమైన విషయం. పరిస్థితి కొలిక్కి వచ్చింది. ఇది చాలా మంచి పరిణామం. ఇలాంటి పని ఇప్పటివరకు ఎవరూ చేయలేదు. అయినా, నోబెల్ బహుమతి ఇస్తారా?.. ఇవ్వనే ఇవ్వరు. ఇలాంటి పని ఏదీ చేయని ఎవరో ఒకరికి ఇస్తారు. డొనాల్డ్ ట్రంప్ ఆలోచనలపై పుస్తకం రాసి, యుద్ధాన్ని ఎలా ఆపాలి అని అందులో వివరించే ఎవరో ఒకరికి నోబెల్ ఇస్తారు. ఏం జరుగుతుందో చూడాలి. ఎవరో ఒక పుస్తక రచయితకు నోబెల్ శాంతి బహుమతి ఇస్తే మాత్రం అది అమెరికాకు తీవ్రమైన అవమానమే. ఇది నేను కచ్చితంగా చెప్పగలను. నాకు అది (నోబెల్) అవసరం లేదు. మన దేశం దానిని (నోబెల్) సాధించాలని కోరుకుంటున్నా. గాజా ఘర్షణకు ముగింపు పలికే ప్రణాళిక అమలవుతుందనే భావిస్తున్నా. ఇది నేను ఆశామాషీగా చెప్పటం లేదు. నాకు అన్నింటికంటే ఇలాంటి డీల్స్ గురించి బాగా తెలుసు. నా జీవితం మొత్తం ఇలాంటివాటితోనే గడిచింది. అందులో ఈ 8 (గాజా ఘర్షణతో కలిసి ట్రంప్ ఆపానని చెబుతున్న యుద్ధాలు) గొప్ప విషయాలు'అని ట్రంప్ పేర్కొన్నారు.

ప్రాణాలు తీసిన దగ్గు మందు

- మధ్యప్రదేశ్, రాజస్తాన్‌లలో 8 మంది చిన్నారులు మృతి
- మరో 10 మందికి అస్వస్థత
- సిరప్ తాగి ప్రాణాలమీదికి తెచ్చుకున్న వైద్యుడు
- ఆయా ఔషధాలను నిషేధించిన రాష్ట్ర ప్రభుత్వాలు



జోధ్‌పూర్: మధ్యప్రదేశ్, రాజస్తాన్‌లలో దగ్గుమందు వికటించి ఎనిమిది మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. దగ్గు మందు ప్రమాదకరం కాదని నిరూపించేందుకు ప్రయత్నించిన రాజస్తాన్‌కు చెందిన ఓ వైద్యుడు సైతం ప్రాణాలమీదికి తెచ్చుకున్నాడు. మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లాలో నెల రోజుల వ్యవధిలో ఆరుగురు చిన్నారులు దగ్గు సిరప్‌లు వికటించి చనిపోయారు. రెండు రకాలైన దగ్గు సిరప్‌లు, మాత్రలు వేసుకున్న వీరికి కిడ్నీ సమస్యలు తలెత్తాయని అధికారులు గుర్తించారు. సెప్టెంబర్ 7వ తేదీన ఇందుకు సంబంధించిన మొదటి అనుమానాస్పద మరణం కేసు నమోదైందని అధికారులు తెలిపారు. దగ్గు మందులు వాడాక తీవ్ర జ్వరం, మూత్ర విసర్జనలో ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఆ తర్వాత మరికొన్ని కేసులు వెలుగులోకి రావడంతో రెండు రకాల దగ్గు సిరప్‌లపై అధికారులు నిషేధం ప్రకటించారు. నమూనాలను సేకరించి, ల్యాబ్‌లకు పంపారు. ఫలితాలు అందాక చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఐదేళ్ల లోపు చిన్నారులకిచ్చే సిరప్‌లు, మందులను కేవలం వైద్యులు సూచించినవే, సూచించిన మోతాదులోనే వాడాలని తల్లిదండ్రులను హెచ్చరించారు. సొంతంగా సిరప్‌లు కొనుగోలు చేసి, వాడటం మానేయాలన్నారు.

నిరూపించబోయి..స్పృహ తప్పి

డెక్స్ట్రోమెథోర్ఫామ్ హైడ్రోబ్రోమైడ్ అనే పిల్లల దగ్గు సిరప్‌ను కేసన్ ఫార్మా ఔషధ సంస్థ రాజస్తాన్ ప్రభుత్వానికి సరఫరా చేస్తోంది. ఇది వికటించి గత సోమవారం నితీశ్(5) మరణించాడు. చిరాణా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు ఇచ్చిన ఈ మందును వాడిన తర్వాత బాలుడు మరణించాడు. సెప్టెంబర్ 22న ఇదే మందు వాడిన తర్వాత తమ కుమారుడు సామ్రాట్ జాదవ్(2) కూడా మరణించాడని భరత్‌పూర్ సమీపంలోని మల్హా గ్రామానికి చెందిన ఓ కుటుంబం కూడా ఫిర్యాదు చేసింది. మరో 10 మంది చిన్నారులు కూడా తీవ్ర అస్వస్థతకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. సెప్టెంబర్ 24న బయానాకు చెందిన గగన్‌కుమార్(3)కు కూడా దగ్గు తగ్గేందుకు స్థానిక ప్రభుత్వ దవాఖానా వైద్యుడు తారాచంద్ యోగి ఇదే మందును ఇచ్చాడు. దానిని వాడాక ఆ చిన్నారి సైతం అస్వస్థతకు గురవటంతో తల్లిదండ్రులు నిలదీశారు. అయితే, ఆ సిరప్‌తో ఆరోగ్య సమస్యలు రావని వాదించిన వైద్యుడు నిరూపించేందుకు తనూ తాగాడు. అంబులెన్స్ డ్రైవర్‌కు కూడా తాగించాడు. అనంతరం కారు నడుపుకుంటూ భరత్‌పూర్ బయలుదేరిన యోగి మార్గమధ్యలో అస్వస్థతకు గురై రోడ్డు పక్కన కారు ఆపాడు. కారులోనే స్పృహ కోల్పోయాడు. మొబైల్ లోకేషన్ ఆధారంగా 8 గంటల తర్వాత యోగి కుటుంబం అతడి జాడ కనిపెట్టింది. అప్పటివరకు కారులోనే పడి ఉన్నాడు. అంబులెన్స్ డ్రైవర్ కూడా ఆ సిరప్ తాగిన తర్వాత తనకు అలాగే అయ్యిందని ఫిర్యాదు చేశాడు. ఈ అంశం మీడియాలో ప్రముఖంగా రావటంతో సిరప్‌కు సంబంధించిన 22 బ్యాచ్‌లను రాజస్తాన్ ప్రభుత్వం నిషేధించింది. సిరప్ తాగిన కొందరు చిన్నారులు శ్వాస సంబంధ సమస్యలు ఎదుర్కొన్నారని బన్‌స్వారాలోని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు ప్రద్యుమన్ జైన్ తెలిపారు.

జుబీన్ గార్గ్ మేనేజర్ సహా ఇద్దరి అరెస్ట్

అసోంకు తరలించిన పోలీసులు
- 14 రోజుల రిమాండ్‌కు పంపిన కోర్టు
- చట్ట ప్రకారం దర్యాప్తు జరుపుతామన్న సిట్
- సంతృప్తి వ్యక్తం చేసిన జుబీన్ భార్య గరిమా


శ్యాంకను మహంతా


సిద్ధార్థ శర్మ

గౌహతి: సింగపూర్‌లో సెప్టెంబర్ 19వ తేదీన అనుమానాస్పద స్థితిలో చనిపోయిన గాయకుడు జుబీన్ గార్గ్ ఉదంతంపై దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. ఘటనపై అసోం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ బృందం జుబీన్ మేనేజర్ సిద్ధార్థ శర్మ, నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నిర్వాహకుడు శ్యాంకను మహంతాను బుధవారం ఉదయం ఢిల్లీలో అరెస్ట్ చేసింది. వీరిద్దరిపై నేరపూరిత కుట్ర, నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించి జుబీన్ మరణానికి కారణమయ్యారన్న ఆరోపణలపై కేసులు నమోదు చేసింది. వీరిని వెంటనే గౌహతికి తరలించి కామ్‌రూప్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చగా 14 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. దసరా సెలవులు కావడంతో జడ్జి ఇంటి వద్దే వీరిని హాజరు పర్చామని సిట్ చీఫ్ సీఐడీ స్పెషల్ డీజీపీ మున్నా ప్రసాద్ గుప్తా చెప్పారు. శర్మ, మహంతాలపై ఇప్పటికే ఇంటర్‌పోల్ ద్వారా లుకౌట్ నోటీసు జారీ అయ్యిందని, ఈ నెల 6వ తేదీలోగా వీరిని తమ ఎదుట హాజరు కావాలని కోరామని ఆయన తెలిపారు. దీంతో, సింగపూర్ నుంచి మహంతా ఢిల్లీకి చేరుకోగానే ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని సమాచారమిచ్చారన్నారు. గుప్తా జాడ కోసం ఢిల్లీ, రాజస్తాన్ పోలీసులను అప్రమత్తం చేశామని, చివరికి ఢిల్లీ-హరియాణా సరిహద్దుల్లో ఉండగా గుర్తించి, అరెస్ట్ చేశామన్నారు. ఇద్దరి మొబైల్ ఫోన్లతోపాటు, జుబీన్ ఫోన్‌ను కూడా వీరి నుంచి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కేసు విచారణ చట్ట ప్రకారం సాగుతుందని స్పష్టం చేశారు. సీఐడీ కార్యాలయంలో కటకటాల వెనుక మహంతా, శర్మలు చేతులకు బేడీలతో ఉన్న ఫొటోలను సిట్ ఆన్‌లైన్‌లో షేర్ చేసింది. గౌహతి విమానాశ్రయం నుంచి జడ్జి ఇంటికి వీరిని తరలించే సమయంలో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కూడా కాన్వాయ్‌ను అనుసరించింది. సింగపూర్‌లో జరిగిన నార్త్ ఈస్ట్ ఫెస్టివల్‌కు మహంతా మేనేజర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి జుబీన్ హాజరయ్యారు. అప్పుడే, సింగపూర్‌లో సముద్రంలో ఈత కొడుతూ అనుమానాస్పద స్థితిలో జుబీన్ గార్గ్ చనిపోయారు. ఈ ఘటనపై దర్యాప్తు కోసం అసోం ప్రభుత్వం 10 మంది అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేసింది. తాజాగా మహంతాపై అసోం ప్రభుత్వం నిషేధం విధించింది. రాష్ట్రంలో ఎటువంటి ఉత్సవాలు, కార్యక్రమాలు నిర్వహించరాదని ఆదేశించింది. మహంతా, శర్మల అరెస్ట్‌పై జుబీన్ భార్య గరిమా సైకియా గర్గ్ సంతృప్తి వ్యక్తం చేశారు. జుబీన్ మరణానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకోవాలని తామంతా ఎదురు చూస్తున్నామన్నారు. ఈ మేరకు దర్యాప్తు సజావుగా సాగుతుందన్న విశ్వాసం గరిమా వ్యక్తం చేశారు.

బరేలీ హింస.. ఇద్దరి అరెస్టు

బరేలీ (యూపీ): సెప్టెంబర్ 26న బరేలీలో జరిగిన హింసాకాండలో పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరిని.. బుధవారం సీబీ గంజ్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ తర్వాత అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం కూడా, వేర్వేరు ఎన్‌కౌంటర్ల తర్వాత.. ఇత్తెహాద్-ఏ-మిల్లత్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు షంషాద్, తజీమ్ అనే మరో అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మొత్తం అరెస్టుల సంఖ్య 70 దాటింది. ఐఎంసీ ప్రధాన మత గురువు తౌకీర్ రజా ఖాన్, అతని సహచరులు, బంధువు ఒకరు ఇప్పటికే జైలులో ఉండటం తెలిసిందే.

ఫెడరల్ రిజర్వ్ గవర్నర్‌గా లీసా కుక్ కొనసాగవచ్చు

అమెరికా సుప్రీంకోర్టు అనుమతి

వాషింగ్టన్: అమెరికాలో ఫెడరల్ రిజర్వ్ గవర్నర్‌గా కొనసాగేందుకు లీసా కుక్‌కు సుప్రీంకోర్టు బుధవారం అనుమతి ఇచ్చింది. కేంద్ర బ్యాంక్ అయిన ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ పదవి నుంచి ఆమెను తొలగించేందుకు ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నించింది. వడ్డీ రేట్ల విషయంలో ట్రంప్ నిర్ణయాలతో ఆమె ఏకీభవించకపోవడమే ఇందుకు కారణం. తనను తొలగించేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను సవాలు చేస్తూ లీసా కుక్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

విజయనగర రాజ్య స్థాపకులది ఓరుగల్లే!

కాకతీయానంతర యుగం

పద్మనాయకులు

పద్మనాయక పాలకుల్లో గొప్ప పరాక్రమవంతుడైన లింగమనీడు విజయనగర రాజ్య భాగాలైన కర్నూలు, నెల్లూరు సహా పరిసర దుర్గాలను ఆక్రమించాడు. చివరగా 1437లో కంచిని ఆక్రమించాడు. దీనికి సింగమనాయకుడు తోడ్పడ్డాడు. లింగమనీడు ఈ యుద్ధాల్లో మునిగి ఉన్న సమయంలో అతడి రాజ్య ఉత్తర భాగాన్ని బహమనీయులు ఆక్రమించుకునే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో బహమనీల మధ్య అంతఃకలహాలు మొదలయ్యాయి. అహ్మద్‌షా అనంతరం 'రెండో అహ్మద్‌షా'గా పిలిచే అల్లావుద్దీన్ (1436–1458) బహమనీ రాజయ్యాడు. ఇతడి సోదరుడైన మహమ్మద్‌ఖాన్ తిరుగుబాటు చేసి రాయచూర్, షోరాపూర్, బీజాపూర్ దుర్గాలను ఆక్రమించి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. నిజామాబాద్ జిల్లాలోని బాలకొండ సామంతుడైన సికిందర్‌ఖాన్ కూడా స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. ఇతడు మహమ్మద్‌ఖాన్‌తో కలిసి సబ్బి రాష్ట్రం (కరీంనగర్), భువనగిరి ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాడు.

సింగమనాయకుడు 1444లో కపిలేశ్వర గజపతి సహాయంతో రాచకొండ రాజ్యాన్ని తిరిగి ఆక్రమించడానికి ప్రయత్నించి విఫలమైనట్లు తెలుస్తోంది. రెండో అహ్మద్‌షా అనంతరం హుమాయూన్ రాజ్యానికి వచ్చిన సందర్భంలో (1457) సికిందర్‌ఖాన్ చేసిన తిరుగుబాటును ఆసరాగా చేసుకొని తెలంగాణ ప్రాంతాన్ని తిరిగి జయించడానికి పద్మనాయకులు ప్రయత్నించారు. హుమాయూన్ సికిందర్‌ఖాన్‌ను సంహరించి, దేవరకొండపైకి నిజాం-ఉల్- ముల్క్, ఖ్వాజీ జహాన్ అనే సేనానులను పంపించి, తాను ఓరుగల్లుపై దండెత్తాడు. కపిలేశ్వర గజపతి కుమారుడైన హంవీరుడి సహాయంతో సింగమనాయకుడు వారిని ఓడించాడు. ఇతడు ఖమ్మం, భువనగిరి, ఓరుగల్లును జయించాడు. ఆ తర్వాత సింగమనాయకుడి తమ్ముడు ధర్మానాయకుడు ఓరుగల్లు పాలకుడైనట్లు 1462–64 నాటి శాయంపేట శాసనం ఆధారంగా తెలుస్తోంది. నిజాంషా (1461–63) కాలంలోనూ బహమనీలు తెలంగాణను జయించడానికి మళ్లీ ప్రయత్నించారు. గజపతుల సహాయంతో పద్మనాయకులు వారిని ఓడించారు.

1468లో కపిలేశ్వర గజపతి మరణించిన తర్వాత అతడి కుమారులు హంవీరుడు, పురుషోత్తమ గజపతి మధ్య వారసత్వ పోరు మొదలైంది. దీనివల్ల పద్మనాయకులకు మళ్లీ కష్టాలు వచ్చాయి. తనకు సహాయం చేస్తే తెలంగాణను జయించి స్వాధీనం చేస్తానని హంవీరుడు మూడో మహమ్మద్‌షా (1463–1482)కు కబురు పంపాడు. ఇదే అదనుగా సుల్తాన్ తెలంగాణను ఆక్రమించడానికి నిజాం-ఉల్-ముల్క్ బహ్రీని పంపాడు. ఈ సమయంలో పద్మనాయకులు అటు గజపతులతో, ఇటు బహమనీలతో పోరాడాల్సి వచ్చింది. 1475 నాటికి తెలంగాణ ప్రాంతమంతా బహమనీల వశమైంది. పద్మనాయకుల రాజ్యం అంతరించింది. పద్మనాయకులు విజయనగర రాజుల కొలువులో చేరారు. ఈ కాలంలో విజయనగర పాలకులు, గజపతులు, బహమనీల సామ్రాజ్య దాహంతో తెలంగాణ తల్లడిల్లింది. 1481 నాటికి నిజాం-ఉల్-ముల్క్ బహ్రీ, ఆజంఖాన్ తెలంగాణలో బహమనీల రాజప్రతినిధులయ్యారు. సింగమనాయకుడు, లింగమనీడు అనంతరం లింగమనీడు కుమారుడు దేవరకొండకు నామమాత్ర పాలకుడిగా మిగిలాడు. ఆ తర్వాత వీరి వంశం దేవరకొండను 16వ శతాబ్దం చివరి వరకు పాలించినట్లు తెలుస్తోంది.

పద్మనాయకులు ఒక శతాబ్దం పాటు తెలంగాణను దాటకుండా బహమనీలకు అడ్డుగా నిలిచారు. వీరి పతనం తర్వాతే మిగతా తెలుగు ప్రాంతం కూడా బహమనీల వశమైంది. దక్షిణ భారతదేశంలోని చాలా భూ భాగాలకు ముస్లిం రాజుల ప్రవేశానికి మార్గం సుగమమైంది. పద్మనాయకుల చివరి దశలోనూ, అనంతరం కొంతకాలం తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు గజపతుల ఆధిపత్యంలో ఉన్నట్లు ఆధారాలున్నాయి. బహమనీ చివరి పాలకుడైన మహమూద్‌షా 1518లో మరణించాడు. దీంతో బహమనీల రాజ్య భాగాల్లో ఒకటైన గోలకొండ పాలకుడు కులీ కుతుబ్ ఉల్‌ముల్క్ స్వాతంత్ర్యం ప్రకటించుకొని కుతుబ్‌షాహీ వంశాన్ని స్థాపించాడు.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ హిస్టరీ

లింగమనీడు కళింగ, విజయనగర రాజ్యాలపై దండయాత్రలు చేసిన సందర్భంలో అతడి వెంట వెళ్లిన కొంతమంది పద్మనాయకులు ఆ తర్వాతి కాలంలో బొబ్బిలి, పిఠాపురం, వెంకటగిరి, పాల్వంచ సంస్థానాలను స్థాపించినట్లుగా తెలుస్తోంది. విజయనగర రాజ్య ప్రాంతాలకు వెళ్లినవారు తిరిగి తెలంగాణకు వచ్చి మహబూబ్‌నగర్ జిల్లాలో జటప్రోలు (కొల్లాపురం) సంస్థానాన్ని స్థాపించినట్లు భావిస్తున్నారు.

కళింగ గాంగులు

ఈ వంశ పాలకులు నేటి ఒడిశాలోని బరంపురం తదితర ప్రాంతాలతో పాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లా ప్రాంతాలను సుమారు క్రీ.శ. 5వ శతాబ్దం నుంచి 15వ శతాబ్దం వరకు పాలించారు. కాకతీయుల కాలంలో వీరితో యుద్ధాలు జరిగాయి. కాకతి గణపతి దేవుడు వీరి పాలనలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఆక్రమించాడు. రుద్రమదేవి కూడా గోదావరి నది వరకు జయించారు.

కళింగ గాంగ రాజైన నాలుగో వీరనరసింహదేవుడి కాలంలో (1378–1424) రేచర్ల పద్మనాయక అనపోతనాయకుడు కళింగను ముట్టడించాడు. వీర నరసింహదేవుడు ఓటమి పాలై తన కూతురును అనపోత నాయకుడి మనవడైన కుమార అనపోత నాయకుడికి ఇచ్చి సంధి చేసుకున్నాడు. నాలుగో భానుదేవుడి (1424–1434)తో ఈ వంశం అంతరించింది.

విజయనగర రాజ్యం

కాకతీయుల అనంతరం ముసునూరు, పద్మనాయక, రెడ్డి రాజ్యాలతోపాటు స్థాపించిన మరో రాజ్యం విజయనగర సామ్రాజ్యం. ఈ రాజ్య స్థాపకులైన హరిహరరాయలు, బుక్కరాయలు ఓరుగల్లుకు చెందినవారు. ధర్మపురికి చెందిన విద్యారణ్య స్వామి వీరికి ప్రేరకుడు. కంపరాయల భార్య గంగాదేవి కూడా తెలంగాణ ఆడబిడ్డే. పిల్లలమర్రి పిన వీరభద్రుడు కొన్నేళ్లు విజయనగర రాజుల ఆశ్రయం పొందాడు. అలంపురం లాంటి ప్రాంతాలు స్వల్పకాలం వీరి ఆధిపత్యంలో ఉన్నాయి. వీరి రాజ్యమంతా కృష్ణానది దక్షిణానికే పరిమితం.

సంగమ వంశం (1333-1485)

హరిహరరాయలు (1336–1356), బుక్కరాయలు (1356–1377) సంగమ వంశానికి చెందినవారు. వీరు కాకతి ప్రతాపరుద్రుడి భాండాగారికులుగా ఉన్నట్లు కొంతమంది చరిత్రకారులు భావిస్తున్నారు. కాకతీయుల పతనానంతరం వీరు ఆనెగొంది ప్రభువైన జంబుకేశ్వరుడి వద్ద మంత్రులుగా చేరారు. ఢిల్లీ సైన్యం 1334లో ఆనెగొందిని ముట్టడించి వీరిద్దరినీ బంధీలుగా తీసుకెళ్లి ముస్లింలుగా మార్చి కొంతకాలం తర్వాత మళ్లీ ఆనెగొందికి పాలకులుగా పంపించారని, విద్యారణ్యుడి ప్రేరణతో వీరు స్వమతంలోకి మారి 1336 ప్రాంతంలో విజయనగర రాజ్యాన్ని స్థాపించారని తెలుస్తోంది.

హరిహరరాయల కాలంలో తెలంగాణలో కొంత భాగాన్ని ముసునూరి వంశం పాలించింది. బుక్కరాయల కాలంలో రేచర్ల పద్మనాయకులు తెలంగాణకు అధిపతులయ్యారు. తర్వాత రెండో హరిహరరాయలు 1377 నుంచి 1404 వరకు పాలించాడు. ఇతడి ఆజ్ఞతో యువరాజైన రెండో బుక్కరాయలు రెండుసార్లు పద్మనాయకులపై దండెత్తాడు. కానీ విజయం సాధించలేదు. తండ్రి మరణానంతరం రాజైన రెండో బుక్కరాయలను తొలగించి విరూపాక్షుడు అధికారాన్ని చేపట్టాడు. రెండో బుక్కరాయలు తిరిగి అతడిని తొలగించి 1404 నుంచి 1406 వరకు పాలించాడు. ఇతడిని తొలగించి మొదటి దేవరాయలు (1406–1424), తర్వాత ప్రౌఢ దేవరాయలుగా పిలిచే రెండో దేవరాయలు (1406–1446) రాజులయ్యారు. ప్రౌఢ దేవరాయల కాలంలో రెడ్డి రాజ్యం సింహాచలం వరకు అతడికి సామంత రాజ్యంగా ఉంది. ఆ తర్వాత మల్లికార్జున రాయలు (1446–1465), రెండో విరూపాక్ష రాయలు (1465–1485) పాలించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపురం తదితర ప్రాంతాలు మల్లికార్జున రాయల ఆధీనంలో ఉండేవి. ఈ వంశ పాలకుల అసమర్థత వల్ల సామంత రాజైన సాళువ నరసింహరాయలు సింహాసనాన్ని ఆక్రమించాడు.



సాళువ వంశం (1486-1506)

సాళువ నరసింహరాయలు (1485–1490) తీరాంధ్రను కృష్ణానది వరకు జయించాడు. తెలంగాణపై దాడిచేసి బాలకొండ వద్ద ముస్లిం సైన్యాన్ని ఓడించాడు. ఇతడి మరణానంతరం ఇతడి కుమారులు చిన్నవాళ్లు కావడంతో సేనాధిపతి తుళువ నరసానాయకుడు తన పెద్ద కుమారుడైన తిమ్మరాజును, అతడు మరణించాక రెండో కుమారుడైన రెండో నరసింహరాయలను రాజులను చేసి రాజ్యాధికారం నెరిపాడు. రెండో నరసింహరాయలను హతమార్చి తుళువ వంశాన్ని ప్రారంభించారు.

తుళువ వంశం (1505-1570)

వీర నరసింహుడు (రెండో నరసనాయకుడు) 1505 నుంచి 1509 వరకు పాలించాడు. ఇతడు మరణించిన తర్వాత సోదరుడు శ్రీకృష్ణ దేవరాయలు (1509–1529) రాజయ్యాడు. ఇతడు తూర్పు దండయాత్రలో చితాబ్‌ఖాన్ పాలనలో ఉన్న తెలంగాణలోని అనంతగిరి, ఉండ్రకొండ, జల్లిపల్లి, కందికొండ, దేవరకొండ, నల్లగొండ, కనకగిరి, శంకరగిరి, ఖమ్మం ప్రాంతాలను ఆక్రమించాడు. సింహాచలం దాకా గజపతుల ఆక్రమణలో ఉన్న తీరాంధ్ర కూడా ఇతడి వశమైంది. ప్రతాపరుద్ర గజపతి తన కుమార్తెను ఇతడికి ఇచ్చి ఇరు రాజ్యాల మధ్య కృష్ణానది సరిహద్దుగా ఉండే విధంగా సంధి చేసుకున్నాడు. శ్రీకృష్ణ దేవరాయలు తెలంగాణతో పాటు కృష్ణానది ఉత్తర భాగాలను గజపతికే ఇచ్చేశాడు.

కృష్ణదేవరాయల తర్వాత అతడి సోదరుడు అచ్యుత దేవరాయలు (1530–42) అధికారంలోకి వచ్చాడు. అచ్యుత దేవరాయల తర్వాత రాజైన అతడి కుమారుడు వెంకటరాయలను హత్య చేసి సలికం తిరుమలరాయలు రాజయ్యాడు. ఇతడిని తుదముట్టించి అళియ రామరాయలు (కృష్ణదేవరాయల అల్లుడు) అచ్యుత రాయల అన్న కొడుకైన సదాశివరాయలను (1543–76) రాజుగా చేసి అధికారం చెలాయించాడు. ఇతడి కాలంలో ముస్లిం పాలకులు ఏకమై విజయనగరంపై దండెత్తారు. దీన్నే రక్కస తంగడి (తళ్లికోట) యుద్ధంగా పేర్కొంటారు. రామరాయల తర్వాత అతడి సోదరుడు తిరుమలరాయలు ఆరవీటి వంశ (1569–1578) పాలన ప్రారంభించాడు. విజయనగరం తన ప్రాభవాన్ని తిరిగి పొందలేదు. మూడో శ్రీరంగరాయల (1665–1680) మరణంతో ఆరవీటి వంశం, విజయనగర సామ్రాజ్యం అంతమయ్యాయి. ఈ సామ్రాజ్యంలోని కొంత భాగాన్ని గోల్కొండ సుల్తాన్‌లు ఆక్రమించగా, మరికొంత భాగం మధుర, తంజావూర్, మైసూర్ నాయక రాజుల వశమైంది.

విజయనగర రాజులకు బహమనీ సుల్తాన్‌లతో, కుతుబ్‌షాహీలతో కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య ప్రదేశంలో నిరంతరం యుద్ధాలు జరిగేవి. అందువల్ల అలంపురం తదితర ప్రాంతాలు నిరంతరం చేతులు మారాయి. మల్లికార్జున రాయలు, కృష్ణదేవరాయలు, అచ్యుత దేవరాయల హయాంలో కొంతకాలంపాటు 'అలంపురం' విజయనగర పాలకుల ఆధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది.

కళింగ గజపతులు

గాంగ వంశ రాజైన నాలుగో భానుదేవుడి పై అతడి మంత్రి కపిలేశ్వర గజపతి 1434లో తిరుగుబాటు చేసి గజపతి వంశాన్ని స్థాపించాడు. ఈ వంశ పాలకులు 1434 నుంచి 1538 వరకు ఒడిశా తదితర ప్రాంతాలతో పాటు తెలుగు ప్రాంతాలను కూడా పాలించారు. వీరికి విజయనగర రాజులు, కొండవీటి రెడ్డి రాజులు, పద్మనాయకులు, తెలంగాణను ఆక్రమించిన బహమనీ సుల్తాన్‌లతో యుద్ధాలు జరుగుతుండేవి.

బహమనీ పాలకుడైన హుమాయూన్ 1458లో తెలంగాణను ఆక్రమించి మాలిక్‌షాను సుబేదారుగా నియమించాడు. సికిందర్‌ఖాన్ పద్మ నాయకులతో కలిసి సుల్తాన్లపై తిరుగుబాటు చేశాడు. ఈ తిరుగుబాటును అణచివేసి సుల్తాన్‌లు పద్మనాయక రాజధానుల్లో ఒకటైన దేవరకొండను ముట్టడించారు. ఈ సమయంలో పద్మనాయక లింగమనీడి అభ్యర్థన మేరకు కపిలేశ్వర గజపతి ఆదేశంతో 'హంవీరుడు' లింగమనీడికి బాసటగా నిలిచి సుల్తాన్లను తరిమేశాడు.

కపిలేశ్వర గజపతి అనంతరం అతడి కుమారులైన పురుషోత్తమ గజపతి (1468–97), హంవీరుడి మధ్య వారసత్వ తగాదా తలెత్తింది. హంవీరుడు బహమనీ సుల్తాన్లను ఆశ్రయించి తనకు రాజ్యం ఇప్పిస్తే తీరాంధ్ర, తెలంగాణను ఇస్తానని చెప్పాడు. సుల్తాన్‌లు అతడికి సహాయపడి తీరాంధ్ర, అతడి ఆధీనంలోని తెలంగాణను వశపరుచుకున్నారు. పురుషోత్తమ గజపతి తర్వాత సింహాసనాన్ని అధిష్ఠించిన అతడి కుమారుడు ప్రతాపరుద్ర గజపతి (1497–1538) బహమనీలు ఆక్రమించిన తెలంగాణ భూభాగాలను తిరిగి కైవసం చేసుకున్నాడు. ఇతడికి సహకరించిన చిత్తాప్‌ఖాన్ (చితాబ్‌ఖాన్)ను ఖమ్మం, ఓరుగల్లు ప్రాంతాలకు సామంతుడిగా నియమించాడు. ప్రతాపరుద్ర గజపతి కొండపల్లి, ఉర్లుగొండ, చిట్యాల, అనంతగిరి, అరువపల్లి, నల్లగొండ, సిరికొండ దుర్గాలను పాలించడానికి సేనానులను నియమించాడు. 1512లో దిగ్విజయ యాత్ర ప్రారంభించిన విజయనగర పాలకుడు శ్రీకృష్ణ దేవరాయలు కళింగ గజపతులతో ఉన్న పూర్వ వైరాన్ని దృష్టిలో ఉంచుకొని 1515లో ప్రతాపరుద్ర గజపతి ఆధీనంలో ఉన్న కొండవీడు, కొండపల్లి, అనంతగిరి, చిట్యాల, నల్లగొండ, ఉర్లుగొండ, అరువపల్లి మొదలైన దుర్గాలను జయించాడు. చితాబ్‌ఖాన్‌ను ఓడించి ఖమ్మం, ఓరుగల్లు ప్రాంతాలను జయించాడు. తర్వాత 1516లో గజపతుల కటకం దాకా పురోగమించాడు. ప్రతాపరుద్ర గజపతి తన కూతురు తుక్కాదేవిని కృష్ణదేవరాయలకు ఇచ్చి సంధి చేసుకొని తిరిగి ఈ ప్రాంతాలను పొందాడు. ఉభయ రాజ్యాలకు కృష్ణానది సరిహద్దుగా ఉండే విధంగా ఒప్పందం కుదిరింది.

శ్రీకృష్ణ దేవరాయలు తన రాజ్య విస్తరణలో భాగంగా ప్రతాపరుద్ర గజపతి రాజ్య భాగాలపై 1524లో దండెత్తడం, 1530లో కొండపల్లి దుర్గాన్ని వశపరచుకోవడాన్ని బట్టి తెలంగాణ మొత్తం అతడి ఆధీనంలోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఎనిమిదేళ్లకు ప్రతాపరుద్ర గజపతి మరణించడంతో ఆ వంశం అంతరించింది.

వినియోగదారుని రకం అని దేనిని అంటారు?



ప్రాజెక్టు పద్ధతి/ ప్రకల్పన పద్ధతి / ఉద్యమ పద్ధతి

- జాన్ డ్యూయి ప్రతిపాదించిన వ్యవహారిక సత్తావాదం తత్ఫలితమే ప్రాజెక్టు పద్ధతి.
- ప్రాజెక్టు పద్ధతిని అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన కిల్ ప్యాట్రిక్ ప్రతిపాదించారు.
- ప్రాజెక్టు పద్ధతిని జె.ఎ.స్టీవెన్‌సన్ ఒక బోధన పద్ధతిగా రూపొందించారు.
- ప్రాజెక్టు పద్ధతి సంప్రదాయ బోధన పద్ధతులపై తిరుగుబాటు వంటిది.
- ప్రాజెక్టు పద్ధతిపై జరిగిన చర్చ మరే ఇతర పద్ధతులపై జరగలేదు.
- ప్రాజెక్టు పద్ధతిలో జీవించడం కోసం కాకుండా, పనిచేస్తూ, జీవిస్తూ నేర్చుకోవడం ముఖ్యమైన అంశం.

నిర్వచనాలు

- **కిల్‌ప్యాట్రిక్:** 1918లో కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన కిల్‌ప్యాట్రిక్ 'సాంఘిక పరిసరాల్లో హృదయపూర్వకంగా, ఉద్దేశపూర్వకంగా కొనసాగే కార్యకలాపమే ప్రాజెక్టు' అని నిర్వచించారు.
- **స్టీవెన్‌సన్ :** సహజమైన సన్నివేశంలో పూర్తి చేసిన సమస్యాత్మక కృత్యమే ప్రాజెక్టు.
- **బ్లైనింగ్ అండ్ బ్లైనింగ్:** నిజ జీవిత సన్ని వేశంలో పథకం విద్యార్థులు సాధించిన లక్ష్యాత్మక కృత్యమే ప్రాజెక్టు.
- **బెల్లార్డ్:** పాఠశాల వాతావరణంలోకి తీసు కొని వచ్చిన నిజజీవిత అంశమే ప్రాజెక్టు.

ప్రాజెక్టు సూత్రాలు

- **ఉద్దేశ సూత్రం:** ప్రాజెక్టు మంచి ఉద్దేశంతో కూడుకొని ఉండాలి.
- **వాస్తవికత:** విద్యార్థులు వాస్తవ జీవిత సన్నివేశాల్లో పనిచేయగలిగి ఉండాలి.
- **అనుభవ సూత్రం:** విద్యార్థి వ్యక్తిగతంగా పనిచేయడానికి ప్రాజెక్టు తోడ్పడాలి.
- **స్వేచ్ఛ సూత్రం:** విద్యార్థులను స్వేచ్ఛా యుత వాతావరణంలో అభ్యసించేటట్లు చేయాలి. ఉపాధ్యాయుల నిర్బంధం వారి పై ఉండకూడదు.
- **కార్యకలాప సూత్రం:** విద్యార్థులు వివిధ కార్యకలాపాల్లో పాల్గొనాలి.
- **ఉపయోగిత సూత్రం:** కార్యక్ర మాల ద్వారా పొందిన జ్ఞానం విద్యార్థుల కుఉపయోగపడాలి.

ప్రాజెక్టులు- రకాలు

కిల్‌ప్యాట్రిక్ ప్రాజెక్టులను నాలుగు రకాలుగా వర్గీకరించారు.

1. **ఉత్పత్తిదారుని రకం:** ప్రాజెక్టు ద్వారా వస్తువు లను ఉత్పత్తి చేస్తే దాన్ని ఉత్పత్తిదారుని రకం అంటారు.
 ఉదా: బొమ్మలు తయారుచేయడం, కూరగాయలు పండించడం, నమూనాలు తయారుచేయడం
2. **వినియోగదారుని రకం:** ప్రాజెక్టు ద్వారా విద్యార్థులు ఆనందాన్ని పొందగలిగితే దాన్ని వినియోగదారుని రకం అంటారు.
 ఉదా: నాటకీకరణం (నమూనా పార్లమెంట్).
3. **సమస్య రకం:** ప్రాజెక్టు ద్వారా సమస్య పరిష్కార మార్గాన్ని కనుక్కోగలిగితే అది సమస్య రకం.
 ఉదా:కాలుష్యానికి కారణాలు తెలుసు కోవడం
4. **తర్ఫీదు రకం:** ప్రాజెక్టు ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించగలిగితే దాన్ని తర్ఫీదు రకం అంటారు.
 ఉదా: విద్యార్థుల్లో మ్యాప్‌లను గీసే నైపుణ్యాన్ని పెంపొందించడం.

ప్రాజెక్టులు తిరిగి రెండు రకాలు

1. **వ్యక్తిగత ప్రాజెక్టులు:** ఒక విద్యార్థి మాత్రమే నిర్వహించే ప్రాజెక్టులను వ్యక్తిగత ప్రాజె క్టులు అంటారు.
2. **సమిష్టి ప్రాజెక్టులు:** ఐదుగురు విద్యార్థులు ఒక బృందంగా ఏర్పడి నిర్వహించే వాటిని సమిష్టి ప్రాజెక్టులు అంటారు.

ప్రాజెక్టు పద్ధతి సోపానాలు

1. **సన్నివేశాలను ఏర్పరచడం:** ఉపాధ్యాయుడు చ ర్చలు, సంభాషణల ద్వారా వివిధ ప్రాజెక్టుల గురించి విద్యార్థులకు పరిచయం చేయడం.
2. **ప్రాజెక్టు ఎంపిక:** విద్యార్థులు తమకు ఇష్ట మైన ప్రాజెక్టును ఎంపిక చేసుకొంటారు.
3. **ప్రణాళిక రచన:** విద్యార్థులు ప్రాజెక్టును ఎలా నిర్వహించాలో ప్రణాళిక తయారుచేసుకుంటారు.
4. **ప్రణాళికను నిర్వహించడం:** ప్రాజెక్టు పద్ధతి సోపానాల్లో అతి ముఖ్య మైంది, సుదీర్ఘమైంది ప్రణాళికను నిర్వహించడం.
5. **మూల్యాంకనం/ఉపయుక్తత:** విద్యార్థులు నిర్వహించిన ప్రాజెక్టును సమీక్షిస్తారు.
6. **నమోదు చేయడం:** విద్యార్థి ప్రాజెక్టుకు సంబంధించిన అభ్యసన కార్యకలాపాలన్నింటినీ పుస్తకంలో నమోదు చేస్తారు.

ప్రయోజనాలు

- మనోవైజ్ఞానిక సూత్రాలకు అనువైంది.
- విద్యార్థులకు స్వేచ్ఛ ఉంటుంది.
- శ్రమ గౌరవాన్ని సమర్థిస్తుంది.
- ప్రాజెక్టు పద్ధతి ద్వారా పాఠ్యవిషయాల పట్ల సహసంబంధం ఏర్పరచవచ్చు.
- జీవితంలో వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా విద్యను బోధించవచ్చు.
- వెనుకబడిన విద్యార్థులు కూడా ప్రాజెక్టు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటారు.
- ప్రజాస్వామ్య జీవన మార్గానికి శిక్షణ ఇస్తుంది.
- కంఠత, జ్ఞాపకంతో పనిలేదు.

పరిమితులు

- పాఠశాల కార్యక్రమాలను తారుమారు చేస్తుంది.
- కచ్చితమైన కాల నిర్ణయ పట్టికను అను సరించడానికి సాధ్యం కాదు.
- విద్యార్థి తాను పొందిన జ్ఞానం క్రమంగా ఉండక అస్తవ్యస్తంగా ఉందని భావిస్తాడు.
- ప్రాజెక్టు పద్ధతి ద్వారా బోధించే పాఠ్యాంశాలు ఉన్న పాఠ్యగ్రంథాలు అందుబాటులో లేవు.
- కాలయాపనతో కూడుకుంది.
- ఖర్చుతో కూడింది.
- ఈ పద్ధతి ద్వారా సిలబస్ పూర్తిచేయడం కష్టం
- ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నప్పుడు ఈ పద్ధతి ఉపయోగించడం కష్టం.

ప్రాజెక్టు పద్ధతి ద్వారా బోధించే పాఠ్యాంశాలు

- బడి తోట
- రోడ్డు భద్రత, విద్య (విద్యార్థులను నాలుగు రోడ్ల కూడలిలో ఉంచి ట్రాఫిక్‌ను నియంత్రించడం)
- పాఠశాల బ్యాంక్
- గృహ బడ్జెట్‌ను తయారుచేయడం
- స్థానిక స్వపరిపాలన (విద్యార్థులకు ఎన్ని కలు నిర్వహించడం)
- నిరక్షరాస్యత, అధిక జనాభా, సమాజంలో స్త్రీల స్థాయి మొదలైన సమస్యలపై సామాజిక సర్వే
- వ్యవసాయం (ఆహార పంటలను పండించడం.
- కో-ఆపరేటివ్ స్టోర్స్
- హిందూ-ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ, జైనమతం పండుగలు పాఠశాలలో నిర్వహించడం.
- పౌరసత్వ శిక్షణ శిబిరాలు
- కుటీర పరిశ్రమలు
- మృత్తికలను సేకరించడం.



గతంలో అడిగిన ప్రశ్నలు

1. ప్రాజెక్టులను సమస్యారకం, తర్ఫీదురకం, వినియోగదారుని రకం, ఉత్పత్తిదారుని రకాలుగా సూచించినవారు? (డీఎస్సీ - 2004)
 1) బెల్లార్డ్ 2) కిల్‌ప్యాట్రిక్
 3) స్టీవెన్‌సన్ 4) జాన్ డ్యూయి
2. బోధనలో ఏ పద్ధతి సిద్ధాంతాలు, సూత్రా లు రూపొందించేందుకు అనువుగా ఉంటుంది? (డీఎస్సీ - 2004)
 1) కథన పద్ధతి 2) సమస్యా పద్ధతి
 3) యూనిట్ పద్ధతి
 4) సామూహిక పద్ధతి
3. అన్ని బోధన పద్ధతుల్లో వీటిని ఉపయోగించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు? (డీఎస్సీ -2004)
 1) మూలాధారాలు 2) వార్షిక పథకాలు
 3) చర్చలు 4) పాఠ్యపుస్తకాలు
4. రెండు వరుస పీరియడ్ల పథకంలో మేబిల్. ఐ.సింప్సన్ ప్రకారం నియోజిత అధ్యయనం అనే కార్యకలాపానికి కేటాయించిన కాల వ్యవధి? (డీఎస్సీ-2006)
 1) 35 ని॥ 2) 25 ని॥
 3) 20 ని॥ 4) 30 ని॥
5. లోక్ అదాలత్‌లు - న్యాయ పరిష్కారాలు అనే అంశం పట్ల అవగాహన కోసం ఈ యుక్తి ఉపయోగించడం ఉత్తమమైంది? (డీఎస్సీ-2006)
 1) వర్క్‌షాప్ 2) సందర్శన
 3) స్వయం అధ్యయనం 4) సెమినార్
6. రాజ్‌ఘాట్ అనేది ఏ రకమైన ఆధారం? (డీఎస్సీ-2006)
 1) తృతీయ 2) చతుర్థ
 3) ప్రాథమిక 4) ద్వితీయ
7. 9వ తరగతి విద్యార్థులకు గ్రామీణ స్వపరిపాలనా సంస్థలు అనే పాఠ్యాంశ బోధనకు ఉత్తమమైన బోధన పద్ధతి? (డీఎస్సీ-2006)
 1) మూలాధార 2) ప్రాజెక్టు పద్ధతి
 3) ఉపన్యాస ప్రదర్శన పద్ధతి
 4) సమస్యా పద్ధతి

సమాధానాలు

1) 2; 2) 2; 3) 3; 4) 1; 5) 2; 6) 3; 7) 2.

మాదిరి ప్రశ్నలు

1. తరగతిలో వెనుకబడిన విద్యార్థుల్లో కుతూహలం కలిగించే బోధన పద్ధతి?
 1) ఉపన్యాస పద్ధతి
 2) సామాజికీకృత కథనం
 3) మూలాధార పద్ధతి
 4) సమస్యా పరిష్కార పద్ధతి
2. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడం అనే ఆశయాన్ని సాధించడానికి అనువైన బోధన పద్ధతి?
 1) మూలాధార పద్ధతి
 2) పర్యవేక్షిత అధ్యయనం
 3) సామాజికీకృత కథనం
 4) సమస్యాపరిష్కార పద్ధతి
3. సాంఘిక అధ్యయనాల పాఠ్యపుస్తకం ద్వారా ఏ పద్ధతిని ఉపయోగించడం కష్టం?
 1) ఉపన్యాస పద్ధతి
 2) మూలాధార పద్ధతి
 3) ప్రకల్పన పద్ధతి
 4) సామాజికీకృత పద్ధతి
4. పాఠ్యపథకంలోని సామాన్యీకరణం అనే సోపానాన్ని బోధించడానికి అనువైన బోధన పద్ధతి?
 1) చర్చా పద్ధతి
 2) మూలాధార పద్ధతి
 3) ఉపన్యాస పద్ధతి
 4) కథా పద్ధతి
5. మంచి బోధన ఉపగమానికి ఉండవలసిన లక్షణం కానిది?
 1) వివిధ స్థాయిల వారికి అనుగుణంగా ఉండాలి.
 2) ఎక్కువ పరిమాణంలో జ్ఞానం అందించాలి.
 3) విద్యార్థి క్రియాశీలక పాత్ర పోషించాలి
 4) ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య అనుబంధాన్ని ఏర్పరచాలి.
6. ఛాత్రోపాధ్యాయుల బోధన నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమం?
 1) బృంద బోధన 2) స్థూల బోధన
 3) సూక్ష్మబోధన 4) నమూనా బోధన

సమాధానాలు

1) 3 2) 3 3) 3
4) 3 5) 2 6) 3

విద్యుత్ క్షేత్రంలో ధనావేశిత పలకదిశగా వంగే కణాలేవి?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

రసాయన శాస్త్రం

పరమాణు నిర్మాణం

రేడియో ధార్మికత

ఏ మూలక పరమాణువులోనైనా ఎలక్ట్రాన్లు, ప్రోటాన్లు, న్యూట్రాన్లు ఉంటాయి. వీటిని ఉప పరమాణు కణాలు (Sub Atomic Particles) లేదా మూల కణాలు (Fun-damental Particles) అంటారు. ఆవర్తన పట్టికలో అత్యంత తేలికైన, మొదటి మూలకమైన హైడ్రోజన్‌లో మాత్రం న్యూట్రాన్లు ఉండవు. ప్రోటాన్లు, న్యూట్రాన్లు కేంద్రకంలో ఉండటం వల్ల వీటిని కేంద్రక కణాలు అంటారు. సూర్యుని నుంచి వెలువడే ఫోటాన్లు (కాంతి కణాలు), న్యూట్రినోలను కూడా ఉప పరమాణు కణాలుగా పరిగణిస్తారు. వీటిలో ఎలక్ట్రాన్లు రుణావేశ పూరిత కణాలు. ప్రోటాన్లు ధనావేశపూరిత కణాలు. న్యూట్రాన్లు ఆవేశ రహిత కణాలు. న్యూట్రినోలు అస్తిత్వం లేని కణాలు. సాధారణంగా ఇవి సూర్యునిలో జరిగే 'కేంద్రక సంలీన' ప్రక్రియలో విడుదలై, భూమికి చేరతాయి. వీటి ద్రవ్యరాశి చాలా తక్కువ (శూన్యం కాదు). పరమాణు సంఖ్య పెరుగుతున్నకొద్దీ కేంద్రకంలో ప్రోటాన్ల సంఖ్య పెరగడం వల్ల వాటి మధ్య వికర్షణ కూడా పెరుగుతుంది (ధనావేశాలే కాబట్టి). అందువల్ల న్యూట్రాన్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. **ఉదా:** హీలియంలో రెండు ప్రోటాన్లు, రెండు న్యూట్రాన్లు ఉండగా.. యురేనియం- 235లో 92 ప్రోటాన్లు, 143 న్యూట్రాన్లు ఉంటాయి. ఇలాంటి భారీ కేంద్రకాలు సహజంగా ఆల్ఫా (α), బీటా (β), గామా (γ) లాంటి కిరణాలను ఉద్గారం చేస్తాయి. ఈ విషయాన్నే సహజ రేడియో ధార్మికత (Natural Radio activity) అంటారు. ఈ విషయాన్ని హెన్రీ బెక్వరల్ అనే శాస్త్రవేత్త యాదృచ్ఛికంగా కనుగొన్నాడు. తర్వాత వీటిపై నోబెల్ బహుమతి గ్రహీతలైన క్యూరీ దంపతులు (మేరీ, పియరీ క్యూరీ) పరిశోధన చేశారు. వీరు రేడియం, పొలోనియం అనే కొత్త మూలకాలు కనుగొన్నారు.

α - కణాలు: వీటికి రెండు యూనిట్ల ధనావేశం ఉంటుంది. ఇవి హైడ్రోజన్ కంటే నాలుగు రెట్లు బరువైనవి. వీటిని హీలియం కేంద్రకాలుగా పరిగణిస్తారు. వీటి వేగం సుమారు 16000 Km/sగా ఉంటుంది. ఇవి ప్రయాణిస్తున్నప్పుడు వాయుకణాలను అయనీకరణం చెందిస్తాయి (ఎలక్ట్రాన్లను వేరు చేస్తాయి). జింక్ సల్ఫైడ్ తెరపై స్ఫుర దీప్తిని కలుగజేస్తాయి.

β - కిరణాలు: ఇవి అతివేగంగా చలించే ఎలక్ట్రాన్లు. వీటికి రుణావేశం ఉంటుంది. కాంతివేగం కంటే కొద్దిగా తక్కువ వేగంతో చలిస్తాయి. వీటికి చొచ్చుకుపోయే సామర్థ్యం α - కణాల కంటే ఎక్కువ ఉంటుంది.

γ - కిరణాలు: ఇవి కాంతివేగం (3×10^8 m/s)తో చలించే శక్తివంతమైన విద్యుదయస్కాంత



వికిరణాలు. సాధారణంగా ఒక కేంద్రకం α - కణాలను ఉద్గారం చేసినప్పుడు ఉత్తేజిత స్థాయికి చేరుతుంది. అది భూస్థాయికి వచ్చినప్పుడు శక్తిని γ - కిరణాల రూపంలో విడుదల చేస్తుంది. ఈ గామా కిరణాలను క్యాన్సర్ చికిత్సలో (రేడియో థెరపీ), కూరగాయల, ధాన్యాలను క్రిమిరహితం చేసి, వాటి నిల్వ కాలాన్ని (Shelf life) పెంచడానికి ఉపయోగిస్తారు. దీని కోసం సాధారణంగా కోబాల్ట్ - 60 అనే మూలక కేంద్రకాన్ని ఉపయోగిస్తారు.

సాధారణంగా రేడియో ధార్మిక వికిరణాలు లెడ్ లోహం ద్వారా చొచ్చుకొని పోవు. కాబట్టి లెడ్ (Pb)ను రక్షక కవచంగా వాడతారు.

కాస్మిక్ కిరణాలు: ఇవి అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన విద్యుదయస్కాంత వికిరణాలు. ఇవి దాదాపుగా భూమిని చేరే లోపే క్షీణించిపోతాయి.

రేడియో ధార్మికత అనువర్తనాలు

రేడియో ధార్మికతపై పరిశోధనలో భాగంగా న్యూట్రాన్లు, పాజిట్రాన్లు, ఆల్ఫా కణాలు లాంటి ఉపపరమాణు కణాలను కనుగొన్నారు. వీటి ఆవిష్కరణ మూలకాల పరివర్తన (ఒక మూలకం నుంచి మరో మూలకానికి మార్పు)లో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. పరమాణు సంఖ్య 92 తర్వాత వచ్చే మూలకాలన్నీ కృత్రిమంగా కనుక్కున్నవే.

రేడియోధార్మిక ఐసోటోపులు (ఒకే మూలకానికి చెందిన ద్రవ్యరాశి భిన్నంగా ఉన్న కేంద్రకాలు) వ్యవసాయంలో, వైద్యశాస్త్రంతోపాటు ఇతర శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి.

రేడియో కార్బన్ డేటింగ్: కార్బన్‌కు 12, 13, 14 ద్రవ్యరాశి సంఖ్యలున్న ఐసోటోపులు ఉంటాయి. వీటిలో C-14కు రేడియో ధార్మికత ఉంటుంది. ఇది β - కిరణాలను ఉద్గారం చేసి, నైట్రోజన్‌గా పరివర్తనం చెందుతుంది. మొక్కలు, జంతువుల శిలాజాల్లోని C-14తోపాటు C-14ను కలిగిన CO_2 వాతావరణంలో స్థిరంగా ఉంటుంది. చనిపోయిన మొక్కలు CO_2ను తీసుకోలేవు కాబట్టి శిలాజాల్లోని C-14 పరిమాణం క్రమంగా తగ్గుతుంది. ఎందుకంటే అది β - కిరణాలను ఉద్గారం చేస్తూ, నైట్రోజన్‌గా మారుతుంది. ఈ విఘటనం చెందే రేటు ఆధారంగా శిలాజాల వయసును అంచనా వేస్తారు. దీన్నే 'రేడియో కార్బన్ డేటింగ్' అంటారు.

ఇదేవిధంగా యురేనియం - 226 ఆధారంగా శిలల వయసును నిర్ధారిస్తారు. ఈ పద్ధతిని 'రేడియో యురేనియం డేటింగ్' అంటారు.

- రేడియో ధార్మిక కేంద్రక విచ్ఛిత్తి ఆధారంగానే అణు విద్యుత్ శక్తి ఉత్పత్తి అవుతుంది.
- రేడియోధార్మిక కోబాల్ట్-60 నుంచి వచ్చే గామా కిరణాలను క్యాన్సర్‌ను నయం చేయడానికి (రేడియోథెరపీ) ఉపయోగిస్తారు.
- అయోడిన్-131ను థైరాయిడ్ సమస్యల నిర్ధారణ, చికిత్సలో (**ఉదా:** గాయిటర్ వ్యాధి) వినియోగిస్తారు. దీన్ని మెదడులోని కణితులను (బ్రెయిన్ ట్యూమర్లు) గుర్తించడానికి కూడా ఉపయోగిస్తారు.
- రక్తహీనతను అధ్యయనం చేయడానికి రేడియోధార్మిక ఐరన్ (Fe-59)ను ఉపయోగిస్తారు.
- రేడియో ధార్మిక సోడియం (Na-24)ను రక్త ప్రసరణలోని లోపాలను గుర్తించడానికి ఉపయోగిస్తారు.
- P-34ను ఉపయోగించి ఎముకల్లో పగుళ్లను గుర్తిస్తారు. దీని ద్వారా ఎముకలు ఫాస్ఫరస్‌ను శోషించుకుంటున్నాయో లేదో తెలుసుకుంటారు. మొక్కల్లో జరిగే జీవక్రియల అధ్యయనానికి కూడా దీన్ని ఉపయోగిస్తారు.
- యాంటీమొని (Sb-124)ను ఉపయోగించి పెట్రోలియం పైపుల్లో లీకేజీని గుర్తిస్తారు.
- α - కిరణాలను ఉపయోగించి క్రిమికీటకాలను నిర్వీర్యం చేయవచ్చు.
- ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు లాంటివాటిని ఎగుమతి చేయడంలో, వాటి నిల్వ సామర్థ్యం పెంచడంలో గామా కిరణాలను ఉపయోగిస్తారు.
- రేడియో ధార్మిక ఆక్సిజన్ (O-18)ను ఉపయోగించి అనేక రసాయన చర్యలను అధ్యయనం చేస్తారు.
- రేడియో ధార్మికతను కనిపెట్టినందుకు హెన్రీ బెక్వరల్‌కు, దానిపై మరిన్ని పరిశోధనలు చేసినందుకు క్యూరీ దంపతులకు 1903లో భౌతికశాస్త్రంలో సంయుక్తంగా నోబెల్ బహుమతి అందజేశారు.
- రేడియం, పోలోనియం మూలకాలను కనుగొన్నందుకు మేడమ్ క్యూరీ 1911లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నారు.
- కృత్రిమ రేడియోధార్మికతను కనుక్కున్నందుకు మేరీ క్యూరీ కూతురు ఐరీన్ క్యూరీ, అల్లుడు ఫ్రెడరిక్ జూలియట్ క్యూరీకి 1935లో రసాయన శాస్త్రంలో సంయుక్తంగా నోబెల్ ప్రైజ్‌ను అందజేశారు.

మాదిరి ప్రశ్నలు

1. వివిధ వికిరణాల చొచ్చుకుపోయే క్రమాన్ని గుర్తించండి?
   1) α < β < γ 2) α < γ < β
   3) γ < α < β 4) γ < β < α
2. రేడియో ధార్మిక పదార్థం నుంచి ఉద్గారితమైన ఆల్ఫా కిరణాలు: (గ్రూప్-1, 2007)
   1) రెండింతలు అయనీకృత హీలియం పరమాణువులు
   2) రుణావేశిత కణాలు
   3) అయనీకృత హైడ్రోజన్ కేంద్రకాలు
   4) ఆవేశం లేని కణాలు
3. రేడియో ధార్మికతలో వెలువడే విద్యుదయస్కాంత వికిరణాలు?
   ఎ) α బి) β సి) γ సి) X - కిరణాలు
   1) ఎ, బి 2) బి, సి, డి
   3) ఎ మాత్రమే 4) సి మాత్రమే
4. అస్థిర పరమాణువు నుంచి β - కణాలు ఉద్గారం అయితే దాని ద్రవ్యరాశి:
   1) తగ్గుతుంది 2) పెరుగుతుంది
   3) మారదు 4) తగ్గవచ్చు లేదా పెరగవచ్చు
5. β - కణ ఉద్గారం జరిగినప్పుడు మూలక పరమాణు సంఖ్య:
   1) తగ్గుతుంది 2) పెరుగుతుంది
   3) మారదు 4) చెప్పలేం
6. జతపరచండి.
   ఎ) α-కణం ( ) 1. అనావేశపూరితకణం
   బి) β- కణం () 2. ధనావేశిత కణం
   సి) γ- కణం () 3. రుణావేశిత కణం
   డి) ఐసోటోప్ ()4. ఒకే పరమాణు సంఖ్య
   5. ఒకే ద్రవ్యరాశి

	ఎ	బి	సి	డి
1)	1	2	3	4
2)	2	3	4	1
3)	3	2	1	5
4)	2	3	1	4

7. విద్యుత్‌క్షేత్రంలో ధనావేశిత పలకదిశగా వంగే కణాలేవి?
   1) α 2) β 3) γ 4) ఏవీకావు
8. ప్రణాళికా సంఘం భారతదేశంలోని న్యూ ట్రినో అబ్జర్వేటరీని 11వ పంచవర్ష ప్రణాళికలో మెగా సైన్స్ ప్రాజెక్టుగా చేర్చింది. దీనికి సంబంధించి సరైన వాక్యాన్ని/ వాక్యాలను గుర్తించండి.
   ఎ) న్యూట్రినోలు, కాంతివేగానికి సమాన వేగంతో ప్రయాణించగలిగే నిరావేశ కణాలు
   బి) బీటా క్షయానికి చెందిన కేంద్రక చర్యల్లో న్యూట్రినోలు ఉద్భవిస్తాయి.
   సి) న్యూట్రినోలకు విస్మరించదగిందే అయినప్పటికీ శూన్యంకాని ద్రవ్యరాశి ఉంటుంది.
   డి) మానవశరీరంలో ప్రతి సెకండ్‌కి ట్రిలియన్ల న్యూట్రాన్లు పయనిస్తూ ఉంటాయి.
   1) ఎ, సి మాత్రమే
   2) ఎ, బి, సి మాత్రమే
   3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి
9. ఏ వ్యాధి నిర్ధారణలో అయోడిన్-131ను వాడతారు?
   1) గాయిటర్ 2) రక్తహీనత
   3) రేచీకటి 4) ఆర్థరైటిస్
10. జతపరచండి.
    ఎ) రక్తహీనత ()1. సోడియం-24
    బి) రక్తప్రసరణ లోపాలు () 2. ఐరన్-59
    సి) క్యాన్సర్ చికిత్స () 3. కార్బన్-14
    డి) చెట్ల వయసు () 4. కోబాల్ట్-60
    5. ఫాస్ఫరస్-34

	ఎ	బి	సి	డి
1)	2	1	4	3
2)	2	4	5	1
3)	3	2	1	5
4)	2	3	1	4

11. పరమాణు కేంద్రకానికి సంబంధించి కిందివాటిలో సరైన వాక్యం ఏది?
    ఎ) కేంద్రకంలో ధనావేశాలు (ప్రోటాన్లు) ఉంటాయి.
    బి) కేంద్రక పరిమాణాన్ని 'ఫెర్మి' యూనిట్లలో కొలుస్తారు.
    సి) ఒక ఫెర్మి అంటే సుమారు 10^{-13} సెం.మీ.
    డి) పరమాణు పరిమాణం 10^{-8} సెం.మీ. కాగా, కేంద్రక పరిమాణం సుమారు 10^{-13} సెం.మీ.
    1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
    3) ఎ, బి, సి మాత్రమే 4) ఎ, బి, సి, డి
12. రేడియో ధార్మికతకు ప్రమాణం ఏది?
    1) క్యూరీ 2) రూథర్‌ఫర్డ్
    3) బెక్వరల్ 4) పైవన్నీ
13. కేంద్రకం కిందివాటిలో ఏ కణాలను ఉద్గారం చేసినప్పుడు కొత్త మూలకాలు ఏర్పడతాయి?
    ఎ) α - కణాలు బి) β - కణాలు
    సి) γ - కణాలు
    1) ఎ మాత్రమే 2) ఎ, బి
    3) బి, సి 4) ఎ, బి, సి
14. లుకేమియా వ్యాధి చికిత్సలో వాడే రేడియో ధార్మిక ఐసోటోపు ఏది?
    1) ఫాస్ఫరస్-32 2) కార్బన్-14
    3) అయోడిన్-132 4) ట్రీటియం
15. హైడ్రోజన్ రేడియోధార్మిక ఐసోటోపు ఏది?
    1) ప్రోటియం 2) డ్యుటీరియం
    3) ట్రీటియం 4) 2, 3
16. ఏ ప్రక్రియలో X - కిరణాలు ఉద్భవిస్తాయి?
    1) α - ఉద్గారం 2) β - ఉద్గారం
    3) పాజిట్రాన్ ఉద్గారం
    4) ఎలక్ట్రాన్ల పరిగ్రహణ
17. β - కణాల ఉద్గారానికి సంబంధించి సరైన వాక్యాలు ఏవి?
    ఎ) పరమాణు బాహ్య కక్ష్య నుంచి ఉద్గారమవుతాయి
    బి) ప్రోటాన్లు న్యూట్రాన్లుగా మారతాయి
    సి) న్యూట్రాన్లు ప్రోటాన్లుగా మారతాయి
    1) ఎ, బి 2) బి, సి
    3) సి మాత్రమే 4) ఎ మాత్రమే
18. క్యూరీ దంపతులుగా ప్రసిద్ధి చెందిన మేరీ క్యూరీ, పియరీ క్యూరీలకు నోబెల్ బహుమతి సంపాదించి పెట్టిన పరిశోధన ఏ అంశానికి సంబంధించింది?
    1) కాంతి విద్యుత్ ఫలితం
    2) రేడియోధార్మికత
    3) కిరణజన్య సంయోగక్రియ
    4) జీన్ థెరపీ
19. వేటివల్ల కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతాయి?
    1) అభికేంద్ర బలాలు
    2) అపకేంద్ర బలాలు
    3) ఘర్షణ బలాలు
    4) ఉద్గార బలాలు
20. మేడం క్యూరీ కనుగొన్నది ఏది?
    1) పెన్సిలిన్
    2) రేడియం, పొలోనియం
    3) టెలిస్కోపు
    4) ఫిలమెంట్ బల్బు
21. అతి తక్కువ ద్రవ్యరాశి ఉన్న కణం/ రేణువు ఏది?
    1) ప్రోటాన్ 2) బీటా
    3) ఫోటాన్ 4) ఆల్ఫా

సమాధానాలు:

1) 1; 2) 1; 3) 4; 4) 3; 5) 2; 6) 4; 7) 2; 8) 4; 9) 1; 10) 1; 11) 4; 12) 4; 13) 2; 14) 1; 15) 3; 16) 4; 17) 3; 18) 2; 19) 1; 20) 2; 21) 3.

Rising rental rates force the middle class..

BANK EXAMS

GENERAL ENGLISH

Model Questions

Directions (Q. No. 1-5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, the number of that part with error as your answer. Mark (5) as your answer, if there is 'No error'.

1. As more and much people invest their money in savings certificates or money-market funds (1)/ in order to earn higher interest, (2)/ they are abandoning traditional low-interest investment havens (3)/ such as passbook accounts and life insurance policies. (4)/ No error. (5)
2. Rising rental rates force the middle class to use (1)/ far more than the standard 25 percent of their incomes (2)/ for housing, leaving them with know equity (3)/ or tax write-offs to offset the expenditures. (4)/ No error. (5)
3. Astronomers studying(1)/ the newly discovered star (2)/ said that it provides clues about (3)/ our galaxy's origin. (4)/ No error. (5)
4. According to some economists, (1)/ the June decrease in unemployment suggest (2)/ that the gradual improvement (3)/ in the job market is continuing. (4)/ No error (5)
5. The qualities of a great leader are (1)/ coolness in the face of danger, (2)/ an excellent sense of strategy, (3)/ and a ability to plan in minute detail. (4)/ No error. (5)

Directions: (Q. No. 6-10): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase given bold in the sentence to make it grammatically correct? Mark (5) "No correction required" as your answer, If there is no error.

6. Aging is a property of all animals that reach a fixed size at maturity.
   1) was a property
   2) had been a property
   3) was being a property
   4) is being a property
   5) No correction required
7. All-terrain vehicles have allowed vacationers to reach many previously inaccessible areas, but they have been blamed for causing hundreds of deaths.
   1) have also been blamed
   2) have been also blamed
   3) have been blamed also
   4) have been blaming
   5) No correction required
8. Although fruit can no longer grow once it is picked, it continues for some time to respire, taking in oxygen and giving often carbon dioxide.
   1) taking in oxygen and giving of
   2) taking in oxygen and giving always
   3) taking in oxygen and giving off
   4) taking out oxygen and giving off
   5) No correction required
9. Amateur astronomers with good telescopes should been able to see the comet within the next few weeks.
   1) should be able
   2) would be abled
   3) should being able
   4) should belonging
   5) No correction required
10. As the price of oil rises, the prices of bread and livestock feed sure to increases.
    1) are sure to increased
    2) are sure to increasing
    3) are sure to be increase
    4) are sure to increase
    5) No correction required

Directions (Q. No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The coordination of monetary policy can help ____ the orderly financing of _____imbalances.
    1) facilitate; existing
    2) felicitate; exciting
    3) fend; many
    4) fetch; permanent
    5) promote; promotional
12. __ the objects found in the excavated temple ____ small terra-cotta effigies left by supplicants.
    1) Below; wear
    2) Amongst; where
    3) Between; below
    4) Among; were
    5) Above; was
13. An array of tax incentives ___ to a boom in the construction of new buildings.
    1) have lead 2) has led
    3) have been lead
    4) has been leading
    5) had leads
14. The yellow jacket can sting ____ without dying and ____ potent venom that can cause intense pain.
    1) repeatedly; carries
    2) repetition; carried
    3) repeat; carry
    4) repeats; carrier
    5) repeating; career
15. As envisioned by researchers, commercial farming ____ lobsters will enable fisheries to sell the shellfish year ____.
    1) from; threw 2) of; round
    3) off; through 4) with; around
    5) among; always

Directions (Q. No. 16-20): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A. The purpose was twofold: political control and religious communication. Experts believe that there were three types of human sacrifice practiced by the Shang.
B. Finally, in internment sacrifices, young girls were sacrificed. Unlike the first two, they were buried in the standard burial position and their bodies were kept intact.
C. In pit sacrifices, young men were sacrificed. Their bodies were dismembered and they were buried without their personal possessions. In foundation sacrifices, children and babies were used.
D. The practice of human sacrifice was very common in ancient China, particularly during the Shang Dynasty-the first Chinese dynasty with written records.
E. Archaeological evidences show that these human sacrifices experienced violent deaths, and they too were buried without possessions.
F. In fact, archaeological evidence suggests that human sacrifice was practiced on a grand scale during the Shang dynasty.

16. What is the FIRST sentence after rearrangement?
    1) C 2) B 3) D 4) E 5) F
17. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) F 5) C
18. What is the FOURTH sentence after rearrangement?
    1) A 2) C 3) D 4) E 5) F
19. What is the FIFTH sentence after rearrangement?
    1) B 2) C 3) D 4) E 5) F
20. What is the SECOND sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) E 5) F

Directions (Q. No. 21-30): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

Dwarf planet Ceres continues to ___ (21) scientists as NASA's Dawn spacecraft gets closer to being captured into orbit around the object. The ___ (22) images from Dawn, taken nearly 29,000 miles (46,000 kilometers) from Ceres, reveal that a bright spot that stands out in previous images ___ (23) close to yet another bright area. As scientists receive better and _____ (24) views of the dwarf planet over the next 16 months, they hope to gain a deeper understanding of its origin and evolution _____ (25) studying its surface. The intriguing bright spots and other _____ (26) features of this captivating world will come into ____ (27) focus. Dawn visited the giant asteroid Vesta _____ (28) 2011 to 2012, delivering more than 30,000 images of the body along with many other measurements, and providing insights about its composition and geological history. Vesta has an average diameter of 326 miles (525 kilometers), while Ceres has an average diameter of 590 miles (950 kilometers). Vesta and Ceres are the ___ (29) most massive bodies in the asteroid belt, located _____ (30) Mars and Jupiter.

21. 1) puzzle 2) question 3) answer 4) doubt 5) propose
22. 1) later 2) latest 3) recently 4) frequently 5) presently
23. 1) lay 2) lain 3) lies 4) lays 5) laid
24. 1) batter 2) good 3) best 4) better 5) bought
25. 1) for 2) from 3) with 4) among 5) by
26. 1) interesting 2) annoying 3) disturbing 4) distributing 5) presently
27. 1) sharer 2) sharper 3) shaver 4) sharp 5) severe
28. 1) with 2) by 3) from 4) for 5) above
29. 1) to 2) too 3) toe 4) two 5) type
30. 1) beyond 2) besides 3) in front of 4) in addition to 5) between

Directions (Q. No. 31-35): Choose the word which is wrongly spelt from the five options given.

31. 1) misanthrope
    2) misogynism
    3) misappropriation
    4) mismatch 5) mistake
32. 1) commission
    2) apportion 3) succesion
    4) concession 5) profession
33. 1) adjudicte 2) judicious
    3) combat 4) demur 5) elope
34. 1) flamboyant 2) genuine
    3) hinderance 4) innocuous
    5) germane
35. 1) kiosk 2) lacerate 3) mirege
    4) nocturnal 5) opulent

Directions (Q. No. 36-37): From the five options given in each question a set of words are either synonyms or antonyms, choose that set as your option and mark your answer.

36. 1) promiscuous; preposterous
    2) oblivious; unaware
    3) procrastinate; prominent
    4) ponder; pamper
    5) None of these
37. 1) drunk; sober
    2) freeze; full
    3) transparent; triumph
    4) wax; vague 5) wealth; defeat

Directions (Q. No. 38-40): Each sentence given below has four parts, certain words in each part are given in bold to identify the mistake, and the mistake can be in the spelling or in usage. Identify the mistake and mark your answer. Mark (5) as your answer, if there is 'No error'.

38. Alright the stunt man (1)/ had broken both his legs, (2)/ he refused to abandon his ambulatory manner, (3)/ even if it meant he had to crawl. (4)
39. Nuclear power plants have been knowing (1)/ to emit noxious gases into the atmosphere; (2)/ those living in close proximity (3)/ may exhibit deleterious side-effects in later life. (4)
40. She was amazed to see (1)/ the hectic hustle and bustle (2)/ of the day fade into the dormant (3)/ quite of the night. (4)

Answers

1) 1; 2) 3; 3) 3; 4) 2; 5) 4; 6) 5; 7) 1; 8) 3; 9) 1; 10) 4; 11) 1; 12) 4; 13) 2; 14) 1; 15) 2; 16) 3; 17) 1; 18) 2; 19) 4; 20) 5; 21) 1; 22) 2; 23) 3; 24) 4; 25) 5; 26) 1; 27) 2; 28) 3; 29) 4; 30) 5; 31) 2; 32) 3; 33) 1; 34) 3; 35) 3; 36) 2; 37) 1; 38) 1; 39) 1; 40) 4.